# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, మార్చి 28, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- V నంబరు -- 4

శక సంవత్సరము – 1927, చైత్రం – 7

## TUESDAY, THE 28th MARCH, 2005

**12 L.A. III S. VOL-- V No. - 4**

**7- Chaitra , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. జి. కుతూహలమ్మ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( మూడవ సమావేశపు : ఇరవై ఎనిమిదవ రోజు )**

**సోమవారము, మార్చి 28, 2005**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**28-3-2005**

**విషయ సూచిక**


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. ప్రకటన

శాసనసభ సమావేశాల సక్రమ నిర్వహణపై సెమినార్ గురించి

5. సభా సభాసక్షములో ఉంచిన పత్రములు

6. ప్రభుత్వ బిల్లులు

1. 2005, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయ ఉత్పత్తులు మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు
2. 2005, ఆంధ్రప్రదేశ్ భవనాలు (లీజు, అద్దె మరియు తొలగింపు) నియంత్రణ (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినవి)

7. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. II | (2) | - | గవర్నరు, మంత్రి మండలి |
| అభ్యర్థన నెం. III | (3) | - | న్యాయ పాలన |
| అభ్యర్థన నెం. IV | (4) | - | సాధారణ పాలన, ఎన్నికలు |
| అభ్యర్థన నెం. XIX | (19) | - | సమాచార, పౌరసంబంధాలు |
| అభ్యర్థన నెం. I | (1) | - | రాష్ట్ర శాసన మండలి |
| అభ్యర్థన నెం. IX | (9) | - | విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు |

(ప్రతిపాదించబడినవి)

8. జీరో అవర్

9. సంతాప తీర్మానము

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పి. సాంబశివరావు గారి మృతి పట్ల

10. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

610 జి.వొ. అమలు గురించి (కొనసాగింపు)

-----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Let me first read out the notices given for Adjournment Motions.

1) I have received an Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others, regading " the indifferent attitude of the Government in attending to the problems of people in Fluoride Affected Villages, in spite of the observations of the Supreme Court."

2) The second Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy garu and others, regarding " the immediate need to provide protected water supply to the people in Fluoride Affected Villages as per the observations of the Supreme Court."

3) The third Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding " the alleged rampant corruption at all stages including tenders effecting the developmental activities."

4) The fourth Adjournment motion given notice of by Sri Komireddi Ramulu garu regarding " the implementation of House Committee report on Government and Bhoodan lands at Edulanagulapally village, Ramachandrapuram Mandal, Medak District."

All the notices were Disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : ఒక చిన్న సబ్మిషన్ సార్. ఫ్లోరోసిస్ వల్ల ముప్పయి ఏళ్లకే ముసలి వాళ్లుగా తయారవుతున్నారు. సుప్రీంకోర్టు డైరక్షన్ కూడా ఉంది.

శ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి) : సార్, కాళ్లు చేతులు వంకరపోయి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వేసవి కాలం వరకు అయినా ఒక కార్యక్రమాన్ని చేపట్టండి. సుప్రీంకోర్టు డైరక్షన్ ఇచ్చింది.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, వెంకటరెడ్డిగారూ. .మీకు తెలుసు. ఇప్పుడు మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ is also important. But first we have to complete the Question Hour.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మీరు చెపుతున్నారు కాని మినిస్టర్స్ పిలవడం లేదు. మొన్న ఇందిరా సేవా సదన్ గురించి మినిస్టర్‌గారు పిలుస్తారు అని చెప్పారు. ఇంతవరకు పిలవలేదు. మీ మాట మీద మాకు గౌరవం ఉంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఇందిరా సేవా సదన్ గురించి ఇంతవరకు మమ్మల్ని పిలవలేదు. మీరు చెపుతున్నారు. కాని అది జరగడం లేదు.

MR. SPEAKER : I will look into that.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఫ్లోరోసిస్ వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. It is a very big problem.

MR. SPEAKER : Let us go to the agenda first. We have to complete the Question Hour.

శ్రీ నోముల నర్సింహయ్య : కనీసం ఏమేమి చర్యలు తీసుకుంటున్నారో ఒక స్టేట్‌మెంట్ అయినా ఇవ్వమనండి.

శ్రీ వై.రామకృష్ణుడు (తుని): సార్, ఒక చిన్న రిక్వెస్టు......

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మంత్రిగారు లేచారు. ఒక మాట చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారు లేచింది not as a Legislative Affairs Minister, but Minister for Finance to reply on this question. దయచేసి కూర్చోండి.

శ్రీ వై. రామకృష్ణుడు :సార్........

మిస్టర్ స్పీకర్ :క్వశ్చన్ అవర్‌అయిన తరువాత మాట్లాడుదాము.

శ్రీ కె. రోశయ్య : సార్, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. ఆ వివరాలకు సంబంధించిన సమాచారాన్ని సభకు తెలియపరచడానికి అభ్యంతరం లేదు.

డా.ఎన్. జనార్దన రెడ్డి (నాగర్‌కర్నూల్): సార్, మేము మీకు ఇంత కోపరేట్ చేస్తున్నాము. ఒక చిన్న రిక్వెస్టు. మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ అయిన తరువాత.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రాజీవ్ పల్లెబాట

**ప్రశ్న నెం.197(2683)**

**సర్వశ్రీ కె.హరీశ్వర్‌రెడ్డి (పరిగి),ఆర్.పి.భాంజ్‌దేవ్ (సాలూరు), కుమారి పి. సుజాత (ఆచంట), శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (నందిగామ), శ్రీమతి ఎల్.లలిత కుమారి (పలమనేరు), శ్రీమతి ఎ.శ్రీదేవి (ఆసిఫాబాద్)** – గౌ.ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ)రాజీవ్ పల్లెబాటకు న్యాయ హోదాను కల్పించాలి అని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?
(ఆ)రాజీవ్ పల్లెబాట కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన హామిలను ఏ మేరకు అమలుపరుస్తున్నారు?
(ఇ) ఈ కార్యక్రమం అమలు కోసం నిధులను ఏ విధంగా సమకూరుస్తున్నారు?

**ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):**

(అ)ప్రభుత్వం 2005-06లో రాజీవ్ పల్లెబాటకు బడ్జెటు పరంగా మద్దతు ఇవ్వాలని ప్రతిపాదించింది.
(ఆ) గౌరవ ముఖ్యమంత్రిగారు వివిధ జిల్లాలలో తన ఆర్.పి.బి. పర్యటనల సందర్భంగా మొత్తం మీద 1048 హామిలను ఇచ్చారు. 15-3-2005 తేది నాటికి 598 (57 శాతం ) హామిలను పరిష్కరించడమయింది. మిగతా 43 శాతం హామిలు అమలు దశలో ఉన్నాయి.

(ఇ) శాఖలు 2004-05 సంవత్సరంలో అందుబాటులో ఉన్న తమ శాఖీయ నిధుల నుండి ఆర్‌పిబి క్రింద అయ్యే వ్యయాన్ని భరిస్తున్నాయి. అయినప్పటికీ, రాజీవ్ పల్లెబాట కార్యక్రమం కింద 2005-06 ప్రణాళిక బడ్జెట్‌లో రూ. 9175.00 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది. అవసరాన్ని బట్టి, ప్రణాళిక శాఖ 3 నెలల లోపల అన్ని హామీలను అమలుపరచడానికి వివిధ శాఖలకు మొత్తాలను కేటాయిస్తుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : స్పీకర్ సార్, దీనితోపాటు, ఒక రిక్వెస్టు. టెండర్ల విషయమై డిస్‌కషన్ చేపట్టాలని మేము మొదటి నుండి రిక్వెస్టు చేస్తున్నాము.......

MR. SPEAKER : Now, we are in Question Hour. Let us first complete it.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఈ రోజు వర్కింగ్ లంచ్ పెట్టి, సాయంత్రం దాకా హౌజ్‌ను నడిపి, టెండర్ల విషయం కూడా మనం కంప్లీట్ చేసుకుందాము. మేము 20 రోజుల నుండి చెపుతూ వస్తున్నాము. కోట్లాది రూపాయల కుంభకోణం జరిగింది. కాబట్టి దయచేసి దీనిని కూడా టేకప్ చేయండి. ఈరోజు టైమ్ సేవ్ చేయాలనే ఉద్దేశ్యంతోనే మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు కూడా ఇవ్వలేదు. Kindly understand our problem. ఈ రోజు వర్కింగ్ లంచ్ పెట్టి ఎట్టి పరిస్థితుల్లోనైనా టెండర్స్ ఇష్యూ టేకప్ చేయాలని కోరుతున్నాను.

ఇక రాజీవ్ పల్లెబాట గురించి వస్తే, అధ్యక్షా, మినిస్టర్‌గారిని కోరుతున్నాను. సమస్యలు చాలా ఉన్నాయి. కనీస వసతులు లేకుండా గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనుక ఒక్క ముఖ్యమంత్రిగారు చేపట్టే రాజీవ్ పల్లెబాట మూలంగానే మొత్తం రాష్ట్రమంతా కూడా అన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే సాధ్యం కాదు. మేము ఆ రోజున జన్మభూమి కార్యక్రమం పెట్టాము. దాంట్లో ఖచ్చితంగా అందరు అధికారులు గ్రామాలకు వెళ్లే వారు. ఆ గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేశాము. అయితే దాంట్లో మీకేదైనా ఇబ్బందులుంటే, ఆ మొడాలిటీ మీకు సరిగా నచ్చకపోతే, రిఫైన్ చేయండి. దానిని రిఫైన్ చేసి, ఏ విధంగా మనం పరిష్కరిస్తామో , ఇంకా దానిని బెటర్ మెథడ్‌లో అమలుచేయడానికి ఆలోచన చేయాలి తప్ప, మొత్తం సిస్టమ్‌ను మార్చడం సరైంది కాదు. 50 వేల హ్యాబిటేషన్స్ ఉన్న ఇంత పెద్ద మొత్తం రాష్ట్రంలో ఒక్క ముఖ్యమంత్రిగారే వారానికి ఒకసారి చేపట్టే ఈ యాత్రలతో మనకు సమస్యలు పరిష్కారం కావు. మనం ఈనాటి పరిస్థితిని ఒకసారి చూస్తే, ఎం.ఆర్.ఓ. గాని, ఎం.డి.ఓ. గాని దొరకడం లేదు. ఏ అధికారి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. రెండు, మూడు నెలలకు ఒకసారి గ్రామాలకు వెళ్లేటటువంటి కార్యక్రమం మీరు ఏదైనా చేపట్టే ప్రయత్నం చేస్తారా? ఇప్పటికి పది నెలలు అయింది. మీకు అనుభవం వచ్చి ఉంటుంది. ఈ రాష్ట్రంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నట్లుగా మీరు భావిస్తున్నారు. లేకపోతే ఆల్టర్‌నేటివ్ ప్రోగ్రామ్ ఏదైనా ఆలోచిస్తున్నారా? లేకపోతే ఈ కార్యకమాన్నే కొనసాగించాలనుకుంటున్నారా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఒక రకంగా దేవేందర్‌గౌడ్ గారు వేసిన ప్రశ్నలోనే సమాధానం వచ్చింది. తొమ్మిది సంవత్సరాలపాటు జన్మభూమి పేరుతో మేము గ్రామ గ్రామానికి వెళ్లి అందరి అధికారులను పెట్టి చాలా కృషి చేశాము అనే మాట అన్నారు. వాస్తవం అది. కృషి చేసినా కూడా చాలా ప్రాబ్లమ్స్ అలాగా ఉండిపోయాయి అని వారే అంగీకరిస్తున్నారు. కనుక అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రాజీవ్ పల్లెబాట పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమం వల్ల ఈ రాష్ట్రంలో సమస్యలే లేకుండాపోయాయి అనేటటువంటి భావన ప్రభుత్వానికి లేదు. అది ఒక gesture. నేరుగా ప్రజల దగ్గరకు వెళ్లి ఒక నాయకుడు ప్రజలతో సంబంధం పెట్టుకుని, వారు చెప్పే మాటలు విని, సాధ్యమైనంత వరకు ఏ శాఖకు సంబంధించినటువంటి దరఖాస్తులను ఆ శాఖకు పంపించి, మీరు కొంచెం యాక్టివేట్ అవ్వండి అని వారికి చెప్పడం జరుగుతున్నది. అంతేకాకుండా, ప్రత్యేకంగా ప్రణాళిక శాఖలో ఒక వింగ్

ఏర్పాటు చేసి, దానికి కొంత budgetary support ను ఇచ్చి, సాధ్యమైనంత వరకు ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నాము. ఈ పది నెలల్లో మా దృష్టికి వచ్చిన సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయి అని చెప్పడం సాధ్యం కానటువంటి మాట. అలా పరిష్కారం అవుతుందని ఎవరు ఊహించినా, అది ధర్మం కాదు. అధ్యక్షా, జనరల్‌గా ఇక్కడ ఒక ప్రశ్న వస్తే కాని కాగితాలు ముందుకు కదలవు అని వారికీ తెలుసు.

ఉ.8.40

కొంత పరిష్కారం. అంతకు ముందు కట్టకట్టి మూల పెట్టిన దరఖాస్తులన్నీ, ఏ గౌరవ సభ్యులైనా ప్రశ్న వేస్తే డిలే అయితే, అయ్యో, ఏం చెప్పాలని ఆఫీసర్సు సందేహిస్తారు. రాజీవ్ పల్లెబాట అనేది ఒక వినూత్న ప్రయోగం. ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే, అధికార యంత్రాంగంలో కదలిక వచ్చి, స్థానికంగా ఉండే చిన్న చిన్న సమస్యలను వాళ్లే పరిష్కారం చేసి, ఇంకా ఏమైనా ఉంటే వాటిని సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కారం చేశామని చెప్పి, ఇలా ఎల్లవేళలా కొనసాగే కార్యక్రమం ఇది. సమస్యలు చాలా ఉన్నాయి. కోకొల్లలుగా ఉన్నాయి. వాటన్నింటినీ 10 నెలల సమయంలోనే పూర్తి చేయడం సాధ్యం కాదు. కాని పరిష్కారం చేయాలనే చిత్తశుద్ధితో ఈ ఆలోచన, ఈ కార్యక్రమం వెనక ఉంది. అది ప్రజలకు తెలియాలి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, రాజీవ్ పల్లెబాట సందర్భంగా ముఖ్యమంత్రి గారు 25 బాటలు వేశారు. వీటిలో ఎన్ని విజ్ఞాపనలు వచ్చాయి. శాఖలకు ఏమి కేటాయించారు? ఎన్ని పురోగతిలో ఉన్నాయి? రాజీవ్ పల్లెబాటలో పెండింగు ఎన్ని ఉన్నాయి? అలాగే, ముఖ్యమంత్రి గారి పర్యటనలో అయ్యే ఖర్చు స్థానిక సంస్థల పైన, సంబంధిత జిల్లా పరిషత్తుల మీద ఆ భారం పడుతోంది. అడ్వర్‌టైజ్‌మెంట్సు, హెలికాప్టర్ల ఖర్చు ఈ పల్లెబాట సందర్భంగా ఎంత అయింది? ఈ పల్లెబాట సందర్భంగా ముఖ్యమంత్రి గారు చాలా పాలసీ స్టేట్‌మెంట్సు ఇస్తున్నారు. గోదావరి మీద ఖమ్మం జిల్లా దుమ్ముగూడెం వద్ద ప్రాజెక్టు కట్టి, దానిని రాజీవ్ సాగరుగా మార్చి 3 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. పోలవరాన్ని ఇందిరాసాగరుగా మార్చి, మార్చినెలలో పూర్తి చేసి, సోనియా గాంధీ గారితో ప్రారంభిస్తామని అన్నారు. గోదావరి జలాలను కృష్ణాకు, కృష్ణా జలాలను గోదావరికి మళ్లిస్తామన్నారు. అట్లాగే కృష్ణా డెల్టాకు నీరిస్తామన్నారు. నాగార్జున సాగరు ప్రాజెక్టు కింద ఖమ్మం జిల్లాలో ఒక పంటకు కూడా నీళ్లు రాలేదు. ముఖ్యమంత్రి గారు ఇలా పాలసీ స్టేట్‌మెంట్సు ఇస్తున్నారు. శ్రీశైలం రిజర్వాయరులో 500 టిఎంసి నీళ్లు ఉన్నప్పటికీ పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు రిజర్వాయరు నించి 55 టింఎసిల నీళ్లు ముఖ్యమంత్రి గారి జిల్లాకు వెళ్లాయి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, యువ మిత్రులైన శాసన సభ్యులు దీనికి సంబంధించి రెలెవెంట్‌గా ఏమైనా ప్రశ్న వేస్తే వెంటనే సమాధానం చెబుతాను. ఒక ప్రశ్న వేశారు. టోటల్ నెంబరాఫ్ పిటిషన్సు ఎన్ని అన్నారు. 24 మార్చి వరకు 48, 191 పిటిషన్సు వచ్చాయి. వీటినన్నిటినీ కంప్యూటరైజ్ చేసి టేకప్ చేసి, డిఫరెంట్ డిపార్టుమెంట్సుకి పంపించి, మనమే మానిటర్ చేయాల్సినవి ఏవైనా ఉంటే చూసి, బైఫర్‌కేషన్ జరిగేక no.of petitions addressed 39,364. No.of petitions under progress 5,111, no.of petitions pending 3,716, per centage of petitions addressed నేను ఇందాక చెప్పాను, 1,048 హామీలు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీలలో 598ని పూర్తి చేయడం జరిగిందనే మాట.

రెండవది, ముఖ్యమంత్రి గారు రాజీవ్ పల్లెబాటలో గాని, తదితర పర్యటనలలో గాని, హైదరాబాదులో గాని, శాసన సభ సమావేశాలు జరగని సమయంలోగాని విధానపరమైన ప్రకటనలు చేయడం అనేది వారికి రాజ్యాంగ రీత్యా ఉన్న సంపూర్ణ హక్కు. ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఇలా చేయాలి, ఇలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి అని అనుకుంటున్నాము అని చెప్పే హక్కు ముఖ్యమంత్రి గారికి ఉంటుందంటే గౌరవ సభ్యులు కూడా నాతో ఏకీభవిస్తారని అనుకుంటున్నాను. అనేక కార్యక్రమాలు గతంలో గాని, భవిష్యత్తులో గాని ప్రభుత్వాలు ఆలోచన చేస్తాయి. అయితే చెప్పగానే అన్నీ అయిపోతాయని, అప్పటికప్పుడు బేరీజు వేసుకోవడం సాధ్యం కాదు. గతంలో కూడా ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి, ప్రజలకు మేలు చేయాలనే తలంపుతో అన్నీ

చేశారు. అన్నీ పూర్తి అయినాయని వారు కూడా చెబుతారని నేను అనుకోను. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే రీతిలో కార్యక్రమాలు చేపట్టాలి.

(ఈ దశలో గౌ.సభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు రెండుచేతులతో రెండు ప్లకార్డులు ప్రదర్శిస్తూ లేచి నిలబడ్డారు.)

ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు మీరు. అటువంటివి లేకపోతే మీకు రోజు జరగదు. అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయంలో తమరు ఎన్నిసార్లు రూలింగు ఇచ్చినా వారు ప్రదర్శిస్తున్నారు. ఒక చేతితో కాకుండా రెండు చేతులతో రెండు కార్డులు పట్టుకున్నారు ఉత్సాహంగా.

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట): ఆయనేం ఉరితాళ్లు తీసుకురాలేదు.

(శ్రీ ఇ. దయాకర రావు నుండి అంతరాయం)

శ్రీ కె.రోశయ్య : జనం మీ అందరికీ కలిపి ఉరితాడు వేసిన సంగతి మీరు మరిచిపోయినట్టున్నారు. అధ్యక్షా, దయకర రావు గారు ఇది ప్రశ్నోత్తరాల సమయం అని, సభాపతి గారి అనుమతి తీసుకున్నాకనే ఉప ప్రశ్న వేయాలనే సంప్రదాయాన్ని కూడా ఇన్నేళ్లలో నేర్చుకోకుండా ఉంటే ఇలాంటి వాతావరణాన్నే సృష్టిస్తారు. ఎన్ని సార్లు చెప్పినా అర్థం కాదు.

(గౌ. సభ్యులు శ్రీ ఇ. దయాకర రావు నుంచి అంతరాయం)

MR. SPEAKER: It is not proper, కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : నన్ను ఆదేశించవలసింది సభాపతి గారు. వారి ఆదేశాలనే గాని, మీ ఆదేశాలను ఖాతరు చేయాల్సిన అవసరం నాకు లేదు. సభాపతి ఏ రూలింగు ఇస్తారో దానికి లోబడి ప్రవర్తించే ఆనవాయితీ, గౌరవం కలిగిన ప్రతినిధిగా నేను మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, ఏ విధంగా హామీలు ఇస్తే ... (శ్రీ ఇ. దయాకర రావుని ఉద్దేశిస్తూ) మీరు మాట్లాడండి. మీరే మాట్లాడండి.

మిస్టర్ స్పీకర్ : వినండి. మినిస్టరు గారు రిప్లయి చేసే వరకు, అది పూర్తి అయ్యేవరకు, there should be silence. మీరు మధ్యలో మాట్లాడుతూ డిస్టర్బు చేస్తే ఎట్లా? This is not proper.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సమయాన్ని జాగ్రత్తగా వాడుకోవాలని అనేకసార్లు మాట్లాడుకున్నాం. ఇది పదిలంగా వాడుకోవడమా? కొన్ని మాటలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. రన్నింగ్ కామెంటరీ చేస్తూ వుంటే, మరల వాటికి జవాబు చెప్పే ప్రశ్న ఎక్కడుంటుంది? ఉమామహేశ్వర రావు గారికి మనవిచేస్తున్నాను.

వెళ్లిన చోట హామీ ఇవ్వడం అంటే అది ప్రభుత్వ విధి . ముఖ్యమంత్రి గారు విధానపరమైన హామీలు ఇస్తే, అవి ఒక రోజులోనో, ఏడాదిలోనో అయ్యేవి కాకపోయినా, దీర్ఘకాలిక ఆలోచనతో ప్రజలకు చెప్పే అభిప్రాయంతో సమీకృతమైన ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : స్పీకర్ సార్, మేము స్పెసిఫిక్‌గా అడిగేము. ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో ఎక్కడైనా తిరగవచ్చు. ఏ కార్యక్రమమైనా చేపట్టవచ్చు. అది వారు చేయాల్సిన అవసరం ఉంది. దానిని నేను క్వశ్చన్ చేయడం లేదు. తప్పకుండా వారు ప్రజల మధ్య ఉండాలి.

అయితే రాష్ట్రంలో చిన్న, పెద్దా అన్నీ కలుపుకుని 57 వేల హేబిటేషన్స్ ఉన్నాయి. ఆ గ్రామాలలో కనీసం అధికారులు గ్రామస్థులకు దొరకరు. వివిధ కార్యక్రమాలు, అడ్మినిస్ట్రేటివ్ ప్రాబ్లెమ్స్ ఉంటాయి. వాళ్లను అడిగే హక్కు పేదవాడికి ఉంటుంది. అన్ని పనులూ చేయడానికి సాధ్యం కావు. జన్మభూమిలో అన్నీ కంప్లీట్‌గా పరిష్కారం కాబడ్డాయని నేను అనడం లేదు. కాని దాని మూలంగా పేదవాడికి వాళ్లను అడిగే హక్కు దొరికింది. ముఖ్యమంత్రి గారు ఎన్ని జిల్లాలు కవర్ చేశారు? ఎన్ని గ్రామాలకు వారు వెళ్లారు. ఎన్ని గ్రామాలలో సమస్యలను పరిష్కరించామని మీరు భావిస్తున్నారు? ఈరోజు ఈ 294 మంది శాసనసభ్యులం, అధికార యంత్రాంగం అందరం కలిసి, వారం రోజులు తిరిగినా కూడా పరిష్కారం కావు. కనీసం ఏమి జరుగుతోంది అని తెలుసుకునే అవకాశం ప్రజలకు దొరికింది. It is first time. పేదవాడు యంత్రాంగాన్ని నిలదీసే హక్కుఉంది. దానిని మీరు హరించేశారు. దానిని మళ్లీ రివైవ్ చేసి, మంచి ఆలోచనతో అటువంటి ప్రోగ్రాము చేయడానికి మీ వద్ద ఎటువంటి స్కీము ఉంది? లేదూ, 5 సంవత్సరాలూ అదే బాట అంటూ తిరుగుదామా? లేక ప్రజల సమస్యలను పరిష్కరించుకుందామా?

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాజీవ్ పల్లె బాటలో ఇప్పటి వరకూ ఏఏ జిల్లాలలో ఎన్ని నియోజకవర్గాలలో పర్యటించారు? రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలూ పర్యటించడానికి కార్యాచరణ రూపొందించుకున్నారా? అయితే వాటి వివరాలేమిటి? రాజీవ్ పల్లెబాటలలో చాలా సమస్యలు వస్తున్నాయి, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

ఉ 8 . 50

అలాగే విశాఖపట్టణం జడ్‌పికి మంచినీటి పథకానికి నిధులు ఇస్తామనే ముఖ్యమంత్రిగారి హామీ అమలు జరుపబడలేదు . దీనిపై సరైన సమాధానం ఇప్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రాజీవ్ పల్లెబాట పేరుతో ముఖ్యమంత్రిగారు పర్యటన చేసిన సందర్భంగా గతంలో రెండు మూడు రకాల సమస్యలు ఉంటున్నాయి . డబ్బుతో సంబంధం లేకుండా వెంటనే పరిష్కారం అయ్యే సమస్యలు చాలా వస్తున్నాయి . డబ్బులు ఇచ్చి సత్వరం చేసేవి వస్తున్నాయి . మూడవది దీర్ఘకాలికంగా ఎక్కువ డబ్బులు చేసేవి ఉన్నాయి . వీటిక సంబంధించి విశ్లేషించి ముఖ్యమంత్రిగారు పర్యటించి వచ్చిన జిల్లాల్లో రెవ్యూ ఏర్పాటుచేశారా ? ఇది జిల్లా అధికారులు ఏర్పాటుచేసినట్లు లేదు . మా నల్గొండ జిల్లాకు కూడా వచ్చారు . రెవ్యూ ఏర్పాటుచేశారా ? అవి ఇంప్లిమెంట్ చేస్తున్నారా ? గతంలో జన్మభూమిలో లోపాలు లేవని ఎవరు అన్నా సరైనది కాదు . లోపాలు ఉన్నా అధికారంలో ఉన్న మంత్రులు ప్రజల వద్దకి వెళ్లే పరిస్థితి ఉంది . రాజీవ్ పల్లెబాట కూడా ఆ రకంగానే జరుగుతున్నది . ప్రజల వద్దకు ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళ్లడం మంచిది . వెళ్లడం ద్వారా పనులు జరుగుతాయి . అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వం దగ్గరకు అనేక అర్జీలు వస్తున్నాయి . రాజకీయ పార్టీలు, ప్రజా

ప్రతినిధులు కూడా ఇస్తున్నారు . దీనిపై జిల్లాలవారీ విశ్లేషణ కార్యక్రమం రూపొందించి చర్చిస్తారా అని తమద్వారా అడుగుతున్నాను .

కుమారి పి సుజాత : స్పీకర్ సర్, ముందు మాకు అవకాశం ఇవ్వాలి . మేము సిగ్నేటరీస్ కాబట్టి మాకు ముందు ఇవ్వకపోతే మేము అడుగదలచుకున్న ప్రశ్నలు వారే అడుగుతారు కదా ? అధ్యక్షా, ఈ రాజీవ్ పల్లెబాట ముఖ్యమంత్రిగారి ప్రచార కార్యక్రమమా లేక పరిపాలనా కార్యక్రమమా ? పరిపాలనకు సంబంధించి అయితే మంత్రులు గానీ, ఎంఎల్ఏలు గానీ అధికారులను గానీ అందులో ఏ విధంగా భాగస్వాములను చేయగలుగుతున్నారు ? ముఖ్యమంత్రిగారు పల్లెబాటలో పర్యటిస్తున్నపుడు, మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు, తప్పనిసరిగా కనిపించాలనే హంగామా కనిపిస్తున్నది . ఇందులో ఏ విధంగా భాగస్వామ్యం చేయగలుగుతున్నారు ? తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . రాజీవ్ పల్లెబాటకు తప్పకుండా వారానికి ఇన్నిసార్లు తిరగాలని ఏమన్నా అనుకున్నారా ? ఆ విధంగా అనుకుంటే ఉదాహరణకు వారానికి రెండుసార్లు అనుకున్నా ఆ విధంగా తిరగడంలేదు . ఒకవేళ తిరిగితే రెండు రోజులలకు 50 గ్రామాలు తిరుగుతారు . వారానికి 50 గ్రామాలయితే రాష్ట్రంలో 21 వేల 943 గ్రామ పంచాయతీలు ఉన్నాయి . అవన్నీ తిరగడానికి 4 సంవత్సరాల 2 మాసాలు పడుతుంది . ..... వినండి సార్ ..... రన్నింగ్ కామెంటరీ ఆపమని చెప్పండి . ఉదయం ఏమిటి సార్, రన్నింగ్ కామెంటరీ, ఈ విధంగా నాలుగు సంవత్సరాల 2 మాసాలు పడితే, గ్రామ ప్రజలు మళ్లా వారు ఎదురుచూస్తుంటారు, తిరిగి వారి దగ్గరకు వెళ్లడానికి 8 సంవత్సరాల 4 మాసాలు పడుతుంది . ఇంత ఎదురు చూడాలంటే ప్రజల సమస్యలు ఏ విధంగా తీరుతాయి అని మంత్రిగారిని అడుగుతున్నాను . ఎందుకంటే ఎవరికీ జవాబుదారీతనం లేదు . గవర్నమెంట్ .....

మిస్టర్ స్పీకర్ : మీరు టైం బాగానే క్యాలిక్యులేట్ చేసి చెప్పారు . మా టైం కూడా క్యాలిక్యులేట్ చేసి త్వరగా చెప్పండి .

కుమారి పి సుజాత : కేరింగ్ గవర్నమెంట్ అని ప్రాధాన్యతగా చెబుతున్నారు . ప్రజల పట్ల ఈ ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకున్నారు అని మంత్రిగారిని అడుగుతున్నాను . రాజీవ్ పల్లెబాట హామీల విలువ ఎంత ? హామీలు వేల కోట్లు దాటుతున్నాయి . బడ్జెట్‌లో నిధుల కేటాయింపు చూస్తే చాలా తక్కువగా ఇచ్చారు . వేలాది అప్లికేషన్లు జిల్లాల నుండి వస్తున్నాయి . ఈ హామీలు పూర్తిచేయడానికి నిధులు ఏ రకంగా సమకూర్చుకుంటున్నారు ? గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి హయాంలో జన్మభూమి చేసేప్పుడు అందరినీ భాగస్వాములను చేసి ఎక్కడికక్కడ ప్రజా సమస్యలు పరిష్కారం చేసేవారు . అటువంటిది జరగడంలేదు . ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలేదు . వారిటి పర్కిరించే ఆలోచన ఉందా ? జన్మభూమిలో ఇవ్వబడిన హామీల అమలుకు రెవ్యూ చేసే మెకానిజం ఉండేది . దీనిని ఏ విధంగా ఏర్పాటుచేస్తారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . థాంక్యూ .

శ్రీ కె రోశయ్య : అధ్యక్షా, మిత్రులు ఇద్దరు ముగ్గురు ఇప్పటివరకు ఎన్ని జిల్లాల్లో తిరిగారు ? ఎన్ని నియోజకవర్గాలు కవర్ చేశారు అనే వివరాలు కూడా అడిగారు . అన్ని జిల్లాలు తిరగడం అయింది . 46 కానిస్టిట్యుయెన్సీల గుండా ప్రయాణం చేశారు . ఒక కానిస్టిట్యుయెన్సీలో ఒక రూట్‌లో వెళుతుంటే అన్ని గ్రామాలు కవర్ కావని తమరికి తెలుసు . 126 మండలాలు కవర్ అయ్యాయి . మండలాలు కవర్ కావడం తప్ప, మండలాల ద్వారా ప్రయాణం చేశారు తప్ప మండలంలో ప్రతి గ్రామం కవర్ చేయడం సాధ్యం కాదు . 442 గ్రామాల గుండా ప్రయాణం చేశారు . దీనిని డిస్ట్రిక్ట్ లెవెల్ రెవ్యూ కమిటీ ప్రతిసారి కార్యక్రమం ఎట్లా జరుగుతున్నది ? హామీలు ఏవిధంగా అమలుజరుగుతున్నాయనేది రెవ్యూ చేస్తుంది . అన్ని సమస్యలు, అన్ని గ్రామాలలో పూర్తి చేయగలుగుతాము అనే

అపోహలు లేవు ఆరకంగా ప్రభుత్వం వైపు నుండి నేను సమాధానం చెప్పలేదు . ఏ కార్యక్రమం తీసుకున్నా జన్మభూమి గానీ, రాజీవ్ పల్లెబాట గానీ చాడా వెంకట రెడ్డిగారు వైజాగ్‌లో నీటి సమస్య తీర్చడానికి వేశారు, అది నగరబాట చర్చకు వచ్చినపుడు చెప్పవలసిన అంశం . పల్లెబాట వేరు, నగర బాట వేరు, ఏది ఏమైనా ప్రజా సమస్యలు చాలా వున్నాయి . మేము ఎంత శ్రమ చేసినా గతంలో కానీ ఈ రోజు కానీ అన్నీ పూర్తిచేస్తాము, రాజీవ్ పల్లెబాట ద్వారా ఏమీ ప్రోగ్రాం లేకుండా చేస్తాము అని కాదు . దయచేసి అర్థం చేసుకోవాలి . ముఖ్యమంత్రిగారు ఇంత శ్రమ తీసుకుని, ఎన్ని జిల్లాలు, ఎన్ని కానిస్టిట్యుయెన్సీలద్వారా పర్యటించి చేయాలని అనుకున్నా వారికి టైం లిమిట్ ఉంటుంది . అది ఆమెగారు కూడా లెక్కలు వేసి, శుభ్రంగా ఇన్ని రోజులు పడుతుంది అని చెప్పారు . ఇది ఒక మంచి ఉద్దేశ్యంతో తలపెట్టిన కార్యక్రమం నేను ఇందాకే చెప్పాను . ప్రభుత్వ యంత్రాంగంలో చైతన్యం తేవడానికి మంత్రిగారు వస్తున్నారు అంటే కొంత కదలిక ఉంటుంది . ముఖ్యమంత్రిగానే స్వయంగా వస్తున్నారు ఈ రోడ్‌గుండా ప్రయాణం చేస్తున్నారు అంటే ఆ ప్రాంత ప్రజల ఏ సమస్యలు పెండింగ్‌లో వున్నాయో, ఎన్ని సంవత్సరాల నుండి పెండింగ్‌లో వున్నాయో వారి దృష్టికి తీసుకువెళితే, దానిపైన కొంత చర్య ఉంటుంది అనే ఒక భయం, లేకపోతే ఆలోచన అధికారులలో కలుగుతుంది . అందువలన ఈ ప్రోగ్రాంకు సంబంధించినంతవరకు ఇది మృతసంజీవని కాదు . అన్నిటికీ ఇదే మందు అని చెప్పడానికి కాదు . కొన్ని సమస్యలు పరిష్కరించడానికి మేము ఎంపిక చేసుకున్న మార్గం . ఈ మార్గం ద్వారా రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో రాజీవ్ పల్లెబాట ద్వారా జరిగే కార్యక్రమం వలన ఇంతో అంతో మేలు జరిగి, పెండింగ్‌లో వున్న సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తాము .

MR. SPEAKER: Question No. 1892 (65) is postponed at the request of the Member.

డా ఎన్ జనార్ధన రెడ్డి : పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్‌కు ఆన్సర్ కూడా లేదు అధ్యక్షా .

మిస్టర్ స్పీకర్ : పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్‌కు ఆన్సర్ ఉండదు . It is postponed at the request of the Member.

( అంతరాయం )

డా ఎన్ జనార్ధన రెడ్డి : సార్, ఒకసారి లిస్ట్ అయిన తరువాత ఆన్సర్ వస్తుంది .

MR. SPEAKER: Yes, it is listed in the agenda but it is postponed at the request of the Member. When the question is taken up for discussion then the answer will be placed on the Table of the House.

DR. N. JANARDHAN REDDY: Sir, the answer has been received by the Assembly.

MR. SPEAKER: The listed question has been postponed at the request of the Member. When the question comes up again for discussion then the answer will be placed. Please take your seats.

{Interruptions from Hon'ble Members belonging to T.D.P.}

At the end of the sessions, if the postponed questions do not come up for discussion then answers will be sent to the Members. That is the procedure.

{Interruptions}

The question is postponed.
ఉ.9.00

( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: I am enlightening you the procedure that has been followed.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః సర్, గతంలో ఎప్పుడూ ఇట్లా జరగలేదు.

MR. SPEAKER: Kindly listen to me. If you want to get into an argument, I cannot help it.

{Interruptions}

The question is postponed at the request of the Member. The answer will be placed on the Table of the House when the question comes up for discussion.

{Interruptions}

Let us not waste the time on this issue.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఈ క్వశ్చన్ లిస్ట్ అయింది.

MR. SPEAKER: I have made the point very clear. There is no more on this. You wanted a clarification and I have given the clarification on the issue.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః సర్, ఇది హౌజేనా, ఎప్పుడైనా చరిత్రలో ఇట్లా జరిగిందా ?

MR. SPEAKER: If you want to get into an argument with the chair, what can I do? If you want the answer for the postponed question then it will be placed on the day when it comes up for discussion.

( తిరిగి అంతరాయం )

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః సర్, మెంబర్ ఇక్కడే వున్నారు, మంత్రి గారు ఇక్కడే వున్నారు, ముఖ్యమంత్రి గారూ ఇక్కడే వున్నారు, క్వశ్చన్‌ను ఎందుకు పోస్ట్‌పోన్ చేసారు సర్ ?

MR. SPEAKER: Janardhan Reddy garu, why are you getting so excited? The chair has set the record straight.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః సర్, నాకు మైకివ్వండి. ఇంత దుర్మార్గమైతే ఎట్లా సర్ ?

మిస్టర్ స్పీకర్ ః ఈ ప్రశ్న వేసిన మెంబరే రిక్వస్ట్ చేసారు.

## డైరెక్టరేట్లు, కమీషనరేట్లలో తెలంగాణా ఉద్యోగులు

ప్రశ్న నెం.77(1928)

శ్రీ డి.శ్రీనివాసరావు (చెన్నూరు) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) డైరక్టరేట్‌లు, కమీషనరేట్‌లలో తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉద్యోగుల శాతం చాలా తక్కువగా వున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే ఈ విషయంలో తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి ?

**ఆర్థిక మరియు శాఖా మంత్రి ( గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున )( శ్రీ కె.రోశయ్య ):**

(అ) రాష్ట్రపతి ఉత్తర్వులోని 14 (బి) పేరా క్రింద, రాష్ట్రపతి ఉత్తర్వును శాఖాధిపతుల కార్యాలయాలు, కమిషనరేట్‌లలోని పదవులకు వర్తించవు. రాష్ట్ర వ్యాప్త ప్రాతిపాదిక పైన రిక్రూట్‌మెంట్ చేయడమవుతుంది.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ డి.శ్రీనివాసరావు : అధ్యక్షా, నేను పంపించిన ప్రశ్న " డైరక్టరేట్‌లు, కమీషనరేట్‌లలో తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉద్యోగుల శాతం చాలా తక్కువగా వున్న విషయం వాస్తవమేనా ? " అని అడిగితే, మంత్రిగారు సభను ప్రక్కదోవ పట్టించే విధంగా సమాచారం ఇచ్చినట్లుగా నేను భావిస్తున్నాను. అసలు డైరక్టరేట్‌లలో ఎంత మంది వున్నారు ? తక్కువ మంది వున్నారా, ఎక్కువ మంది వున్నారా ? ............

( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: This is a very bad practice. The question is postponed at the request of the Member. క్వశ్చన్ వేసిన మెంబర్ యొక్క కోరిక మేరకు ఇది పోస్ట్‌పోన్ అయింది. మళ్లీ పోస్ట్ అవుతుంది.

డా. ఎన్.జనార్ధన రెడ్డి : సర్, మీకు ఆన్సర్ వచ్చింది కదా .

MR. SPEAKER: You should know the procedure.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Speaker sir, the question No. 1928 is very important.

MR. SPEAKER: Are you aware of the rules? If you are not aware of the rules, I cannot help.

( తిరిగి అంతరాయం )

What is this? Every thing becomes an issue for you. నేను ఏమి చెప్పానో విని అర్థం చేసుకోండి. మీరు ఇట్లా ప్రతీదీ ఇస్యూ చేసేసి, తరువాత మాది అది రాలేదు, ఇది రాలేదని అంటే ఎట్లా ? The question is postponed at the request of the Member. Even if it does not come up for discussion in the House, the answer will be given to the Members. That is very clear. సభ్యుల రిక్వెస్ట్ మేరకే ఆ క్వశ్చన్ పోస్ట్‌పోన్ అయింది.

SRI CH. RAJESWARA RAO (Siricilla): Speaker sir, I am on a point of order.

MR. SPEAKER: I have made it very clear. What is your point of order?

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావు : అధ్యక్షా, రూల్ 47ను దయచేసి ఒకసారి పరిశీలించండి. " A Member may, by notice given at any time before the meeting for which his question has been placed on the list, withdraw his question with the consent of the Speaker, or postpone it to a later day to be specified in the notice and

on such later day the question shall be placed on the list after all questions which have not been so postponed

Provided that a postponed question shall not be placed on the list until two clear days after expired from the time when the notice of postponement has been received by the Secretary.

Provided further that the Member shall not seek postponement of his question on any of the lists of the last three days of the meeting. "

MR. SPEAKER: The issue is very clear. As per the rules, the Member has requested for the postponement of the question. He is well within his rights. He sought for the postponement, which has been granted. Since the Member could not attend, he has requested for the postponement. Your interest is that the answer should be placed before the House, for which I have made myself very clear.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః సర్, ది మెంబర్ ఈజ్ దేర్.

శ్రీ వై.రామకృష్ణుడు (తుని) ః అధ్యక్షా, క్వశ్చన్స్‌ను పోస్ట్‌పోన్ చేసుకునే హక్కు మెంబర్స్‌కు వుంది, దానిని కాదని అనడం లేదు. అట్లాగే తమరికి పోస్ట్‌పోన్ చేసే అధికారం కూడా వుంది, దానిని కూడా కాదని అనడం లేదు. అయితే ఇక్కడ కాంటెక్స్ట్ ఏమిటి ? దాదాపు వారం 10 రోజుల నుంచి ప్రభుత్వం యొక్క ఎక్సైజ్ పాలసీ గురించి మేము అడుగుతున్నాము. అట్లా అడుగుతున్న సందర్భంలో క్వశ్చన్ వచ్చింది. ఎక్సైజ్ పాలసీ మీద స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. ఇప్పుడు క్వశ్చన్ వచ్చింది. ఈ క్వశ్చన్ వచ్చిన సందర్భంలోనైనా గవర్నమెంట్ క్లారిటీతో వస్తారనుకుటే ఈ క్వశ్చన్‌ను కావాలని పోస్ట్‌పోన్ చేయించుకున్నారు.

ఇక్కడ ముఖ్యమంత్రి గారున్నారు, ఆన్సర్ చేసే రఘువీరా రెడ్డి గారున్నారు. వారందరూ ఇక్కడే వుండి, గవర్నమెంట్ ఎక్సైజ్ పాలసీ గురించి ఎందుకు చెప్పలేరు ? ఎక్సైజ్ పాలసీ గురించి ఎందుకు పోస్ట్‌పోన్ చేయిస్తున్నారు ?
ఉ.9.10

శ్రీ కె. రోశయ్య: పెద్దలు రాజేశ్వరరావుగారు మన రూల్ ప్రొసీజర్ చదివి వినిపించారు. అందులో వేరే అర్థం వచ్చేటట్లు ఏమీ కనబడలేదు. లాస్ట్ పేరా చూసినా కూడా రూల్ 47 "provided further that the Member shall not seek postponement of his question, on any of the lists of the last three days of the Meeting." ఈ రోజు నాలుగవ రోజు. మూడవ రోజు కాదు. నిబంధనల ప్రకారంగా మనకు తెలుసు. మనందరం కూర్చొని బి.ఏ.సిలో నిర్ణయించుకున్నాము. నిర్ణయం ప్రకారంగా 31వ రోజు చివరి రోజు. రాజేశ్వరరావుగారు చెప్పిన నిబంధన దానికి అడ్డం రాదు. ఈ సభలో ఎన్నో సందర్భాలలో గతంలో కానీ, వారు వచ్చిన తరువాత కానీ ప్రశ్నలు వేసి విత్‌డ్రా చేసుకున్న మెంబర్స్ ఉన్నారు. దానికిగాను సబ్జెక్ట్స్ ఉన్నాయి. మెంబర్ తమ ప్రశ్న పోస్ట్‌పోన్ చేయమని అడిగారు. వారి రీజన్స్ ఏమిటోనేను చెప్పలేను. జనార్ధనరెడ్డిగారు ఒకటికి నాలుగుసార్లు దుర్మార్గం, దుర్మార్గంఅని ఎవరిని ఉద్దేశించి అంటున్నారు. నాకు అర్థం కావడం లేదు. శాసనసభలో నిబంధనలకు అనుగుణంగా, కార్యక్రమాలు నడుపుకోవడం దుర్మార్గం అవుతుందా? శాసనసభ సమావేశాల్లో టి.డి.పి మిత్రులు వేసిన ప్రశ్నలు కొన్ని సందర్భాల్లో విత్‌డ్రా చేసినవి ఉన్నాయి. గౌ.నీయులు రామకృష్ణుడుగారు స్పీకర్‌గా పని చేసినప్పుడు ఎన్నో సందర్భాల్లో ఎందరో అడిగిన ప్రశ్నల పోస్ట్‌పోన్‌మెంట్‌కి అంగీకరించారు. అసలిక్కడ క్వశ్చన్ వేసింది ఒక సభ్యుడు , ఆ సభ్యుడు అభ్యంతరం పెట్టడం లేదు. అతను సభలో ఉండవచ్చు. పోస్ట్‌పోన్‌మెంట్ అడిగిన తరువాత సభలో రాకూడదని ఉందా? నిబంధనలకు అనుగుణంగా జరిగిన పోస్ట్‌పోన్‌మెంట్ విషయంలో ఈ రభస, వాదోపవాదాలు అవసరం లేదు. తమరు పోస్ట్‌పోన్‌మెంట్‌కి అనుమతించారు. మీరు క్లియర్‌గా చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను శిరసావహించి నడుచుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః మెంబర్స్‌కి, పోస్ట్‌పోన్ చేయించుకునే అధికారం ఉంది. దానిని క్వశ్చన్ చేయడం లేదు. ఎప్పుడు తిరిగి వస్తుందని అడిగే హక్కు మాకు ఉంది. రూల్స్ ప్రకారంగా, చూస్తే, రెండు రోజుల తరువాత అంటే, 30వ తేదీ అప్రాప్రియేషన్ బిల్లు వస్తుంది. 31వరోజు ఫ్రీడే అవుతుంది. తమరికి తెలుసు. ఎలా అవుతుంది? ఒక్కసారి లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌ని చెప్పమంటున్నాను. రాదూ, రావడానికి వీలులేదనేది ప్రభుత్వ ఆలోచన. ఇది చాలాముఖ్యమైనది. ఎక్సైజ్ పాలసీకి సంబంధించింది. మెంబర్ విత్‌డ్రా చేసుకోవడానికి వారు ఎందుకు ప్రయత్నించారు. దీని మీద ఎందుకు జవాబు చెప్పడం లేదు. స్టేట్‌మెంట్ ఎందుకు ఇవ్వడం లేదు. మొన్న బి.ఏ.సిలో స్టేట్‌మెంట్ అడిగాము. ఇప్పటికీ ఇవ్వలేదు. వారం రోజుల నుండి గొడవ అవుతోంది. ఏదో రూపంలో క్వశ్చన్ వచ్చిందంటే, పోస్ట్‌పోన్ చేయించుకున్నారు. ఈ హౌజ్ మీద నమ్మకం లేదని అనుకుంటున్నాము. ప్రభుత్వం చెప్పాలి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు)ః పాయింటాఫ్ ఆర్డర్.........

మిస్టర్ స్పీకర్ః మీ పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటి?

SRI N. KIRANKUMAR REDDY: Sir, Rule 52(1) says, "A question shall not be published before it has been answered in the Assembly or if it has been dis-allowed by the Speaker." 52(2) says, "Answers to question which Minister proposed to give in the Assembly shall not be published or released for publication, until the answers have actually been given , or given on the Floor of the Assembly or laid on the Table of the House." Here it is a clear case that the Member has asked for postponement of his question. It is also very clear that the Telugu Desam people are creating disturbance in the House. వారు సిగ్నిటరి కాదు. వారికి సంబంధించిన క్వ శ్చన్ కాదు.ఆ మెంబర్‌కి విత్‌డ్రా చేసే రైట్ ఖచ్చితంగా ఉంది. వారికి ఏమి సంబంధం? మెంబర్ ప్రశ్న వేశారు. వారే విత్‌డ్రా చేసుకున్నారు. వారెవరు అడగడానికి? కేవలం సమయం వృధా తప్ప మరొకటి కాదు. సమయం వృధాకి ఇదొక ఉదాహరణ. ఇది మంచి పద్ధతి కాదు.

మిస్టర్ స్పీకర్ః ఎక్సైజ్ పాలసీ మీద మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః ఇది అనవసరం. వారి మాటలు మా నోటి ద్వారా రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఉదయం 7.30 ని.లకే వచ్చాను. దీనికిగాను బ్రీఫింగ్ తీసుకొని తయారుఅవ్వడం జరిగింది. సభ్యులు పోస్ట్‌పోన్‌మెంట్‌కి అడిగిన తరువాత నేను చేయగలిగింది ఏమీ లేదు. ఈ పాలసీ క్రింద మూడు రోజుల క్రితమే స్టేట్‌మెంట్ రెడీగా పెట్టాను. తమరిని నాలుగైదు సార్లు అడిగాను. మీరు ఎప్పుడు సమయం ఇస్తే అప్పుడే స్టేట్‌మెంట్ ఇవ్వడానికి రెడీగా ఉన్నాను. టైమ్ మ్యానేజ్ కావాలి. ఉన్న సమయంలో ఎక్కువ అంశాలు తీసుకురావడానికి ప్రతిపక్షాలు ప్రయత్నం చేయాలి. అన్‌నెసెసరీగా వారు లూజ్ చేస్తున్నారు. ఇప్పుడు 20 నిమిషలు సమయం వృధా చేశారు. టైమ్ రెగ్యులేట్ చేసుకుంటే తమరు ఎప్పుడు సమయం ఇస్తే, అప్పుడే పాలసీ స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః తమరికి తెలుసు. ప్రొవిజో ప్రకారంగా రెండు మూడు సార్లు ఈ ప్రశ్న పోస్ట్‌పోన్ అయిందని మా సభ్యులు చెబుతున్నారు. రెండు మూడు సార్లు అయింది. ఒకసారి ఫరవాలేదు, రెండు, మూడు, నాలుగుసార్లు అంటే అర్థం ఏమిటి? మంత్రిగారు మాట్లాడుతూ, నేను అంతా బాగా రెడీగా ఉన్నానని అన్నారు. కాకపోతే హౌజ్‌లో రాకుండా ఉండే పద్ధతిగా అన్నట్లు అంటున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. మేము కామ్‌గా కూర్చుంటాము. వారిని చెప్పమనండి

MR. SPEAKER: Let us decide on that after completion.

శ్రీ వై. రామకృష్ణుడుః  ఈ క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పమనండి.  వారి చేతిలో రెడీగా ఉంది. ఇవ్వమనండి.  ఎవరు అడ్డుకుంటున్నారు?  ప్రభుత్వాన్ని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: Government is clear.  They are ready to answer.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః  రామకృష్ణుడుగారు 5 సంవత్సరాలు స్పీకర్‌గా ఉన్నారు.  5 సంవత్సరాలు లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గా ఉన్నారు.  వారికి తెలియకుండా మాట్లాడడం లేదు.  స్టేట్‌మెంట్ ఇవ్వమని అంటున్నారు.  తమరి నుండి డైరెక్షన్ లేకుండా నేను ఏ విధంగా స్టేట్‌మెంట్ ఇవ్వాలి.  తమరు ఎప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వమంటే అప్పుడే ఇస్తాను.  రామకృష్ణుడుగారు డైరెక్షన్ ఇస్తే నేను ఇవ్వను.  I give information only on the direction of the Speaker.  Let him know his limits.

MR. SPEAKER: I can't get into argument.  He will take it up.  రామకృష్ణుడు గారూ దయచేసి కూర్చోండి.  I have to find time and take it up.  నేను చెప్పానుకదా?

శ్రీ  వై. రామకృష్ణుడుః  ప్రభుత్వం చేసిన తప్పుడు పనులన్నీ తమరి మీద రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు.  తమరు క్లియర్‌గా డైరెక్షన్ ఇవ్వండి.  క్వశ్చన్ అవర్ తరువాత ఇస్తామని చెప్పండి.

MR. SPEAKER: I have been making it very clear. The Agenda is there.  We have already agreed. ఈ రోజు టేకప్ చేద్దామని నిర్ణయం చేసుకున్నాము.  తప్పకుండా తీసుకుందాము.  దీనికోసం అరగంట చర్చ ఎందుకు?  Every thing is in the Agenda.

ఉ.9.20

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :-  అధ్యక్షా, రామకృష్ణుడు గారు ఉపయోగించిన భాష Let him withdraw it. తప్పుడు పనులా, తప్పుడు భాషా? వారేమి మాట్లాడుతున్నారు.  What is this,  Let him withdraw.   మేము స్టేట్‌మెంట్ ఇవ్వడానికి తయారుగా ఉన్నామంటే,  మీరు (ప్రతిపక్షం)  టైమ్ వేస్ట్ చేసుకొంటూ, ఇస్యూస్‌ని తెచ్చుకోవడం చేతకాక, తెచ్చుకొనే యోగ్యత లేక....

(అంతరాయం)

MR.SPEAKER : Nothing more on this.

శ్రీ డి.శ్రీనివాసరావు :- అధ్యక్షా, తెలంగాణా ప్రజల మనోభావాలకు సంబంధించిన  ప్రశ్నపై మాట్లాడడానికి గం. 9.30ని.లలోపు అవకాశం ఇస్తే, ఎక్కువ మంది సభ్యులు క్లారిఫికేషన్స్ అడిగితే, తెలంగాణా ప్రజలకు న్యాయం జరుగుతుందనే బాధతో, ప్రధాన ప్రతిపక్షం వారు అడ్డు పడుతున్నట్లుగాను, సభా సమయం వృధా చేస్తున్నట్లుగానూ భావిస్తున్నాను.  వారు అధికారంలో ఉన్నప్పుడు చేయలేదు.  610 జీ.ఓ.ని యింప్లిమెంట్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు.  తెలంగాణా ప్రజల హక్కుల గురించి తెలియజేసి, సంసిద్ధంగా ఉన్న ప్రభుత్వం నుండి పొందాలని మేము ప్రయత్నం చేస్తున్న దాన్ని, ప్రతిఘటించడానికి ఈ సభా సమయాన్ని వారు వృధా చేస్తున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, డైరెక్టరేట్‌లు, కమీషనరేట్ లలో తెలంగాణా ప్రాంతంకు చెందిన ఉద్యోగుల శాతం చాలా తక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా అని ప్రశ్నిస్తే, ఆసలు ఆ శాతం ఇంత ఉంది, అంత ఉందని చెప్పాలి. అది చెప్పకుండా, సభని తప్పుద్రోవ పట్టించే విధంగా 'ఈ ప్రశ్న ఉత్పన్న ం కాదు అని చెప్పారు. తెలంగాణా ప్రజల హక్కులను ప్రక్కద్రోవ పట్టించే విధంగా సమాధానం చెపుతున్నారు. వారు ఇచ్చిన సమాధానంలో, పేరా 14 రాష్ట్రపతి ఉత్వర్వులో, ఏ ఉత్తర్వుల ద్వారా తక్కువ, ఎక్కువ ఉందని నేను అడగడం లేదు. ఎంత ఉందని సభని అడిగితే వారు సమాధానం సరిగా చెప్పలేదని విజ్ఞప్తి చేస్తున్నాను. 18.10.1975నాడు సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు వచ్చాయి. అలాగే,ఆంధ్ర ప్రదేశ్ లోని హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్, రాష్ట్ర స్థాయి లో సమ న్యాయాన్ని పాటించి, జనాభా ప్రాతిపదికన, తెలంగాణాలోని 40శాతం ప్రజలకు దక్కాల్సి ఉంది. అలాగే, ఆదేశాల్లోని పేరా 14 ప్రకారం, రాష్ట్ర సచివాలయాన్ని, రాష్ట్ర స్థాయి శాఖాధిపతుల కార్యాలయాలను, స్థానిక రిజర్వేషన్స్‌ల నుండి మినహాయింపు ఇచ్చిన మాట నిజమే. అయినప్పటికీ, రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం, జారీ చేసిన జి.ఓ. 728 పేరా 11 ప్రకారం ఫేర్ షేర్ సూత్రం ప్రకారం తెలంగాణా ప్రాంతానికి 40 శాతం ఉద్యోగాలు దక్కలేదు, దక్కలేదు, దక్కలేదని తెలియజేస్తున్నాను.

ఆర్టికల్ 371 (డి) ప్రకారం చూసినా, 40 శాతం, సమాన న్యాయం జరగాల్సిన విషయం సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. పై ఆఫీసుల్లో ఫేర్ షేర్ పాటించకపోవడం వల్ల, తెలంగాణా ప్రాంత ఉద్యోగులకు నష్టం జరుగుతోందని గుర్తు చేస్తున్నాను. డిపార్ట్‌మెంట్ వైజ్‌గా చూస్తే , యోగా,ధ్యాన పరిషత్ శాఖలో టోటల్ 50 ఉద్యోగులకు గాను, కేవలం 20 మంది ఉద్యోగులు మాత్రమే తెలంగాణా వారు ఉన్నారు. అలాగే, Board of Intermediateలో 116 మంది LDC లకు గాను కేవలం 30 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా 52 మందికి రావాల్సి ఉంది. ఎన్.జి.ఓ. ల విషయానికి వస్తే, 177 మంది ఉద్యోగస్థుల విషయానికి వస్తే, కేవలం 52 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా 72 ఉద్యోగులకు రావాల్సి ఉంది. Director General of Fire Services లో 6 గురు ఉద్యోగులు ఉంటే, ఆ ఆరుగురు ఉద్యోగులు రాయలసీమ, ఆంధ్రా ప్రాంతాలకు సంబంధించిన వారే అని తెలియజేస్తున్నాను. Civil Supplies Department లో 34 మంది ఉంటే, కేవలం 7గురు మాత్రమే తెలంగాణా వారు ఉన్నారు. ఇలా చెప్పుకొంటూపోతే ప్రతి శాఖలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. ముఖ్యంగా రాష్ట్రపతి ఉత్తర్వులు ఇచ్చినప్పుడు కేవలం 52 మాత్రమే HOD's ఉండేవి. కమీషనరేట్ ఉంది. గత ప్రభుత్వాలన్నీ 204 రాష్ట్రస్థాయి కార్యాలయాలుగా పెంచిన విషయం సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. దానిని తప్పు పట్టడం జరుగుతోంది. ఉదాహరణగా చూస్తే, Municipal Corporation of Hyderabad, HUDA, Q.Q.S.U.D.A, ఇవన్నీ రాష్ట్ర స్థాయి కార్యాలయాలు ఏవిధంగా ఔతాయని అడుగుతున్నాను. గిర్‌గ్లాని గారి రిపోర్టు లో 204డిపార్ట్‌మెంట్‌లను, 102 డిపార్ట్‌మెంట్‌లుగా గుర్తించారు. మిగతా వాటిని ఎప్పటిలోపు జోనల్ స్థాయికి తీసుకువస్తారో సూటిగా చెప్పాలి. హైదరాబాద్ మెట్రో బోర్డు, కూడా, రాష్ట్ర స్థాయి కార్యాలయాలు కావు. జోనల్ స్థాయి కార్యాలయాలుగా మార్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ పనికి ఈ విధంగా రాష్ట్ర స్థాయిలో చూస్తే, సచివాలయంలో 5004 మంది ఉద్యోగస్థులకు గాను, కేవలం 500 మంది మాత్రమే తెలంగాణా వారు ఉన్నారు. అది కేవలం 9శాతం గానే వస్తుంది. ఈ రోజు న్యాయంగా, ఫేర్ షేర్ వాటా ప్రకారం 2160 మంది ఉద్యోగాలు పొందాల్సి ఉండేది. గత కాలం నుండి తెలంగాణా యువకులకు అన్యాయం జరిగిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కమీషనరేట్‌లలో 134 ఉద్యోగాలు, డైరెక్టరేట్స్‌లో 16వేల ఉద్యోగాలు ఉన్నాయి. వాటిలో 2500 మాత్రమే తెలంగాణా ప్రాంతం వారు కేవలం 16% మాత్రమే.. 6400 మంది ఉండాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. చిట్టచివరగా ఈ రోజు కమీషనరేట్, డైరెక్టరేట్ స్థాయి కార్యాలయాలు, సచివాలయంలో, ఫేర్ షేర్ ద్వారా 40% వాటా లేకపోవడం వల్ల తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉద్యోగస్థులు అందులో లేకపోవడం వల్ల తక్కువగా ఉన్నందువల్ల, ఈ రోజు ప్రభుత్వం కీలకమైన పాలసీ మ్యాటర్స్‌పై నిర్ణయం తీసుకొనే సందర్భాల్లో, తెలంగాణా వారి మనోభావాలు

తెలిపే అధికారులు అక్కడ లేకపోవడం వల్ల తెలంగాణా ప్రాంతం వారికి అన్యాయం జరుగుతోందని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ద్వారా.........

( మైక్ కట్ చేయబడింది. )

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్నవేస్తే సరిపోతుంది. శ్రీనివాసరావు గారు కూర్చోండి.

SRI AKBARUDDIN OWAISI : Through you, I would like to ask the Minister. Question is one and answer is different. The question is, 'whether it is a fact that the percentage of employees in the Directorates and Commissionerates belonging to Telangana Region is very meager; and if so, the steps proposed to be taken in this regard? The Minister can say 'Yes' or 'No'. He can also give the percentage because the representation should be as per population. What the Presidential Order or the 610 GO says is that there should be equal representation. I am here to ask that representation should be given only to Telangana or only to Andhra or only to Rayalaseema. It should be given according to the population. Equal share should be given. I ask the Hon'ble Minister to say what is percentage of Telangana. It is a simple question.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, మిత్రులు శ్రీనివాసరావు గారు ప్రశ్నవేస్తూనే చాలా వివరాలు చెప్పారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- వారు ప్రశ్నవేశారు. మంత్రి గారు సమాధానం చెపుతున్నారు. ఇదేమిటని మీరంటే, మంత్రి గారు సమాధానం చెప్పాలా, వద్దా.

ఉ.9.30

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, వారు ప్రశ్న వేశారు. జవాబు చెప్పవలసి ఉంది. చాలా వివరాలు కూడా చెప్పాను. ఈ ప్రశ్నలో 304 కింద చర్చ విస్తృతంగా జరుగుతున్నది. తమరు అడిగిన అన్నిటికీ జవాబు చెప్పడానికి నేను తయారుగా ఉన్నాను. అధ్యక్షా, ఇది ఒక ప్రశ్నకు జవాబుగా, యస్, నో అని చెప్పి, రెండు అంకెలు చెప్పి తృప్తికరమైన సమాధానం చెప్పే ప్రశ్న కాదు. శ్రీనివాసరావు గారు చెప్పారు. డైరెక్టరేట్స్‌లోనూ, ఇన్ని హెడ్స్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్స్‌నూ అన్నిటినీ ఏర్పాటు చేయాలా? వీటి వల్ల, తెలంగాణాకు అన్యాయం జరగదా అని . నేను చెప్పగలిగేది ప్రభుత్వం తరఫున మాత్రమే. ప్రెసిడెన్షియల్ ఆర్డరులో ఉన్నటువంటి వాటికి సంబంధించి వ్యాఖ్యానం చేసేటువంటి తత్త్వం నాది కాదు. నేను అలా వ్యాఖ్యానం చేయను కూడా . అది వారికి కూడా తెలుసు ప్రెసిడెన్షియల్ ఆర్డరులో 14 – బి కింద హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్ అండ్ కమీషనరేట్స్‌కు అయ్యా . హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్స్ ఎన్ని ఉండాలనేది నిర్దేశించినట్లు లేదు. ఇప్పుడు ఉన్నటువంటి వాటితో అన్నింటితో కొత్తగా హెడ్స్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్స్‌ను క్రియేట్ చేయవద్దని క్రియేట్ చేసే పద్ధతిలో ఉండాలి. నాకయితే తెలియదు. ఏమైనా నేను అది కూడా చూస్తాను. ఉన్నటువంటి నిబంధనా నియమావళి ప్రకారం వారు అడిగింది ఏమిటి? Whether it is a fact that the percentage of employees in the Directorates and Commissionerates belonging to Telangana Region is very meagre and if so, steps proposed to be taken in this regard. అవి మినహాయింపు పొందాయి. వాటిలో మీగర్, మేజర్ ఎన్ని ఉన్నాయి? అంకెలకు అవకాశం లేదు. కాబట్టి శ్రీనివాస్ గారూ, ఆ సమాధానం చెప్పాను తప్ప మిస్ లీడింగ్ కాదు. 304 కింద జవాబు చెప్పడంలో నా దగ్గర ఉన్న సమాచారాన్ని ఆధారం చేసుకుని సంపూర్ణంగా వివరించే ప్రయత్నం చేస్తాను. ఆ విషయం తమకూ తెలుసు. ఇది ఒక్క రోజులో వచ్చిన సమస్య కాదు. దీని పైన అనేకమైన స్టడీస్ జరుగుతున్నాయి. ఎందుకంటే ప్రెసిడెన్షియల్ ఆర్డరుగా గానీ, కాన్స్టిట్యూషనల్ గా కానీ లేకపోతే అమెండ్‌మెంట్స్ తర్వాత

ఉత్పన్నమైన పరిస్థితి గాని, అనేక లోటుపాట్లు, ఇబ్బందులు జరిగాయన్న ఆరోపణలబట్టి హౌస్ కమిటీ వేయడం గాని, గిర్‌గ్లానీ కమిటీ వేయడం గానీ ఇవన్నీ ఉత్పన్న అవుతున్నాయి. మంత్రి గారు ఉప సంఘాన్ని కూడా నియమించడం జరిగింది. మంత్రి వర్గ ఉప సంఘం రెండు , మూడు సమావేశాలు పెట్టి వాళ్లు చర్చించుకున్నారు. హెడ్స్ ఆఫ్‌ది డిపార్టుమెంట్స్‌తో, ఇంకా సమాచారం రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల క్యాబినెట్ సబ్ కమిటీలో ఉన్న 7 గురు మంత్రులు కలిసి పార్టీ ప్రతినిధులను, ప్రతిపక్ష నాయకులూ పిలిచి కొంత చర్చ చేశారు. ఈ స్థాయిలో ఉన్నప్పుడు నేను ప్రశ్నకు యస్ నో అనేటువంటి మాటలు చెప్పడం సాధ్యం అయ్యే పని కాదు. అయ్యేపని కాదు.

MR.SPEAKER: Because it has gone beyond the scope of the question, as it relates to the employment opportunities in the higher scales which the Hon'ble Minister has replied and also during the course of his reply of 610, any relevant question can be tackled in that. Anything specific and relevant to the question, ఎందుకంటే శ్రీనివాస రావు గారూ, రిప్లై ఉంటుంది. రిపిటీషన్ కాకుండా చూసుకోండి.

SRI AKBARUDDIN OWAISI: This is not G.O.Ms.No. 610. It is only about the equal share which has to be given. G.O.Ms.No.610 is different.

శ్రీ డి. శ్రీనివాస రావు : అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు అనుభవం ఉన్న వారు. నా వయసు కూడా వారి అనుభవం అంత లేదు. ఏమంటే ప్రెసిడెన్షియల్ ఆర్డరులో గానీ, దేనిలో అయినా నాకు తెలిసినంతవరకూ ప్రశ్నకు సమాధానం చెప్పవద్దు అని అయితే లేదు. దయచేసి సభ్యులందరూ అర్థం చేసుకోవాలి. నేను కొత్త సభ్యుడిని, వారు వాస్తవం చెప్పారు కావచ్చు. ప్రశ్నకు సమాధానం చెబుతూ ఒక పార్ట్ ఆఫ్‌ది సబ్జెక్టులో దానికి సమాధానం వస్తుంది అని చెప్పవచ్చు. కానీ వారు ఆ విధంగా కూడా చెప్పలేదు. మేము అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాము. అదే విధంగా డా. వైఎస్. రాజశేఖర రెడ్డి గారు 610 జిఓ మీద నిన్న, మొన్న చర్చలలో అన్ని పక్షాల వారు ఏకైక పక్షంగా నిర్ణయానికి వచ్చి, దానిని ఇంప్లిమెంట్ చేయాలని మాట్లాడుతున్న క్రమంలో చెప్పడం జరిగింది. తెలంగాణా ప్రజలు కూడా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు చిత్త శుద్ధితో 610 జిఓ ఇప్లిమెంట్ చేస్తారు అనే విశ్వాసంతో ఉన్నారు. అందుకు పాజిటివ్‌గా తెలంగాణాకు సంబంధించిన ఏ ప్రశ్న, ఏ సభ్యుడు, ఏ పార్టీకి చెందిన వారు వేసినా సరైన సమాధానం ఇచ్చే పరిస్థితిలో గౌ. రాజశేఖర్ రెడ్డి గారు భవిష్యత్తులో ఉండాలని కోరుకుంటున్నాను. అదే విధంగా 610 జిఓ లో 204 హెచ్ఒడిలో కాకుండా గిర్‌గ్లా నీ రిపోర్టు లో ఉంది. అవసరం అయితే మేము ఆ రిపోర్టును గౌరవ మంత్రి గారికి చూపిస్తాం. దయచేసి మా విజ్ఞప్తిని మన్నించి , మా మనోభావాలను గుర్తించాలని కోరుకుంటున్నాం . మేము రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ఈ రోజు పోరాటం చేస్తున్నాం . వాటికి న్యాయం చేయాలి అని చెప్పి మేము ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాం .

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు : అధ్యక్షా, గౌ. మంత్రి గారు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టం . నేను 610 జిఓకు సాధారణ చర్చలో సమాధానం చెప్పేప్పుడు అది కవర్ చేస్తామని అన్నారు. అధ్యక్షా, ప్రశ్న క్లియర్‌గా ఉంది. Whether it is a fact that the percentage of employees in the Directorates and Commissionerates belonging to Telangana Region is very meagre and if so, steps proposed to be taken in this regard. సమాధానం రిటన్‌లో వచ్చింది. ప్రెసిడెన్షియల్ ఆర్డరులో ఈ విషయం లేదు. ఆ ఆర్డరులో దాని కోసం అది వర్తించదు. 610 జిఓ కింద కూడా వర్తించదు . వారు చెప్పే సమాధానంలో ఏదయితే ఉద్యోగాల గురించి చెబుతున్నారో అలా 80:20, 70:30, 60:40 పరిధిలోకి కూడా రావు. టెక్నికల్‌గా, లీగల్‌గా ప్రెసిడెన్షియల్ ఆర్డరు ప్రకారం ఉన్నాయి. అయితే మీరు సమాధానం చెప్పగలిగితే ఈ కమీషనరేట్స్‌లో తెలంగాణా ఉద్యోగులు చాలా తక్కువగా ఉన్నారు. కనీసం 33 శతం, లేక 20 శాతం లేక 5 శాతం కూడా లేరు అని గౌరవ సభ్యులకు అనుమానం ఉన్నప్పుడు ప్రభుత్వం వారు ఇన్ని సంవత్సరాలుగా ఇంటిగ్రేషన్‌లో డైరెక్టరేట్స్, కమీషనరేట్స్‌లో కూడా తెలంగాణా వారు 30 పర్సెంట్, 40 పర్సెంట్ వచ్చేశారని ఇంటిగ్రేషన్ జరిగిపోతున్నదని చెప్పవచ్చు కాదా? ఎందుకు

అవాయిడ్ చేస్తున్నారు? ఎందుకు పర్సెంటేజ్ ఇవ్వడం అది చెప్పకూడదా? కనీసం అన్యాయం అయితే దానిని చెప్పకూడదా? లేదా ఎక్కువగా ఉంటే న్యాయం చేశామని చెప్పకూడదా? రెండూ చెప్పలేని అవస్తలో ఎందుకు ఉన్నారు?

MR.SPEAKER: That is enough. Any way, we are coming up on this.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, రాజేశ్వర రావు గారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ 9 ఏళ్లు ఈ రాష్ట్రంలో పరిపాలించినప్పుడు ఈ విషయాన్ని సర్దుబాటు చేసి ఉంటే ప్రశ్నా లేదు, సమాధానం లేదు. మీరు పెద్ద వారు మీరు ఇలాంటి ప్రశ్నా వేసేది? అధ్యక్షా, వారు మా అందరికీ పాఠాలు చెప్పతగిన అనుభవం ఉన్న వారు. ప్రశ్న ఒకసారి చూడండి. నేను ఎందుకు చెప్పకూడదు అని చెప్పాను అన్న సంగతి తెలుస్తుంది. 610 జిఓ ఇంటర్ రిలేటెడ్ ప్రాబ్లెం . ఈ ప్రాబ్లెంలో విస్తృతంగా చర్చ జరుగుతుంది కాబట్టి ఆ చర్చల సందర్భంలో వివరించడానికి ప్రయత్నం చేస్తామని చెప్పాను. రెండవ మాట చంద్ర బాబు నాయుడు గారిని, ప్రతిపక్షనాయకులు అందరినీ కూడా కలసి, నర్సింహయ్య గారిని, వెంకట రెడ్డి గారిని, అక్బరుద్దీన్ గారిని, కొమిరెడ్డి రాములు గారిని, ప్రతిపక్ష పార్టీల నాయకులందరినీ కలిసి శాసన సభలో ఇదే విషయం ప్రశ్న వేస్తే సమాధానం చెపితే ఎవరికీ తృప్తికరమైన పరిస్థితి రాలేదు. కాబట్టి , ఆఫీసర్లను కూర్చోపెట్టుకుని ఒక ఆల్‌పార్టీ మీటింగు పెట్టుకుని థరోగా డిస్కస్ చేయాలి. సర్వీసు మేటర్‌లో నాకయితే నాలెడ్జ్ లేదు. నేను ఆ విషయంలో చాలా పూర్ . దీనిలోనే కాదు మిగిలిన వాటిలో అన్నిటిలో కూడా నేను అన్నిటికీ సమాధానం చెప్పగలిగే పరిస్థితి ఉండదు. దాని కంటే అక్రాస్‌ది టేబుల్ కూర్చుని మాట్లాడుకుని ఎక్కడయితే తప్పు జరిగిందో, ఆ తప్పు సరిదిద్దుకునే ప్రయత్నం చేద్దాం . తప్పు జరగబట్టే ఇంత స్టడీ . లేకపోతే హౌస్ కమిటీ ఎందుకు? అన్నీ సవ్యంగా ఉంటే హౌస్ కమిటీ తో పని లేదు. మరి అలా ప్రభుత్వం గిర్‌గ్లానీ కమిటీ ఎందుకు వేస్తుంది? తప్పు జరగబట్టే దానిని సరిదిద్దుకునేందుకే అది వేయడం జరిగింది. దానిని సరిదిద్దుకునేందుకు గాను ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. ఈ ప్రభుత్వం అందరి అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని 610 జిఓ స్పిరిట్‌కి భిన్నం కాకుండా సర్దు బాటు చేద్దాం . న్యాయం చేద్దాం అనేమాట చెబుతున్నాం . మీ అందరూ కూడా చెప్పారు కాబట్టి మీరు రిపీట్ చేశారు. చేస్తారు. గవర్నమెంట్ కమిట్ మెంట్ అది. అది ఏప్రాంతానికి, అన్యాయం చేయాలని కానీ, ఏ ప్రాంతం అవసరాలను క్లోజ్ చేయాలని కానీ కానే కాదు. దయచేసి ప్రశ్నకు సమాధానం చెప్పడంలో ఏవో నాలుగు మాటలు చెప్పడం సాధ్యం కాదని చెప్పాను. వేరుగా అర్థం తీయకండి.

SRI AKBARUDDIN OWAISI: No answer has come.

MR.SPEAKER: Minister has replied.

SRI AKBARUDDIN OWAISI: What is the answer he has given.

శ్రీ డి. శ్రీనివాస రావు : అధ్యక్షా, గౌ. మంత్రి గారు రెండవ సారి రాజేశ్వర రావు గారు మాట్లాడిన తర్వాత అయినా కనసం పర్సెంట్ ఇంత అని, పరిష్కారం ఇప్పుడే అడగడం లేదు. పరిష్కారం హౌస్‌లో ఎలా వస్తుంది? పర్సెంట్ ఇంత ఉంది, దాని పరిష్కారం కొరకు ఆలోచిద్దాం అని చెబుతారని భావించాను. అదే విధంగా ప్రశ్న ఒకటి అయితే , ప్రభుత్వం తరపునుంచి ఈ సమస్య ప్రక్కదారి పట్టించారు తప్ప పరిష్కారం వెదకే పద్ధతిలో సమాచారం రాలేదు. ఈ ప్రశ్నను చూసి గౌ. ప్రతిపక్ష నాయకుడు కూడా ఈ ప్రశ్నలోకి రాకుండా ఇప్పుడు సమయం 9.30 గంటలు అయింది. ఇప్పటి వరకూ సమయం అంతా వేస్ట్ చేయాలనే ప్రయత్నం చేశారు.

ఉ.9.40

తెలంగాణా ప్రజల మీద ప్రభుత్వానికి ఇటు ప్రతిపక్షానికి చిత్తశుద్ధ లేదని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి డైరక్టరేట్‌లు కమీషనరేట్‌లలో తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉద్యోగుల శాతం చాలా తక్కువగా వున్నటువంటి వ్యక్తంచేసేటటువంటి ప్రశ్న. దీనికి సంబంధించిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో 14 (బి) లో ఏమి వున్నది. అసలు దానికి పూర్తి వివరణ ఇచ్చి వుంటే ఇంకా మాకు సందేహాలు ఉండేటటువంటివి కావు. అందువల్ల దీనికి సంబంధించి హైద్రాబాదు ఫ్రీ జోనా కాదా? అసలు ఏమిటి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ దానిని ఎదో వక్రభ్యాష్యాలు చేసి దానిని ప్రక్కదోవ పట్టించడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా అనే సందేహాలు ఇటు తెలంగాణా ప్రజలలో ఉన్నాయి, నిరుద్యోగ యువతలో వున్నది. దానికి సంబంధించి క్లారిటికి ఎగ్జమ్షన్సు సంబంధించి హైద్రాబాదు 6వ జోనా, ఫ్రీ జోనాలో వుందా ఏమిటి? సరైనా సమాధానం మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్ష్యా: ఒక వైపు నుంచి అన్యాయం జరిగింది అనేక ప్రాంతాలకు సంబంధించి, సమయంలో కూడా మేము అన్యాయానికి గురి అవుతున్నాము. ఇక్కడ ఎవరు ఏమి చేసినారు అనేది కాదు. చంద్రబాబునాయుడుగారు అధికార పక్షంలో ఉన్నప్పుడు హౌస్ కమిటి వేసినారు, వేసిన తరువాత మాకు ఇన్‌ఫర్మేషన్ రాలేదు. అంటే ఒక ప్రెస్‌క్రైబ్డ్ ప్రొఫార్మా తయారు చేసి ప్రతి ఉద్యోగిని ప్రెస్‌క్రైబ్డ్ ప్రొఫార్మా భర్తీ చేసి ఇస్తాము, ఎవరెవరు ఏ ఏ ప్రాంతాల వారో మీకు వస్తాయి చెప్పారు. హౌస్ తరువాత అయిపోయింది. తరువాత అప్పటి ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షంలోకి వచ్చారు, అవి మాత్రం రాలేదు. గిర్‌గ్లానీ 200 పైన హెచ్‌ఒడిలు వుంటే 30 ఇచ్చారు. హౌస్ కమిటి మేము అంతా కలిపి ఇంకొక 10,20 హెచ్‌ఒడిలు ఎక్కువ చేయగల్గాము. అసలు హెచ్‌ఒడిలు రాలేదు. ఇది ఒక భాగం . నేను అనేది ఏమిటంటే ఈ ప్రశ్న చాలా స్పెసిఫిక్‌గా వుంది. ఢైరెక్టరేట్‌లు, కమీషనరేట్‌లలో తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉద్యోగుల శాతం చాలా స్వల్పంగా వున్న విషయం వాస్తవమేనా? వుంటే వుందని చెప్పండి లేకపోతే లేదు అనండి, ఇంతకుముందు ఉద్యోగాలు మేము భర్తీ చేస్తాము అనండి, అది మీ తప్పు ఎవరు అన్నారు. లేదా దీనిపైన చర్యలు ఏమిటి? ఇది వదిలివేసి అనవసరమైన రాద్ధాంతం పెడుతున్నారు. సిక్స్ పాయింట్ ఫార్మాలాలో కొన్ని ఉన్నాయి ఇక్కడ హౌస్‌ని మిస్‌లేడ్ చేస్తున్నారు. అనవసర ప్రాంతీయవాదాన్ని రెచ్చగొడుతున్నారు. హౌస్‌లో మనం చెప్పినటువంటి it should be according to the Six Point Formula. కొన్ని హెచ్‌ఒడిలు కాని కొన్ని జోనల్ పోస్టులు స్టేట్‌వైడ్ పోస్టులు కాని వీటికి సంబంధించి సిక్స్ పాయింట్ పార్ములా అప్లైకాదు. స్పెషల్ జోనా, 6వ జోన్ అనేది హైకోర్టు చెప్పింది. నేను అటువైపు వెళ్లడం లేదు . మీరు స్పెసిఫిక్‌గా తీసుకురాగల్గితే ఎంతో లోతు వుంది. మమ్ములను పిలుస్తారు, కూర్చోబెడతారు, మాట్లాడుతారు అది ఒక భాగం, దీనికి సంబంధించి వారు మొత్తం నెలలో తెస్తానన్నది, మొత్తం టెర్మ్‌లో తేలేదు. దీనికి సంబంధించి అధికారులు మీకు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చినారా? గిర్‌గ్లానీ కమీషన్, హౌస్ కమిటిలో వున్నదా? అది చెప్పండి , ముందు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం 14 (బి) లోపల కొన్ని ఎగ్జమ్షన్సు ఉన్నది వాస్తవం . ఎగ్జమ్షన్సులో డైరెక్టరేట్‌లు, కమీషనరేట్‌లలో ఉన్నాయి. ఏదిఏమైనా పాలసీలు చేసినా చట్టాలు చేసినా అప్పటికి శాశ్వత పాలసీలు, శాశ్వత చట్టాలు వుండవు. కాలనుగుణంగా దానిని మార్చుకుంటారు. కాని spirit ఏమి అనేది ఆలోచనచేయాలి ఆ రోజు ఏమి అన్నారు, ఫ్రీజోన్ లోపల మీకు ఎగ్జమ్షన్సు క్లాజ్ తీసుకొచ్చారు so that అందరికి కూడా దీంట్లో అవకాశం ఉండాలి అనేది. మన అనుభవం ఏమి చెబుతున్నది. ఈ యొక్క డైరక్టరేట్ లోపల ఈ ప్రాంత ప్రజానీకానికి 16 శాతం వచ్చాయి ఇంత కంటే ఎక్కువ రాలేదు అంటున్నారు. ఆ రోజు 52 మాత్రమే ఎగ్జంమ్షన్సు ఉన్నాయి. ఈ రోజు 230 హెచ్‌ఒడిలు ఉన్నాయి. నేచరుల్ జస్టీస్ ఏమి చెబుతున్నది ఇప్పుడు ఉన్నటువంటి జనాభాలో 40 శాతం దాకా అవకాశాలు ఉండాలి. That is natural justice. ఎవరైనా కోరుకొనేది అంతే కనుక ఆ విధమైన పరిస్థితి తీసుకురావడానికి మీరు ఏమైనా చొరవ తీసుకుంటారా? ఎప్ప టి లోపల తీసుకుంటారు?

SRI AKBARUDDIN OWAISI: For such an important question, either the Minister was avoiding to give an answer or he did not come well prepared. The question is very simple. We are just asking that a

fair share should be given according to the population. If he has details, he can give the details. We would like to know as to why he is avoiding to answer. When the question is admitted, it is the property of the House. We should get answer for that.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా , ఆగ్రహం అక్కరలేదు. ఎవాయిడ్ చేయవలసిన ప్రశ్న లేదు. ఒక ప్రాంతానికి అన్యాయం చేసి మరొక ప్రాంతం నెత్తిన కిరీటం పెట్టే దురుద్దేశం ఉన్నటువంటి ప్రభుత్వం కాదు. అందరికి న్యాయం చేయాలని చిత్తశుద్ధితో చేయాలని కమిట్‌మెంటుతో పనిచేయాలని అనుకుంటూ, వెంకటరెడ్డిగారు అసలు 14 (బి) అనేది మీరు చెబితే మాకు అర్థం అవుతుంది అన్నారు. Saving clause, కనుక 14 (బి), nothing in this Order shall apply to:

(a) any post in the Secretariat of the State Government.
(b) any post in the office of the Head of a Department.

వారు వేసిన ప్రశ్న ఎగ్జమ్షన్సు హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంటు తెలంగాణా వారికి తక్కువ వున్నది వారు వేశారు, రిజర్వేషన్ లేనప్పుడు ఆ పరిస్థితులలో కూడా 1975లో 51 హెచ్ఒడి వుంటే ఇవాళ 200 పైగా పెరిగిపోయాయి కాలక్రమంలో విధానం మారింది. వారికి ఉన్నటువంటి అపోహను నేను కొట్టివేసే వాడిని కాదు. ఇవి అన్నీ కూడా మినహాయింపులు కోసం తెచ్చారనే భావన వుంటే దానిని క్యాబినెట్ సబ్ కమిటి పరిశీలన చేస్తుంది. మీరు అందరు కూడా సలహాలు చెప్పండి తగు రీతిలో సవరించే దానికి ఈ ప్రభుత్వం సంసిద్ధంగా వుంది. మేము వ్యతిరేకంగా లేము. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉన్నటువంటిది చదివివినిపించాము తప్ప దానికి భాష్యం నేను చెప్పడం లేదు. తరువాత రిజర్వేషన్ లేనపుడు, రిజర్వేషన్ లేని అటువంటి చోట తెలంగాణాకు ఎన్ని ఉన్నాయి, కోస్తా ఆంధ్రకు ఎన్ని ఉన్నాయి, రాయలసీమకు ఎన్ని ఉన్నాయి అని నా దగ్గర సమాచారం లేదు, ఆ రకంగా చూడలేదు కూడా ఎందుకంటే కామన్ ఉన్నాయి. వాటిలో అందరికి అవకాశాలు ఇచ్చారు. అది సబబుకాదు. 51 ఉన్నటువంటి వాటిని 102 చేయమని గిర్‌గ్లానీ అంటే 102 చేసుకోవచ్చు. ఇవాళ 200 పైనే ఉన్నాయి కాలక్రమంలో పెంచుతూ వచ్చారు. ఒక పార్టీ పరిపాలన చేస్తున్నప్పుడు కూడా తప్పు జరిగిందని నేను అనను. కాలక్రమంలో అవసరాన్ని బట్టి పెంచారు. తిరిగి పునపరిశీలన చేసి హెచ్ఒడిలు తగ్గించాలి అని మనందరం కూడా భావిస్తే తప్పకుండా తగ్గించుకొనేదానికి ప్రయత్నం చేస్తాము కాని దీనికి వేరే అర్థం అక్కరలేదు.

## కర్నూలు జిల్లాలో వికలాంగ పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాల

ప్రశ్న నెం .114 (2075)

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి (ఆత్మకూరు) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కర్నూలు జిల్లాలో వికాలాంగులైన బాలల కోసం కనీసం ఒక్క ప్రభుత్వ నైవాశిక పాఠశాల లేని విషయం వాస్తవమేనా?

ఆ) కర్నూలు జిల్లాలోని పాఠశాలలలో వున్నట్టి అనేక మంది వికలాంగులైన బాలలను దృష్టిలో వుంచుకొని, కర్నూలు జిల్లాలోని అంగవైకల్యంగల పిల్లల కోసం ఒక ప్రభుత్వ నైవాసిక పాఠశాల మంజూరు కోసం ఏదైనా విజ్ఞాపన ప్రభుత్వానికి అందిందా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (ముఖ్యమంత్రిగారి తరుపున)(శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్):**

అ)అవునండి.

ఆ) అవునండి
ఇ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ ఇ.ప్రతాప్‌రెడ్డి: అధ్యక్షా, ఈరాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఈ రోజు బడుగుబలహీనవర్గాలకు, రైతులకు,,రైతుకూలీలకు, పొదుపుగ్రూపులకు ఇవాళ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అందరిని పైకి తీసుకురావలనేది జరుగుతున్నది. ఎప్పటిలోపల పరిశీలిస్తారు? మీకు వినతి పత్రం ఎప్పుడు వచ్చింది? ఎంతమంది ఉన్నారు? ఎప్పటిలోపల చేపడతారు, ముందర చెప్పండి.
ఉ.9.50

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పినట్లు కర్నూలు జిల్లాలో వికలాంగులకు ఒక ఆశ్రమ పాఠశాల ఏర్పాటు విషయమై వారి దగ్గర నుంచి, అదేవిధంగా జిల్లా కలెక్టర్ నుంచి కూడా ప్రతిపాదనలు వచ్చాయి. వాటిని ఎగ్జామిన్ చేస్తున్నాము. తప్పక పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డిః అధ్యక్షా, కర్నూలు జిల్లాలోనే ఆశ్రమ పాఠశాల ఎందుకు స్థాపించాలంటే అక్కడ సుమారు 47,300 మంది వికలాంగులున్నారు. అందులో 15 వేల మంది స్కూల్ గోయింగ్‌కు అర్హత కలిగివున్నారు. మా ఆత్మకూరు నియోజకవర్గంలోనే దాదాపు 2008 మంది వికలాంగులుండగా అందులో 900 మంది స్కూల్ గోయింగ్‌గు అర్హులైన వారున్నారు. వీళ్లంతా స్కూల్‌కు వెళ్లి చదువుకోవడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. unless and untill, వాళ్లకు ఎక్స్‌ట్రా కేర్ తీసుకుంటే తప్ప పాఠాలు అర్థం కావు. ఈ వెన్ అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా ఒక్కొక్క క్లాసును ఇంటలిజెంట్ స్టూడెంట్స్, యావరేజ్ స్టూడెంట్స్ అని రెండు తరగతులుగా విభజించడం జరుగుతున్నది. ఇంటలిజెంట్స్‌కు ఒకసారి చెపితే అర్థం చేసుకుంటారు. యావరేజ్ స్టూడెంట్స్‌కు రెండు మూడు సార్లు చెపితే అర్థం చేసుకునేపరిస్థితి వుంటుంది. అలాంటిది ఈ వికలాంగుల పరిస్థితి చెప్పనవసరం లేదు. అందువల్ల వీరికి ప్రత్యేకంగా స్కూళ్లను ఏర్పాటు చేయవలసిన అవసరముంటుంది. ఆ విధంగా వారికి ప్రత్యేక తరగతుల ద్వారా విద్యను బోధించి ఆదుకోవలసిన అవసరముంది. కాని వీరు చేసుకున్న పాపమేమో! అభాగ్యులు చదువుకోవడానికి సరియైన పద్ధతులు లేనందువల్ల అనేక కష్టాలకు గురవుతున్నారు. అందుకే వీరిలో ఆత్మస్థైర్యం కల్పించవలసిన అవసరముంది. ఇలాంటి వారికి కేవలం ఇండిపెండెన్స్ డే నాడు మూడు చక్రాల సైకిళ్లు ఇచ్చి పంపిస్తున్నాము. అందువల్ల వీరికి చదువు సంధ్యలు ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసి వుంది. Unless and until we do consolidated things like this, they won't be developed, అధ్యక్షా. కాబట్టి ఈ వికాలాంగుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలను తీసుకోవలసిన అవసరముందని మంత్రి గారికి మనవి చేస్తూ కర్నూలు జిల్లాలో వికలాంగులకుఆశ్రమ పాఠశాల ఏర్పాటు విషయంలో పాజిటివ్‌గా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, కర్నూలు జిల్లాలోని నంద్యాలలో బధిరులకు ఒక పాఠశాల నడుస్తున్నది. అదేవిధంగా బుద్ధి మాంద్యం గల పిల్లల కోసం జిల్లాలోని కర్నూలు, నంద్యాల మరియు మహానందిలలో మూడు పాఠశాలలు నడుస్తున్నాయి. అయితే వారి కొరకు ఆశ్రమ పాఠశాల లేని మాట వాస్తవం. తప్పక 2005-06 సంవత్సరంలో దానిని ఏర్పాటు చేసే విషయమై ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, డిసేబుల్డ్ వెల్ఫేర్ మీద ఫ్లోర్ లీడర్ల మీటింగ్ ఏర్పాటు చేయమని చాల మంది గౌరవ సభ్యులు అడుగుతున్నారు......

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ః తప్పకుండా అధ్యక్షా.

## దేవరకొండ ఆసుపత్రి స్థాయి పెంపు

ప్రశ్న నెం. 198(2165 )

సర్వశ్రీ ఆర్.రవీంద్ర కుమార్ (దేవరకొండ), జి. దేముడు (చింతపల్లి), చాడా వెంకట రెడ్డి – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. నల్గొండ జిల్లా దేవరకొండలో 50 పడలకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ. అయితే, ఆ స్థాయిని ఎప్పటిలోగా పెంచడమవుతుంది?

ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి (ముఖ్యమంత్రి గారి తరఫున) (శ్రీ కె. రోశయ్య)ః

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ః అధ్యక్షా, రాష్ట్రంలోని 294 నియోజకవర్గాలలోనే దేవరకొండ వెనుకబడిన నియోజకవర్గం. ఆడపిల్లల్ని అమ్ముకునే సంఘటనలు జరిగిన నియోజకవర్గం కూడా ఇదే అధ్యక్షా. ముఖ్యంగా దేవరకొండలో 50 పడకలు గల ఒక సివిల్ హాస్పిటల్ వుంది. అయితే నియోజకవర్గానికి చివరి ప్రాంతాలకు సంబంధించిన గ్రామాల మధ్య దూరం దాదాపు 50, 60 కిలోమీటర్లకు తక్కువగా వుండదు. ఏదైనా ప్రమాదాలు సంభవించిన సందర్భాలలో అలాంటి పేషంట్లనుఇక్కడి నుండి నల్గొండకో లేక హైదరాబాదుకో తీసుకుపోవలసి వస్తుంది. నియోజకవర్గంలోని చివరి గ్రామాల నుండి దాదాపు 50, 60 కిలోమీటర్లకు అదనంగా నల్గొండకో, హైదరాబాదుకో వెళ్లాలంటే చాలా దూరమౌతుంది. అందువల్ల మా నియోజకవర్గంలోని 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగింది.దయచేసి గౌరవ మంత్రి గారుఈ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, దేవరకొండ చాలా వెనుకబడిన ప్రాంతం అనే దానిలో రెండు అభిప్రాయాలు లేవు. కాని వున్నటువంటి పరిస్థితుల్లో 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా కేవలం కాగితాలమీద మార్చడం జరిగిందని, ఏ విధమయిన సౌకర్యాలు పెరగలేదని గౌరవ సభ్యులు పోయిన సారి చెప్పడం జరిగింది.30 పడకల నుంచి 50 పడకలకు పెంచినా దానిలో అదనపు సౌకర్యాలు లేవన్నారు. అదృష్టం ఏమిటంటే మిగిలిన హాస్పిటల్స్‌లో కంటే ఇక్కడ డాక్టర్స్ విషయంలో కాని, పేరా మెడికల్ స్టాఫ్ విషయంలో కాని కొంచెం మెరుగైన పరిస్థితులున్నాయి. దీనికి తోడుగా అటువైపు 30 కిలోమీటర్ల దూరంలో వున్న మిర్యాలగూడలో కాని, ఇటువైపు 30 కిలోమీటర్ల దూరంలో వున్న నాగార్జున సాగర్‌లో కాని..... అంటే within the radious of Thirty Kilo Metres, వంద పడకల హాస్పిటల్స్ రెండు వున్నాయి. అదేవిధంగా దేవరకొండ హాస్పిటల్‌లో చూసినట్లయితే

మామూలు స్టాటిస్టిక్స్ ప్రకారం మంచి సర్వీస్ ప్రొవైడ్ చేస్తున్నారు. 2003 సంవత్సరంలో 90, 342 మంది ఔట్‌పేషంట్స్‌ను, 7, 231 మంది ఇన్ పేషంట్స్‌ను ట్రీట్ చేయడం జరిగింది. అదేవిధంగా 2004వ సంవత్సరంలో ఒక లక్ష మూడు వేల 952 మంది ఔట్ పేషంట్స్‌ను, 5,600 మంది ఇన్‌పేషంట్స్‌ను ట్రీట్ చేయడం జరిగింది. అయితే ఊరికే అప్‌గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చినా ఆట్టే ప్రయోజనం కనపడడం లేదు. వున్నటువంటి హాస్పిటల్‌ను స్టాఫ్ కంప్లీట్‌గా వుండేటట్లుగాను, సదుపాయాలు కల్పించేటట్లుగాను తప్పకుండా ప్రయత్నం చేస్తామనే మాట మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మిర్యాలగూడ 30 కిలోమీటర్లు, నాగార్జున సాగర్ 30 కిలో మీటర్ల దూరంలో వుందంటున్నారు. కాని దేవరకొండకు మిర్యాల గూడ 80 కిలోమీటర్ల దూరంలోనూ, నాగార్జున సాగర్ 40 కిలోమీటర్ల రూరంలోనూ వుంది. అదేవిధంగా గౌ. మంత్రి గారు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెబుతున్నారు. నాకు తెలిసి అక్కడ ఒక సివిల్ సర్జన్ పోస్ట్ వున్నప్పటికీ దాదాపు ఏడు, ఎనిమిది సంవత్సరాలుగా ఆ పోస్టులో అక్కడ డాక్టర్ లేనందువల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఆ సివిల్ సర్జన్ పోస్టులో వెంటనే డాక్టర్‌ను నియమించడానికి చర్యలు తీసుకోవాలని గౌ. మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు అక్కడ సివిల్ సర్జన్ స్పెషలిస్ట్‌కు సంబంధించి శాంక్షన్డ్ పోస్ట్ వుంది. దానిని భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తాము. అక్కడ డిప్యూటీ సివిల్ సర్జన్ పోస్టులు 5 ఉండగా, నలుగురు పనిచేస్తున్నారు. అదే విధంగా ఒక డెంటల్ అసిస్టెంట్ సర్జన్ కూడా ఉన్నారు. అలాగే, హెడ్ నర్స్ కూడా ఒకరు పనిచేస్తున్నారు. స్టాఫ్ నర్సులు పది పోస్టులుండగా పది మంది పనిచేస్తున్నారు. ఫార్మసిస్ట్ గ్రేడ్.2 ఇద్దరికి గాను ఒకరు పనిచేస్తున్నారు. ఏఎన్ఎమ్‌లు ఇద్దరుండాలి, నార్మల్‌గా అక్కడు మూడు శాంక్షన్డ్ పోస్టులుంటే ఒకరు పనిచేస్తున్నారు రెండు పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు రెండు వేకెన్సీస్ ఉన్నాయి. ఆ పోస్టులను కూడా త్వరలోనే భర్తీ చెయ్యాలని డిపార్ట్‌మెంట్‌కు సలహా ఇస్తాము.

మిస్టర్ స్పీకర్: సివిల్ సర్జన్ పోస్టు వేకెంట్‌గా ఉందని గౌరవసభ్యులు చెప్పారు.....

శ్రీ కె. రోశయ్య: సివిల్ సర్జన్ పోస్టు ఒకటి వేకెంట్‌గా ఉందని ముందే చెప్పాను అధ్యక్షా. దానిని త్వరలో భర్తీ చెయ్యడానికి ప్రయత్నం చేస్తాము.

## తగ్గిన ఆక్యుపెన్సీ రేటు కారణంగా ఎ.పి.యస్.ఆర్.టి.సి.లో నష్టాలు

ప్రశ్న నెం. 199 (2002)

సర్వశ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు), టి. జీవన్ రెడ్డి (జగిత్యాల), కె. వెంకట్‌రెడ్డి (నల్గొండ), ఆర్. సూర్యప్రకాశ రావు (రాజమండ్రి)– గౌరవనీయులైన రవాణాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. బస్సుల ఆక్యుపెన్సీ రేటు తగ్గినందువల్ల ఆర్‌టిసి నష్టాలలో నడుస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. ప్రైవేటు బస్సు ఆపరేటర్ల నుండి తీవ్ర పోటీ వలన ఆ సంస్థ ప్రతి సంవత్సరం రు. 500 కోట్లను నష్టపోతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**రవాణాశాఖ మంత్రి (శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి)@**

అ. అవునండీ.

ఆ. ప్రైవేటు బస్సు ఆపరేటర్ల నుండి ఆ సంస్థ పోటీని ఎదుర్కొంటుంది.

ఇ. ప్రభుత్వం అమలు చర్యను పర్యవేక్షిస్తున్నది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, ఆర్.టి.సి బస్సులలో అక్యుపెన్సీ రేటు సంవత్సరం సంవత్సరానికి తగ్గిపోతుంది. ఒక రోజు బస్సు తిరగకపోతే దాదాపు 42 కోట్ల రూపాయలు నష్టం వస్తుంది. గతంలో 80 శాతం ఉన్న ఆక్యుపెన్సీ రేషియో రాను రానూ తగ్గిపోతుంది. గత సంవత్సరంలో 63 శాతం ఉంటే, ఈ సంవత్సరం అది 60 శాతానికి తగ్గిపోయింది. అందువల్ల ఆర్‌టిసికి నష్టాలు వస్తున్నాయి.

ఉ 10.00

ఈరోజు ప్రైవేటువాళ్లు కాంట్రాక్ట్ క్యారేజెస్ క్రింద పర్మిషన్ తీసుకుని స్టేట్ క్యారేజెస్‌గా నడిపిస్తున్నారు. ప్రైవేటు బస్సులు, జీపులు, సెవెన్ సీట్స్ ఆటోస్ ఇవన్నీ కూడా గ్రామీణ ప్రాంతాలలో వుంటాయి. ఈరోజు ఆర్‌టిసి బస్సులు ఎక్కే జనాలు బాగా తగ్గిపోవడం వల్ల ఆర్‌టిసి సంస్థ బాగా నష్టాలలో నడుస్తోంది. డీజిల్ ధర కూడా బాగా పెరిగిపోయింది. ప్రభుత్వం ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని కోరుతున్నాను. ఈ ప్రైవేటు ఆపరేటర్స్ నడిపిస్తున్న బస్సులు గాని, జీపులు గాని తదితర వాటిని ఏవిధంగా కంట్రోల్ చేస్తారు? రెండోది– ఆర్‌టిసి లో ఆక్యుపెన్సీ రేటును పెంచడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? మూడవది – ఆర్‌టిసి సంస్థ నష్టాల ఊబిలో కూరుకుపోయింది. 1996–97 నుంచి ఈ సంస్థ కంటిన్యుయస్‌గా నష్టాలలో నడుస్తోంది. ఈ లాసెస్ రూ. 1078కోట్లు అయితే ఇందులో అప్పులు రూ. 822 కోట్లు వున్నాయి, వడ్డీ రూపకంగా రూ. 150 కోట్లు చెల్లిస్తున్నారు. వీటిని తగ్గించి ఆర్‌టిసిని రక్షించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? గిన్నిస్ బుక్‌లో ఎక్కిన సంస్థ, 19వేల బస్సులను నడుపుతున్న సంస్థ, 1.5లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్న ఈ ఆర్‌టిసిను సేవ్ చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? అదే విధంగా ప్రైవేటు ఆపరేటర్స్‌ను ఏవిధంగా కంట్రోల్ చేయబోతున్నారు? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

MR. SPEAKER : Single supplementaries only.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ముద్దు కృష్ణమనాయుడుగారు చెప్పినట్లుగా నిజంగా ఒకప్పుడు మన రాష్ట్రంలోనే కాదు, భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే ప్రసిద్ధి చెంది గిన్నిస్ బుక్‌లో ఎక్కినటువంటి ఘనత గల సంస్థ మన ఆర్‌టిసి. అయితే గత తొమ్మిది సంవత్సరాలుగా .......

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు జోక్యం చేసుకుంటూ(మైకు లేదు) – మీకు అదే పని, గత ప్రభుత్వాన్ని నిందించడమే పనిగా పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. )

అధ్యక్షా, ఉన్న మాటంటే ఉలిక్కిపడుతున్నారు వాళ్లు . పథకం ప్రకారం, కుట్రలో భాగంగా ఈ సంస్థను నష్టాలలోకి నెట్టేసి, దాన్ని ప్రైవేటీకరణ చేయాలనే దురుద్దేశ్యంతో ఈ స్థితికి తీసుకొచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఆర్‌టిసి ను పరిరక్షించుకోవాలనే తపనతో చర్యలు తీసుకుంటోంది, అందుకు ఈ ప్రభుత్వ పరంగా మేము కట్టుబడి వున్నాం . ఆర్‌టిసి ను పరిరక్షించడానికి మొట్టమొదటిసారిగా రూ. 167కోట్లు రియాంబర్స్‌మెంటు ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు, వికలాంగులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, శాసనసభ్యులకు, పత్రికా సోదరులకు వీళ్లందరికీ ఇచ్చే రాయితీలలో 50శాతం రియాంబర్స్‌మెంటు ఇస్తున్నాం . ఈవిధంగా రాయితీలు ఇవ్వడం వల్ల కూడా కొంత నష్టం జరుగుతోందనే మాట వాస్తవం . అదే విధంగా మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లుగా మన ప్రభుత్వం అధికారంలో కి రాగానే డీజిల్ రేటు రూ. 4.60 పైసలు పెరిగింది. దీని వల్ల

మనకు అదనంగా రూ. 208 కోట్లు భారం పడింది . కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు రూ. 125కోట్లు రుణంగా ఇచ్చి ఆర్‌టిసిని ఆదుకోవడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

ప్రైవేటు ఆపరేటర్స్ మూలంగా మనకు నష్టం వస్తోందనే మాట గౌరవ సభ్యులు చెప్పారు. చాలా కాలంగా స్టాఫ్ లేకపోవడం వల్ల సంస్థకు కొంత ఇబ్బంది కలుగుతోంది. కాని చాలా కాలం తర్వాత మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్స్ 51 మందిని రిక్రూట్ చేయడానికి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు వ్రాయడం జరిగింది. అతి తొందరలో వారిని రిక్రూట్ చేయడం జరుగుతుంది. ఆర్థిక మంత్రిగారికి కూడా ఒక విజ్ఞప్తి చేశాము. ఎందుకంటే మనకు ఇంకా 55 మంది అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్స్ కావాలి, 21 మంది ఆర్‌టిఓ లు కావాలి. ఆల్‌రెడీ మన దగ్గర 328 మంది కానిస్టేబుల్స్ వుంటే ఇంకా 320 మంది కానిస్టేబుల్స్ కావాలి. దీనికి తక్కువ ఖర్చు అవుతుంది, కాని రూ. 35 కోట్లు లాభం వస్తుంది. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఈ ప్రైవేటు బస్సు ఆపరేటర్స్‌ను కంట్రోల్ చేయడానికి 3.50లక్షల కేసులు నమోదు చేయడం జరిగింది. పదిహేను వేల కేసులు ఈ సంవత్సరం వ్రాసి రూ. 10కోట్లు జరిమానా విధించి వసూలు చేయడం జరిగింది. క్రితం సంవత్సరంతో ఈ సంవత్సరం పోలిస్తే, రూ. 10కోట్లు అదనంగా జరిమానా వసూలు చేయడం జరిగింది. 2003-04 సంవత్సరంలో రూ. 80కోట్లు అదనంగా మనకు జరిమానాలు విధించడంవల్ల ఆదాయం వచ్చింది. ఈ సంవత్సరం రూ. 90కోట్లు జరిమానా విధించాం . అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ప్రభుత్వం తీసుకునే చర్యల పట్ల ఎవ్వరికీ సందేహం ఉండనవసరం లేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్‌టిసిని పరిరక్షిస్తాం . ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం , నష్టాలలో ఉన్న ఆర్‌టిసి తొందరగా గట్టెక్కబోతోందనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి మీద మోటార్ వెహికల్ ట్యాక్స్ ఎక్కువ వేస్తోంది. దాని వల్ల సంస్థకు చాలా నష్టం వాటిల్లుతోంది. కావున ఈ ఎం .వి. ట్యాక్స్‌ను ఏమైనా తగ్గిస్తారా? ఇతర రాష్ట్రాల కంటె మన రాష్ట్రంలో ఇది ఎక్కువగా వుంది. దీన్ని తగ్గిస్తారా? రెండోది – ఆర్‌టిసి ఫంక్షనింగ్ మీద ఒక హైపవర్ కమిటీని వేస్తామన్నారు, వేశారా? వేస్తే అది ఏమి రిపోర్టు ఇచ్చింది? ఆ రిపోర్టును ఇంప్లిమెంటు చేస్తున్నారా? హైదరాబాదు నుంచి ప్రతిరోజు విజయవాడ, వరంగల్, బెంగుళూరు, చెన్నై, షిర్డీ, బొంబాయి తదితర ప్రాంతాలకు సుమారుగా 300 ప్రైవేటు బస్సులు వెళుతున్నాయి, ఎక్కడ చూసినా అవే కన బడుతున్నాయి, వాటిని కంట్రోల్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి : అధ్యక్షా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ(ఆర్‌అండ్ బి) ఛైర్మన్‌గా, ఫైనాన్స్ సెక్రటరీ, ఇండస్ట్రీస్ సెక్రటరీలతో విసి అండ్ ఎండి (ఆర్‌టిసి) కన్వీనర్‌గా ఒక హై పవర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వాళ్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రెండు మాసాలలో ఇంటెరిమ్ రిపోర్టు ఇవ్వాలని, ఆరు మాసాలలో పూర్తి రిపోర్టు ఇవ్వాలని చెప్పడం జరిగింది. వాళ్లు ఏ రిపోర్టు ఇస్తే ఆ రిపోర్టును ఇంప్లిమెంట్ చేస్తామనే మాట చెప్పాం . అంతేగాకుండా గౌరవ సభ్యులు కోరినట్లుగా, ఆర్‌టిసి కి నష్టాలు రావడానికి మోటార్ వెహికల్ ట్యాక్స్ కారణమని బ్యాలెన్స్ షీట్‌లో వెల్లడైతే, దాన్ని తగ్గించడానికి వెనుకంజ వేసే ప్రసక్తే లేదు. ప్రక్క రాష్ట్రాలైన కర్ణాటక, చెన్నై లలో వున్న రేటుకు సమానంగా మోటారు వెహికిల్ ట్యాక్స్‌ను తగ్గించడానికి కూడా సిద్ధంగా వున్నాం .

SRI Y. RAMAKRISHNUDU : (Without mike) Speaker Sir, I would like to make a personal explanation under Rule-284. I don't want to make an issue Sir.

MR. SPEAKER : Ramakrishnudugaru, we are in Question Hour. Please take your seat .
ఉ.10.10

## హైదరాబాదులో బహుళ అంతస్థు భవనాల అక్రమ నిర్మాణం

ప్రశ్న నెం .200(2040)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)– గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ.ప్రభుత్వ నియమాలను ఉల్లంగిస్తూ హైదరాబాదు నగరంలో అనేక బహుళ అంతస్థుల భవనాలను నిర్మిస్తున్న మాట నిజమేనా?
ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**మున్సిపల్ పరిపాలన శాఖామాత్యులు(శ్రీ కోనేరు రంగారావు):**

అ. లేదండీ. అయితే, కొన్ని కేసులలో , బహుళ అంతస్థుల భవనాలకు అనుమతిని పొందిన తరువాత మంజూరైన ప్లానుకు విరుద్ధంగా నిర్మాణపు పనులను బిల్డర్లు చేపడుతున్నట్లు కనుగొనడమయింది.

ఆ. 1955, హెచ్.ఎం .సి. చట్టం ప్రకారం, అతిక్రమణలపై చర్య తీసుకునే అధికారం హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్‌కు ఉంటుంది. అయినప్పటికీ, ఏవేని అట్టి అతిక్రమణలు ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడల్లా, అట్టి అతిక్రమణలపై వెంటనే చర్య తీసుకోవలసిందిగా హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. తదనుసారంగా, హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు హైదరాబాదు నగరంలో ఏ మాత్రం పద్ధతి లేకుండా ప్రధానమైన కూడలిలో పెద్దయెత్తున షాపింగ్ మాల్స్, మల్టీ స్టోరీడ్ బిల్డింగ్సు కట్టడం వల్ల ట్రాఫిక్‌కు సమస్య ఏర్పడింది. బిల్డర్సు ఆదరబాదరగా మున్సిపల్ పర్మిషన్సును వాయిలేట్ చేస్తూ బిల్డింగ్సు కడుతున్నారు. ఈ రోజు ఆఫీసర్సు బిల్డర్సు చేతిలో కీలుబొమ్మగా ఉన్నారు. గవర్నమెంట్ బిల్డింగ్సు మున్సిపల్ కార్పోరేషన్ పర్మిషన్ లేకుండా మల్టీ స్టోరీడ్ బిల్డింగ్ కట్టారని టూరిజమ్ మంత్రిగారు చెప్పారు. అది చర్చకు కూడా వచ్చింది. ఆర్‌టిఏ బిల్డింగు, మల్టీ ప్లెక్స్ కూడా ఆ విధంగానే కట్టారు. మున్సిపల్ కార్పోరేషన్‌కు సంబంధించి ప్రభుత్వ అనుమతి లేకుండా బిల్డింగ్సు కడుతున్నారు. ఈ అక్రమ అంతస్థులను వారించే సమయంలో వాటిని అరికట్టడానికి గవర్నమెంట్ ఒక ఫిబ్రవరి 1వ తేదిన జి.ఒ.54ను తీసుకువచ్చింది. దానిలో 5, 6 మంది ఆఫీసర్సుతో కమిటీ వేయడం జరిగింది. కమిటీ వేసిన తరువాత అది ఒకసారి కూడా సమావేశం కాలేదు. మరల నెల రోజుల తరువాత దానిని రద్దు చేస్తూ 14వ తేదిన జిఒ.124ను ఇచ్చారు. ఈ ప్రభుత్వానికి హైదరాబాదులాంటి ప్రధానమైన నగరాలలో మల్టీ స్టోరీడ్ కాంప్లెక్స్‌ను ఇల్లీగల్‌గా కట్టిన వాటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? అటువంటివి 10, 15 బిల్డింగ్సున్నాయి. వాటిని గుర్తించారా? వాటి మీద ఏమి చర్య తీసుకున్నారు.

శ్రీ కోనేరు రంగారావు: ప్రభుత్వ బిల్డింగ్సులో డీవియేషన్సు జరిగినటువంటి విషయం మా నోటీసులో లేదు. ప్రభుత్వ బిల్డింగ్సు అన్నీ రూల్సు ప్రకారం నిర్మాణం జరిగినట్టు ఉన్నాయి. విరుద్ధంగా జరగలేదు. ఇప్పటికి 26 బిల్డింగ్సుకు పర్మిషన్సు ఇవ్వడం జరిగింది. దీనిలో 17 బిల్డింగ్సు డీవియేషన్సు జరిగినట్టుగా మా నోటీసుకు వచ్చింది. అధికారులు పట్టుకున్నారు. వారి మీద చర్య తీసుకోవడానికి నోటీసు ఇవ్వగానే వారు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఈ పరిస్థితులున్నందు వల్ల మేము ఏ విధమైన చర్య తీసుకోవడానికి అవకాశం లేదు. ఒక కమిటీ వేశారు. విత్‌డ్రా చేశారని గౌరవ సభ్యులు చెప్పారు. అది నిజమే.

కాని అంతకు పూర్వం ఒక కమిటీ ఉంది. పబ్లిక్ అభ్యర్థన మేరకు ఒక కమిటీ ఉన్నప్పుడు ఇంకొక కమిటీ వేయడం వల్ల ఇబ్బందవుతుందని సామాన్యులు అభ్యర్థించడం జరిగింది. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ చేయాలంటే మేము అక్కడికి, ఇక్కడికి తిరగటం కష్టమవుతుందనే సరికి ప్రభుత్వం ఆ కమిటీని రద్దు చేసి , ఈ పాత కమిటీ చర్యలు తీసుకునే అవకాశం ఉందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః చిన్న చిన్న బిల్డర్సు చాలా మంది పర్మిషన్సు తీసుకొని వాయిలేట్ చేస్తూ బిల్డింగ్సు కట్టి అమ్ముకుని వెళుతున్నారు. ఇప్పుడు కొన్న వారి మీద చర్య తీసుకుంటున్నారు. గతంలో ఈ హైదరాబాదులో బిఆర్ఎస్ ఉంది. ఇప్పుడు మరల బిఆర్ఎస్‌ను తీసుకువచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వం వద్ద ఉందా? పంజాగుట్ట చౌరస్తాలో విపరీతంగా ట్రాఫిక్ పెరిగిపోతుంది. అందులో బిల్డింగు గురించి వారే చెప్పారు. హైదరాబాదు సెంటర్‌లో ఒక బిల్డింగుకు ఎంత వాయిలేషన్ ఉంది. పర్మిషన్‌లో 25 మీ. హైట్ ఉంటే 31 మీటర్సు కట్టారు. థియేటర్సుకు నాల్గింటికి పర్మిషన్ ఇస్తే ఐదు కట్టారు. పార్కింగ్ ఏరియా లోయర్ గ్రౌండ్ ఫ్లోర్‌లో పెట్టారు. కాని అక్కడ ఏమి లేదు. సెల్లార్‌లో పార్కింగ్ ఇచ్చారు. ఇప్పుడది స్టోర్ రూమ్ ఇచ్చారు. టోటల్‌గా వాయిలేషన్ ఉంది. టూరిజమ్ మంత్రిగారు వాయిలేషన్ ఉందని చెప్పారు. మీరు వాయిలేషన్ కాలేదని చెప్పారు. ఆర్‌టిఏ బిల్డింగ్ మున్సిపల్ కార్పోరేషన్ పర్మిషన్ లేకుండా కడుతున్నారు. వాయిలేషన్ ఉన్న బిల్డింగుకు ముఖ్యమంత్రిగారు వెళ్లి ప్రారంభోత్సవం చేయడం ఎంతవరకు సబబు?

శ్రీ కోనేరు రంగారావుః ఇంతకు ముందు చెప్పాను. ఏమైనా డీవియేషన్సుంటే మా నోటీసుకు వచ్చిన 17 భవనాల మీద చర్య తీసుకోవడానికి నోటీసు ఇచ్చాము. కాని వాళ్లు కోర్టుకు వెళ్లారు. వారు స్టే ఇచ్చినప్పుడు మరల మేము కలుగ చేసుకోవడానికి అవకాశం లేదని గౌరవ సభ్యులకు నేను చెప్పనవసరం లేదు. బిఆర్ఎస్‌కు సంబంధించి ఏ విధమైన నిర్ణయం తీసుకోలేదు. టూరిజమ్ వారు కట్టిన కట్టడం గురించి మనవి చేశారు. ఏ డిపార్ట్‌మెంట్ అయినా, టూరిజమ్ అయినా, ఎవరైనా, మేము ఇచ్చిన పర్మిషన్‌ను , ఉన్న రూల్సును అతిక్రమించి డీవియేషన్సు జరిగి ఉంటే , అవి కనపడిన వెంటనే వారి మీద చర్యలు తీసుకోవడానికి వెనుకాడదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః టూరిజమ్ బిల్డింగ్ కట్టారని మంత్రిగారు చెప్పారు.

శ్రీ కోనేరు రంగారావుః టూరిజమ్ అయినా, ఎవరైనా డీవియేషన్సు ఉంటే తప్పకుండా చర్య తీసుకుంటాము.

## హైదరాబాదులోని నల్గొండ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లైఓవర్

ప్రశ్న నెం .201(2302)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని, హైదరాబాద్, మలక్‌పేట లోని నల్గొండ క్రాస్ రోడ్సు వద్ద ఫ్లయిఓవరును నిర్మించేందుకు ప్రభుత్వం వద్ద ఏవేని ప్రతిపాదనలు వున్నాయా?

ఆ. అయితే, ఈ విషయంలో ఏదేని సర్వేని నిర్వహించారా?

ఇ. దానిని ఎప్పటి లోగా పూర్తి చేయడమవుతుంది?

**మున్సిపల్ పరిపాలన శాఖామాత్యులు(శ్రీ కోనేరు రంగారావు):**

అ. అవునండీ.

ఆ. అవునండీ, అనేక ట్రాఫిక్, రవాణా అధ్యయనాల ఆధారంగా ఆ ప్రదేశాన్ని ఎంపిక చేయడమయింది. తరువాత, సవివరమైన ట్రాఫిక్ వాలిడేషన్ స్టడీ, స్థల వర్ణన ట్రోపోగ్రాఫిక్స్ సర్వే, జియో టెక్నికల్ దర్యాప్తు, సాంకేతిక సాధ్యాసాధ్యత అధ్యయనాలను ప్రసిద్ధి చెందిన కన్సల్టెన్సీ సంస్థ అయిన మెస్సర్స్ ఎల్ అండ్‌టి, రాంబోల్ బిల్డర్సు కన్సల్టెంట్ ఇంజనీర్స్ లిమిటెడ్‌చే నిర్వహించడం జరిగింది. ఫ్లయి ఓవరు అలైన్‌మెంట్‌ను ఇటీవలనే ఖరారు చేయడమయింది.

ఇ. ప్రీ- క్వాలిఫైడ్ ఇపిసి కాంట్రాక్టర్లకు బిడ్ డాక్యుమెంట్లను జారి చేయడమయింది. సాంకేతిక, ఆర్థిక బిడ్లను స్వీకరించేందుకు చివరి తేది 30.3.2005. టెండర్లను 2005 ఏప్రిల్ మొదటి వారంలో ఖరారు చేయడమవుతుంది. వాస్తవంగా నిర్మాణం పనిని 2005 ఏప్రిల్ 2వ వారంలో ప్రారంభించాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది. ఎంపికైన సంస్థకు పనిని పూర్తి చేయడానికి 8 నెలల సమయాన్ని ఇవ్వడమవుతుంది.

ఉ 10.20

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, నల్గొండ క్రాస్ రోడ్స్‌లో నిమిషానికి వంద వాహనాలకు తగ్గకుండా అక్కడి నుండి వెళ్లడం జరుగుతుంది. రాష్ట్రంలోనే దాదాపు 70 శాతం వాహనాలు నల్గొండ క్రాస్ రోడ్స్ ద్వారా వెళ్లడం జరుగుతున్నది. ఈ క్రాస్ రోడ్స్‌కు ఒక వైపు విజయవాడ జాతీయ రహదారి వుండగా, మరొకవైపు నాగార్జున సాగర్ స్టేట్ హైవే వుంది. ఆ నిర్మాణమును చేస్తామనే మాట మంత్రిగారు చెప్పారు. గతంలో హైదరాబాదు నగరంలో ఫ్లైఓవర్స్ నిర్మించారు. ఈ ఫ్లైఓవర్స్ అన్నీ ఓవర్ బ్రిడ్జ్‌స్ మాదిరిగానే వున్నాయి. ఈ రోజున ఆ ఫ్లైఓవర్స్ వలన హైదరాబాద్ నగరంలో ఏమైనా ట్రాఫిక్ తగ్గడానికి అవకాశం వచ్చిందా అంటే ఇంకా ట్రాఫిక్ పెరగడానికి అవకాశం వచ్చింది గాని తగ్గడానికి అవకాశం రాలేదు. మరలా అదే రీతిలో ఈనాడు ఫ్లైఓవర్స్ కట్టాలనేటటువంటి నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నారు. మీ ద్వారా మంత్రిగారిని అడిగేదేమిటంటే శాస్త్రీయ పద్ధతిగా అక్కడ ఫ్లైఓవర్స్ నిర్మించే పరిస్థితి లేదు. నేను స్వయంగా చూశాను, ఆ ప్లాన్‌లు కూడా చూశాను. ఆ ప్లాన్‌లో కేవలం నల్గొండ క్రాస్ రోడ్స్ నుండి రెండు రోడ్స్‌ను క్రాస్ చేసే నిర్మాణం చేపట్టాలనే విషయాన్ని వీరు ఎంపిక చేశారు గాని అక్కడ వున్న ఇబ్బందులు ఏమిటి? అక్కడ వున్న ట్రాఫిక్ సమస్య ఏమిటి? అనే విషయాన్ని ఆలోచించకపోవడం వల్ల చాలా సమస్యగా వుంది. ఆ సమస్య తీరాలంటే ఒక పరిష్కారం వున్నది. విజయవాడ జాతీయ రహదారి ఒకవైపు నుండి, మరొకవైపు నుండి నాగార్జున సాగర్ స్టేట్ హైవే హైదరాబాద్ నగరానికి పూర్తిగా, అది ఒక స్టేట్‌కి సంబంధించిన ప్రధానమైనటువంటిది. దానిని శాస్త్రీయ పద్ధతిలో కాకుండా మీరు అస్తవ్యస్తముగా నిర్మిస్తే ఈ రోజున వున్న దానికన్నా ఎక్కువ కష్టాల పాలు అయ్యే అవకాశం వుంది. అస్తవ్యస్తముగా నిర్మించే ఆలోచనను మీరు మానుకొని దానిని సరైన పద్ధతిలో నిర్మించడానికి మీరు ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఏదో కన్‌సెల్‌టెన్సీకి ఇచ్చామని, కన్‌సెల్‌టెంట్ ఏదో చేస్తాడని అంటే, ఆ కన్‌సల్‌టెంట్ వల్ల .....

( అంతరాయం )

MR. SPEAKER: That is repetition coming up.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : దీనికి సంబంధించి తగిన చర్యలు చేపట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, అనుభవం కలిగిన కన్‌సెల్‌టెన్సీతో ఇన్‌వెస్టిగేషన్ జరిగింది. ఇది మామూలుగా ఏదో మా డిపార్టుమెంట్ వారు ఇక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ కావాలనేటటువంటి ఉద్దేశ్యము కాదు. ఇన్‌వెస్టిగేషన్ జరిగిన తరువాతనే ఇక్కడ ఫ్లైఓవర్

కడితే బాగుంటుంది, అటు నాగార్జున సాగర్‌కి వెళ్లే రోడ్డు గాని, ఇటు నేషనల్ హైవే రోడ్డు గాని దేనికైనా ఇక్కడ మంచి అనువైన ప్రదేశం కాబట్టి ఇక్కడ ఫ్లైఓవర్ కడితే బాగుంటుందనే నిర్ణయం జరిగింది. ఆ నిర్ణయం చాలా అస్తవ్యస్తముగా వుందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. దీనిలో ఏవిధమైన ఉద్దేశ్యము లేదు. ఇది మంచి ఉద్దేశ్యము. ఈ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశ్యముతో సేఫ్‌గా దీనిని తయారు చేయడం జరిగింది. ఏ విధమైన ఇబ్బంది వుండదు. ఈ ఫ్లైఓవర్ వలన అక్కడ ఉపయోగం వుంటుంది తప్ప ఏ విధమైన ఇబ్బందులు వుండవని మనవి చేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, నేను కూడా ఆ ప్లానింగ్ చూశాను, అందుకే మీద్వారా మంత్రిగారికి మనవి చేశాను.

మిస్టర్ స్పీకర్ : మీరు ఏదైనా ఆల్టర్‌నేటివ్ సజెషన్ వుంటే చెప్పండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అవును సార్, ఆల్టర్‌నేటివ్ సజెషన్ ఇస్తున్నాను. అధ్యక్షా, అక్కడ ఏదైతే ఫ్లైఓవర్ నిర్మించాలని మంత్రిగారు చెప్పారో అది ఫ్లైఓవర్‌లా గాక కేవలం ఒక ప్యాసేజీలాగా ప్లాన్‌ను తయారు చేశారు. అది పూర్తిగా తప్పుగా వుంది. మీరు మరలా ఒకసారి ఆలోచించండి. ఈ సమస్యను ఇంకా జటిలం చేయవద్దని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఈ ఫ్లైఓవర్ డిజైన్ చాలా శాస్త్రీయంగా జరిగింది. సైంటిఫిక్‌గా జరిగింది. ఈ ఫ్లైఓవర్ చాలా మంచిగా నిర్ణయించడం జరిగింది. దీని వలన ఏ విధమైన ఇబ్బందులు వుండవని మరొక్కసారి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: You can pass on the information to the Hon'ble Minister.. If you have any more suggestions, you can write to him.

## గోదావరి ఎత్తిపోతల పథకం

ప్రశ్న నెం.202 (2924)

శ్రీ వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), శ్రీ ఎస్., మారుతి (చొప్పదండి), శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు, శ్రీ టి. దేవేందర్ గౌడ్, శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి (భువనగిరి) – గౌరవనీయులైన భారీసాగు నీటిశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) ఉత్తర తెలంగాణా జిల్లాలకు సంబంధించి గోదావరి ఎత్తిపోతల సాగునీటి పథకం పనులు ప్రస్తుతం ఏ దశలో వున్నాయి?

(ఆ) 2004–05 సంవత్సరానికి కేటాయించిన నిధులలో ఎంత మేర ఖర్చు చేయడం జరిగింది?

(ఇ) గోదావరి ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని పూర్తిగా చేపట్టడమవుతున్నదా, అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**భారీ సాగునీటి శాఖ మంత్రి( శ్రీ పొన్నాల లక్ష్మయ్య ):**

2924 ప్రశ్నకు సంబంధించి (ఎ) నుండి (సి) క్లాజులకు సమాధానంగా సభాసమక్షంలో ఉంచే వివరణ :

క్లాజు –(ఎ)

ఉత్తర తెలంగాణా జిల్లాలలోని ( వరంగల్లు, కరీంనగర్ జిల్లాలు ) 1.23 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 5.18 టియంసి.,ల నీటిని ఎత్తి పోతలకు గోదావరి ఎత్తిపోతల సాగునీటి పథకం –1వ దశను ఉద్దేశించడమయింది/రూపొందించడమయింది. పని దశ ఈ క్రింది విధంగా వుంది :–

| వరుస సంఖ్య | వివరాలు | మొత్తం పరిమాణం | పురోగతి |
|---|---|---|---|
| 1. | మట్టి త్రవ్వకం పని | 11,80,700 క్యూ.మీ | 2,50,500 క్యూ.మీ |
| 2. | సిమెంటు కాంక్రీటు | 50,755 క్యూ.మీ | ఏమీ లేదు |
| 3. | పైప్స్ ఫ్యాబ్రికేషను | 22,230 పైపులు | 6,406 పైపులు |
| 4. | కాలువ త్రవ్వకం | 135–00 కి.మీటర్లు | 37.012 కి.మీటర్లు |
| 5. | పైపు లైను పొడవు | 135–00 కి.మీటర్లు | 26.809 కి.మీటర్లు |
| 6. | భూమి సేకరణ | 1810.32 ఎకరాలు | 1086.21 ఎకరాలు |

క్లాజు–(బి)

(ఎ) 2004–05 సంవత్సరానికి కేటాయించిన నిధులు రూ.397.4026 కోట్లు.

(బి) 2005 జనవరి వరకు అయిన వ్యయం రూ.151.3393 కోట్లు.

(సి) 2005 మార్చి నెలలో చేసిన పనికి చెల్లించాల్సిన బిల్లు మొత్తం రూ. 195.0000 కోట్లు.

క్లాజు – (సి)

1. దశల వారీగా చేపట్టడమయింది.

2. వరంగల్, కరీంనగర్ జిల్లాలలో 1.23 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యాన్ని కల్పించేందుకు 2.50 మి. వ్యాసార్థంతో సింగిల్ పైపు లైను ద్వారా 5.18 టియంసి.,ల నీటిని ఎత్తిపోతకు జిఎల్ఐసి స్టేజ్ –1, ఫేజ్ –1ను ఉద్దేశించడమయింది.

3. వరంగల్లు జిల్లాలోని 12 మండలాల్లో 3.00 మీ. వ్యాసార్థం వున్న సింగిల్ పైపు లైనుతో 7.25 టిఎంసి.,ల నీటిని ఎత్తిపోయడానికి, 2.85 లక్షల ఎకరాల ఆయకట్టును సాగు చేయడానికి 220 కిలోమీటర్ల పొడవున వర్తింపు చేస్తూ 469 మీ. ఎత్తున గంగారాం గ్రామం వద్ద ఇన్‌టేక్ పాయింటు నుండి 14 క్యూబిక్స్ నీటిని ఎత్తిపోయడానికి జిఎల్ఐ., పథకం ఫేజు–11 పనులను ఉద్దేశించడమయింది.

4. ' ఇ ' ప్రోక్యూర్‌మెంటు ద్వారా ఇ.పి.సి టర్న్‌కీ ప్రాతిపదికపై టెండర్లను కోరడమయింది. టెండర్లను ఖరారు చేసే పని జరుగుతున్నది.

5. చివరి దశలోని చేపట్టవలసిన మిగులు పనులు టెండరు దశలో ఉన్నాయి.

అధ్యక్షా, ఈ ప్రశ్నకు జవాబులు హౌస్‌లో పెట్టాను. ఆన్సర్ 2–ఏ లో ఈ ఇన్‌ఫర్‌మేషన్ మార్చి 15వ తేదీ వరకు వున్న విషయాన్ని ఇచ్చాము. దీనిలో లెంగ్త్ ఆఫ్ పైప్ లైన్ ఏదైతే వుందో 22వ తేదీ వరకు 34 కిలోమీటర్లు అయింది. ఈ మార్చి 31వ తేదీలోగా 40 కిలో మీటర్ల వరకు కూడా పూర్తి చేసే అవకాశం వుంది. మిగతావి ఏవైనా వుంటే నేను సమాధానం చెబుతాను.

శ్రీ వి. నరేందర్ రెడ్డి : అధ్యక్షా, ప్రశ్నను మేము డీటైల్డ్‌గా అడిగినా కూడా మంత్రిగారు జవాబును డీటైల్డ్‌గా ఇవ్వలేదు. వాస్తవంగా గంగారం నుండి వస్తున్న దేవాదుల ప్రాజెక్టును స్టేజ్ –1 లోపల రెండు సంవత్సరముల లోపల కంప్లీషన్ అని పెట్టారు. మొత్తం ప్రాజెక్టును రెండు సంవత్సరముల లోపల కంప్లీట్ చేస్తారా? ఫేజ్ –1 మాత్రమే రెండు సంవత్సరముల లోపల కంప్లీట్ చేస్తారా? రెండవదేమిటంటే ఈ నాడు అప్ టు డేట్ ఇప్పటి వరకు ఫిబ్రవరి ఎండింగ్ నుండి మార్చి 15 వరకు, దాదాపు 195 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. బడ్జెట్‌లో 397 కోట్ల రూపాయలు వుంటే 195 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. ఒక్క ఫేజ్ –1 కే 900 కోట్ల రూపాయలు అయితే మరి రెండు సంవత్సరముల లోపల కంప్లీషన్ అనేది ఎట్లా జరుగుతుంది? ఈ విషయం గురించి మంత్రిగారు స్పష్టముగా సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. టోటల్‌గా ఇచ్చిన రిప్లయ్‌లో 20 శాతం వర్క్ కూడా కంప్లీట్ కాలేదు. ఏ సంవత్సరము కంప్లీట్ అవుతుంది? ల్యాండ్ ఎక్విజిషన్‌కి సంబంధించి కూడా 1800 ఎకరాలలో కేవలం 1000 ఎకరాలలో మాత్రమే ల్యాండ్ ఎక్విజిషన్ అయింది. బ్యాలెన్సింగ్ ల్యాండ్ ఎక్విజిషన్ కూడా ఇంకా అలాగే పెండింగ్‌లో వుంది. ముఖ్యంగా ఈనాడు గంగారాం నుండి వచ్చే దేవాదుల ప్రాజెక్టు ఏదైతే వుందో ఈనాడు మొత్తం కంప్లీట్‌గా 37 టియంసి.,లు లిఫ్ట్ చేయడానికని ప్రభుత్వం చెబుతుంది. కాని ఇవాళ వారు ఇచ్చిన రిప్లయ్‌లో ఫేజ్–2 లో 7.25 టియంసి.,లు లిఫ్ట్ చేస్తున్నారు. ఈ 7.25 టియంసి.,లలో కూడా రెండు లక్షల ఇరవై అయిదు వేల ఎకరాలు పారుతుందని ఇచ్చారు. మరి 7 టియంసి.,లతో రెండు లక్షల యనభై ఐదు వేల ఎకరాలు పారడం సాధ్యమేనా? ఇంకొక విషయం ఏమంటే ముఖ్యంగా ఇందులో శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు లింకేజ్ వుంది. ఎందుకంటే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లోపల ఏదైతే స్టేజ్–1 2,854 కిలోమీటర్ల వరకు వుందో, స్టేజ్–2 వుందో, ఈ రెండింటికీ కూడా వాటర్ ఏదైతే వుందో మీరు ఇంతకు ముందు ఒకసారి ఇచ్చిన వాటర్ క్వాంటమ్ లోపట మీరు ఇచ్చారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు దగ్గర 26.5 శాతం లెస్ అయింది. అక్కడ ఎవైలబిలిటీ తగ్గింది. దీనితోటి శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో టేలెండ్ ఏదైతే వుందో వరంగల్ 234 కిలోమీటర్ల కిందికి వుంది. 7.50 లక్షల ఎకరాల పారకం వున్నది. నల్గొండ జిల్లాలో మూడు లక్షలు, వరంగల్ జిల్లాలో 4.50 లక్షలు వున్నది. వాటికి వాటర్ ఇచ్చే పరిస్థితి లేదు. మీకు ఈ రోజున గంగారాం దగ్గర 115 టియంసి.,లు ఎవైలబిలిటీ వుంది. 35 టియంసి.,లు మీరు పైకి లిఫ్ట్ చేస్తున్నారు. బ్యాలెన్స్ 75

టియంసి.,లు అక్కడ ఎవైలబిలిటీ వుంది. మీరు అక్కడి నుండి ఒక సింగిల్ లిఫ్ట్, రెండు లిఫ్ట్ అయ్యేది వుంటే వరంగల్ జిల్లాలోని 260 కిలోమీటర్ల దగ్గర ఒక లిఫ్ట్, వరంగల్‌లో 60 కిలోమీటర్లలో ఒక 150 మీటర్లు లిఫ్ట్ చేసి, ఆ 75 టియంసి.,లలో కొంత భాగాన్ని లిఫ్ట్ చేసినా కూడా ఈ 7.50 లక్షల ఎకరాలు ఏదైతే స్టేజ్ –2 లో కానివ్వండి, మహబూబాబాద్, వర్ధన్నపేట, డోర్నకల్ నియోజక వర్గాలలో మిగతా పారకాన్ని కానివ్వండి స్టెబిలైజ్ అయ్యే అవకాశం వుంది. సప్లిమెంటేషన్ చేసేది వుంటే ఎందుకంటే 450 మీటర్లు లిఫ్ట్ చేస్తున్నారు. 150 మీటర్లు లిఫ్ట్ చేసినా కూడా 7.50 లక్షలు వరంగల్ జిల్లా లోపల వున్న మేజర్‌గా నల్గొండ, వరంగల్ జిల్లాలో స్టెబిలైజ్ చేయడానికి అవకాశం వుంది. దీనిని సీరియస్‌గా తీసుకొని జవాబు ఇవ్వవలసిన అవసరం వుంది.
ఉ. 10.30

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఈ ప్రశ్నకు చాలా వివరణ ఇచ్చాను. దాదాపుగా రెండు పేజీల జవాబు చెప్పాను. పూర్తి వివరణ లేదంటున్నారు, ఇప్పుడు అడిగిన ప్రశ్నలకు మాత్రమే సమాధానం చెబుతాను. అడిగిన ప్రశ్నలను అడిగినట్లుగా సమాధానమిచ్చాను. ఇప్పుడు అడిగిన వాటికి కూడా సమాధానమిస్తాను. ఫేజ్ 1 రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామనే మాట ప్రభుత్వం ఖచ్చితంగా చెప్పింది. ఇది రెండు సంవత్సరాల కాలంలో పూర్తవుతుంది. ఇప్పటి వరకు 20 శాతం కూడా కాలేదనే మాట అంటున్నారు, ఇందులో ఇనీషియల్‌గా వచ్చిన ఇబ్బందులను ఎదుర్కొని, 15 వతేదీ నుండి 22వ తేదీవరకే సుమారు 8 కి.మి పైప్‌లైన్ వేయడం జరిగింది. 22 నుండి 31 వతేదీ వరకు మరో 6 కి.మిల పైప్‌లైన్ వేయడం జరుగుతోందని హామి ఇవ్వడం జరిగింది, మేము కూడా పర్సనల్‌గా అక్కడికి వెళ్లి సూపర్‌వైజ్ చేసాము. ఇది వచ్చే, రెండు సంవత్సరాల కాలం లోపం పూర్తి అయ్యే అవకాశం ఉంది. రెండవది, ల్యాండ్ అక్విజిషన్ గురించి చెప్పారు. దీంట్లో కొంత ఫారెస్ట్ ల్యాండ్ ఉంది. దీనికి ఈ మధ్యనే సమీక్షలు చేయడం జరిగింది. ప్రోగ్రెస్‌కు ఆటంకం లేకుండా ఈ ల్యాండ్ అక్విజషన్ ప్రోగ్రామ్ జరుగుతుంది. దీనికి very frequently, ప్రత్యక్షంగా రెవ్యూ చెయ్యడం జరుగుతుంది. దీంతో, ప్రాబ్లం లేకుండా చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. We will continue to do that. తరువాత, కేవలం 397 కోట్లు కేటాయించి 190 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని సభ్యులు అన్నారు. అది వాస్తవం కాదు. 2005 , జనవరి వరకు 151 కోట్లు ఖర్చు అయ్యింది, మార్చి 31వరకు దాదాపు 195 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే అవకాశం ఉంది. బిల్సు కూడా పే చెయ్యవలసిన అవసరం ఉంది. ట్రాన్స్‌కోకి ఇందులో 110 కోట్ల రూపాయలు రిలీజ్ చెయ్యవలసిన అవసరం ఉంది. అదే విధంగా మూడవ ప్రశ్నకు దాదాపు రెండవ పైప్‌లైన్ కేవలం 7.25 టి.యం.సిలు మాత్రమే లిఫ్ట్ చేస్తున్నారు, దీనికి 2.85 ల్యాక్ ఎకర్స్ అంటున్నారు, మొదటి దశలో 5.18 అన్నారు, ఇది సరిపోతుందా లేదా అని సభ్యులు అడిగారు. ఫేజ్డ్ మ్యానర్‌గా తీసుకోడానికి, దీంట్లో ప్రస్తుతం సెకెండ్ ఫేజ్‌లో చేర్యాల, జనగాం నియోజక వర్గాలకు సంబంధించి 2.85 లక్షల ఎకరాలకు పైప్ లైన్ ఇందులో ఇన్‌క్లూడ్ చెయ్యబడింది. మూడవ ఫేజ్ ఏదైతే తీసుకుంటున్నామో అది వెంటనే ప్రారంభం చేసే దశలో ఉన్నాము. టెండర్స్ ప్రాసెస్‌లో ఉంది. దాని ద్వారా వచ్చే 3 టి.యం.సిల నీరు అవసరం ఉంటుంది. దీనికి సప్లిమెంట్ చెయ్యడానికి ఉపయోగపడుతుంది. నాలుగవది, ఎస్.ఆర్.ఎస్.పిలో వాటర్ అవెలబిలిటీ తగ్గిపోయింది. సమారు 26 శాతం తగ్గినట్లుగా గౌరవసభ్యులు తెలియజేస్తూ గంగారం నుండి 78 టి.యం.సిలు అధనంగా తీసుకొని దీనికి సప్లిమెంటేషన్ చేసే విధంగా కోరుతున్నారు. అది పరిశీలిస్తాము. ఈ పరిశీలనకు ముందు ఎల్లంపల్లి, ప్రణహిత లింకు నుండి మిడ్‌మానేరు, ఎస్.ఆర్ .ఎస్.పి స్టెబిలైజేషన్ గురించి కూడా పూర్తి సమగ్ర నివేదిక అందవలసి ఉంది. సాధ్యాసాధ్యాలను పరిశీలించి గౌరవసభ్యులకు తెలియజేస్తాను.

శ్రీ వి. నరేందర్ రెడ్డి: అధ్యక్షా, వర్క్ ప్రోగ్రెస్ మాత్రం వాస్తవంగా స్లోగా ఉంది. బడ్జెట్‌లో ఉన్న అమౌంట్‌కు ఏదో రకంగా ఖర్చు చూపించాలనే ఉద్దేశ్యంతో మంత్రి గారు చెబుతున్నారు. అక్కడ వాస్తవంగా వర్క్ ప్రోగ్రెస్ మాత్రం స్లోగా ఉంది. 78 టి.యం.సిలు లిఫ్ట్ చేస్ విషయంలో ఎల్లంపల్లి గురించి చెబుతున్నారు. ఎల్లంపల్లి దగ్గర ఇప్పటికే వాటర్ అవైలబిలిటీ తక్కువగా ఉంది. అక్కడ నుండి లిఫ్ట్ చేయడానికి పైన రంగారెడ్డి జిల్లా , మెదక్‌లలో చాలా ఉంది, క్రింద మిడ్‌మానేరు నుండి ఎస్.ఆర్.ఎస్.పికి ఇస్తామంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. క్రిందికి నీరు వచ్చే పరిస్థితి లేదు. అల్పంగా లిఫ్ట్ చెయ్యడానికి

టెక్నికల్‌గా కూడా ఆలోచించాలి. ఈజీగా లిఫ్ట్ చెయ్యడానికి అవకాశంఉంది. ఏడున్నర లక్షల ఎకరాలు స్టెబిలైజ్ చెయ్యడానికి, సప్లిమెంటేషన్ చెయ్యడానికి అవకాశం ఉంది కాబట్టి దీని మీద ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి. ఈ ప్రాంతానికి సంబంధించి జి.ఎల్.ఐ క్రింద ఎం.ఎల్.ఏలందరితో కూడా ఈ సమావేశం ముగిసేలోపల, ఒక మీటింగ్ పెట్టి, క్లియర్‌గా డిస్కస్ చేసి గోదావరి వాటర్ విషయమై తెలంగాణా లో మెట్ట ప్రాంతాలకు న్యాయం జరిగడానికి అవకాశం ఉంటుంది. ఎం.ఎల్.ఏలందరితో మీటింగ్ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, చాలా సంతోషం. గౌరవ సభ్యులు ఈ పథకాన్ని త్వరితగతిన పూర్తి చెయ్యాలని కోరుతున్నారు. తమ తమ సమస్యలు, తమ తమ నియోజక వర్గాలలో, తమ తమ ప్రాంతాలలో వచ్చినప్పుడు మాత్రం త్వరితగతిన పూర్తి చెయ్యాలని అందరూ కోరుతున్నారు. కాని, ప్రాజెక్ట్స్ స్టార్స్ చేద్దామంటే మాత్రం రకరకాలుగా మాట్లాడుతున్నారు. 18 మాసాలలో పూర్తి చేస్తామని పథకం పెట్టి, డబ్బు కేటాయించినా, కేటాయించకపోయినా పని మొదలు అయినా, కాకపోయినా ఈ ప్రభుత్వం రాజకీయాలకతీతంగా, గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చెయ్యడానికి నిధులు కేటాయించడమే కాకుండా, దాదాపు 397 కోట్ల రూపాయలు అలకేట్ చేస్తే, 346 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం మార్చి 31 వరకు ఉంది. ఇది ఈ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం కాదా అని సభ్యులను అడుగుతున్నాను. వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. గోదావరి జలాలను, తెలంగాణా ప్రాంతంలోని మెట్ట ప్రాంతాలన్నింటికీ కూడా అన్ని కోణాల నుండి ఆలోచించి స్టెబెలైజేషన్‌తోబాటు, మెట్ట ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీరు అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. సభ్యులు మాట్లాడుతూ, గౌరవసభ్యులతో సమావేశం ఏర్పాటు చెయ్యమని అన్నారు. తప్పనిసరిగా ఆ కార్యక్రమం త్వరలో చేపడతామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

## కొత్త గ్రామ పంచాయితీల ఏర్పాటు

ప్రశ్న నెం. 203(2655)

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) – గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సంఖ్యను తగ్గించాలన్న ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ. ఓటర్ల ప్రమాణాలను ఆధారంగా చేసుకొని కొత్త పంచాయతీలను ఏర్పాటు చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఇ. అయితే, ఆ వివరాలు ఏమిటి?

**పంచాయితీరాజ్ శాఖా మాత్యులు (శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి)**

అ. లేదండీ.

ఆ. లేదండీ..

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: అధ్యక్షా, లేదండీ, లేదండీ, ఉత్పన్నం కాదని మంత్రి గారు సమాధానం చెప్పారు. కాని, రాష్ట్రంలో పంచాయితీ సర్పంచ్‌లందరూ కూడా పంచాయితీలన్నీ కుదింపు చేస్తారని ఆందోళన చెందుతున్నారు. పత్రికలలో కూడా వచ్చాయి. పంచాయతీ కుదింపులకు సర్కారు యోచన, రాష్ట్రంలో పంచాయతీ రూపురేఖలు మార్పనున్నట్లు అధికారుల వర్గాల ద్వారా తెలిసింది, రాష్ట్రంలో ఉన్న పంచాయితీ వర్గాలను సగం వరకు కుదించాలన్న ధ్యేయం ప్రభుత్వానికి ఉన్నట్లు తెలుస్తుంది, పంచాయితీలలో పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కార్యదర్శుల నియామకం పంచాయితీ వారి వారి సేవలను ఘోరంగా విఫలం కావడంతో ప్రభుత్వం ప్రతి పంచాయితీలోను ఇద్దరు సెక్రటరీలను నియమించి .. అంటే రెవెన్యూ సెక్రటరీ వేరుగా, పంచాయితీ సెక్రటరీ వేరుగా నియమించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని పంచాయితీలను కుదించేందుకు జనాభా ప్రాతిపదికన తీసుకొని కొత్త పంచాయితీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. సుమారు 5 వేల ఓటర్లు మించకుండా ఈ పంచాయితీలను ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నట్లు తెలుస్తుంది. దీనివల్ల సర్పంచ్‌లందరూ కూడా చాలా ఆందోళన చెందుతున్నారు. చాలా సంతోషం, చాలా మంచిది. ఎందుకంటే, రాజీవ్ గాంధి గారు బ్రెయిన్ ఛైల్డ్ అయినటువంటి 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం అభివృద్ధికి చిన్న చిన్న పంచాయితీలుంటేనే బాగుంటుంది కాబట్టి ఆ పంచాయితీలను ఏ మాత్రం కుదించకుండా ఉంటే బాగుంటుంది. కాని, గత ప్రభుత్వం ఇంతకుముందు ఉన్న పంచాయితీలను వారి స్వార్థం కోసం, వారి పరిపాలనా సౌలభ్యం కోసం, వారికి అనుకూలంగా ఉండడానికి కొన్ని పంచాయితీలను చీల్చారు. కాని, పంచాయితీలను బైఫర్కేట్ చేసేటప్పుడు దానికి కొన్ని గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఆ గైడ్ లైన్స్ ని పాటించకుండా ఎక్కడైనా వాగులు, గుంటలు, రైల్వే లైన్లు ఉన్నప్పుడు, పంచాయితీలు ఏ విధంగా అనుకూలంగా ఉండాలో ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారంగా బైఫర్గేట్ చెయ్యవలసి ఉంటుంది. వాటికి తిలోదకాలిచ్చి వారి ఇష్ట ప్రకారంగా చేసిన మాట వాస్తవమేనా? దానిని సరిదిద్దడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? చిత్తూరు జిల్లాలో కూడా కొన్ని పంచాయితీలు ఈ విధంగా వారి స్వార్థం కోసం మార్చడం జరిగింది. మెయిన్‌పంచాయితీలలో చుట్టుప్రక్కల హాబిటేషన్స్ చాలా ఉన్నాయి. వాటిని ఏమైనా బైఫర్గేట్ చేస్తారా?

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: అధ్యక్షా, ఇప్పటికైతే ప్రభుత్వానికి ఎలాంటి ఆలోచనా లేదు. అన్ని రాష్ట్రాల కంటే ఈ రాష్ట్రంలో అత్యధికంగా 21,943 పంచాయితీలు ఉన్నాయి. ఈ పంచాయితీలు ఏ రకంగా ఉన్నాయంటే, కొన్ని 500 జనాభా ఉన్నటువంటి పంచాయితీలు కూడా ఉన్నాయి. లోక్‌సత్తా లాంటివి, పంచాయితీల ప్రెసిడెంట్ యొక్క అసోసియేషన్స్ వారందరూ కూడా కర్నాటక, మహారాష్ట్ర, కేరళకి వెళ్లి స్టడీ చేస్తున్నారు. ఏ రకంగా అయితే బాగుంటుంది, ఈ 73-74 అమెండ్‌మెంట్ వచ్చిన తరువాత దానికి అనుగుణంగా ఎలాంటి పవర్స్ కావాలి, ఈ పంచాయితీలు ఏ రకంగా ఉండాలనేటువంటి ఒక నిబంధన వచ్చింది. దానిని వాళ్లు స్టడీ చేస్తున్నారు. ఇంకా వాళ్లు మాకు రిపోర్ట్ ఇవ్వలేదు. వాళ్లు రిపోర్ట్ ఇస్తే, అప్పుడు ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఇప్పటికే సి.పి.ఐ, లోక్‌సత్తా వాళ్లు కొన్ని ఆర్గనైజేషన్స్ చెబుతున్నాయి. ఇది సరైన పద్ధతి కాదు. చాలా చిన్న పంచాయితీలున్నాయి. ఆ రకంగా కాకుండా 5 వేల పైన ఉంటే బాగుంటుందని ఒక సూచన ఇచ్చారు తప్ప, ఇంకా ప్రభుత్వం దాని పైన ఒక నిర్ణయానికి రాలేదు.

**ఉ 10.40**

అది వచ్చినప్పుడు ఇవన్నీ చెప్పడం జరిగింది. అలాగే గత ప్రభుత్వం కొన్ని చేసింది అన్నారు. దాని పైన ఏదైనా ఉంటే స్పెసిఫిక్‌గా ఇవ్వండి. వాటిని ఆలోచించి సరిదిద్దడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

శ్రీ ఆర్ చెంగా రెడ్డి:- 73 వ రాజ్యాంగ సవరణ ప్రకారం పంచాయితీలకు విస్తృతమైన అధికారాలు సంక్రమించాయి. కానీ గత ప్రభుత్వం సున్నా పెట్టింది. కనుక ఈ ప్రభుత్వం అయినా ఆ అధికారాలు పంచాయితీలకు ఎప్పుడు ఇస్తుంది? చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- ఈ ప్రభుత్వం తప్పకుండా కట్టుబడి ఉంది. అందుకే ఇంతకు ముందే చెప్పాను. గ్రామ పంచాయితీల అధ్యక్షులు వివిధ రాష్ట్రాలకు వెళ్లారు. జడ్.పి చైర్మన్లు కొంతమంది చైర్మన్లుగా ఉన్నారు. మండలాధ్యక్షులు వెళ్లారు. వారందరు స్టడీ చేస్తున్నారు. స్టడీ చేసి వాస్తవంగా కార్యాచరణకు అవకాశం ఉండే పవర్ ఇవ్వడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

## కె.సి.కెనాల్ ఆధునికీకరణ పనులు

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. I (2732-ఎఫ్)**

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు), శ్రీమతి కె. సుజాతమ్మ (డోన్), శ్రీ ఇ. ప్రతాప రెడ్డి, శ్రీ అహ్మదుల్లా మహ్మద్ సయాద్ (కడప) – గౌరవనీయులైన భారీసాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కె.సి. కాలువ ఆధునీకరణ పనులు చాలా నాశిరకంగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) నాసిరకం సామగ్రిని ఉపయోగించినందువలన కాలువకు ప్రక్కన కాంక్రీటు లైనింగు పగుళ్లు ఇచ్చి, అనేక చోట్ల గండ్లు పడిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ నీటి సాగు శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య)ః**

అ) లేదండీ,

ఆ) కాలువలోని కొన్ని రీచీలలో లోపలి కాంక్రీటు లైనింగులో కొన్ని హెయిర్‌లైన్ క్రాక్‌లను గమనించడమయింది. అయితే, కాలువ లైనింగు భాగాలలో ఎటువంటి పగుళ్లు ఏర్పడ లేదు. కాలువ పనులలో నాశిరకం సామాగ్రిని వినియోగించలేదు.

ఇ) ఏదేని పగుళ్లను గమనించినట్లయితే, డిఫెక్ట్స్ లయబిలిటీ కాలంలో కాంట్రాక్టరు సొంత ఖర్చుతో వాటిని అన్ని విధాల సరిచేయడానికి, శాఖ చర్యను తీసుకుంటున్నది.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:- సర్ మంత్రి గారు ఇంజనీర్లు ఇచ్చిన సమాధానం మాత్రమే చదవడం జరిగింది. కె.సి కెనాల్ వర్క్స్ కడప జిల్లాలో 4, 5 సంవత్సరాల నుంచీ జరుగుతున్నాయి. మంత్రి గారికి పేపర్లలో వచ్చిన విషయాలు, ఫోటోలతో సహా ఇచ్చి విచారణ చేయమని చెప్పడం జరిగింది. 10 నెలల క్రితం ఇచ్చాను. ఎల్‌సిడి 12, 14 ఐసిబి 16, ఎల్‌సిడి 4 ఇవన్ని కూడా ట్రాక్స్ వేయకుండా బిల్లులు తీసుకున్నారు. లైనింగ్‌బీటలు వారాయి. లెవల్ లేకుండా ఉన్నాయి. ఆ ప్రాంతంలో క్వాలిటీ ఆఫ్ ది సిఎన్‌సి తోలాలి. ఆ విధంగా తోలకుండా గ్రావెల్ తోలి లైనింగ్ వేయడం జరిగింది. ఈ కారణాల వల్ల బీటలు వారాయి. రాష్ట్రంలో వేలాది కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు కడుతున్నాము. ఈ రకంగా నాశిరకంగా చేసుకుంటూ పోతే ఎంత కాలం కాలువ పనులు చేయాలి? ప్రాజెక్టులు ప్రజలకు ఉపయోగపడేవి. ఎక్కడ నుంచోఅప్పులు తెచ్చి చేస్తున్నాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- ఈ పనులలో గతంలో 22.8.200 నుంచి 23.8.2000 వరకు ఈ మూడు రోజుల కాలంలో దాదాపు 500 మి. మీటర్ల వర్షం పడి ఈ కాలువ పనులు జరుగుతున్న సమయంలో రెయిన్ వాటర్ అంతా కెనాల్‌లోకి వచ్చింది. ఐసిబి 12 లో ఎక్కడైతే లైనింగ్ లేకుండా ఉందో అక్కడ బ్రీచ్ అయింది. ప్రాజెక్టులు ఇక్కడ సందర్భం కాదు. లైనింగ్ జరిగిన పరిసరాలలో హెయిర్‌లైన్ క్రాక్స్ మాత్రం వచ్చాయి. వాటిని రెక్టిఫై చేయడం జరిగింది. ఐసిబి 13 ప్యాకేజ్‌లో కి. మీ 190 నుంచీ 198.3 వరకూ ఇది రిపేర్ చేయడం జరిగింది. అంతకు ముందు సంవత్సరం జులై 2000 న ఈ వాటర్ రిలీజ్ చేయడం జరిగింది. తరువాత ఈ సంవత్సరం కూడా వాటర్ రిలీజ్ చేయడం జరిగింది. ఇప్పటి వరకు టైలెండ్ వరకూ సంపూర్ణంగా నీటిసరఫరా జరిగింది. పంచాయతీలకు నీరు ఇవ్వడం జరిగింది. అదే విధంగా క్వాలిటీ కంట్రోల్ నిప్పాన్ జపాన్ కంపెనీ తరువాత వ్యాప్‌కో సంస్థ ఉమ్మడి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్షన్స్ జరిగాయి. క్వాలిటీ కంట్రోలు అధికారులు చేపట్టిన అనేక టెస్టులలో చూసినట్లయితే యావరేజ్ కంపాక్షన్ ఎఫిషియన్సీ 100.74 ఉంది as against 98. అదే విధంగా ఎ.పిఆర్.ఎల్ (ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్ రీసెర్చ్ ల్యాబ్స్) జరిపిన టెస్టుల వల్ల ఇది ప్రూవ్ చేయడం అయింది. అదే విధంగా ఈ కోర్ స్ట్రెంగ్త్ నాన్ డెస్ట్రక్టివ్ డెస్ట్రక్టివ్ టెస్ట్‌లు కూడా ఏ.పి.ఆర్.ఎల్‌లో చేశాము. సుమారు 102 పాయింట్లలో నాన్ డెస్ట్రక్టివ్ టెస్ట్‌లు, 130 పాయింట్స్‌లో డెస్ట్రక్టివ్ టెస్ట్‌లు చేయబడింది. ఈ క్వాలిటీ కంట్రోలులో భాగంగా గతంలో కూడా జపనీస్ కంపెనీ తరువాత వ్యాప్‌కో కాకుండా సుబ్బిరామిరెడ్డి గారు రెండు పర్యాయాలు ఈ కాలువలు సందర్శించారు. రెండవ సారి కూడా వారు సందర్శించిన తరువాత,ఈ రిపేర్స్ జరిగిన తరువాత దాని మీద ఎలాంటి కామెంట్ చేయలేదు. ఏదైనా స్పెసిఫిక్‌గా ఉంటే తప్పని సరిగా తగు చర్యలు తీసుకుంటామనే మాట చెబుతున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:- మంత్రి గారు నీళ్లు పారుతున్నాయి అన్నారు. లైనింగ్ లేకపోయినా కూడా నీళ్లు పారుతున్నాయి. 130 సంవత్సరాల చరిత్రఈ కాలువకు ఉంది. అప్పుడు, ఇప్పుడు కూడా నీళ్లు పారుతున్నాయి. మేము అడిగింది ఎల్‌సిబి-4, ఐసిబి 12, ఎల్‌సిబి 15, ఎల్‌సిబి 16 అని స్పెసిఫిక్‌గా సంవత్సరం క్రితం మంత్రి గారికి రిప్రజెంటేషన్ ఇచ్చాము. నాశిరకంగా పనులు జరుగుతున్నాయని వీటి మీద ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోమని ఫోటోలతో సహా ఇచ్చాను. ఇన్ని నెలల నుంచీ ఏమి చేస్తున్నారు? వర్షాలు లేక చచ్చిపోతుంటే ఎప్పుడో ఒక రోజు వర్షం పడితే ఏమి జరిగింది? చాలా నాశిరకం పనులు జరిగాయి. చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. వేలాది ప్రజల డబ్బు దుర్వినియోగం జరిగింది. హౌస్ కమిటీ వేసి ఎంక్వయిరీ చేయండి. కంట్రాక్టర్ల కోసం, ఇంజనీర్ల కోసం కాదు ప్రభుత్వం ఉంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- గౌరవ సభ్యులు ఇంకా ఉన్నాయి అన్న మాట అంటున్నారు. సీనియర్ అధికారులను పంపించి తప్పనిసరిగా పరీక్ష చేసి చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:- సర్. ఇది ఇంపార్టెంట్ సమాచారం. అధికారంలోకి వచ్చిన 10 నెలల నుంచీ ఏమి చేస్తున్నారు? ఇప్పుడు అసెంబ్లీలో క్వశ్చన్ వేస్తే నాకు సమాధానం రావడం లేదు. 10 నెలల నుంచీ ఏమి ఎంక్వయిరీ జరిగింది? హౌస్ కమిటీ వేయమనండి. ఒక సీనియర్ ఐఏఎస్ అధికారితో ఎంక్వయిరీ చేయించండి.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారు ఒప్పుకున్నారు. సీనియర్ ఆఫీసర్‌ని పంపి ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. వరదరాజులు రెడ్డి గారూ ప్లీజ్ కూర్చోండి.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:- విజిలెన్స్ కమిషన్ వేయమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- ఉన్నతాధికారిని వెళ్లి రానివ్వండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- గౌరవ సభ్యుల ఆందోళన అర్థం అవుతోంది. ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలో నాశి రకం పనులు చేయకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటుంది. థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్‌ను ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. వారు సెలవిచ్చిన అంశాల మీద సీనియర్ ఆఫీసర్‌తో మొదలు రిపోర్టు తెప్పించుకుని తరువాత అవసరమైతే ఎటువంటి చర్యలైనా తీసుకుంటాము.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:- 10 నెలలయింది సార్.

మిస్టర్ స్పీకర్:- వరదరాజులు రెడ్డి గారూ మీరు చెప్పారు. అక్కడ ఉన్న లోపాల పైన సీనియర్ అధికారిని పంపి ఎంక్వయిరీ చేయిస్తాము అన్నారు. That is enough. కూర్చోండి.

## చిన్నతరహా నీటివనరులకు నిధులు

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. II (2738-సి)**

**శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం)** - గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో చిన్నతరహా నీటి వనరులను అభివృద్ధి పరచేందుకోసం కేటాయించిన నిధుల మొత్తం ఎంత? అందులో విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత?

ఆ) జిల్లావారీగా నియోజక వర్గం వారీగా కేటాయించిన నిధుల మొత్తం ఎంత?

ఇ) పనులను గుర్తించడంలో అనుసరిస్తున్న ప్రమాణం ఏమిటి? అట్టి పనులను ఏ ఏజెన్సీల ద్వారా నిర్వహించడం జరిగింది,

ఈ) ఇప్పటి వరకు ఖర్చు చేసిన నిధుల మొత్తం ఎంత? ఆ నిధులతో ఆయకట్టును ఏమేరకు అభివృద్ధి పరచడం జరుగుతుంది?

**చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ ఎ. చంద్రశేఖర్ ):**

అ) 2004-2005 సంవత్సరానికి రు.26000 లక్షల బడ్జెటు కేటాయింపు చేయగా రు.25000 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

ఆ) చిన్నతరహా సాగునీటి క్రింద, నీటి లభ్యతకు, స్థలం సంభవనీయతకు సంబంధించి చేపట్టిన పథకాల ఆధారంగా సర్కిళ్లు /జిల్లాలకు నిధులను కేటాయించడం జరుగుతుంది.

ఇ) చిన్న తరహా సాగునీటి క్రింది పనులను జలసంబంధ అనుమతి ఆధారంగా గుర్తించడమయింది. ఇది ముఖ్యంగా నీటి లభ్యతపై ఆధారపడి ఉంటాయి. పనులను నిర్వహించడానికి ఏజెన్సీలను టెండరింగు కార్యవిధానం ద్వారా గుర్తించడం జరుగుతున్నది. రు.10.00 లక్షల లోపు సాంప్రదాయక కార్యవిధానం, రు.10.00 లక్షలకు పైబడి ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా అప్పగించడం జరుగుతున్నది.

ఈ) గత ఐదు సంవత్సరాలలో అంటే, 1999-2000 నుంచి 2003-04 వరకు 1,26,000 ఎకరాల కొత్త ఆయకట్టు ఏర్పాటు చేయడానికి చిన్న తరహా సాగునీటి క్రింద రు.500 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

ఉ. 10.50

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, ఇది చాలా యింపార్టెంట్ క్వశ్చన్. మంత్రిగారు తీసుకున్న నిర్ణయాల వల్ల మా ఎంఎల్ఏల యొక్క కొన్ని ప్రాంతాలు నష్టపోయాయి. మేము ఆరుగురం ఎంఎల్ఏలము సంతకాలు పెడితే నా ఒక్కడి పేరు వచ్చింది. మిగతా వారికి కూడా మాట్లాడే అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు సమాధానంగా 2004-05 సంవత్సరానికి రు. 260 కోట్ల బడ్జెట్ కేటాయింపు జరిగిందని, రు. 250 కోట్లు ఆల్‌రెడీ రిలీజ్ చేశామని చెప్పారు. మిగతా రు.10 కోట్లు రిలీజ్ చేయడానికి మూడు రోజుల గడువు మాత్రమే వుంది. ఈరోజు మార్చ్ 28, యింకా మూడు రోజుల గడువు మాత్రమే వుంది. రు. 10 కోట్లు ఎప్పటిలోపల రిలీజ్ చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. 'సి' ప్రశ్నకు సంబంధించి గైడ్‌లైన్స్ ప్రకారం కేటాయింపులు చేశారనే దానికి సమాధానం రాలేదు. అధ్యక్షా, మంత్రిగారు డిసెంబర్ నెలలో అన్ని జిల్లాల నుండి ఎంఎల్ఏలను పిలిపించి వారి ఛాంబర్స్‌లో మీటింగ్ పెట్టారు. 'రు. 260 కోట్లు మన దగ్గర వుంది. మీజిల్లాలకు వర్క్స్ యివ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మీ సలహాలు యివ్వండి' అన్నారు. దాని ప్రకారం అధికారులతో రెండు గంటలు కూర్చొని డిస్కస్ చేశాము. మా ప్రాంతాల అవసరాలను దృష్టిలో వుంచుకొని లిస్ట్ ప్రిపేర్ చేశాము. మా ఎంఎల్ఏస్ యిచ్చిన లిస్ట్ కాకుండా వర్క్స్ తారుమారు చేసి, వారికి యిష్టం వచ్చినట్లు చేసి , కాంగ్రెస్ కార్యకర్తల ప్రపోజల్స్ ప్రకారం లిస్ట్ తయారు చేశారు. విశాఖపట్నం జిల్లాలోని నర్సీపట్నం చాలా వెనుకబడిన నియోజకవర్గం . అక్కడ మైనర్ యిరిగేషన్ వర్క్స్ చెరువులు, ఛానల్స్ ఎక్కువగా వున్నాయి. కానీ నర్సీపట్నం నియోజకవర్గానికి కేవలం రు. 42 లక్షలు రిలీజ్ చేశారు. అనకాపల్లి ఎక్కువగా అభివృద్ధి చెందిన ప్రాంతం . ఆయొక్క ఒకే ప్రాంతానికి రు. 1 కోటి 90 లక్షలు రిలీజ్ చేశారు. ఏ ప్రాతిపదిక మీద ఆ రకంగా శాంక్షన్ యిచ్చారని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం ): అధ్యక్షా, అధ్యక్షా, చిన్న నీటి వనరులమంత్రిగారు రు. 260 కోట్లు కేటాయించినట్లు చెప్పారు, చాలా సంతోషం . మేము మంత్రిగారికి రిప్రజెంట్ చేసి ప్రపోజల్స్ యివ్వడం జరిగింది. వారు శాంక్షన్స్ జరిగినట్లుగా చెప్పారు. కానీ జిల్లాలలో, నియోజకవర్గాలలో చూసినప్పుడు ఎక్కడ ఏశాంక్షన్ అయిందో, ఎవరు చేస్తున్నారో తెలియని గందరగోళ పరిస్థితి వుంది. మాది వెనుకబడినప్రాంతం . మాకు మైనర్ యిరిగేషన్ లింక్ చెరువులు చాలా వున్నాయి. అది దృష్టిలో వుంచుకొని గౌరవ మంత్రిగారికి రిప్రజెంటేషన్స్ యిచ్చాము. అయ్యన్నపాత్రుడు గారు చెప్పినట్లుగా యిచ్చిన ప్రపోజల్స్ శాంక్షన్ పరిస్థితి గోల్‌మాల్ గోవిందం లాగా తయారయింది. గౌరవ శాసనసభ్యులు యిచ్చిన రిప్రజెంటేషన్స్‌ను గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకురావలసిన బాధ్యత అధికారులకు వుందా, లేదా? అధికారులకు క్లియర్‌గా యిన్‌స్ట్రక్షన్స్ యివ్వవలసిన అవసరం వుంది. మేము యిక్కడ రిప్రజెంటేషన్స్ యిస్తున్నాము.

శ్రీ ఎ. చంద్రశేఖర్: అధ్యక్షా, జవాబులో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కేటాయింపులన్నీ ప్రజల నుండి వచ్చిన ప్రతిపాదనలు, ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు, సర్వేల ద్వారా వచ్చిన ప్రతిపాదనలను అన్నింటిని కౌంట్ లోకి తీసుకొని ఎక్కడ నీటి లభ్యత వుందో, ఎక్కడ అవకాశాలు వున్నాయో వాటినన్నింటిని క్రోడీకరించి శాంక్షన్ యివ్వడం జరుగుతోంది. అందుకుగాను మన ప్రజా ప్రతినిధులను రిక్వెస్ట్ చేశాను. 'మీ ద్వారా ప్రతిపాదనలు పంపించండి. వాటిని సర్వే చేయించి నీటి లభ్యత, అవకాశం వున్న చోట కార్యక్రమాలు తీసుకుంటాము' అని చెప్పాను. ఆవిధంగా వాటినన్నింటిని చేపడుతున్నాము. ముఖ్యంగా 2004-05 సంవత్సరానికి గాను రు. 10 కోట్లు రిలీజ్ కాకుండా మిగిలినట్లు వారు చెప్పారు. రు. 10 కోట్లతోబాటు యింకా రు. 110 కోట్లు కలిపి మొత్తం రు. 120 కోట్లు అన్ని జిల్లాలకు డ్రౌట్ రిలీఫ్ వర్క్సుకుగాను కేటాయించి, ప్రతి కాన్‌స్టిట్యుయెన్సీలో ప్రోగ్రామ్స్ చేపట్టాలనే వుద్దేశంతో రు. 120 కోట్లతో డ్రౌట్ పనులు తీసుకోవడం జరుగుతుంది. ప్రతి నియోజక వర్గం యొక్క ప్రతిపాదనలకు శాంక్షన్ యివ్వడం జరుగుతుంది. అది కాకుండా గత ఐదు సంవత్సరాల్లో ఖర్చు చేసిన నిధులు రు. 536 కోట్లు కాగా ఈ సంవత్సరం ఒకేసారి రు. 1500 కోట్లతో చేయాలని, తద్వారా 5 లక్షల ఎకరాల ఆయకట్టును అదనంగా తీసుకురావాలనే ఆలోచనతో మేము వున్నాము. వచ్చిన ప్రతిపాదనలను అనుసరించి, నీటి లభ్యతనుబట్టి అన్ని చోట్ల
ఈ స్కీమ్స్‌ను తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని చెప్పడం అవుతోంది.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, మంత్రిగారు ఒకసారి మేము వేసిన ప్రశ్న చూసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా తమరు మంత్రిగారికి డైరెక్షన్ యివ్వాలి. ' బి ' ప్రశ్నలో జిల్లాల వారీగా , నియోజకవర్గం వారీగా కేటాయించిన నిధుల మొత్తం ఎంత అని అడిగాము అధ్యక్షా. జిల్లాలవారీగా, నియోజకవర్గాల వారీగా కేటాయింపుల వివరాలు అడుగుతే మంత్రిగారు సమాధానంలో సాగునీటి లభ్యతను బట్టి చేపట్టిన పధకాల ఆధారంగా నిధులు కేటాయించడం జరుగుతుందని చెబుతారు అధ్యక్షా. రు. 260 కోట్లు కేటాయించి రు. 250 కోట్లు విడుదల చేసినట్లుగా చెప్పారు. నియోజకవర్గాల వారీగా ఎంత కేటాయించారన్న దానికి సమాధానం లేదు. అధ్యక్షా,తమరు మంత్రులకు చెప్పవలసిన అవసరం వుంది. మేము స్పెసిఫిక్‌గా క్వశ్చన్ అడిగినప్పుడు దానికి సమాధానం టేబుల్ మీద వుంచుతే మాకు మరిన్ని ప్రశ్నలు అడగడానికి అవకాశం వుంటుంది. సమాధానాలు దాటవేయడం సమంజసం కాదు. మీరు కేటాయించిన రు.250 కోట్లలో యిప్పటివరకు ఎంత ఖర్చు చేయడం జరిగింది ? చిన్న నీటి పారుదల క్రింద వున్న మొత్తం ఆయకట్ ఎంత? ఏయే కేటగిరీల క్రింద ఎన్ని ఎకరాలు వుంది? మంత్రిగారు తమ సమాధానంలో నీటివనరుల లభ్యతను బట్టి ప్రాజెక్ట్‌లను టేకప్ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. మీకు రాష్ట్ర వ్యాప్తంగా చిన్న నీటి వనరుల క్రింద వున్న నీటి లభ్యత ఎంత? మీరు కేటాయించిన రు. 260 కోట్లు ఖర్చుచేసి కొత్తగా ఎంత ఆయకట్ సాగులోకి తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.
ఉ.11.00

కాబట్టి మంత్రిగారు స్పష్టంగా ఏయే నియోజకవర్గాలకు ఎంతెంత నిధులు కేటాయించారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. చంద్రశేఖర్ : అధ్యక్షా, అరుణగారు చాలా పెద్ద క్వశ్చన్ వేశారు. Definiteగా వారికి సమాధానం పంపుతాను. అవసరమయితే, టేబుల్ మీద పెట్టడానికి మేము రెడీగా ఉన్నాము. ఎక్కడెక్కడ ఎంతెంత నిధులు కేటాయించబడ్డాయో గవర్నమెంట్ దగ్గర చాలా స్పష్టంగా జవాబు ఉంది. ఆ నిధులను దృష్టిలో పెట్టుకునే వర్క్స్ టేకప్ చేస్తున్నాము. తమరు అనుమతి ఇస్తే, ఏయే జిల్లాలకు ఎంతెంత కేటాయించామో చెపుతాను, నా దగ్గర జవాబు ఉంది. గత సంవత్సరం, ఈ సంవత్సరం ఎంతెంత కేటాయించామో నా దగ్గర సమాచారం ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఎవరయితే సభ్యులు ప్రశ్నలు అడిగారో వారికి పంపించండి.

శ్రీ ఎ. చంద్రశేఖర్ : పంపిస్తాను సార్.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: It will be passed on to you.

శ్రీమతి పి. అరుణ : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనది. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతులకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం. ఆ విధంగా బాగానే ఇక్కడ చెప్పుకుంటున్నారు కాని, జిల్లాల్లో ఆ విధంగా జరగడం లేదు......

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న వేయండి.

శ్రీమతి పి. అరుణ : ఏయే జిల్లాలకు, ఏయే నియోజకవర్గాలకు ఎంతెంత నిధులు కేటాయించారో మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ : సర్క్యులేట్ చేస్తామన్నారు మంత్రిగారు.

శ్రీమతి పి. అరుణ : మా జిల్లాలో కాంగ్రెక్ కార్యకర్తలు హైజాక్ చేస్తున్నారు.....

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, you can circulate the information to the concerned Members. ఆ సమాచారాన్ని సంబంధిత సభ్యులకు సర్క్యులేట్ చేయండి.

శ్రీ ఎ. చంద్రశేఖర్ : అందరికీ సర్క్యులేట్ చేస్తాను సార్....

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : అవునండీ, సర్క్యులేట్ చేస్తామంటున్నారు. Why should every thing become an issue?

(అంతరాయం )

Please take your seats. It will be circulated to the Hon'ble Members.

(అంతరాయం )

అవునండీ, మొత్తం నియోజకవర్గాలకు సంబందించి చదవాలంటే అరగంట టైమ్ పడుతుంది. కాబట్టి సర్క్యులేట్ చేస్తామన్నారు. 300 నియోజకవర్గాలకు సంబంధించి ఏరియా వైజ్ చదవాలంటే అరగంట పడుతుంది. Is it possible? సమాచారాన్ని పంపిస్తామన్నారు. Take your seats now.

(అంతరాయం )

It will be circulated to the Members. 300 నియోజకవర్గాలకు సంబంధించి సమాచారం చదవమంటారా? అరగంట పడుతుంది.

(పడనీయండి అని తెలుగుదేశం సభ్యులు అన్నారు)

శ్రీ ఇ. దయాకర్‌రావు : మొత్తం చదవమనండీ.

మిస్టర్ స్పీకర్ : ఎట్లా చదువుతారండీ? What is this? It is not possible to read out here. మీరు అడిగిన దానికి సర్క్యులేట్ చేస్తామన్నారు. The information will be circulated to you.

(అంతరాయం )

I am going to announce some thing very relevent to the Hon'ble Members.

(అంతరాయం )

అవునండీ, మీరు లేవనెత్తిన ఇష్యూ గురించి ఇన్ఫర్మేషన్ సర్క్యులేట్ చేస్తామన్నారు. He has agreed. దయచేసి కూర్చోండి. మీకు సమాచారం పంపిస్తామన్నారు. It will be sent to you. Kindly control your Members.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : మేము డైరక్టుగా క్వశ్చన్ అడిగాము.

మిస్టర్ స్పీకర్ : ఈ హౌజ్‌లో మొత్తం 300 నియోజకవర్గాలకు సంబంధించిన సమాచారం చదవుతారా? He said that he would send the information to you.

శ్రీమతి పి. అరుణ : మా డిమాండ్ ఒక్కటే, అధ్యక్షా, మేము ప్రపోజల్స్‌తో కూడిన రిప్రజెంటేషన్ ఇచ్చాము.కాని అక్కడ కాంగ్రెస్ నాయకులు అధికారులను మచ్చిక చేసుకుని హైజాక్ చేస్తున్నారు. మా రిక్వెస్టు ఒక్కటే నియోజకవర్గాల వారీగా ఏయే జిల్లాకు ఎంతెంత రిలీజ్ చేసారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇరిగేషన్ వర్క్స్ చాలా ఇంపార్టెంట్............

మిస్టర్ స్పీకర్ :అరుణగారూ ఒక నిమిషం వినండి, మీరు అడిగిన సమాచారాన్ని మినిస్టర్‌గారూ గౌరవ సభ్యులకు పంపిస్తామన్నారు. It will be circulated. Please take your seats now.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా........

MR. SPEAKER: This is not fair. What more do you want?

## ప్రకటన

## శాసనసభ సమావేశాల సక్రమ నిర్వహణపై సెమినార్ గురించి

MR. SPEAKER: I am to announe to the House that the Rajaji International Institute of Public Affairs and Administration will be conducting a seminor on "Effective Management of Assembly Proceedings" at 5.00 p.m., today, i.e, Monday, the 28th March, 2005 in the Central Hall, Old Assembly Buildings. All the Members are requested to participate in the Seminor. The Press is also invited.

All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the General Regulations of the Andhra Pradesh State Financial Corporation for the year 2004, as required under Section 48-A of State Financial Corporation Act, 1961.

## ప్రభుత్వ బిల్లు

## 1. 2005, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయ ఉత్పత్తులు మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI J.C. DIWAKAR REDDY (DEPUTISING THE HON'BLE CHIEF MINISTER): Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2005. "

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2005. "

{PAUSE}

The motion was carried and the Bill was introduced.

**2. 2005, ఆంధ్రప్రదేశ్ భవనాలు (లీజు, అద్దె మరియు తొలగింపు) నియంత్రణ (సవరణ) బిల్లు**

(ప్రతిపాదించబడినది)

SRI K. ROSAIAH (DEPUTISING THE HON'BLE CHIEF MINISTER): Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 2005. "

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 2005. "

{PAUSE}

The motion was carried and the Bill was introduced.

**2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన**

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **II** | **(2)** | – | గవర్నరు, మంత్రి మండలి |
| అభ్యర్థన నెం. **III** | **(3)** | – | న్యాయ పాలన |
| అభ్యర్థన నెం. **IV** | **(4)** | – | సాధారణ పాలన, ఎన్నికలు |
| అభ్యర్థన నెం. **XIX** | **(19)** | – | సమాచార, పౌరసంబంధాలు |
| అభ్యర్థన నెం. **I** | **(1)** | – | రాష్ట్ర శాసన మండలి |
| అభ్యర్థన నెం. **IX** | **(9)** | – | విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు |

(ప్రతిపాదించబడినవి)

SRI K. ROSAIAH (DEPUTISING THE HON'BLE CHIEF MINISTER): Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.256,87,74,000/- under Demand No. III (3) - Administration of Justice. "

" That the Government be granted a sum not exceeding Rs. 13,96,66,000/- under Demand No.II (2) - Governor and Council of Ministers. "

" That the Government be granted a sum not exceeding Rs.145,87,89,000/- under Demand No. IV (4) - General Administration and Elections. "

SRI MOHD. SHABBIR ALI: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.47,88,25,000/- under Demand No. XIX (19) - Information and Public Relations. "

SRI K. ROSAIAH: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.36,65,47,000/- under Demand No.I (1) - State Legislature. "

" That the Government be granted a sum not exceeding Rs.5022,94,56,000/- under Demand No.IX (9) - Fiscal Administration, Planning, Surveys and Statistics. "

MR. SPEAKER: Demands moved. The cut motion Nos.1453 to 1476 are deemed to have been moved.

## జీరో అవర్

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు: అధ్యక్షా, అనకాపల్లి ప్రాంతంలో ఎస్టేట్ మహారాణి చంద్రమతీదేవి గారు 1957వ సంవత్సరం జులై నెలాఖరులో చేసిన రిజిస్ట్రేషను మీదుగా విశాఖపట్నం అంబికాబాగ్ నిర్వహణ కోసం ఈ క్రింది ఆస్తులను దానం చేశారు. విశాఖపట్నం సర్క్యూట్ హౌస్ కింద 4 ఎకరాలు అంబికాబాగ్ స్థలం, అనకాపల్లి పట్టణం నడిబొడ్డున ఉన్న 27 ఎకరాల 91 సెంట్ల స్థలం, తర్వాత సంపూర్ణంగా ఆమె గారి నగలు అన్ని గుడి కోసం దానం చేయడం జరిగింది. దేవాలయ నిర్వహణ నిమిత్తం తన పెద్ద అల్లుడిని ఎగ్జిక్యూటర్ గాను, దానితో బాటు పేర్రాజు అనే ఆయనను, ఇ. రామచంద్రరావు అనే అడ్వకేటును నియమించడం జరిగింది. ఆమె విల్లును రాసిన 50 రోజులకు అనగా జులై 27, 1957న స్వర్గస్థులైనారు. తర్వాత, అధ్యక్షా, ఈ స్థలాన్ని స్థానికంగా ఉన్న విశాఖపట్నం జిల్లా మంత్రి గారు, వారి కుటుంబ సభ్యులు అన్యాక్రాంతంగా ఆక్రమించుకోవడం జరిగింది. దానిలో తర్వాత కోర్టు జడ్జిమెంటు కూడా వచ్చింది. డెప్యూటీ కమిషనరు ఎంక్వయిరీ చేసి, ఈ భూములన్నీ ప్రైవేటు భూములు కాదు, దేవాలయానికి సంబంధించినవి అని జడ్జిమెంటు ఇచ్చారు. అంతేకాకుండా విశాఖపట్నం సబార్డినేట్ జడ్జి గారు కోర్టులో డెప్యూటీ కమిషనరు ఇచ్చిన ఆర్డరును కన్ఫర్మ్ చేశారు. 1970వ సంవత్సరంలో అప్పుడు హైకోర్టు జడ్జిగా ఉన్న జస్టిస్ కృష్ణారావు గారి ఆధ్వర్యంలో డివిజనల్ బెంచి అన్ని విధాలుగా ఈ భూములన్నీ దేవాలయానికి సంబంధించిన భూములని నిర్ధారణ చేయడం జరిగింది. అంతేకాకుండా, రాణీ గారి కుమార్తె కమలాదేవి ఇన్‌కంటాక్సు వ్యవహారంలో ఆ భూములు జప్తు చేస్తే జిల్లా కోర్టులో రాణీ గారి కుమార్తెకు ఈ భూములకు సంబంధం లేదని క్లియర్‌గా చెప్పడం జరిగింది.

ఇన్ని జడ్జిమెంట్సు ఉన్నప్పటికీ స్థానికంగా ఉండే మంత్రి గారు, వారి కుటుంబ సభ్యులు దౌర్జన్యంగా ఈ భూములను ఆక్రమించుకున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను. అంతేకాకుండా, ఈ ఆస్తులను కాపాడి, దేవాలయ భూముల అభివృద్ధికి పాటుపడాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి, అధికారులకు తగు చర్యల కోసం ఆదేశించడం జరుగుతుంది.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు) : అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ శాఖా మంత్రి గారికి సంబంధించింది. హైదరాబాదు నగరానికి కృష్ణా జలాలు తీసుకువస్తున్నారు, మంచిదే. వారికి త్రాగడానికి నీళ్లిస్తున్నారు. కాని పైపులైను ఇచ్చే దారిలో అనేక ప్రాంతాలలో మంచినీళ్లు లేవు. ఫ్లోరైడ్ కంటెంటుతో జనం బాధ పడుతున్నారు. మొదటి నుంచీ త్రాగడానికి ఉండే కుంటలు, చెరువులు ఎండిపోయాయి. వర్షాభావం వల్ల బావులు కూడా ఎండిపోయాయి. భూమిలోకి నీరు ఇంకిపోయి, ఫ్లోరైడ్ కంటెంటు పెరిగిపోతోంది. ఇందువల్ల అనేక శారీరక రుగ్మతలు వస్తున్నాయి.

ఇబ్రహీంపట్నానికి చెందిన గౌరవ సభ్యులు ఇంతకు ముందు చెప్పారు. త్రాగడానికి నీళ్లు లేవు. జనం ఇబ్బంది పడుతున్నారు. 5 మండలాల్లో 105 గ్రామాలలో విపరీతమైన మంచినీటి ఎద్దడి ఉంది. హైదరాబాదుకు వచ్చే కృష్ణా నది నీటిని ఇక్కడకు వచ్చి డబ్బాలతో పట్టుకు పెడుతున్నారు. వారి గ్రామాల నుంచే నీరు వస్తున్నా వారికి మాత్రం త్రాగడానికి నీళ్లు లేవు. ఈ రోజు అక్కడి ప్రజానీకం డిమాండు చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మొదటి పల్లెబాటలో రూ.72 కోట్లు విడుదల చేస్తామన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఇస్తామని ప్రకటించి 10 నెలలు కావస్తోంది. కార్యాచరణ లేదు. నిధులు రిలీజు కాలేదు. ప్రజలు ఆందోళన చేస్తున్నారు. వేసవి కాలం నీటి ఎద్దడితో అల్లాడిపోతున్నారు. ఆ శాసన సభ్యుడు ఈ రోజు పాద యాత్ర చేస్తూ, ఇక్కడ సభ జరుగుతున్నప్పటికీ ప్రజల వత్తిడి వల్ల సమాధానం చెప్పుకోలేని పరిస్థితిలో పాదయాత్ర చేస్తూ నగరానికి వస్తున్నాడు. కాబట్టి మంత్రి గారు స్పందించాలి. రూ.72 కోట్లు విడుదల చేస్తామన్నారు. వెంటనే నీటికి గ్యారంటీ చెప్పండమ్మా.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వాస్తవంగా ఇది జీరో అవర్ అయినప్పటికీ, ర్యాలీ తీసుకువస్తున్నారు కాబట్టి, చిన్న సమాధానం చెబుతాను. దీనికి సంబంధించి డబ్బు రిలీజు చేయడం జరిగింది. టెండరు ప్రాసెస్ కూడా కంప్లీట్ కావస్తోంది. వచ్చే నెల 4వ తేదీ నాటికి టెండరు ప్రాసెస్ కూడా కంప్లీట్ చేసి, వర్కు స్టార్టు చేయడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్): అధ్యక్షా, ఎస్సి ఎస్టి విద్యార్థులకు ఉపాధి కోర్సులను దూరం చేస్తూ వచ్చిన జీవో 56ను సవరించాలి. గత ప్రభుత్వం ఉపాధి కోసం డిగ్రీ, పీజీ స్థాయిలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను ప్రవేశపెట్టడానికి నిర్ణయం చేసి, జీవో 56ను తీసుకురావడం జరిగింది. ఈ జీవో వల్ల ఎస్సి, ఎస్టి విద్యార్థులకు ఉపాధి కోర్సులను దూరం చేస్తే, గతంలో విద్యార్థి సంఘాలు ఆందోళన చేయగా , దిగి వచ్చి, ఎస్సి, ఎస్టి విద్యార్థులకు ఎంత ఫీజు ఉన్నప్పటికీ ప్రభుత్వమే భరించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. గత ప్రభుత్వం 2002-03 విద్యాసంవత్సరం మధ్యలో అర్ధాంతరంగా 56 నెంబరు జీవోను తీసుకువచ్చి, కోర్సులకు ఎంత ఫీజు ఉన్నప్పటికీ కేవలం రూ.20 వేలు మాత్రమే భరిస్తుందని మిగిలింది ఎస్సి, ఎస్టి విద్యార్థులే భరించాలని పెట్టడం జరిగింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్సి, ఎస్టి విద్యార్థులకు ఈ జీవో రావడం వల్ల చదువులు మధ్యలో ఆగిపోయి, టిసిలు పై చదువుల కోసం తీసుకోవడానికి, బకాయిలు చెల్లించలేని పరిస్థితులలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ జీవోను సడలించి, ఎస్సి, ఎస్టి విద్యార్థులకు సెల్ఫ్ ఫైనాన్స్డ్ కోర్సులలో మొత్తం ఫీజు ప్రభుత్వమే భరించే విధంగా చర్యలు తీసుకుని వారికి చదువుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావు : అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

## MR. MUMTAZ AHMED KHAN

ఉ 11 . 20

جناب ممتاز احمد خان ۔آج شہر حیدرآباد میں اور اُس کے اطراف و اکناف علاقوں کے اندر الکٹرسٹی کا مسئلہ پھر سے پیدا ہوچکا ہے ۔ شہری علاقوں میں کئی گھنٹوں تک لائٹ بند ہو جارہی ہے ۔ طلباء کے امتحانات ہورہے ہیں اُن کی تعلیم متاثر ہو رہی ہے ۔ ہم جب بھی الکٹرسٹی کے آفیسرس سے پوچھتے ہیں کہ shut down کررہے ہیں تو آفیسرس جواب دیتے ہیں ابھی تو نہیں کر رہے ہیں ۔ آج شہری علاقوں میں گھنٹوں لائٹ بند ہو جارہی ہے جس کی وجہہ سے نہ صرف بچوں کی تعلیم متاثر ہورہی ہے بلکہ شہر حیدرآباد میں پانی کی قلت بھی ہوگئی ہے ۔ بہت سارے علاقوں میں pumping کے ذریعہ پانی دیا جاتا ہے ۔ کرنٹ کے بند ہو جانے سے pumping نہ کرنے کی وجہہ سے بھی پانی کی قلت پیدا ہو جاری ہے ۔ ملے پلی' افضل ساگر' شہر کے اطراف پہاڑی شریف' شاہین نگر' بابا نگر اور دیگر علاقوں میں لائٹ 2' 3 گھنٹے بند ہو جارہی ہے۔ کم سے کم سٹی ایم ۔ایل۔ایز کی میٹنگ طلب کی جائے۔ شہر حیدرآباد single phase voltage سے third phase wiring کی قلت ہونے کی وجہہ سے three phase wiring نہیں کھینچی جا رہی ہے ۔ بہت سارے علاقوں میں transformers کی قلت ہے۔ اسپیکر صاحب میں آپ سے مطالبہ کرتا ہوں کہ وہ سٹی ۔ ایم ۔ ایل ۔ ایز کے ساتھ ایک میٹنگ طلب کریں ۔

శ్రీ కె రోశయ్య : నోట్ చేసుకున్నాను . నలుగురినీ పిలిచి మాట్లాడమని వారు సలహా ఇచ్చారు . తప్పకుండా ప్రయత్నం చేస్తాను .

శ్రీ కె రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, గత 30, 35 సంవత్సరాలుగా శ్రీరాంసాగర్ భూములు ఎక్వయిర్ చేసి ఎస్ ఆర్ ఎస్‌పికి కన్సరన్ చేశారు . దీనిపై చర్చ జరిపి, నిర్మల్, మెట్‌పల్లి, బాల్కొండ, బోధన్ ప్రాంతాలలో జరిగిన రీ హ్యాబిలిటేషన్ సమస్యలు తీర్చడానికి ఏదయితే గౌరవ మంత్రి శ్రీపొన్నాల లక్ష్మయ్యగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు అంగీకరించారో వారికి మీద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . మీరు ఏదయితే ఈ పని చేయించారో మరి నడికుడ, సంగెం, శ్రీరాంపురం, రత్నాపూర్, కేశవపూర్, కుస్నాపూర్, భారతీపూర్, కొత్తూరు గ్రామాల నుండి ప్రజలంతా వచ్చి మిమ్ములను , గౌరవ మంత్రి పి లక్ష్మయ్యగారిని, గౌరవ ముఖ్యమంత్రిగారిని కలుస్తారు . ఇందులో ముఖ్యమంత్రిగారిని కోరేది ఈ సెషన్ పూర్తయే లోపల ఇందుకు సంబంధించిన జివో ఇష్యూ చేయాలనీ, ఎందుకంటే దాదాపు 30 సంవత్సరాల నుండీ ఈ సమస్య పెండింగ్‌లో వుంది కాబట్టి దీనిని రెండు మూడు రోజులలో జివో ఇష్యూచేసి సహాయంచేసి, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను . వారి సమస్యలు పరిష్కారిస్తామని అన్నందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . తప్పకుండా దృష్టి సారిస్తాను .

శ్రీ జి కిషన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో దేవాలయాల ఆస్థులు చాలా ఇబ్బందులలో వున్నవి . దేవాలయాలలో నిత్యపూజల కోసం దాతలు ఆస్థులను దానం చేస్తే , ఈ రోజు అవి దేవాలయాలకు ఉపయోగపడకుండా అనేక రకాలుగా అన్యాక్రాంతం అవుతున్నాయి . దేవాలయ నిధులు ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగపడడం లేదు . శిధిలం అవుతున్న దేవాలయాలను పునరుద్ధరించడం కోసం బడ్జెట్‌లో ఒక్క నయాపైసా కూడా పెట్టని పరిస్థితిలో, దాతలు ఇచ్చిన ఆస్థులు,

దేవాలయ ఆస్థులు ఖర్చు కావాలని కోయతున్నాను . . దీనిపై గతంలో అఖిల పక్ష సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది . దేవాలయాలలో పనిచేస్తున్న అర్చకుల సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది . అయితే ఈ విషయంలో ప్రభుత్వం ఒక్కడుగు కూడా ముందుకు వేయలేదు . దేవాలయ ఆస్థుల విషయంలో చట్టంలో అవసరమైన మార్పులు తెచ్చి న్యాయస్థానాలను అడ్డం పెట్టుకుని అన్యాక్రాతం అవుతున్న పరిస్థితి నుండి కాపాడాలి . దేవాలయా ఆస్థులు, భూముల వివరాలు, కౌలుదారు ఎవరు చేస్తున్నారు, ఎంత ఇస్తున్నారు, దేవాలయాలలో ఏ పద్దు క్రింద ఎంత ఖర్చుచేస్తున్నారు అనే వివరాలు వెబ్సైట్లో పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . దేవాలయ ఆస్థులకు సంబంధించి ప్రత్యేక కోర్టువేసి చట్టం తేవాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకుని వెళతాను .

డా కె నగేష్ (ఆలేరు): అధ్యక్షా, ఇది ఎస్సిలకు సంబంధించిన సమస్య భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీగారు 1977 లో హరిజన సోదరులందరూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడం కోసం స్పెషల్ కాంపోనెంట్ ప్రకటించారు . దానిని మహారాష్ట్ర తోపాటు ఉత్తర భారతదేశంలో చాలా రాష్ట్రాలు ఇంప్లిమెంట్ చేశాయి . 15 శాతం బడ్జెటును అన్ని శాఖల నుండి తీసి దానిని సోషల్ వెల్ఫేర్గానీ, రూరల్ డెవలప్మెంట్ శాఖ దగ్గర పెట్టి డెవలప్ చేయాలనే ఆలోచనతో ఈ పథకం పెట్టారు . అయితే గత 9, 10 సంవత్సరాలుగా కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన నిధులుగానీ, రాష్ట్రప్రభుత్వ నిధులు గానీ వేరే పథకాలకు డైవర్ట్ చేయడం వలన హరిజనులకు దిక్కుతోచని పరిస్థితి ఉంది . గత 10 సంవత్సరాలుగా దాదాపు వారికి చెందవలసిన రు 6 వేల కోట్లు హరిజనాభివృద్ధికి చెందాల్సినవి వేరే పథకాలకు డైవర్ట్ చేయడం వలన అన్యాయానికి గురై, విసుగు చెందిన వారు, మొన్న డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి సుదీర్ఘ పాదయాత్రలో అడుగులో అడుగు కలిపి, చేతిలో చేయి కలపి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ప్రయత్నం చేశారు . గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా ఈ ప్రభుత్వం ఖచ్చితంగా ఎస్సి స్పెషల్ కాంపోనెంట్ 15 శాతం అమలుచేయాలని విజ్ఞప్తి చేస్తూ, పోయిన బడ్జెట్లో ఎస్సి శాసనసభ్యులు 56 మంది కోనేరు రంగారావుగారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగారి కి సబ్మిట్ చేశాము . ఈ బడ్జెట్లో దానిపై ఎలాంటి స్పందన కలుగలేదు కాబట్టి హరిజన సోదరులంతా అడవి పాలు కాకుండా అభివృద్ధి చేయించి, ఇందిరమ్మ రాజ్యం తెచ్చే పరిస్థితిలో మన ముఖ్యమంత్రిగారు వున్నారు కాబట్టి ఇందిరమ్మ ప్రారంభించిన స్పెషల్ కాంపోనెంట్ దయచేసి మంజూరుచేయాలని కోరుతున్నాను .

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : నోట్ చేసుకున్నాను . సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను .

శ్రీమతి ఎస్ . స్వర్ణ సుధాకర్ (అమరచింత): అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు . మహబూబ్ నగర్ జిల్లాలో ఎందరో రైతులకు అడవి పందుల బెడద చాలా విపరీతంగా ఉంది . ముఖ్యంగా వేరుశనగ, జొన్న, కంది, వరి, సన్ఫ్లవర్ వంటి పైర్లకు నష్టం కలుగుతున్నది . రైతులు ఈ పంటలు వేసుకోడానికి భయపడుతున్నారు . పంట నష్టమే కాకుండా, ప్రాణనష్టం కూడా చాలా జరుగుతున్నది . 1891 భారత ప్రభుత్వం యాక్ట్ ప్రకారం వైల్డ్ యానిమల్ను చంపకూడదు అని రూల్ ఉంది . అడవి పందుల నుండి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కూడా రక్షణ కల్పించలేని పరిస్థితి ఉంది . రైతులు వీటిని చంపాలంటే కూడా ఇవి గ్రూపులుగా 15, 20 గా రావడం వలన రైతులకు చాలా కష్టంగా ఉంది . అయితే ఇవి చేలకు రాకుండా కొన్ని సూచనలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్వారు చేశారు . సల్ఫర్లో ముంచిన తాళ్లు కట్టాలని, సోలార్ ఫెన్సింగ్ , ముళ్లకంచెలు దగ్గర దగ్గరగా ఫెన్సింగ్ మాదిరిగా ఏర్పాటుచేసుకోవడం, పొలం చుట్టూ రెండు అడుగుల వెడల్పు, మూడున్నర అడుగుల లోతుతో కందకం తవ్వడం వంటివి చెప్పినా ఇవి ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి, రైతులు వీటిని

చేసుకోడానికి ఆర్థికంగా ఏదైనా సహాయం చేస్తారా ? అడవి పందుల నుండి రైతులకు నష్టం జరుగుతున్నది కాబట్టి రైతులకు ఏదనా కాంపెన్సేషన్ ఇస్తున్నారా ? వీటి నివారణకు ప్రభుత్వం ఏ చర్యలు చేపట్టబోతున్నది ? చాలా ముఖ్యమైన సమస్య కనుక దయచేసి సంబంధిత మంత్రిగారిని దీని విషయంలో రైతులకు సాయం చేయాలని కోరుతున్నాను .

శ్రీ శత్రుచర్ల విజయ రామరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను . తగుచర్యలు అతి త్వరలో చేపడుతున్నాము .

శ్రీ వి. వసంతకుమార్ (ఉంగుటూరు) ః అధ్యక్షా, తమరిద్వారా కోపరేటివ్ మినిస్టరుగారికి వినతి . కోపరేటివ్ లోన్లు రైతులు తీసుకున్న దానికి ప్రభుత్వం వడ్డీ రాయితీ ఇస్తున్నది . అయితే ఈ రాయితీ మార్చి 31 తేదీతో గడువు ముగుస్తుంది . దాళ్వా సీజన్లో వరికోతలు ఇంకా ప్రారంభం కాలేదు . పంట చేతికి రావడానికి మరొక 20 నుండి 30 రోజుల వరకు వ్యవధి ఉంది . రైతులు ఈ నెలాఖరులోగా చెల్లించకపోతే వడ్డీ రాయితీ వర్తించదని వ్యవసాయదారుల మీద అధికారులు చాలా వత్తిడి తెస్తున్నారు . మీద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఈ కోపరేటివ్ వడ్డీ రాయితీ మరొక మూడు మాసాల పాటు గడువు పెంచాలని కోరుతున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకోవటం జరుగుతుంది.

ఉ.11.30

## సంతాప తీర్మానము

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పి. సాంబశివరావు గారి మృతి పట్ల

MR.SPEAKER: This House places on record its deep sense of sorrow at the demise of Sri P.Sambasiva Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri P.Sambasiva Rao was a Member of the Andhra Pradesh Legislative Assembly during 1983-85 and 1985-89 representing Burgupudi Assembly Constituency in East Godavari District. He was from agricultural family and he endeavored for the development of farmers in his constituency.

He was 56 years. He died on 22nd March, 2005.

We shall observe two minutes silence as a mark of respect to the departed soul.

(Then the House observed two minutes silence.)

Now, tea break for ten minutes.

(Then the House adjourned for a tea break at 11.32 a.m. )

( సభ 'టీ' విరామం అనంతరం తిరిగి 11.45 ని.లకు ప్రారంభమయినది)
( గౌరవ సభాపతిగారు అధ్యక్షస్థానం వహించారు )

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## 610 జి.వో. అమలు గురించి

(కొనసాగింపు)

MR.SPEAKER: Continuation of discussion on G.O.Ms.No.610.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని)ః ఎక్సైజ్ పాలసీ స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

MR.SPEAKER: Immediately after this 304, we will take it up. We will try to finish it fast. Subject to completing it in time, we will take it up. మీరు బాగా ప్రిపేర్‌అయి వచ్చారు. కాబట్టి త్వరగా పూర్తి చేయండి.

శ్రీమతి యం. పద్మాదేవేందర్ రెడ్డి (రామాయంపేట) ః మొన్న మాట్లాడేటప్పుడు ఎక్కువ సమయం అడిగాము. ఈ రోజు ఎక్కువ సమయం కావాలని ఆ రోజు అడిగాము. ఆ రోజు స్పీకర్‌గారిని రిక్వెస్ట్ చేసాను. నాకు ఈ రోజు 610 జి.వో మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. 1956 సంవత్సరంలో తెలంగాణా ప్రాంతంలో పూర్వ ఆంధ్ర రాష్ట్రం రెండు కలిపిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడిన రోజు తెలంగాణా ప్రజల నుదుట మరణ శాసనం లిఖించబడిన, నా తెలంగాణా కోటి రత్నాల వీణఅని గర్వంగా పాడుకునే తెలంగాణా ప్రజలను దోపిడీ చేయడం ఆ రోజు నుండే మొదలయింది. ఆ రత్నాలను లూటీ చేసి వీణలోని తంత్రులను తెంపి మెడకు ఉరి బిగించి మా ఊపిరి తీయడం ప్రారంభమయింది. నాడు నా తెలంగాణా కోటి రత్నాల వీణ. నాకు నా తెలంగాణా కోటి రత్నాల వీణ. నేడు నా తెలంగాణా కరువు, కాటకాల ఖానా, వలసవాదుల తాణా. దగా చేయబడిన జాణ నేటి నా తెలంగాణా. ఈ విధమైన పరిస్థితిలో నేటి తెలంగాణా మగ్గిపోతోంది. ప్రభుత్వం ఎన్నో వేల జీ.వోలను జారీ చేయడం జరిగింది. దానిలో 610 జి.వో అన్ని జీ.వోల లాంటిది కాదు. కొన్ని చారిత్రక తప్పిదాల వల్ల వివక్షకులోనై అణచివేయబడి దోపిడీకి గురై తమ హక్కుల కోసం చారిత్రాత్మక ఉద్యమాలు చేసి

వందలాది మంది ప్రాణ త్యాగం చేసి సాధించుకొన్న చట్టబద్ధ హక్కును సైతం కాలరాస్తున్న పెత్తందారుల క్రింద నలిగిపోతున్న తెలంగాణా నిరుద్యోగుల పాలిట ఆశాజ్యోతి ఈ 610 జీ.వో. ఈ జో.వో వచ్చిన తరువాత కూడా అమలులోకి నోచుకోలేక పోయింది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః గౌరవ శాసనసభ్యురాలు చాలా చక్కగా మాట్లాడారు. ఇది వరకు విన్నాము. ఈ 610 జీ.వో. గురించి మాట్లాడుతూ ఉంటే వారి ప్రతిభ విందామని చాలా ఉత్సాహంగా కూర్చున్నాము. అయితే, తెలంగాణాకానీ, ఆంధ్ర కానీ ఎవరయినా మన రాష్ట్రానికి సంబంధించినంతవరకూ తెలంగాణా ప్రాంతం, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన నాడు మారణశాసనం మీద సంతకం చేయబడింది, దోపిడీ చేయబడింది, దుర్మార్గులని చెప్పారు. అందరూ ఇక్కడే ఉన్నారు. ఈ దూషణ, భూషణలతో 610 జీ.వో మీద చర్చ ప్రార ంభించడం చాలా దురదృష్టకరం. ఆత్మహననం. విమర్శించేటప్పుడు పర్సంటేజ్ డెవలప్‌కాలేదని చెప్పమనండి, ఉద్యోగాలు రాలేదని చెప్పమనండి, ఖండించమనండి. ఈ ఆత్మవినాశకరమైన పరిభాష ఆంధ్ర రాష్ట్రానికి, దేశానికి అవమానకరమైనది. సోదరులంతా వింటున్నారు. మంత్రులంతా ఏ విధంగా అర్థం చేసుకుంటున్నారో? అందరికి తమ ద్వారా అపీల్ చేసేదేమిటంటే, మన చర్చకు ఒక ప్రమాణం ఉండాలి. దానిని కోల్పోవడం సరికాదు. తెలంగాణాకి అన్యాయం జరిగిందని విమర్శించి అర్థం చేయించి, ఒప్పించి, మెప్పించి తెలంగాణాని సాధించుకోవాలి. అందులో అభ్యంతరం లేదు. ఈ పరిభాష మాట్లాడుతూ, ప్రజల మధ్య చీలికలు తేవడం దురదృష్టకరం. తమరైనా ఆపాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః సబ్జక్ట్‌కి రండి. 304 స్పెసిఫిక్‌గా ఉండాలి.

శ్రీమతి యం. పద్మాదేవేందర్‌రెడ్డిః ఒక సమస్య మీద 610 జీ.వో తీసుకురావడం జరిగింది. ఆంధ్ర ప్రాంతం, తెలంగాణా రాష్ట్రం రెండూ కలవడంవల్ల కొన్ని అన్యాయాలు, అక్రమాలు జరిగాయి. ఈ విధంగా స్థానికేతరులు రావడంవల్ల ఉత్తర్వును తీసుకురావడం జరిగింది. చెట్టు వేళ్ల గురించి మాట్లాడకుండా కొమ్మలు, దానికి సంబంధించిన ఆకులను
గురించి మాట్లాడడం సరికాదు. తప్పనిసరిగా చెట్టు వేళ్ల గురించి మాట్లాడవలసిన అవసరం ఉంది. దాని ద్వారా వచ్చే కొమ్మలూ, దానికి సంబంధించింది చెప్పాను. నేను ఏమీ తప్పు మాట్లాడలేదని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. తెలంగాణా గురించి బాధ, ఆవేదన తప్ప వేరే ఎవరిని అనదలచుకోలేదు. జరిగిన వాస్తవాలు చెప్పడం జరిగింది.
ఉ.11.50

జరిగిన వాస్తవాలు చెపుతున్నాను. జి.ఓ. వచ్చిన తరువాత అమలుకి నోచుకోలేక మళ్లీ చరిత్ర పునరావృత్తమైంది.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :- అధ్యక్షా, సభ్యురాలు మాట్లాడిన దాంట్లో అన్‌పార్లమెంటరీ ఏమి ఉంది? సభ్యులు ఎందుకు అడ్డుపడ్డారు? కొత్త శాసనసభ్యురాలు మాట్లాడుతుంటే, సీనియర్ సభ్యులు భయపెడితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :- వారి ఉద్దేశ్యం వారు చెప్పారు.

శ్రీమతి ఎం. పద్మాదేవేందర్ రెడ్డి :- అధ్యక్షా, జి.ఓ. అమలు జరగకపోతే, మళ్లీ చరిత్ర పునరావృత్తం అవుతుంది. ఈ 610 జి.ఓ. అమలు గురించి ఒక ఉద్యమం చేయాల్సిన అవసరం వస్తోంది. జి.ఓ. వచ్చిన తరువాత, అమలు కాకపోతే కూడా ఉద్యమం చేయాల్సి వస్తోంది. చట్టాలకు వ్యతిరేకంగా, తమ అవకాశాలను వలస వాదులు, కళ్లముందే తన్నుకుపోతుంటే, కన్న బిడ్డల ఆకలి తీర్చలేక, తల్లిదండ్రులను ఏమార్చలేక, గుండెల్లోంచి వస్తున్న ఆవేదనను భరించలేక, ఇటు ఉపాధి లేక, అటు ఊపిరి తీసుకోలేక,

మెడపై కత్తులు వ్రేలాడుతున్నా, క్షణంలో కుత్తుకలు తెగుతాయని, తెలిసి, రెప్ప పాటులో తూటాలు గుండెల్లో దిగుతాయని కుడా తెలిసి ఉద్యమాలవైపు సాగిపోయి, అడవుల్లో తల్లడిల్లుతున్న కొన్ని వేల మంది తెలంగాణా నిరుద్యోగుల ఆశా జ్యోతి ఈ 610 జి.ఓ. ఈ జి.ఓ. చరిత్ర రాయడానికి గల కారణాలు కొన్నింటిని సభలో సభ్యులు 1956 నుండి చెప్పారు. నేను కూడా కొంత బ్రీఫ్ గా చెపుతాను. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు చేసిన సందర్భంలో ముల్కీ నిబంధన ఉంది. దీన్ని తొలి రోజుల్లో ఏర్పాటు చేశారు. అప్పుడే, డిసెంబరు 1956 నుండి, డిసెంబరు 1968లో ప్రత్యేక ఉద్యమం మొదలయ్యే నాటికి, ఈ ముల్కీ నిబంధనలను ఉల్లంఘించి, ఇష్టానుసారంగా వాటిని వక్రీకరించారు. దొంగ ముల్కీ సర్టిఫికెట్స్ ద్వారా, వేలాది మంది స్థానికేతరులు తెలంగాణా ప్రాంతానికి రావడం జరిగింది. అప్పటికే ఆ సంఖ్య 28వేలు దాటి పోయింది. వాస్తవం. ఈపరంపర ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి దారితీసిన ప్రధాన కారణాల్లో ఒకటి. నేటి పాలకవర్గం మాదిరిగానే, గత పాలక వర్గంలో కూడా ఎప్పుడూ, ఈ ఉద్యమం యొక్క తీవ్రతను గుర్తించకపోవడం వల్ల అనర్థాలు జరిగాయి. ఈ ఉద్యమంలో తెలంగాణా ప్రజలు 369 మంది చనిపోవడం జరిగింది. అన్ అఫీషియల్‌గా ఎన్నో వేల మంది చనిపోవడం జరిగింది. అప్పుడు ఉన్న ప్రభుత్వం తీవ్రతను గుర్తించి, జనవరి 19,1969న అఖిలపక్షం ఏర్పాటు చేసి, ప్రత్యేక తెలంగాణాకి దారి తీసిన కారణాలను పరిశీలించి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయాలు ముల్కి నిబంధనలకు విరుద్ధంగా, తెలంగాణా ప్రాంతంలో 28వేల మంది స్థానికేతరులు రావడం జరిగింది. వారిని వారి వారి స్వస్థలాలకు బదిలీ చేయాలనే ఉద్దేశ్యంతో జనవరి 21వ తేదీ, 1969న జి.ఓ. 36ని జారీ చేయడం జరిగింది. ఇది కూడా దాదాపుగా 1985వ సంవత్సరంలో జారీ చేసిన 610 జి.ఓ. వంటిదే. ఈ 36 జీ.ఓ.ని జారీ చేసిన వెంటనే, కొంత మంది స్థానికేతరులు కోర్టుకి వెళ్లారు. అది హై కోర్టులో, సుప్రీం కోర్టులో నలిగీ నలిగీ అక్టోబరు 16, 1972నాడు ముల్కీ నిబంధనలు రాజ్యాంగ బద్ధమే అని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. జి.ఓ. నెం.36కి ఒక సార్థకత వస్తుంది. దాని ద్వారా తెలంగాణా ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఈ తీర్పు, ఆంధ్రా ప్రాతం వారికి వ్యతిరేకంగా రావడం వల్ల 'జై ఆంధ్రా' ఉద్యమం తేవడం జరిగింది. ఈ తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన పి.వి. నర్సింహారావు గారు పదవీచ్యుతులైనారు. పాపం, తెలంగాణాకు న్యాయం జరుగుతుందని తన హర్షాన్ని, నవ్వుని ప్రదర్శించారు. దాని తరువాత, చెప్పక తప్పదేమో, పి.వి. నర్సింహారావుగారు చనిపోయే వరకు తెలంగాణాకి న్యాయం జరుగలేదని ఆ నవ్వుని అలాగే దాచిపెట్టుకొని హర్షాన్ని వ్యక్తపరచలేక పోయారు. ఎప్పుడు ఆయన ముఖంలో నవ్వు చూడలేకపోయాను.

'జై అంధ్రా ఉద్యమం' లో వెంకయ్య నాయుడు గారు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రముఖ పాత్ర పోషించారని చెప్పడంలో సందేహం లేదు. తెలంగాణా అమలు జరిగే అవకాశం ఉంటే, వేర్పాటు వాదం వల్ల, తెలంగాణాకి నష్టం కలిగే అవకాశం ఉంటే, సమైక్య వాదం అనేది వీరి అవకాశ రాజకీయాలకు నిదర్శనాలు. ఇప్పటికైనా మీరు సమైక్య వాదులా వేర్పాటు వాదులా చెప్పాల్సిన అవసరం ఉంది. ముల్కీ నిబంధనలపై దేశ అత్యున్నత న్యాయ స్థానం చెప్పిన తీర్పుని ఉల్లంఘించి, దానికి వ్యతిరేకంగా పార్లమెంటు ద్వారా దానిని రద్దు చేయించి, ఇతర ఆంక్షలను తొలగించి, గతంలో జరిగిన అక్రమ నియామకాలను రెగ్యులరైజ్ చేయడం జరిగింది.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, తెలంగాణా యాజిటేషన్ చేసినప్పుడు తెలుగుదేశం పార్టీ పుట్టలేదు. 1983వ సంవత్సరంలో తెలుగుదేశం ఆవిర్భవించింది. సమైక్య ఆంధ్రా పాలసీకి అప్పుడు ఉన్న సిస్టం వేరు. వారంతా అప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నారు. ఇప్పుడు తెలుగుదేశం పాలసీ 'సమైక్య అంధ్రా' గానే చెప్పాము. దాంట్లో తప్పేమి ఉంది?

శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి :- అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు 'జై ఆంధ్రా' ఉద్యమంలో పాల్గొన్నారంటే, అప్పుడు తెలుగుదేశం పార్టీ లేదు, ఇప్పుడు తెలుగుదేశం పార్టీ సమైక్య వాదం అంటున్నారు. వేర్పాటువాదంలో పాల్గొని, ఇప్పుడు సమైక్య వాదం అంటుంటే, పార్టీకి సంబంధం లేదా, ఒక మనిషి తన వ్యకిగత అభిప్రాయాం అప్పుడు వేర్పాటు వాదం, ఇప్పుడు సమైక్య

వాదంతో తెలుగుదేశం పార్టీని ఏర్పా టు చేశారు.  దీంట్లోనే క్లియర్‌గా ఆన్సర్ ఉంది.  రామకృష్ణుడు గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ క్రింద ఎట్లా చెప్పారో అర్థం కావడం లేదు.

(అంతరాయం)

1969లో జరిగిన జై ఆంధ్రా పై,  తెలంగాణా ఉద్యమం, ఆ  తరువాత, ఇందిరాగాంధీ గారు ఆరు సూత్రాల పథకం పేరుతో ఒక రాజీ ఫార్ములాను తీసుకురావడం జరిగింది.  సెప్టెంబరు 21, 1923లో ఆరుసూత్రాల పథకాన్ని ప్రకటించడం జరిగింది?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు  (కుప్పం ):- అధ్యక్షా, టి.ఆర్.ఎస్. నాయకులు అర్థం చేసుకోవాలి.  వీరి నాయకుడు శ్రీ చంద్రశేఖర్‌రావు గారు, ఇలాగే,  నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఒక పర్యాయం  మాట్లాడుతూ, 'నేను జై ఆంధ్రా ఉద్యమంలో పార్టిసిపేట్ చేశానని, అరెస్టు అయ్యానని'  చెప్పారు.  ఆ రోజు నేను ఛాలెంజ్ చేశాను.  ఇది వాస్తవం కాదని ఖండించాను.  నేను పాల్గొనట్లు రికార్డ్స్ చూపించమంటే, ఆయన ఒక్క మాట కూడా మాట్లాడ లేదు.  ఈ రోజు మళ్లీ  వీరు అదే విషయం ప్రస్తావిస్తున్నారు.  ఇది వాస్తవం కాదు. ఇప్పటికైనా సరే, టి.ఆర్.ఎస్. నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ  'సమైక్య ఆంధ్రప్రదేశ్ 'కి కట్టుబడి ఉంది.  ఈ విషయాన్నే చాలా సందర్భాల్లో కూడా చెప్పాను. మేము ఈ విషయంలో చాలా క్లియర్‌గా ఉన్నాము.  ఈ రాష్ట్రంలో  ఎక్కడైనా, ఏ ప్రాంతంలో అన్యాయం జరిగినా, ఏ వెనుకబడిన ప్రాంతానికి అన్యాయం జరిగినా, వాటిని అభివృద్ధి చేయడానికి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి, ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని అనుకొంటున్నాము. ఇది సమైక్య ఆంధ్ర ప్రదేశ్‌తోనే సాధ్యమని, తెలుగుదేశం పార్టీ తరఫున చాలా స్పష్టంగా చెపుతున్నాను. ఈ విషయాన్ని చాలా సార్లు చెప్పాను. ఇప్పుడుకూడా చెపుతున్నాను.  అవాస్తవాలను మీరు వాస్తవాలు చేయలేరు.  టి.ఆర్.ఎస్. వారు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని మాట్లాడితే బాగుంటుంది.

(అంతరాయం )

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్‌రెడ్డి :- దీనికి సంబంధించిన  పేపర్ కటింగ్స్ ఉన్నాయి.  అవి మీకు పంపిస్తాను అధ్యక్షా.

డా. జి. విజయరామారావు :- అధ్యక్ష, ప్రతిపక్షనాయకులు సమైక్య ఆంధ్రా వాదానికే కట్టుబడి ఎన్నికల్లో పోటీ చేశారు. దీనితో నేను విభేధించడం లేదు.  రాష్ట్ర వ్యాప్తంగా సమైక్య వాదానికి, ప్రజా క్షేత్రంలోకి వెళ్లిన తరువాత, ప్రజలు కూడా మీ సమైక్య వాదానికి అనుకూలంగా తీర్పు ఇచ్చారా?  వ్యతిరేకంగా ఇచ్చారా?  ఈ రోజు చరిత్రే చెపుతోంది.  ప్రజా క్షేత్రంలో చెప్పింది సమైక్య వాదమే ప్రజా క్షేత్రంలో వీరు ఓడిపోయారు.  మీ సమైక్య వాదాన్ని తిరస్కరించారు.

(అంతరాయం )

మ. 12.00

MR. SPEAKER: Let there be no deviation.  We are on G.O. 610.  The discussion should be on G.O 610 only.

(అంతరాయం )

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి: అధ్యక్షా, సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకటించడం జరిగింది. ఇందులో 3 అంశాలు ఉద్యమాలకు సంబంధించింది. దీనిలో ఏ విధంగా నియామకాలు జరగాలో, ఏ విధంగా రేషియో ఇవ్వాలో, దానిని మెయిన్టెయిన్ చేయాలి అన్నది ఉన్నది. జోన్‌లో 23 జిల్లాలను 6 జోన్‌లుగా నియమించడం జరిగింది.

( అంతరాయం )

MR. SPEAKER: Let her speak.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి: దయచేసి నేను మాట్లాడిన తర్వాత మీరు మాట్లాడండి. మీకు అవకాశం ఇస్తారు. కొత్త సభ్యులను మమ్మల్ని ఇబ్బంది పెట్టకుండా సహకరించాలని సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, విజయ రామా రావు గారు , ఎన్నికలలో మేము ఓడి పోయామని అంటున్నారు. ఒకటి మీరు గుర్తుంచుకోవాలి. ఇదే హౌస్‌లో చంద్రశేఖర్ రావు గారు మా తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు, మా పార్టీ తరపున సమైక్య ఆంధ్ర ప్రదేశ్ కోసం ఇక్కడ ఉపన్యాసాలు ఇచ్చారు. ప్రసంగాలు చేశారు. రికార్డులు ఉన్నాయి. కావాలంటే వాటిని వెరిఫై చేసుకోండి. టిఆర్ఎస్ సభ్యులందరికీ తెలుస్తుంది. అలాగే విజయరామారావు గారు కూడా టిడిపిలో సభ్యులుగా ఉన్నప్పుడు, సమైక్య ఆంధ్ర ప్రదేశ్ కోసం చెప్పారు. అదే విధంగా విజయ రామారావుగారు ఇప్పుడు చెప్పింది కరెక్టుకాదు. సమైక్య ఆంధ్ర ప్రదేశ్ ఉద్యమం చేశారని చెప్పడం కరెక్టు కాదు. ఇప్పుడే గఫూర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో కమ్యూనిస్టులు కంటెస్ట్ చేస్తే సమైక్య ఆంధ్ర ప్రదేశ్ కోసం అన్నారు. వీరిపై పెట్టి వారిని ఓడిస్తామని టిఆర్ఎస్‌ను పెట్టారు. ఎక్కడా డిపాజిట్ కూడా రాలేదు. ఎక్కడా గెలువ లేదు. మీరు ఇది గుర్తుపెట్టుకోవాలి. వాస్తవాలను అవాస్తవాలుగా చెప్పకూడదు.

( అంతరాయం )

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ : చంద్రబాబు నాయుడు గారు, విజయ రామారావు గారు అంటున్నారు. తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నదని చెప్పిన తర్వాత ......

MR. SPEAKER: She is from your party. The discussion should be on GO 610 only. I am sorry. In this way we cannot complete the debate. Somebody has to draw the line in the larger interest of the debate. G.O 610 is the issue. No deviation. వారు మాట్లాడుతున్నారు. మీ పార్టీ వారే మాట్లాడుతున్నారు. వాళ్ల తర్వాత క్లారిఫికేషన్స్.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి: అధ్యక్షా, 1973 లో సిక్స్ పాయింట్ ఫార్ములాను ప్రకటించడం జరిగింది. దీనిలో మూడు క్లాజులకు సంబంధించినవి ఉన్నాయి. ఉద్యోగాలకు సంబంధించింది. ఉద్యోగాలలో ఏ విధంగా నియామకాలు జరగాలి? 23 జిల్లాలూ కలిపి 6 జోన్స్ గా విభజించడం జరిగింది. సిక్స్‌పాయింట్ ఫార్ములా ఎప్పుడయితే వచ్చిందో అప్పుడే తెలంగాణా ప్రజల బ్రతుకులు పెనం మీద నుంచి పొయ్యిలోకి పడిన పరిస్థితి వచ్చింది. ఎందుకంటే ఇది మరొక మరణ శాసనసంలాగా లిఖించబడింది. దీనిలో ప్రాంతీయ కమిటీలు రద్దు చేశారు. ముల్కీ నిబంధనలు పోయాయి. స్థానికేతరుడు 4 సంవత్సరాలు ఇక్కడ ఉన్నట్లయితే అతనిని నేటివ్‌గా గుర్తించడం జరుగుతుందని, రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఆ విధంగా ముల్కీ పోయింది. స్థానికేతరునికి ఇక్కడ 4 సంవత్సరాలు నివశించడం అనే కాల పరిమితిని కుదించడం జరిగింది. మరో విషయం ఇందులో , ఈ బడ్జెటులో తెలంగాణాకు బడ్జెటును చూపించకపోవడం . అదే విధంగా ముఖ్యంగా సిక్స్ పాయింట్

ఫార్ములా రావడానికి కారణం జై ఆంధ్ర ఉద్యమం . జై తెలంగాణా ఉద్యమం తర్వాత ఈ సిక్స్ పాయింట్ ఫార్ములా రాలేదు. జై ఆంధ్ర ఉద్యమం తర్వాత వచ్చింది. అప్పుడు స్థానికేతరులను బయటకు పంపించడకుండా రెగ్యులరైజ్ చేశారు. దానితో తెలంగాణా ప్రజల బ్రతుకులు పెనం మీద నుండి పొయ్యిలోకి పడిపోవడం జరిగింది. ఈ ఫార్ములాకు చట్టభద్ధత కల్పించడం కోసం రాజ్యాంగంగా 32 వ సవరణ చేయడం , 371 – డి ని రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రభుత్వం ఉద్యోగ రంగంలో మరియు ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ విషయంలో సమన్వయం చేపట్టాలని ఈ 32 వ సవరణ 371 – డి ఆర్టికల్‌ను తీసుకు వచ్చారు. దాని మూలంగా తెలంగాణాకు న్యాయం జరుగుతుందని తెలంగాణా ప్రజలు ఆశించారు. ఒకసారి దీనిని మనం గమనిస్తే, దీనిలో The President, may, by order with respect to the State of Andhra Pradesh provide having regard to the requirements of the State as a whole for equitable opportunities and facilities for the people belonging to different parts of the State in the matter of public employment and in the matter of education. ఇత స్పష్టంగా సమన్వయం పాటించాలని షేర్ ఇవ్వాలని తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ఆర్టికల్ 371 డిలో పొందుపరచడం జరిగింది. ఆ విధంగా దీనికి చట్టబద్ధత కల్పించడం జరిగింది. తర్వాత పెద్ద మనుషుల ఒప్పందం చెట్ల కింద రాసుకున్న రాతలా గాలిలో ఇకల్సిపోయాయి. కనీసం దీని ద్వారా తెలంగాణాకు న్యాయం జరుగుతుందని ప్రజలు ఆశించారు. ఎన్నో సార్లు రాజ్యాంగ ఉల్లంఘన జరిగింది. దీనిలో రాష్ట్రపతి ఉత్తర్వులో షెడ్యూలు ప్రకారం హైదరాబాదు నగరానికి సంబంధించి మొత్తం ఇవ్వడం జరిగింది. హైదరాబాదు ఎమ్‌సిహెచ్ పరిధిలోని ప్రాంతంలో, రెవిన్యూ డివిజనుకు సంబంధించిన ప్రాంత పరిధిలో రెండవ షెడ్యూలులో ఆంధ్ర ప్రదేశ్‌ను 6 జోన్సుగా చేశారు. దీనిలో మొన్న గాదె వెంకట రెడ్డి గారు చదవడం జరిగింది వారు సభను త ప్పుదోవ పట్టించారు. మనకు సిక్స్‌పాయింట్ ఫార్ములా ప్రకారం 6 జోన్స్ ఉన్నాయి. గాదె వెంకట రెడ్డి గారు చదువుతూ కేటగిరీ వైజ్ దానిని డివైడ్ చేశారు. వారు చదువుతు దానిని వేరే ఏదో జోన్‌గా సృష్టించారు. హైదరాబాదును ఫ్రీజోన్‌గా సృష్టించడం జరిగింది. ఇది చాలా అవసాస్తవమని చెబుతున్నా. ఈ చర్చలలో పాల్గొనే జిల్లాల సభ్యులందరూ హైదరాబాదును ఫ్రీజోన్‌గా చెప్పడం జరిగింది. గాదె వెంకట రెడ్డి గారు ఇక్కడ దానిని చదివి వినిపించారని నేను మీ దృష్టికి తెస్తున్నాను. అధ్యక్షా, ఇందులో The Civil Assistant Surgeon to be filled by direct recruitment at any time shall be reserved in favour of and allocated amongst the local candidates in relation to the local areas specified in Column (1) of the table below in the respective ratio specified in the corresponding entry in Column (2) అని చెప్పి కాలం మెయిన్టెయిన్ చేసి క్యాటగిరీ వైజ్ ఇచ్చారు. దీనిలో 7 నెం వేశారు. దానిని జోన్ అని చెప్పి వారు సభను తప్పు త్రోవ పట్టిస్తున్నారు. సిటీ నెం . మెన్షన్ చేశారు తప్పు . There is no seventh zone. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం ఫ్రీ జోన్ , ఎక్కడా మెన్షన్ చేయలేదు. చట్టాలు, హక్కుల పరిరక్షణ చేయాలి. ఒక ప్రాంతీయ హక్కులను హరించే విధంగా రూపొందించబడిన అంశం, దానిని అమలు చేసే విధంగా ఈ సిక్స్ పాయింట్ ఫార్ములా కొనసాగడం లాంటి దాని మూలంగా తెలంగాణా ప్రాంతీయ వాసులకు అన్యాయం జరిగిందనే చెప్పాలి. తెలంగాణా వారి కోసం 610 జీఓ , ప్రెసిడెన్షియల్ ఆర్డరు అన్నది మెన్షన్ చేయాలి. ఒక విషయం అండీ, హైదరాబాదు ప్రాంతం తరతరాలుగా తమ కుటుంబాల వారిని ఇక్కడే ఉంచి పోషించి, ఇక్కడే మమేకమై పోతున్న వారికి రాష్ట్రంలోని 22 జిల్లాలనూ 6 జోన్స్‌గా మార్చారు. ఏ జిల్లా హక్కు దానికి ఉంటుంది. సొంత జోన్ లోకి పోతామన వస్తున్న వారికి అవకాశం ఇవ్వాలి. హైదరాబాద్ ప్రాంత వాసులకు ప్రత్యేక జోన్ వద్దా?

మ.12.10

హైద్రాబాదు వాసులు ఎక్కడికిపోవాలనే విషయం స్పష్టీకరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా గాదె వెంకటరెడ్డిగారు గౌరవ సభ్యులు ఒక విషయం చెప్పడం జరిగింది. ఒక పేజి మొత్తం ఎనక్సర్సు మొత్తం చదువుతూ రేషియో నాన్ లోకల్ చాలా తక్కువ ఉన్నాయి ఎక్కువ ఏమి లేరని ప్రకటించడం జరిగింది. నేను ఒక్క 5 నిముషాలు తరువాత ఆ సబ్జెక్టుకు వస్తాను. రాష్ట్రపతి ఉత్తర్వుల్లో 11వ పేరాలో చెప్పడం జరిగింది. హెచ్‌ఒడి ఫేర్ షేర్ న్యాయ ప్రకారంగా నియమాకాలు చేపట్టాలని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇది ఫేర్ షేర్ పాటించాలని చెప్పడం హెచ్‌ఒడిలు ఉన్నాయి. హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంట్సులో

పాటించాలి "Equitable sharing of certain posts" సిక్స్ పాయింట్ ఫార్మాలా 28 పేజిలో వున్నది. "State level offices, institutions, offices of the Heads of Departments and Secretariat. The number of persons drawn from each such cadre shall, as far as possible in proportion to the basic strength of each cadre" ఈ విధంగా చెప్పడం జరిగింది. "While certain posts remain outside the purview of the Presidential Order and para-5 of the Order permit transfer of persons from a post in local cadre to such posts and vice versa, the Government have as a matter of policy decided that the benefit of the employment and promotional opportunities in such non local cadre posts which are filled by transfer of persons from local cadre should be shared equally among the different local cadres." ఈ విధంగా చెప్పడం జరిగింది. అంతే కాకుండా సిక్స్ పాయింట్ ఫార్మాలా ఎనక్సర్‌లో 51 డిపార్టుమెంట్సు మాత్రం హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంట్సుగా గుర్తించడం జరిగింది. మరీ 51 హెచ్ఒడిలను తప్పించి మిగతా అన్నీటిలో కూడా 80 :20, 70:30, 60:40 అంటే జిల్లాలో జోనల్, స్టేట్ లెవెల్లో ఈ రేషియో మెయిన్‌టెనెన్సు చేయవలసిన అవసరం వున్నది. ఈ నిష్పత్తిని అన్ని జిల్లాలో పాటించవలసిన అవసరం వున్నది. కాని అధికారులు ఈ నియమాన్ని ఉల్లంఘించి హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంట్సు 51 నుంచి 204కు పెంచడం జరిగింది. ఏ విధంగా పెంచారు? ఒక ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉల్లంఘన జరిగింది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అంటే రాజ్యాంగ ఉల్లంఘన జరిగింది. ఏదైనా దాంట్లో మార్పు చేయాలంటే హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంట్సు పెంచాలంటే తప్పకుండా పార్లమెంటు ద్వారా ప్రెసిడెంటు కాన్సెప్టు తీసుకొని చేయాలి. అది ఏమీ చేయకుండానే 204కి పెంచడం జరిగింది. దీంట్లో ఫేర్ షేర్ పాటించకుండా చేయడం జరిగింది. 1985 వరకు జి.ఒ. 610 మధ్య చాలా నియామకాల ఉల్లఘించడం జరిగింది. ఒక్కరేమో జోనల్ ప్రకారం ఉల్లంఘిస్తే , ఒకరేమో జిల్లా పోస్టుల వారిగా 80:20 రేషియో మెయిన్‌టైన్ చేయండి అన్నారు. 20% is reserved for non-locals అని చెప్పడం జరిగింది. 80:20 రేషియో మెయిన్‌టైన్ చేసేటప్పుడు 80 లోకల్ తీసుకోవాలి 20 ఓపెన్ కేటగిరి క్రింద తీసుకోవాలి. అది కూడా ఓపెన్ కేటగిరి ముందుగా భర్తీ చేయాలి. ఇట్లాంటి నియామకాలు ఉన్నప్పటికి కూడా వాటిని ఉల్లఘించి చాలా ఉద్యోగాలలో దాదాపు 1985 వరకు 58,962 అక్రమంగా ఉద్యోగాల నియమకాలు జరిగాయని త్రిసభ్య కమిటి చెప్పడం జరిగింది. అప్పుడు టిఎన్‌జిఒలు అందరు కూడా ఉద్యమాలు చేసిన తరువాత జి.ఒ. వచ్చింది. కాని దాంట్లో మార్పులు లేవు. ఉద్యమం చేయడంవల్ల అప్పుడు 1985లో ఎన్.టి.రామారావుగారు 610 జి.ఒ. జారీ చేయడం జరిగింది. దాని ద్వారా అయినా తెలంగాణా ప్రజలకు న్యాయం జరుగుతుందేమో అనుకొని ఆయన ఆశపడ్డారు. కాని ఇది కనీసం అమలుకు నోచుకొని పరిస్థితులలో మరి ఈ విధంగా నీరు కారిపోతుంది దీనిని మళ్లీ 610 జి.ఒ.యొక్క ఉనికిని తీసుకొచ్చింది కె.సి.ఆర్. తనకు ఉన్న పదవులను త్యజించి 610 జి.ఒ. మీద కానియండి, తెలంగాణా ఉద్యమం నుంచి వారు ఈ సభలో గతంలో 610 జి.ఒ మీద మాట్లాడడం జరిగింది. ఈ సిక్స్ పాయింట్ ఫార్మాలా ద్వారా ఈ జి.ఒ. 610 అనేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఉన్నప్పుడు చేయడం జరిగింది. 610 జిఒ ద్వారా ఉద్యమం లేవతీసినప్పుడు 2000లో కెసిఆర్ 610 జి.ఒ. మీద మాట్లాడినప్పుడు గత ప్రభుత్వం ఏమి చెప్పింది? జరిగింది వాస్తవం కాబట్టి గిర్‌గ్లానీ కమీషన్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. అది కూడా 2001లో వేశారు. తరువాత ఒకసారి గిర్‌గ్లానీ తన నివేదికలో ఉల్లంఘనం జరిగింది అని . బయట పెట్టడం జరిగింది. దీనిపైన 29-12-2000 శాసన సభలో చ ర్చించడం జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వాళ్లు మాట్లాడిన పద్దతిలో ఎక్కడ అన్యాయం జరిగినా వదిలిపెట్టే ప్రసక్తి లేదు. 610 జిఒ అమలుపర్చడానికి కట్టుబడి ఉన్నాము. అందుకే గిర్‌గ్లానీ కమీషన్ వేశాము. ఇప్పుడు కూడా ఒక హౌస్ కమిటి వేశాము. నెల రోజుల్లో సమాచారం కమిటీకి అందచేస్తాము. ఎక్కడ అన్యాయం జరిగినా రెక్టిఫై చేస్తాము ఈ ప్రభుత్వం సిన్సియర్‌గా 610 జిఒ అమలు చేసి తీరుతుందని వారు చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు దేవేందర్‌గౌడ్‌గారు మీలాగే మాట్లాడారు. హౌస్ కమిటికి ఒప్పుకోండి, అన్ని వివరాలు తెప్పించడానికి నేను సిద్దంగా ఉన్నాను, రాజకీయం శాశ్వతం కాదు, ప్రజానీకానికి అన్యాయం జరిగితే ఒక్కరోజు రాజకీయాల్లో ఉండము, అన్యాయం జరిగితే ఊరుకొనే పరిస్థితి లేదు, నా గొంతులోప్రాణం ఉన్నంతవరకు అన్యాయం జరగనీయను, ఎలాంటి పద్దతి కైనా సిద్దమేనని ప్రకటించడం జరిగింది. ప్రకటన చేసింది 29.12.2001 నాడు. ఆ తరువాత 2 1/2సంవత్సరాలు తెలుగు దేశంపార్టీ అధికారంలో వున్నది నెల రోజుల్లో సమాచారం తెప్పిస్తామన్న ప్రభుత్వం 2 1/2సంవత్సరాలు ఎటువంటి

సమాచారం సేకరించడం జరగలేదు. హైటెక్ అంటే ప్రపంచం అంతా తమ ఛాంబరులో స్క్రీన్ మీద చూపించగల్గినా, వ్యక్తి ఫింగర్ టిప్స్ పైన రాష్ట్ర ప్రభుత్వం సమాచారాన్ని క్షణాలో తెప్పించుకోగిల్గే గుడ్‌గవర్నెస్ అందిస్తామని చెప్పే సామర్ధ్యం మా ప్రభుత్వానికి వుందని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసుకొన్న చంద్రబాబునాయుడుగారు తమ సొంత రాష్ట్రంలో శాఖలలోని నివేదికలు తీసుకొని రాలేదు. అంటే అది అవాస్తవం . అది కూడా బిల్‌క్లింటన్ వచ్చినపుడు 5 నిముషాలలో డ్రైవింగ్ లైసెన్సు తెప్పించి '' మా అధికారులు పనితీరును చూడండి'' అని చెప్పడం జరిగింది. సామాన్యునికి డ్రైవింగ్ లైసన్సు ఇవ్వాలంటే 6 వేల రూపాయలు కట్టాలి 6 నెలలు తిరగాలి.. ఒక బిల్‌క్లింటన్‌కు ఇప్పించడం కష్టంకాదు. అయినప్పటికి కూడా 5 నిముషాలలో తెప్పిస్తాము, గుడ్ గవర్నన్స్ అని చెప్పడం జరిగింది. ఈ శాఖల నివేదికలు ఏమి అయినాయి? శాఖల నుంచి రిపోర్ట్సు ఎందుకు రాలేదని చెప్పి అడుగుతున్నాను. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం దీంట్లో కనిపిస్తుంది. 610 జిఒ అమలుపై వన్ మ్యాన్ కమీషన్ వేయడం జరిగింది. 90 రోజుల్లో ప్రాధమిక నివేదికనివ్వడం జరిగింది. ప్రాధమిక నివేదికలో ఎక్సైజ్ డిపార్టుమెంటులో 56 పోస్టులు, హైదరాబాదు సిటీపోలీస్‌లో 325 ఎస్.ఐ పోస్టులు, 4 వేలు కానిస్టేబుల్ పోస్టులు గుర్తించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో గురుకుల విద్యాసంస్థలలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కి ఎగెనెస్టుగా నియామకాలు జరిగాయన్న వాస్తవం తెలిసింది. ఈ విధంగా చాలా డిపార్టుమెంట్సులో గిర్‌గ్లానీ చెప్పడం జరిగింది. హౌస్ కమిటి రిపోర్టు ఒకసారి మీరు గమనించవలసిన అవసరం వుంది. ఆ హౌస్ కమిటికి ఆర్. ప్రకాశరెడ్డి చైర్మన్‌గా వున్నారు. జరిగిందేదో జరిగిపోయింది, నియమించిన వారిని ఎవర్నీ వెనక్కు పంపడం కుదరని పని, మున్ముందు నియామకాల్లో పొరపాట్లు జరగకుండా జాగ్రత్త తీసుకుంటాము అని ఆర్ .ప్రకాశ రెడ్డి చెప్పడం జరిగింది.

మ.12.20

కాని అధ్యక్షా, ఆ రిపోర్టును ఆ కమిటీ సభ్యులలో చాలా మంది తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది. కె సి ఆర్ గారు, నోముల నర్సింహయ్య గారు, ఇంద్రసేనా రెడ్డి గారు, ఇంద్ర కరణ్ రెడ్డి గారు, పాల్వాయి గోవర్ధన రెడ్డి గారు తదితరులు దానిని వ్యతిరేకించడం జరిగింది. ఆ సమావేశం నుండి వాకౌట్ కూడా చేయడం జరిగింది. అదేవిధంగా గత ప్రభుత్వానికి ఈ జి ఒ అమలు విషయంలో చిత్త శుద్ధి లేదని కూడాగిర్‌గ్లాని గారు తన రిపోర్టులో భాష్యం చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం తన పరిపాలన గురించి గొప్పగా చెప్పుకోవడం జరిగింది.గుడ్ గవర్నెన్స్ అని, డైనమిక్ అడ్మినిస్ట్రేషన్ అని, పరిపాలనలో కొత్త పుంతలు తొక్కామని గర్వంగా చెప్పుకున్నారు. కాని గిర్‌గ్లాని గారు తన రిపోర్టు వాల్యూం వన్ లో ని పేజి 15లో ఏమన్నారో చదివి వినిపిస్తాను అధ్యక్షా. "Dynamics of Administration. The pace of these has been increasing day by day. The implications of various administrative decisions that impinge on the Presidential Order have gone either unnoticed or got ignored." అంటే పరిపాలనా నిర్ణయాలలో, ప్రత్యేకించి రాష్ట్రపతి ఉత్తర్వులకు సంబంధించి .... కనీసం దానిపై రాష్ట్రపతి ఉత్తర్వులు వున్నాయన్న విషయాన్ని కూడా విస్మరించడం జరిగింది...... ఆ విషయాన్నే అసలు మరచిపోయారు అధ్యక్షా. కాని వారి దృష్టిలో కొత్త పుంతలు తొక్కడమంటే పాత ముంతలు దాయడం అధ్యక్షా. వారు ఇంకొకటి కూడా చెప్పారు అధ్యక్షా. "The Presidential Order had gradually been receding into the limbo of oblivion" అని చెప్పడంజరిగింది. అధ్యక్షా, ఈ వాక్యాల్నిచూస్తుంటే ప్రచార పర్వంగా తప్ప ఇంకే విషయాలలో కూడా వారు ప్రవర్తించే విధానం స్పష్టంగా లేదని అర్ధమవుతున్నది. అదేవిధంగా In some situations the imperative..........

MR.SPEAKER: You have to conclude in five minutes please. I am sorry.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డిః సార్, సార్. ఇక్కడ ఇవన్నీ చదవడానికి ఐదు నిమిషాలు సరిపోవు. దయచేసి ఎక్కువ టైం ఇవ్వాలి అధ్యక్షా, One point. Even guiding stars are misguiding. అధ్యక్షా, సెక్రటేరియట్‌లో ఏదైతే జి ఎ డి వుందో అందులోని ఎస్ పి ఎఫ్ సెక్షన్ వాళ్లు రాష్ట్రపతి ఉత్తర్వుల అమలు తీరు విషయంలో ఒక దిక్సూచి లాగా వ్యవహరించాలి. కాని జి ఎ డి

లోని ఈ సెక్షన్ స్వయంగా రాష్ట్రపతి ఉత్తర్వుల అమలును పక్క దోవన పట్టించి దిక్కుమాలిన దిక్సూచిలాగా వ్యవహరించిందని గిర్‌గ్లానిగారు తన నివేదికలో చెప్పడం జరిగింది. గిర్‌గ్లానిగారు తన నివేదికలో ఈ జి ఒ అమలుకు సంబంధించి 126 రకాలుగా ఉల్లంఘనలు జరిగాయని చెప్పడం జరిగింది. మూడవ వంతు డిపార్ట్‌మెంటులు మాత్రమే తన కమిటీకి సహకరించాయని, మిగతా డిపార్ట్‌మెంటులు సహకరించలేదని కూడా చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈ 126 ఉల్లంఘలనలలో కొన్ని ఉల్లంఘనలను గురించి చెప్పినేను మిగతా డిమాండ్లలోకి పోతాను అధ్యక్షా. గత 30 సంవత్సరాలలోనూ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పరిపాలనా నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఆ ఉతర్వులను పరిధిలోకి తీసుకోలేదు అధ్యక్షా. ఇంకొక విషయమేమిటంటే రాష్ట్ర పతి ఉత్తర్వుల అమలుకు జారీ చేసిన జి ఒలు 728, 729 ఏవైతే వున్నాయో వాటికి నాన్ లోకల్ కోటా క్రింద అనే పదాన్ని జోడించడం జరిగింది. అదేవిధంగా చాలా ఉల్లంఘనలు జరిగాయని గిర్‌గ్లానీగారు తన నివేదికలో చెప్పడం జరిగింది. దాదాపు 126 టైప్స్ ఆఫ్ ఉల్లంఘనలు జరిగినట్లు పేర్కొన్నారు. అవన్నీ చదవడానికి తమరు నాకు టైం కూడా ఇవ్వనంటున్నారు. కాబట్టి చాప్టర్‌వైజ్ కొన్ని చెబుతాను. ఈ నివేదికలోని మొత్తం 14 చాప్టర్లలో ముఖ్యంగా టెన్త్ చాప్టర్‌లో తెలంగాణాను ఆరు జోన్లుగా విభజించడం జరిగింది. ముఖ్యంగా అందులో హైదరాబాదుకు సంబంధించి ఫ్రీ జోన్ అని చెప్పలేదు. అధ్యక్షా, ఈ పదవ చాప్టర్‌లో గిర్‌గ్లాని గారు ఏమన్నారో తమరికి సూటిగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, హైదరాబాదు నగరాన్ని అందులో స్పష్టంగా నిర్వచించి మొదటి షెడ్యూల్‌లోని ప్రాంతాలుగా చెప్పడం జరిగింది. అంతేకాని ఫ్రీ జోన్ అనే పదం ఎక్కడా చెప్పలేదు. హైదరాబాదును ఏడవ జోన్‌గా చెప్పడం రాష్ట్రపతి ఉత్తర్వులకు వ్యతిరేకమే.

( శ్రీ సి. నర్సి రెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

అధ్యక్షా, అధికార యంత్రాంగం హైదరాబాద్‌ను ఏడవ జోన్‌గా సూచించడమనేది కేవలం వక్ర భాష్యం చెప్పడమే! కాబట్టి నేను దీని గురించి కొంచెం డీటెయిల్డ్‌గా చెప్పదలచుకున్నాను. మొన్న గౌరవసభ్యులు గాదె వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ, గిర్‌గ్లానీ గారు ఇచ్చిన నివేదికలోని వివరాలను ఎంతో శ్రమ కోర్చి చదివి వినిపించారు. తీరా పెద్దలు చెప్పిందేమిటంటే, హైదరాబాద్ నగరంలో, ఇతర తెలంగాణా జిల్లాలలో స్థానికేతరుల సంఖ్య నియమాలకు లోబడే ఉందని వారు చెప్పడం జరిగింది. చాలా వివరాలు జిల్లాల వారీగా శాతాలతో సహా వారు చెప్పారు. అయితే, వారు చెప్పిన వివరాలు ఎక్కడి నుండి వచ్చాయిఅధ్యక్షా ? వాటి గురించి ఒకసారి గమనించవలసిన అవసరం ఉంది. వారు చెప్పిన వివరాలన్నీ 2001 ఎంప్లాయిస్ సెన్సెస్‌కు చెందినవి. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ వారు తయారు చేసి ఇచ్చినవి. అందులో ఉద్యోగస్తుల దగ్గర నుండి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకున్నారు. వారు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న కాలాన్ని బట్టి, వారిచ్చిన సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగానే ఆ వివరాలు తయారు చేసారే కాని దానికి సంబంధించి నేటీవిటీ సర్టిఫికేట్ ఇవ్వలేదు. ఎవరైనా సరే తమకు సంబంధించినంత వరకు లోకలా, నాన్‌లోకలా అన్న వివరాలకు సంబంధించి సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వమంటే లోకల్ అనే ఇస్తారుతప్ప నాన్ లోకల్ అని ఎవరూ ఇవ్వరు. ఆ విధంగా గిర్‌గ్లానీ గారినే మిస్‌గైడ్ చేసిన అధికారులు ఇచ్చిన రిపోర్టునే గౌరవసభ్యులు గాదె వెంకట్ రెడ్డి గారు చదివి సభను తప్పుదోవ పట్టించారు. అధ్యక్షా, కోర్టులో 313 ఎవిడెన్స్ ఉంటుంది. దానిలో లాస్ట్ 313 ఎవిడెన్స్ క్రింద జడ్జిమెంట్ ఇచ్చే ముందు రిజర్వుడ్ ఫర్ ఆర్డర్స్ అని పెట్టుకున్న తరువాత అక్యూజ్డ్‌ను నువ్వు నేరం చేసావా లేదా అని అడిగితే ఎవరైనా చెయ్యలేదనే అంటారు కాని చేశానని అంటారా? అదే విధంగా గిర్‌గ్లానీ గారు ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌కు ఒక లెటర్ రాసి సమాచారం తెప్పించమన్నారు. ఆ సమాచారాన్ని హౌస్‌కమిటి ముందు పెట్టాలని చెప్పడం జరిగింది. హౌస్ కమిటీలో పెట్టిన సమాచారాన్ని చూస్తే అందులో సిక్స్త్ కాలం నుండి టెన్త్ కాలం వరకు వివరాలు పంపనందున హౌస్ కమిటీ వారు కోపంతో అడగడం వల్ల అప్పుడు చీఫ్ సెక్రటరీ గారు హౌస్ కమిటీకి క్షమాపణ చెప్పడం జరిగింది.

చైర్మన్ః మీరు మాట్లాడబట్టి దాదాపు ముప్పావు గంట అయ్యింది. త్వరగా ముగించాలి....

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డిః అధ్యక్షా, హైదరాబాద్ సిటీ పోలీసుకి సంబంధించి గౌరవ సభ్యులు కొంతమంది చెప్పారు. సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం నియామకాలు చెయ్యబడ్డాయి కాని ఎస్.పి.ఎఫ్ ప్రకారం అమలు చెయ్యవలసిన అవసరం లేదని సభ్యులు చెప్పారు. ఇక్కడ సభ్యులు ఒక విషయం గమనించాలని కోరుతున్నాను. స్టేట్ సబార్డినేట్ సర్వీసు ద్వారా నియామకాలు జరిగాయి కాబట్టివారికి ఎస్.పి.ఎఫ్ ఖచ్చితంగా అమలు చెయ్యాల్సిందే.ఒకవేళ సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం జరిగితే అది ముల్కీ నిబంధనలు ఉన్నప్పటిది అవుతుంది కాబట్టి ఒక వేళ అట్లా జరిగితే వంద శాతం తెలంగాణా వారికి రావాలి అంటే హైదరాబాద్ వారికి రావాలి లేదా అంటే స్టేట్ సబార్డినేట్ సర్వీసెస్ ద్వారా జరిగితే ఎస్.పి.ఎఫ్ కంపల్సరీగా ఇంప్లిమెంట్ చెయ్యవలసి వుంటుందని మీ ద్వారా గుర్తు చేస్తున్నాను. ఈ మధ్య కాలంలో హోం మినిస్టర్ గారు గౌరవసభ్యులు అడిగిన దానికి జి.ఒ పాస్ చేశారు. 610 జి.ఒవిషయంలో కంపల్సరీగా ఎస్.పి.ఎఫ్‌ను అమలు చేయనున్నారు కాబట్టి ఇంప్లిమెంట్ చేస్తామని హోం మినిస్టర్ గారు అన్నందుకు వారికి ధన్యవాదాలు. ఆ మేరకు వారు 1888 జి.ఒను 2004లో ఇష్యూ చేసిన మేరకు సైబరాబాద్ నుండి 5గురిని రిలీవ్ చెయ్యాలి. కాని ఇద్దరినే రిలీవ్ చేసారు. ఇంకా ముగ్గురిని రిలీవ్ చెయ్యాలి. అదే విధంగా 2008 జి.ఒ ను 2005 లో అనగా 16.2.2005లో ఇవ్వడం జరిగింది. దీని ప్రకారం 5గురిని రిలీవ్ చెయ్యాలి. కాని, డిస్ట్రిక్ట్‌ల నుండి రిలీవ్ చేశారు తప్ప ఫిఫ్త్ జోన్, సిక్స్త్ జోన్ నుండి రిలీవ్ చెయ్యలేదు. అలా చెయ్యకుండా ఇంకా ముప్పై మందిని అక్రమంగా డెప్యుటేషన్ ద్వారా తెచ్చుకోవడం జరిగింది. ఈ జిఒ అమలు విషయంలో సక్రమమైన చర్యలు తీసుకోనందుకు కమీషనర్‌కు సత్వరమే పనిష్‌మెంట్ ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈరోజుహైదరాబాదు నగరం తెలంగాణాలో అంతర్భాగము. అది ఫ్రీ జోన్ కాదనే దానికి నేను ఒక చిన్న క్లారిఫికేషన్ ఇస్తాను అధ్యక్షా. హైదరాబాదు నగరం తెలంగాణాలో అంతర్భాగం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుండే కాదు. కొన్ని వందల సంవత్సరాలుగా దాని కొక ప్రాశస్త్యముంది. ఒక చరిత్ర వుంది. తెలంగాణా ప్రాంత ప్రజలు కట్టిన పన్నులతో.వారి రక్తంతో మరియు చెమటతో నిర్మించబడిన నగరము. హైదరాబాద్ నగరానికి ఒక సార్థకత ఉంది. ఈ ప్రాంత ప్రజలు ఈ నగరంతో మమేకమై వందల ఏళ్లుగా బ్రతుకుతున్నారు. వలసదారులతో నిర్మించబడిన నగరం కాదిది. కాని, దౌర్భాగ్యమేమిటంటే, ఈ ప్రాంత ప్రజలు ఈ ప్రాంతంలోనే రెండవ శ్రేణి పౌరులుగా .... కాదు, కాదు అసలు శ్రేణే లేని పౌరులుగా బ్రతికే పరిస్థితి ఈనాడు హైదరాబాదు ప్రజలకు వచ్చింది.

جب بھی گلستان کو خون کی ضرورت پڑی　　　سب سے پہلے گردن ہماری کٹی
آج کہتے ہیں ہم سے یہ اہل چمن　　　یہ چمن ہمارا ہے تمہارا نہیں

ఈ ప్రాంత ప్రజల రక్తంతో, చెమటతో కట్టిన చమాన్ ఇది. అయితే, ఇప్పుడు బయట వారు వచ్చి ఇది మాది అనే పరిస్థితి వచ్చింది. కాబట్టి హైదరాబాదు ప్రజల రక్తంతో చెమటతో కట్టబడిన ఈ హైదరాబాద్ నగరం ఫ్రీ జోన్ కాదని మీకు విన్నవిస్తున్నాను. నాకు టైం ఇస్తే కొన్ని కేస్ లాస్ కూడా స్పష్టంగాచెప్పదలచుకున్నాను. అవన్నీ చూస్తే హైదరాబాద్ ఫ్రీ జోన్ కాదనే విషయం అర్థమవుతుంది. కొంత మంది గౌరవసభ్యులు మాట్లాడుతూ హైదరాబాద్ నగరం ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని కాని కేవలం తెలంగాణాకు కాదని చెప్పడం జరిగింది.

మ 12.30

1956 తర్వాత హైదరాబాదు ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని అయింది, అది వాస్తవమే. మేము కూడా ఒప్పుకుంటున్నాం . 23 జిల్లాలకు సంబంధించి పాలనా వ్యవహారాలను చూసే హెచ్ఓడీస్ ఇక్కడే ఉన్నాయి, సెక్రటేరియట్ ఇక్కడే ఉంది, కార్పోరేషన్స్ ఇక్కడే వున్నాయి కాబట్టి వాటిల్లో పని చేసే సిబ్బందిని అన్ని ప్రాంతాల నుంచి తీసుకోవలసిన అవసరం వుంది. ఇక్కడ సమ న్యాయం కావాలని అడుగుతున్నాం . Opportunity లో equality వుండాలని కోరుతున్నాం . Fair share ఇవ్వాలని అడుగుతున్నాం . రాష్ట్ర జనాభాలో తెలంగాణా జనాభా 40 శాతం వుంది, ఆమేరకు మాకు ఇక్కడ ఉద్యోగాలు రావాలి, కాని 90 శాతం మంది ఆంధ్ర ప్రాంతం వారే వున్నారు. హైదరాబాదును తెలంగాణాకు రాజధాని అని మేము అన్నామేమో గాని ఇక్కడ

జరుగుతున్నది మాత్రం హైదరాబాదు ఆంధ్రకు రాజధాని అనే విధంగా వ్యవహరిస్తున్నారు. సమ న్యాయం జరగడం లేదు. హెచ్ఓడీస్‌లో గాని, ఇతర ప్రభుత్వ సంస్థల్లో, కార్యాలయాలలో తెలంగాణా ప్రజలకు రావలసిన 40 శాతం ఉద్యోగాలు దొరకడం లేదు. Fair share పాటించడం లేదు. ఇది ఖచ్చితంగా రాజ్యాంగ ఉల్లంఘనే. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉల్లంఘన కూడా అవుతుంది. కాబట్టి ఈవిధంగా ఉల్లంఘన చేసిన వాళ్లను ఒకసారి గమనించవలసిన అవసరం వుంది. ఈ తేడాను సవరించాలంటే మాకు రావలసిన 40 శాతం ఉద్యోగాలు మాకు ఇవ్వవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, బాబా సాహెబ్ అంబేద్కర్‌గారు ఒకసారి ఒక మాట చెప్పారు. భారతదేశానికి రెండవ రాజధాని అవసరం పడితే, అది హైదరాబాదులోనే వుంటుంది, హైదరాబాదే సరైన ప్లేస్ అని ఆయన చెప్పారు. హైదరాబాదులో వున్న బిల్డింగులు, కట్టడాలు చాలా బాగా వున్నాయి, అదే సూటబుల్ ప్లేస్ అని ఆనాడు అంబేద్కర్‌గారు చెప్పడం జరిగింది. ఢిల్లీకి వున్న వైభవం కన్నా ఈ హైదరాబాదు వైభవాన్నే వాళ్లు ఎక్కువగా పొగడారు. అలాంటి ప్రాశస్త్యం వున్న హైదరాబాదు ఈనాడు తెలంగాణా వాసులకు లేకుండా ఫ్రీ జోన్ అని, ఏడవ జోన్ అని రకరకాలుగా వక్ర భాష్యాలతో స్థానికేతరులు ఎంతోమంది ఇక్కడ ఉద్యోగాలు సంపాదించుకుని మమ్ములను కనీస శ్రేణి పౌరులుగా గుర్తిస్తున్నారు. అది సార్ తెలంగాణాకు నేడున్న దుస్థితి. అధ్యక్షా, ఈ సందర్భంగా ఒక చిన్న కథను మీకు చెప్పదలుచుకున్నాను. అదేమంటే – ఇద్దరు అన్నదమ్ములుంటారు. తమ్ముడు అమాయకుడు, అన్న తెలివైన వాడు. వాళ్లిద్దరూ ఒక చోట భూమి సాగు చేసే సమయంలో విడివిడిగా సాగు చేసేదాని కంటే కలిసి చేస్తే బాగుంటుందని అన్న చెబితే దానికి తమ్ముడు సరేనంటాడు, ఇద్దరం కలిసి వుంటే బాగుంటుందని అనుకుంటారు. పంట వేసే సమయంలో అన్న ఏమంటాడంటే పంట రాకుముందే మనం పంటను పంచుకుంటే బాగుంటుంది ,పై భాగం నేను తీసుకుంటాను, క్రింది భాగం నీవు తీసుకో అంటాడు . దానికి అమాయకుడైన తమ్ముడు సరేనంటాడు. పంట ఏమి వేశారంటే జొన్న పంట వేశారు. జొన్నకు పైభాగాన కంకులు కాస్తాయి, క్రింద వేళ్లుంటాయి . పెద్దవాడు తెలివిగా పై భాగం తీసుకుంటే, క్రింది భాగంలో వుండే వేళ్లు తీసుకున్న తమ్ముడు తనకు అన్యాయం జరిగిందని లబోదిబో మంటాడు. అప్పుడు అన్న – ఈసారి నీకు న్యాయం చేస్తాను, తప్పకుండా నీవు పైభాగం తీసుకో, క్రింది భాగం నేను తీసుకుంటానంటే, సరేనంటాడు తమ్ముడు . ఈసారైనా తనకు న్యాయం జరుగుతుందని అనుకుంటాడు తమ్ముడు. ఈవిధంగా అనుకుని పల్లీల పంట వేశారు. పల్లీ పంటకు పైభాగాన ఆకులుంటాయి, కింది భాగాన పల్లీలుంటాయి. పల్లీలు అన్న తీసుకున్నాడు, ఆకులు తమ్మునికి మిగిలాయి. మళ్లీ లబోదిబోమన్నాడు తమ్ముడు. అప్పుడు అన్న – తమ్ముడూ, ఈసారి నీవు క్రింది భాగం తీసుకో, తప్పకుండా నీకు న్యాయం జరుగుతుంది, నేను మధ్య భాగం తీసుకుంటానని చెబితే, దానికి ఈసారి కూడా తమ్ముడు ఒప్పుకున్నాడు. మొక్కజొన్న పంట వేశారు. మొక్క జొన్నకు పైన జుట్టు వుంటుంది, క్రింద వేళ్లుంటాయి, మధ్యన కంకులు వస్తాయి. ఈవిధంగా అన్న తమ్ముణ్ణి మూడు సార్లు మోసం చేశాడు. అదే విధంగా తెలంగాణా ప్రజలను కూడా అన్యాయానికి గురి చేశారు, 610 జీ.ఓ, సిక్స్ పాయింట్ ఫార్ములా, పెద్ద మనుష్యుల ఒప్పందం అని చెప్పి ఈ మూడు సార్లు కూడా న్యాయం జరగకపోతే ఇంకెక్కడికి పోవాలి మేము?

అధ్యక్షా, గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రస్తుతం ప్రతిపక్షంలో వున్న గౌరవ సభ్యులు యనమల రామకృష్ణుడుగారు స్పీకర్‌గా వున్నపుడు ఒక గౌరవ సభ్యుడు ప్రణయ్ భాస్కర్‌గారు ఏదో సందర్భంలో ' తెలంగాణ ' అనే మాటను ఉచ్ఛరించారు. అప్పుడు వెంటనే ఇక్కడ తెలంగాణా అనే పదం వాడకూడదయ్యా, వెనుకబడ్డ ప్రాంతం అని అనాలని రామకృష్ణుడుగారు చెప్పడం జరిగింది. ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా? తెలంగాణా అనే పదాన్ని వాడకూడదని చెప్పడం ఎంతవరకు సమంజసం? కాని ఇక్కడ ఏమి జరుగుతోంది, తెలంగాణ అన్న పదం ఇక్కడ ప్రతిరోజూ కొన్ని వేలసార్లు ఉచ్ఛరించబడుతోంది. తెలంగాణా అనే పదాన్ని విస్మరించి ఏసమస్య కూడా ప్రస్తావించబడడం లేదు. తెలంగాణా అనకపోతే తెల్లారడం లేదు. తెలంగాణా అని అనని పార్టీ లేదు ఇక్కడ . ఈవిధంగా ఇక్కడ తెలంగాణాను ప్రతి సందర్భంలో ప్రస్తావనకు తీసుకరావడానికి

కారణం మా కెసిఆర్ గారే, వారికే ఆ ఘనత దక్కుతుందని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. తెలంగాణా అంటేనే పడని గత ప్రభుత్వం తెలంగాణా పేరుతో విమోచనా దినాన్ని సెప్టెంబర్ 17 నాడు ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో జరపడం గమనార్హం .

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మహిళా సభ్యురాలు నాపేరు రెఫర్ చేశారు, దాని గురించి చెప్పవలసి వస్తోంది. నేను స్పీకర్‌గా వున్నపుడు తెలంగాణా అనే పదాన్ని వాడకూడదని చెప్పానని వారు చెప్పడం జరిగింది. అది యధార్థం కాదు. ఎందుకంటే ఆరోజు డిస్కస్ చేయాలనే పరిస్థితులు వచ్చినపుడు - House should not be divided into three parts అని చెప్పడం జరిగింది. బ్యాక్‌వర్డ్ ఏరియాస్ మీద డిబేట్ చేయండి, ఆవిధంగా డిబేట్ చేసినపుడు ఎవరి రీజియన్‌కు సంబంధించి వారు మాట్లాడుకోండి, తప్పులేదు అని చెప్పాను. The entire House belongs to Andhra Pradesh. ఇక్కడ వున్న వాళ్లందరూ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వాళ్లే . ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడితే ఇక్కడ గందరగోళం జరిగే పరిస్థితి వుంటుంది, అంచేత బ్యాక్‌వర్డ్ ఏరియా అని కోట్ చేద్దామన్నాను. తప్పకుండా బ్యాక్‌వర్డ్ ఏరియాస్ మీద మాట్లాడండి, అప్పుడు తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర ల ఇష్యూల గురించి మాట్లాడండని చెప్పడం జరిగిందే తప్ప వేరే ఉద్దేశ్యంతో చెప్పలేదు. దాన్ని వక్రీకరించి మాట్లాడడం కరెక్ట్ కాదు.

శ్రీమతి ఎం . పద్మా దేవేందర్ రెడ్డి : అధ్యక్షా, ప్రాంతాల వారీగా మాట్లాడితే సమస్య వుండదు. ప్రతి ప్రాంతం నుంచి కూడా ఇక్కడ సభ్యులున్నారు కాబట్టి వారి ప్రాంతం యొక్క ఆవశ్యకతను, అవసరాలను చెప్పవలసిన అవసరం వుంది. అధ్యక్షా, ఒక గౌరవ సభ్యుడు సభలో మాట్లాడుతూ, నేను పేరు తీసుకోను, ఈ 610 జీ.ఓ. అన్నది ఆంధ్ర, తెలంగాణాకు సంబంధించినది కాదు , తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం గురించి మాట్లాడితే అది రాజ్యాంగ ఉల్లంఘన చేసినట్లేనని చెప్పడం జరిగింది. ఇదెక్కడి న్యాయం? అసలు 610 జీ.ఓ. అన్నది ఆంధ్ర, తెలంగాణాకు సంబంధించినది. ఆంధ్ర ప్రాంతం, తెలంగాణా ప్రాంతమని అనకపోతే 610 జీ.ఓ. కు ఎలా ప్రాధాన్యత వస్తుంది? ఎప్పుడు అడిగినా కమిటీలు వేశాం, రిపోర్టులు తెప్పిస్తామని అంటున్నారేగాని అమలు కావ డం లేదు. అమలు కాకపోవడం వల్లే కదా మా ఈ గోడు, అమలు చేయమనే అడుగుతున్నాం .

అధ్యక్షా, 1911 సంవత్సరంలో గుంటూరు జిల్లా జడ్జి కార్యాలయంలో ఒక అటెండర్ పోస్టుకు ఖాళీ ఏర్పడితే దానికి కొంతమంది స్థానికులు అంటే తెలుగువాళ్లు దరఖాస్తు చేసుకున్నారు. కాని అక్కడ ఆనాడు జడ్జి తమిళనాడుకు చెందిన వ్యక్తి కావడం వల్ల ఆయన తెలుగు వాళ్లను కాదని ఒక స్థానికేతరునికి ఆ ఉద్యోగాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సంఘటన ఆంధ్ర రాష్ట్ర ఉద్యమానికి బీజం నాటిందని కొండా వెంకటప్పయ్యగారు 1912లో ఆంధ్ర కేసరి అనే పత్రికలో వ్రాశారు. ఒక అటెండరు ఉద్యోగం ఒక స్థానికేతరుడు పొందితేనే ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆనాడు ఆంధ్రులు కోరినపుడు, అది సమర్థనీయం అయినపుడు, ఈరోజు మాకు రావలసిన రెండు లక్షల ఉద్యోగాలను స్థానికేతరులు తీసుకపోతుంటే తెలంగాణా రాష్ట్రం కావాలని కోరడంలో న్యాయం లేదా? అధ్యక్షా, ఒకసారి ఈ విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, 1969లో నక్సల్బరీ ఉద్యమం ఎక్కడో పశ్చిమ బెంగాలులో పుట్టి, ఆంధ్ర ప్రాంతానికి ప్రాకి, అ తర్వాత క్రమంగా తెలంగాణా ప్రాంతానికి వచ్చి ఇక్కడ వేళ్లూనుకపోయింది, ఇక్కడ స్థిరపడిపోయింది. దీనికి కారణమేమిటి? నక్సలైట్ల సమస్యను ఆర్థిక, సామాజిక సమస్యగా మనమందరమూ గుర్తించవలసిన అవసరం వుందని అంటున్నాం . ఆర్థిక సమానత్వం లేకపోవడానికి కారణం ఉద్యోగాలు లేకపోవడం . ఉద్యోగాలు లేకపోతే ఎక్కడికి పోతారు? తుపాకులు పట్టుకుని అడవుల్లోకి పోయే పరిస్థితులు వస్తున్నాయి. అటువంటివే జరుగుతున్నాయి 1956 నుంచి ఇప్పటి వరకు. తెలంగాణా ప్రాంత ప్రజలను పీల్చి పిప్పిచేస్తున్నారు, ఈ ప్రాంతానికి వలసలు వచ్చేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందు వల్ల మా గడ్డపై మేము శ్వాస పీల్చుకునే హక్కునే కోల్పోయిన సందర్భాలు ఎన్నో వున్నాయి. ఈనాడు మా సమాధులపై మేడలు కడుతున్నారు. దీన్ని మీరు గమనించాలని కోరుతున్నాను. ఇంతకు ముందే చంద్రబాబు గారు మాట్లాడుతూ, నేను అసలు జై ఆంధ్ర ఉద్యమంలో పాల్గొనలేదని చెప్పడం

జరిగింది. ఎర్రన్నాయుడుగారు ఏమి చెప్పారంటే . 'Mr. Chandrababu Naidu's participation in the "Jai Andhra" movement had substantial compulsions at that time.'

(INTERRUPTIONS)

మ.12.40

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, 610 జిఒకు సంబంధించి అన్యాయం జరిగిందని మనం చర్చిస్తున్నాము. సోదరి చాలా విషయాలు చెప్పింది. అంతకుముందు టిఆర్ఎస్, అన్ని పార్టీల వైపు నుండి చెప్పారు. దీనికి సంబంధించి ప్రభుత్వం కట్టుబడి ఉందా, లేదా? అమలు చేస్తుందా లేదా అనేది మిగిలి ఉంది. ప్రభుత్వంలో ఎవరో లేరు. సంకీర్ణ ప్రభుత్వం ఉంది. తెలంగాణాను వినోదంగా తీసుకోకండి. 610 జిఒను అపహాస్యంగా మాట్లాడకండి. మీకు చిత్తశుద్ధి ఉంటే అమలు చేస్తారా, లేదా? లేకపోతే ఎవరెవరు నిర్ణయించుకుంటారో చెప్పండి. ఇప్పటికి 20 నిమిషాలు మిగిలింది. స్పీకర్సుకు టైమ్ ఇవ్వవద్దని అనను. కాని ఈ రోజు కంప్లీట్ చేస్తారా? లేదా? వృత్తిదారుల ప్రధాన సమస్య ఉంది. రేపు ఏ ముఖాలు పెట్టుకొని ఎమ్ఎల్ఏలు అందరం గ్రామాలకు వెళ్లాలి?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుఃచంద్రశేఖర్‌రావు గారు మాట్లాడినప్పుడు ఇదే మాదిరిగా ఒక స్టేట్‌మెంట్ వస్తే ఆయన ఒక ఎక్స్‌టెంట్ ముందుకు వెళ్లి నా మీద జై ఆంధ్రలో ఒక పోలీసు కేసు ఉందని అంటే నేను ఛాలెంజ్ చేస్తూ ప్రూవ్ చేయమని అన్నాను. 1970 జై ఆంధ్ర మూమెంట్ ఉంది. నా విషయం రామకృష్ణుడుగారు మాట్లాడుతుంటే, వాస్తవం తెలియదని, నేను లోపలి నుండి బయటకి వచ్చి క్లారిఫై చేశాను. టిఆర్ఎస్ వారికి సభ్యత ఉండాలి. నేరుగా నేనే క్లారిఫై చేసిన తరువాత ఇదంతా ఏమిటి? 1970 సాక్ష్యాధారాలు ఉంటే రావాలి. కాని ఎర్రన్నా నాయడు మా పార్టీ లీడరు కావచ్చు. కాని నేను న్నప్పుడు ఏమి చేసింది ఆయనకు తెలియదు కదా. అది వెరిఫై చేయకుండా మాట్లాడడం మంచిది కాదు. వాటిపై క్లారిఫికేషన్ కూడా ఇచ్చాను. ఇప్పుడే చెప్పాను. దయచేసి మరల ఒకసారి ఛాలెంజ్ చేస్తున్నాను. మీ దగ్గర, మీ నాయకుడు చెప్పిన దానిలో ఎవిడెన్సు ఉందని అన్నారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. జై ఆంధ్రలో నన్ను అరెస్టు చేశారని అన్నారు. మీ దగ్గర సాక్ష్యాధారాలుంటే వచ్చి మాట్లాడండి తప్ప ఊరికే అనవసరంగా మాట్లాడి సమయం వేస్ట్ చేయవద్దని హితవు చెబుతున్నాను. ఇది వాస్తవం కాదు. ఇంకొక విషయం, ఈ హౌస్‌లో చూస్తున్నాము. ఒక ఆనవాయితీ అయిపోయింది. లెజిస్లేటివ్ మినిస్టరుగారు ఉన్నారు. నాలుగవ రోజు 610 జిఒ గురించి చర్చిస్తున్నాము. మేమందరం సహకరిస్తున్నాము. మేమందరం 610 జి.ఒ. ఇంప్లిమెంట్ చేయాలని చెప్పాము. చెప్పిన తరువాత ఆ సమస్యనే తీసుకుంటూ ప్రతిరోజూ ఇదే సమస్య తీసుకొని ముందుకు పోవడం కరెక్ట్ కాదు. ఒక్కో సభ్యునికి ఒక గంట సమయం ఇస్తున్నారు. 304 స్పిరిట్ తీసివేసే విధంగా చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం చేయాలి. ఇప్పుడే నర్సింహయ్యగారు కూడా చెప్పారు. ఆర్టిజాన్స్ ఇష్యూ ఉంది. ఎక్సైజ్ మీద స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. టెండర్సు ఇష్యూ ఉంది. దయచేసి వైండప్ చేసి మరల మ.1.30కి అడ్జర్న్ చేయకుండా కొనసాగించాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డిఃఈ 610 జి.ఒ.కి సంబంధించి సుధీర్ఘంగా చర్చ జరుగుతుంది. అసలు ప్రభుత్వం వైపు నుండి స్పందన లేదు. చర్చలతో సమయం అంతా వృధా అవుతుంది. దానికి సంబంధించి ప్రభుత్వానికి అసలు చిత్తశుద్ధి ఉందా, లేదా అనేది తేలవలసి ఉంది. టైమ్ వేస్ట్ చేయవద్దని చెబుతున్నాను. మీరు మ.1.30కి క్లోజ్ చేస్తారు. షార్ట్ డిస్కషన్‌లో చేతి వృత్తుల సమస్య కంటిన్యూస్‌గా అవుతూ వచ్చింది. దాని మీద చర్చ జరగాలి. స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. అది కూడా ఇవ్వాలి. 304లు రెండున్నాయి. దీన్ని రెగ్యులేట్ చేయవలసిన అవసరం ఉంది.

/టిఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం /

చైర్మన్ః మీ పార్టీ వారే మాట్లాడుతున్నారు. ఆమెను మాట్లాడనివ్వండి.

/అంతరాయం/

నేను పద్మా దేవేందర్ రెడ్డిగారిని మాట్లాడమని అన్నాను. మాట్లాడితే మాట్లాడండి, లేకపోతే మీ ఇష్టం .

/అంతరాయం/

శ్రీ కె.హరీష్ రావు: చంద్రబాబుగారు మాట్లాడుతూ ఎర్రంనాయుడుగారు మాట్లాడింది తప్పు అని అంటున్నారు. ఆ రోజు పత్రికలలో ఎర్రన్నాయుడు మాట్లాడినప్పుడు మీరు ఎందుకు ఖండించలేదు? మీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు మాట్లాడింది తప్పనే విధంగా చెబుతున్నారు. ఇప్పటికైనా ఎర్రన్నాయుడు మాట్లాడింది తప్పు, నేను క్షమాపణ చెబుతున్నానని చెబుతారా? ఆనాడు ఇదే శాసనసభలో 180 మంది సభ్యులున్నప్పుడు కెసిఆర్‌గారు తెలంగాణాకు అన్యాయం జరిగిందని చెబితే , మందబలంతో తెలంగాణాకు అన్యాయం జరగలేదు. అబద్దాలు చెబుతున్నారు. వట్టి మాటలు చెబుతున్నారని అన్నారు. అదే తెలుగుదేశం పార్టీ ఈ రోజు తెలంగాణాకు అన్యాయం జరిగిందని గొంతెత్తి చెబుతుంది. రెండు నాల్కలుంటాయా? ఆ రోజు అన్యాయం జరగలేదని, ఈ రోజు అన్యాయం జరిగిందని అంటారా?

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి: ఎన్నోసార్లు రాజ్యాంగ ఉల్లంఘన జరిగింది. దానికి. . . . ..

/అంతరాయం/

సిక్స్ పాయింట్ ఫార్ములాలో, 610 జిఓ ఈ విధంగా చాలాసార్లు రాజ్యాంగ ఉల్లంఘన జరిగింది. తెలంగాణా ప్రజలు చేసుకున్న దురదృష్టం .

రాజ్యాంగం చెప్పింది న్యాయమైన మాట, రాజ్యాంగం చెప్పింది న్యాయమైన మాట,
ఈ ప్రభుత్వాలు చేశాయి దానికంటే జూట
అదేమని ప్రశ్నిస్తే మా నెత్తిన పోట, అదేమని ప్రశ్నిస్తే మా నెత్తిన పోట
ఎదురు తిరిగి పోరాడితే మా గుండెల్లో తూట
అయినా సాధించేంతవరకు న్యాయమైన వాటా, అయినా సాధించేంతవరకు న్యాయమైన వాటా
మా టిఆర్ఎస్ వీడబోదు ఉద్యమాల బాట, మా టిఆర్ఎస్ వీడబోదు ఉద్యమాల బాట

ఈ విధంగా తప్పకుండా ఉద్యమాలు చేసైనా సరే తెలంగాణా సాధించుకుంటామని తెలియచేస్తున్నాను. ఇప్పటికే చాలా కమిటీలు, రిపోర్టులు, హౌస్ కమిటీలు, గిర్‌గ్లానీ రిపోర్టు, త్రిసభ్య కమిటీ అన్ని రిపోర్ట్సు చూశాము. మరల దయచేసి ఇంకొక రకమైన దాని ద్వారా క్లారిఫికేషన్ రావాలని అంటే మా వల్ల కాదు. తెలంగాణా ప్రజలలో ఓపిక లేదు. ఈ 610 జిఒని ఇప్పుడే యాజిటీజ్‌గా గిర్‌గ్లానీ రిపోర్టు ప్రకారం దానిలో ఏవిధమైన ఉల్లంఘనలు జరిగాయని, వాటిని ఏ విధంగా సవరించాలని తెలియపరిచాడు. ఆ విధంగా విధి విధానాలను అవలంబించి ఈ 610 జిఒని అవలంబిస్తామని చెప్పి సభా ముఖంగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

మ 12.50

అధ్యక్షా, 610 జీవో వచ్చిన తరువాత ఇరవై రెండు సంవత్సరముల పరిపాలనా కాలంలో ఇరవై అయిదు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం వుంది. ఎందుకంటే ఐదు సంవత్సరములు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలోవుంది. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ 610 జీవోను అమలు చేస్తామని చెప్పి ఎలక్షన్స్‌లో హామీ ఇవ్వడం జరిగింది. నేను ఏమంటున్నానంటే గిర్‌గ్లానీ కమీషన్‌ను తు,చ తప్పకుండా అమలు చేసే విధంగా 610 జీవోను అమలు చేయాలి. అన్ని పార్టీలతో కూడిన ఇంకొక కమిటీని వేయవద్దు గానీ, జీవో

అమలు విధానాన్ని పర్యవేక్షించడానికి మాత్రం ఒక కమిటీని వేయవలసిన అవసరం వుంది. ఆల్ పార్టీ కమిటీ వేసి, అది అమలు చేసే విధివిధానంలో న్యాయం జరుగుతుందా, లేదా అనేది చూడడానికి ఒక కమిటీని వేయాలని చెప్పి ఈ సభాముఖంగా డిమాండ్ చేస్తూ, దీనిని అమలు చేసేలా తీర్మానం చేయాలని చెప్పి కోరుతూ, ఇంతసేపు సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ ముగిస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఛైర్మన్ ః మీరు ఎందుకు అల్లరి పెడుతున్నారు? ఎవరు కావాలంటే వారికి టైం నేను ఇస్తాను. మీరు కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, ఒక సామెత వుంది. ఉరుము ఉరిమి ఒక పేదవాడి నెత్తిన పడిందంట. ఆ రకంగా సమాధానం చెప్పేదానికి తమ అనుమతితో ప్రభుత్వం సిద్ధముగా వుంది. మూడు రోజుల నుండి కాగితాలన్నీ పట్టుకొని అధికారులు వేరే పని చూడకుండా ఇక్కడే కూర్చున్నారు. కనుక ప్రభుత్వం వైపు నుండి ఆలస్యం గానీ, లేదా పొడిగించాలనే ప్రయత్నం వుందని ఎవరికైనా మనసులో దురభిప్రాయం వుంటే దానిని తొలగించుకోవాలని చెప్పి నేను కోరుతున్నాను. ప్రభుత్వం తన బాధ్యతను గుర్తెరిగి, చర్చకు సమాధానం చెప్పడానికి సిద్ధముగా వుంది. తమరు ఎప్పుడు అనుమతి ఇస్తారా అని ఎదురు చూస్తున్నాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, ఈ రోజున ముఖ్యమైన ఇస్యూలు ఇంకా చాలా వున్నాయి. దయచేసి ఈ రోజున జవాబు చెప్పించే ప్రయత్నం తమరు చేయాలి. జవాబును కంప్లీట్ చేయాలని, అంతవరకూ హౌస్‌ను క్లోజ్ చేయవద్దని చెప్పి నేను కోరుతున్నాను.

CHAIRMAN : I am very happy. జవాబు చెప్పించాలనే నా ప్రయత్నం.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, ఈ సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు వున్నారు. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిష్టరు గారు వున్నారు. ఎన్నో సంవత్సరములు అనుభవం వున్న ఎంతో మంది సభ్యులు ఇక్కడ వున్నారు. నాకు ఒక క్లారిఫికేషన్ కావాలి. ఈ రోజున గవర్నమెంట్ ఎవరిది ఇది? ఇది ఒక సంకీర్ణ ప్రభుత్వం. తెలంగాణా రాష్ట్ర సమితి, కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా ఎన్నికల ముందు వాళ్లు ఎన్నికలలో కలసి నిలబడి గెలిచారు. గెలిచి గవర్నమెంట్‌ను ఫార్మ్ చేసుకున్నారు. గవర్నమెంట్‌ను ఫార్మ్ చేసుకున్న తరువాత వారి టిఆర్‌యస్., నాయకుడు కేంద్రములోని ప్రభుత్వంలో చేరాడు. ఇక్కడ ఆరుగురు సభ్యులతో It is a Cabinet. ఇది అందరూ కలసి ఆరుగురు సభ్యులతో కలసి వున్న క్యాబినెట్. క్యాబినెట్‌లో చర్చించుకొని, గవర్నమెంట్‌లో తీసుకోవలసిన డెసిషన్. ఇంప్లిమెంటేషన్ చేస్తారా, చేయకూడదా అనే విషయాన్ని అక్కడ డెసిషన్ తీసుకోవాలి. ఈనాడు క్యాబినెట్‌లో ఒక కమిటీని వేశారు. టిఆర్‌యస్., వారి పరిస్థితిని నేను వివరించదలచుకోలేదు. క్యాబినెట్‌లో సబ్ కమిటీ దేని కోసం అధ్యక్షా? ఆ సబ్ కమిటీలో ఈ యొక్క 610 జీవోను ఏమి చేయాలి?అదే విధంగా గిర్‌గ్లానీ కమిటీ రిపోర్టును ఏమి చేయాలి? క్యాబినెట్ సబ్ కమిటీ దేని కోసం? గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టు ఇంప్లిమెంటేషన్‌కు, దాని పరిణామములు ఏమిటి? 610 జీవో పరిణామములు ఏమిటి? ఇవన్నీ చూసుకోడానికి క్యాబినెట్ సబ్ కమిటీ. ఆ క్యాబినెట్ సబ్ కమిటీలో టిఆర్‌యస్., మంత్రి అక్కడ వున్నారు. అక్కడ హరీష్ రావు వున్నారో, ఎవరున్నారో నాకు తెలియదు గాని Minister is also a Member in the Cabinet Sub-ఞౌఒఝఝఝ్ట్జ్. ఈ ఇంప్లిమెంటేషన్ యొక్క సమస్యలను చర్చించడానికి ఇక్కడ టిఆర్‌యస్., వారు దీని పైన ఒక నోటీసును 304 క్రింద ఇచ్చారు. ఇది ఏమిటి? ఒక అయోమయమైన పరిస్థితి కాకపోతే? క్యాబినెట్‌లో వుంటారు. వారు గవర్నమెంట్‌లోకి వచ్చి పదినెలలు అవుతుంది. రిపోర్టు వచ్చిన తరువాత ఇంప్లిమెంట్ చేయాలనేది మీరు క్యాబినెట్‌లో కూర్చొని, డెసిషన్ తీసుకొని దాని పైన ఒక నిర్ణయం తీసుకోవాలి. ఇక్కడేమో డిమాండ్ పెడతారు. ఇది విచిత్రమైన పరిస్థితి, అయోమయమైన పరిస్థితి కాకపోతే. వాళ్లు, మేము దేని కోసం పోరాడుతున్నాము. అసలు క్యాబినెట్‌లో వున్న వారందరూ ఎవరితో పోరాడుతున్నారు? మాతో

పోరాడుతున్నారా? మేము ఇవాళ అపోజిషన్‌లో వున్నాము. ఎవరితోటి ఎవరిని డిమాండ్ చేస్తున్నారు? ఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు?

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, జీవోయంయస్ నెంబరు 610 పైన ఏర్పాటు చేయబడిన గిర్‌గ్లానీ కమీషన్ యొక్క నివేదిక అమలుపై ప్రస్తావించడానికి తమరు సమయం ఇచ్చినందుకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. దాదాపు ఇరవై సంవత్సరముల క్రితం ఇవ్వబడినది ఈ 610 జీవో అని నేను అనుకుంటున్నాను. ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఏ ఒక్క జీవో కూడా ఇంత ప్రాచుర్యాన్ని పొందలేదు. జీవో 610 పొంది వుంది. ఈ జీవో ఏ ఘడియలో విడుదల అయిందో కాని, దాదాపుగా ఇరవై సంవత్సరములలో పదిహేను సంవత్సరములు ఈ జీవో విడుదల చేసినటువంటి తెలుగు దేశం పార్టీ అధికారంలో వుంది. ఐదు సంవత్సరములు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. కాని రెండు పార్టీల ప్రభుత్వాలు కూడా ఈ జీవోను అమలుపరచలేకపోయాయని తెలియజేయడానికి నేను విచారిస్తున్నాను. తెలంగాణా ప్రాంతము వెనుకబడి వుందని అందరమూ కూడా పదే,పదే చెబుతున్నాము. ఈ వెనుకబాటుతనానికి ముఖ్యంగా రెండు ప్రధాన అంశాలు. ఒకటి సాగునీటి వసతి లేకపోవడం, రెండవది ఉద్యోగావకాశాలు లేకపోవడం. అటువంటి ఈ ప్రాంతములో సాగునీటి విషయంలో ఈనాడు కొత్తగా ఎన్నుకోబడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వములో ఈ ప్రాంతములో ఎక్కడ వీలుంటే అక్కడ ప్రాజెక్టులు నిర్మాణం చేసి, ఈ ప్రాంతమును సస్యశ్యామలం చేయాలనేటటువంటి ప్రయత్నం కూడా జరుగుతుంది. అదే మాదిరిగా ఉద్యోగాల విషయంలో ముఖ్యంగా 610 జీవో అమలు విషయంలో కూడా ఈ రోజు 304 క్రింద చర్చ జరుగుతూ వుంటే ప్రభుత్వం తరఫున, ముఖ్యమంత్రి గారి పేరుపైన ఏదైతే సమాధానం వ్రాత పూర్వకంగా మాకందరికీ ఇవ్వడం జరిగిందో, ఈ సమాధానం గొప్పగా వుందనే మాట నేను తమ ద్వారా తెలియజేస్తున్నాను. 610 జీవోను అమలు జరపమని గత హౌస్‌లో కూడా 29.12.2001 నాడు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షములో వుంటే, తెలుగుదేశం అధికార పక్షములో వుంది. అలాగే టిఆర్‌యస్., పార్టీ, బిజెపి పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీలతో కలసి చాలా పెద్దయెత్తున ఈ సభలో చర్చ జరిగింది అనే మాట కూడా తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆనాడు అధికార పక్షములో వున్న తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి గారు గాని, ఆ పార్టీలోప్రముఖ పాత్ర వహిస్తున్నటువంటి గౌరవ మంత్రివర్యులు గాని, తు,చ తప్పకుండా ఈ 610 జీవోను అమలు చేస్తామనే మాటను వారు చెప్పడం జరిగింది. గిర్‌గ్లానీ కమీషన్‌ను జూన్ 25, 2001 నాడు గత ప్రభుత్వం నియమిస్తే, గిర్‌గ్లానీకమీషన్ అక్టోబరు 6, 2001 నాడు మధ్యంతర నివేదికను ఇవ్వడం జరిగింది. ఆ మధ్యంతర నివేదికలో వారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. నాకు ఎవ్వరూ కూడా సహకారం అందించడం లేదు. ఒక క్లర్క్ లేడు, ఒక టైపిస్ట్ లేడు, ఒక ఫ్యాన్ కూడ లేదు. డిపార్టుమెంట్‌లో కూడా ఎవ్వరూ సహకరించడం లేదు అనేటటువంటి మాట కూడా వారు చెప్పుకోవడం జరిగింది. ఆ మాదిరిగా కమీషన్ అయితే వేశారు గాని, ఆ కమీషన్‌కు ఎవరూ సహకారం చేయలేదు. ఆ మధ్యంతర నివేదికను అమలు పరచడానికి గత ప్రభుత్వం ఏ మాత్రం చేయలేదు. 29.12.2001 నాడు ఈ సభలో 610 జీవో అమలు పైన ఈ సభలో చర్చ జరిగింది.

మ. 1.00

అధ్యక్షా, జూనియర్ అసిస్టెంట్స్ కంటే దిగువున ఉన్నటువంటి పోస్టులలో 80 స్థానికులకు, 20 ఓపెన్ క్యాటగిరీకి అని ఏదైతే మనం అంటున్నామో, అదే విధంగా నాన్ గెజిటెట్ పోస్టులలో జోనల్ పోస్టులలో 70 శాతం లోకల్‌కి, 30 శాతం ఓపెన్ క్యాటగిరీకి అని అంటున్నామో, గెజిటెట్ పోస్టులలో 60 శాతం లోకల్‌కి, 40 శాతం ఓపెన్ క్యాటగిరీకి అని అంటున్నామో .... ఈ చర్చ జరగడానికి కంటే మొదలు , గతంలో ఈ ఓపెన్ క్యాటగిరీలో ఉండేటువంటి నిష్పత్తిని అంతటినీ కూడా నాన్ లోకల్‌గా పరిగణించి, దానిని పూర్తిగా భర్తీ చేయడం జరిగిందనే మాటను మీకు మనవి చేస్తున్నాను. ఈ సభలో చర్చ జరిగిన తరువాత, తరువాత జరిగినటువంటి రిక్రూట్‌మెంట్‌లలో ఆ తప్పిదాన్ని సరిచేసుకొని 20 శాతం కాని 30 శాతం కాని 40 శాతం కాని ఇది నాన్ లోకల్ కాదు, ఓపెన్ కాంపిటీషన్ అనే పద్ధతిలో ప్రభుత్వం నియామకాలు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ

ఓపెన్ కాంపిటీషన్ నియామకాలలో కూడా ఎవరైతే స్థానికులకు మెరిట్ ఉంటుందో, అటువంటి వాళ్లను ఓపెన్ కాంపిటీషన్‌లో పరిగణించి అందులో భర్తీ అయిన తరువాత మిగిలిన వాళ్లను 80 శాతం కాని 70 శాతం కాని 60 శాతం కాని ఈ స్థానికులకు కేటాయించిన కోటాలో ఆ రోజు నియమించడం జరిగిందని సవినయంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, అదే విధంగా గిర్‌గ్లాని కమీషన్ రిపోర్ట్ ఏదైతే వచ్చిందో, ఆ రిపోర్ట్‌ను అమలు చేయడానికి ఏ మాత్రం ప్రయత్నం చెయ్యలేదని మనవిచేస్తున్నాను. అదే విధంగా ఈ సభలో 610 జి.ఒ పై నఒక హౌస్ కమిటీ వేయడం జరిగింది, దానికి రేవూరి ప్రకాశ రెడ్డి గారు, అధ్యక్షుడిగా , 15 మంది సభ్యులు అన్ని పార్టీలకు, అన్ని ప్రాంతాలకు చెందిన శాసనసభ్యులితో ఈ కమిటీ వేయడం జరిగింది. ఈ హౌస్ కమిటీ కూడా రెండు సార్లు 17.3.2003 నాడు ఒక నివేదిక, 14.11.2003 నాడు మరొక నివేదిక ఈ విధంగా రెండు మధ్యంతర నివేదికలివ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఈ రిపోర్ట్‌లో ముఖ్యంగా నాలుగు డిపార్ట్‌మెంట్స్‌పై నివేదిక ఇవ్వడం జరిగింది. ఎడ్యుకేషనల్ డిపార్ట్‌మెంట్‌లో ఏ.పి. రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీలో జరిగినటువంటి అవకతవకల పైన రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్లలో జరిగిన అవకతవకలపైన , హోం శాఖలో హైదరాబాద్ సిటీ పోలీస్ ముఖ్యంగా తీసుకొని వారు నివేదిక ఇచ్చారు. అదే విధంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ పైన కూడా వాళ్లు నివేదికను ఇవ్వడం జరిగిందని నేను సభ ద్వారా తమ దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్ గారు పదే పదే మాట్లాడుతూ, మీరు ఈ రోజు ప్రభుత్వంలో భాగస్వామ్యులుగా ఉన్నారు, ఈ ప్రభుత్వం వచ్చి పది మాసాలు అయ్యింది, ఎందుకు గిర్‌గ్లాని కమీషన్ రిపోర్ట్, 610 జి.ఒను అమలు చెయ్యడం లేదని అడిగారు చెప్పారు. వారు 9 మాసాలు అధికారంలో ఉన్నారు. వారు హోంశాఖా మాత్యులుగా ఉన్నప్పుడు హౌస్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌ను, మూడు వేల మందికి పైగా కానిస్టేబుల్స్‌ని అక్రమంగా ఈ ప్రాంతంలో నియమించబడ్డారు, వారిని రీపాట్రియేట్ చెయ్యమని వాళ్ల పార్టీ తరపున ఉన్నటువంటి సభ్యుడు, హౌస్ కమిటీ ఛైర్మన్‌గా అన్ని పార్టీల సభ్యులు ఈ కమిటీలో మెంబర్స్‌గా ఉన్నటువంటి వారు ఇచ్చిన రిపోర్ట్‌ను ఎందుకు అమలు చెయ్యలేదని అడుగుతున్నాను. తెలంగాణాకు ఏ మాత్రం అన్యాయం జరిగినా ఊరుకోను అని ఆనాడు చెప్పారు, అవసరమైతే నా తలను కూడా తీసిపెడతాననే మాట చెప్పారు. మరి, ఈ రిపోర్ట్ 11వ నెలలో ఇచ్చారు. ఎన్నికలు మనకు ఏప్రిల్‌లో జరిగాయి, దాదాపుగా ఆరు మాసాలలో ఈ రిపోర్ట్‌ను ఎందుకు అమలుపరచలేదని అడుగుతున్నాను. 610 జి.ఒ ఎన్ని రిపోర్టులిచ్చినా, అన్యాయం జరిగిందని ఎంత మంది చెప్పినా, అమలుకు మాత్రం నోచుకోకుండా పోతుందని నేను మనవి చేస్తున్నాను. నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతుందేమిటంటే, గిర్‌గ్లాని కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం కాని హౌస్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారంగా కాని దాదాపుగా 58 వేల నుండి 60 వేల తెలంగాణా ప్రాంతాలకు చెందవలసిన ఉద్యోగాలలో స్థానికేతరుల భర్తీ అయ్యారు. వాళ్లను రెస్పెక్టీవ్ జోన్స్‌కి పంపించాలనే నివేదిక ఇవ్వడం జరిగింది. రెస్పెక్టీవ్ జోన్స్‌కి పంపించడం అంటే వాళ్లను ఇంటికి పంపించడం కాదు, సూపర్ న్యూమరరీ పోస్టులు క్రియేట్ చేసి వాళ్లను పంపించవలసిందిగా ఈ కమీషన్, కమిటీలు రికమండేషన్స్ ఇస్తున్నాయి కాబట్టి దయచేసి గిర్‌గ్లాని కమీషన్ రిపోర్ట్ కాని, హౌస్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ కాని ఏ మాత్రం కూడా పెద్దగా వ్యత్యాసాలు లేవు, వాటిని తుచా తప్పకుండా అమలు పరచవలసిన అవసరం ఉంది, ఈ ప్రాంతానికి న్యాయం చెయ్యవలసిన అవసరం ఉందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

(బెల్)

అధ్యక్షా, గౌరవ హోంశాఖామాత్యులు జానా రెడ్డి గారు ఈ మధ్యన ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. గిర్‌గ్లాని కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం దాదాపు 3150 మంది కానిస్టేబుల్స్ ఈ ప్రాంతంలో అక్రమంగా రిక్రూట్ అయ్యారో, వారిని వెనక్కి పంపుతామని చెప్పడం జరిగింది. దాదాపుగా 300 మంది ఎస్.ఐలు గాని సి.ఐలు గాని అలాంటి వాళ్లను కూడా ఈ ప్రాంతానికి వచ్చినటువంటి వాళ్లను వెనక్కి పంపుతామని చెప్పడం జరిగింది. దానికి కొంతమంది వాదనలు చేస్తున్నారు. ఈరోజు ఏదైతే

పోలీస్ యాక్ట్ ఉందో, ఆ యాక్ట్ ప్రకారం వెనక్కి పంపలేమనే మాట కూడా చెప్పడం జరుగుతోంది. ఒక చిన్న విషయం మీకు చదివి వినిపిస్తాను, తద్వారా సభ దృష్టికి తీసుకొస్తాను. As per Presidential Orders, 1975 under saving clause 14 (f) 'any police officer as defined in clause © of section 3 of Hyderabad City Police Act, 1348 (f) is exempted from the operation of Presidential Orders అని ఉంది.' In the above position, appointments shall be made strictly in accordance with the above provisitions. But all the appointments were made under A.P. Police Subordinate Service Rules, which is invalidated by the Hon'ble High Court of Andhra Pradesh in its Judgement dated 23-11-2001. No doubt, A.P. Police Subordinate Srvice Rules were formed by taking the provisions of Andhra Area District Police Act, Telangana Area District Police Act and Hyderabad City Police Act but the appointments were not made in Hyderabad City Police Act as required in 14 (f) of Presidential Order, which is mandatory.

అందుకని జానా రెడ్డి గారు ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్ వారు ఇచ్చినటువంటి ప్రకటన తప్పకుండా ఏదైతే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వర్తించదనేటువంటి యాక్ట్ ఉందో, మన హైదరాబాద్‌లో జరిగినటువంటి రిక్రూట్‌మెంట్స్ అన్నీ కూడా ఆ యాక్ట్ ప్రకారంగా జరగలేదు. ఇది ఏ.పి. పోలీస్ సబార్డినేట్ సర్వీసెస్ ప్రకారం జరిగాయని మనవిచేస్తూ, వాళ్లిచ్చినటువంటి ఆర్డర్‌లో ఎలాంటి తప్పు లేదు, ఇది తప్పకుండా అమలు చెయ్యవలసిన అవసరం ఉందని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈనాడు గిర్‌గ్లాని కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ మూడు సంపుటాలుగా, 709 పేజీలతో ఉందని మనవి చేస్తున్నాను. వాళ్లు ప్రధానంగా 52 దాదాపుగా ఈరోజు ఏదైతే 204 శాఖాధిపతులు ఉన్నారనే మట చెప్పడం జరిగిందో, దాంట్లో కేవలం 52 మంది శాఖాధిపతులు మాత్రమే స్పందించారు, ఇంకా 152 మంది శాఖాధిపతులు స్పందించలేదు, కనీసం సమాచారం ఇవ్వడానికి కూడా ముందుకు రాలేదు అనే మాట చెప్పారో, వారి పై ఎటువంటి చర్య తీసుకుంటారో చెప్పవలసిన అవసరం ఉంది. గిర్‌గ్లాని కమీషన్ ఇచ్చిన రిపోర్ట్‌లో 126 సందర్భాలలో రాష్ట్రపతి ఉత్తర్వులు యదేచ్ఛగా ఉల్లంఘించారని వారు చెప్పడం జరిగింది. 126 సంధర్భాలలో రాష్ట్రపతి ఉత్తర్వులను యదేచ్ఛగా ఉల్లంఘించిన అధికారుల పై ఏ విధమైన చర్య తీసుకోబోతున్నారో ఈ సభకు తెలియజేయవలసిన అవసరం ఉంది. వారి పై తీసుకోవలసిన చర్య భవిష్యత్తులో ఇలాంటి తప్పులు జరగకుండా ఉంటుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఏవైతే హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉన్నారో, అవి కేవలం 51 మాత్రమే ఉన్నాయి. జోనల్ స్థాయిలో ఉన్నటువంటి ఈ ఆఫీసులను రాష్ట్ర స్థాయిగా చెప్పుకుని అక్రమంగా నియామకాలు చేసి, దాదాపుగా వాటిని 204 వరకు పెంచుకోవడం జరిగింది. ఈ మాదిరిగా పెంచుకోడానికి ఏమి కారణం అయ్యింది, ఎవరు అధికారం ఇచ్చారు, జరిగినటువంటి తప్పును ఏ విధంగా సవరిస్తారో చెప్పాలని అడుగుతున్నాను. గిర్‌గ్లాని కమీషన్ ఇచ్చినటువంటి రిపోర్టును, వారిచ్చినటువంటి చాప్టర్స్‌లో 1 నుండి 28 వరకు శాఖాధిపతుల నియామకాలలోని అవకతవకల గురించి చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. 29 నుండి 33 వరకు నీటిపారుదల శాఖ సంబంధించిన నియామకాలలో నిబంధనల ఉల్లంఘన అనే మాట కూడా చాలా వివరంగా ఈ రిపోర్ట్‌లో రాయడం జరిగింది. అదే విధంగా 34 నుండ 36 వరకు ప్రాజెక్టులలోని ఇతర ఉద్యోగాల నియామకంలోని లొసుగులు కూడా గిర్‌గ్లాని కమీషన్ చెప్పడం జరిగింది. 37 నుండి 43 వరకు ప్రాంతీయ కార్యాలయాలలో జరిగిన అక్రమాల గురించి చెప్పడం జరిగింది. 44వ చాప్టర్‌లో పట్టణాభివృద్ధి సంస్థలో ఉండేటువంటి లోపాల గురించి చెప్పడం జరిగింది. 45 నుండి 47 వరకు లోకాల్ క్యాటగిరీ లో ఉద్యోగ నియామకాలలో జరిగిన అక్రమాల గురించి చెప్పడం జరిగింది. 48 నుండి 51 వరకు పరస్పరం బదిలీల నిబంధనలకు తిలోదకాలు అనే విషయం పై, మ్యూచ్యువల్ ట్రాన్స్‌ఫర్స్ పేరుతో అక్రమంగా జోనల్ నిబంధనలను, సిక్స్ పాయింట్ ఫార్ములాను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని చెప్పడం జరిగింది.

మ 1.10

అదే విధంగా 52 నుంచీ 72 వరకు డెప్యుటేషన్‌లో జరిగిన అవకతవకల గురించి చెప్పడం జరిగింది. డెప్యుటేషన్‌లో ఎవరైతే భర్త పని చేస్తుంటే క్లాస్-1 ఉద్యోగి అయితే భార్య వేరే జోన్‌లో ఉంటే ఆ జోన్ నుంచి ఇక్కడకు డెప్యుటేషన్ పై వచ్చి వారు ఇక్కడ 2, 3 సంవత్సరాలు పని చేసి రెగ్యులరైజ్ కావడం జరిగింది. ఈ ప్రాంతంలో ఉన్న ఖాళీగా ఉండే పోస్టును అక్రమంగా డెప్యుటేషన్ పేరుతో వచ్చి ఇక్కడ రెగ్యులరైజ్ కావడం జరిగింది. ఈ ప్రాంతానికి రావలసిన పోస్టు వారి జోన్ లో తీసుకుపోవడం

జరిగిందీ అని వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. 73 వ చాప్టర్‌లో ఒక శాఖ నుంచి మరొక శాఖలో విలీనం విషయం గురించి చెప్పడం జరిగింది. 74 నుంచి 90 వరకు వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగ నియామకాల విషయంలో కూడా చాలా చక్కగా చెప్పారు. వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగాలలో 40 వేల ఉద్యోగాలు ఈ ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను, 6 పాయింట్ ఫార్ములాను వయొలేట్ చేస్తూ తెలంగాణా ప్రాంతంలో నియమించడం జరిగింది అన్న మాట కూడా చెప్పారు. ఉండే 50, 58 వేల ఉద్యోగాలలో 40 వేలు వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగాలలో తప్పు జరిగిందీ అని వారు చెప్పారు. 91 నుంచీ 97 వరకు అక్రమంగా ఉద్యోగాలను గజిటెడ్ హోదాలోకి మార్చడం జరిగిందీ అన్న మాట కూడా వారు చెప్పడం జరిగింది. ఎందుకంటే ఒక పోస్టును గజిటెడ్ పోస్టుగా మార్చి రాష్ట్ర స్థాయి పోస్టుగా క్రియేట్ చేసి జోనల్ సిస్టమ్‌ను 6 పాయింట్ ఫార్ములాను వయొలేట్ చేసిన విషయం చెప్పడం జరిగింది. అదే విధంగా 97 నుంచీ 102 వరకూ కారుణ్య నియామకాల గురించి చెప్పడం జరిగింది. 103 నుంచి 107 వరకూ హైదరాబాదును ఫ్రీ జోన్‌గా పరిగణిస్తూ చేసిన నియామకాల గురించి చెప్పడం జరిగింది. అధ్యక్షా, హైదరాబాదు ఫ్రీ జోన్ లేక సెవెంత్ జోన్ అని తప్పుడుగా వారంత వారు ప్రకటించుకోవడం జరిగింది. వాస్తవంగా ఒకప్పుడు ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 1975 సంవత్సరంలో వచ్చింది. ఈనాడు హైదరాబాదు రంగారెడ్డి జిల్లాగా విడిపోయింది. 1985 లో కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత డా. మర్రి చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, హైదరాబాదును రెండు జిల్లాలుగా విభజించడం జరిగింది. ఆనాడు రంగారెడ్డి జిల్లా సిక్స్త్ జోన్ , హైదరాబాద్ సెవెంత్ జోన్, ఫ్రీ జోన్ అని తప్పుగా చెప్పడానికి కారణం అయింది. ఈ మధ్యన రాష్ట్ర హైకోర్టు కూడా తీర్పు చెప్పడం జరిగింది. Hyderabad is part and partial of the 6th Zone. ఇది 7th జోన్ కాదు. అని కూడా చెప్పడం జరిగింది. 105 నుంచీ 110 వరకు ఉపాధి కల్పనా కార్యక్రమాలలో అక్రమాలు జరిగాయని గిర్‌గ్లాని కమిషన్ చాలా వివరంగా చెప్పడం జరిగింది. 111 లో లోకల్ బోగస్ సర్టిఫికెట్స్ సృష్టి గురించి చెప్పడం జరిగింది. ఏదైతే ముల్కీ రూల్సు ఉన్నప్పుడు 15 సంవత్సరాలు ఎవరైతే ఇందులో ఉంటారో వారిని లోకల్స్‌గా కన్సిడర్ చేసేవారం. కానీ ఆంధ్రా యాజిటేషన్ తరువాత ఎప్పుడైతే 6 పాయింట్ ఫార్ములా వచ్చిందో దాని ప్రకారం 4 సంవత్సరాలు ఎవరైతే నివాసం ఉంటారో వారిని లోకల్‌గా పరిగణిస్తారు అని చెప్పడం జరిగింది. దాని ప్రకారం ఈ ప్రాంతంలో పని చేసే ఉద్యోగస్తులు, వారి పిల్లలు ఇక్కడ అక్రమంగా ఎక్కువగా ఇండస్ట్రీస్ ఉండే రంగారెడ్డి జిల్లా కానీ, మెదక్ జిల్లా కానీ, హైదరాబాద్ ప్రాపర్ కానీ ఇక్కడ ఉన్న ఎమ్.ఆర్.ఓ లను లోకల్ సర్టిఫికెట్ ఇచ్చే అధికారులను ముఖ్యంగా బ్రైబ్ చేసి ఈ బోగస్ సర్టిఫికెట్స్ తీసుకురావడం జరిగింది. 112 నుంచీ 119 వరకు నియామకాలలో అక్రమాల గురించి ఈ కమిషనన్ చాలా వివరంగా చెప్పడం జరిగింది. 120 నుంచి 126 వరకు కమిషన్ లోపాలను ఎత్తి చెప్పింది. గిర్‌గ్లాని తెలంగాణా వాడు కాదు. రాయలసీమ వాడు కాదు. ఆంధ్రా వాడు కాదు. వారు బయట రాష్ట్రం నుంచీ వచ్చిన ఉద్యోగస్తుడు. ఆయనకు ఈ రోజు ఒక ప్రాంతం మీద ప్రేమ కానీ, ఒక ప్రాంతం మీద ద్వేషం కానీ ఉండడానికి ఆస్కారం లేదు. అందుచేత గిర్‌గ్లాని కమిషన్ ఇచ్చిన రిపోర్టు దాదాపు 3 1/2 సంవత్సరాలు కష్టపడి తయారు చేసిన రిపోర్టు. దాదాపు 152 డిపార్టుమెంట్స్ ముందుకు రాకపోయినా కూడా ఆయన స్వంతంగా ప్రతి డిపార్టుమెంట్‌లో ఉండే సమాచారం తెప్పించుకుని నివేదిక తయారు చేయడం జరిగింది. ఆ రిపోర్టు అందిన తరువాత ఏడుగురు మంత్రులతో రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ వేయడం జరిగింది. ఏడుగురు మంత్రులతో ఉండే క్యాబినెట్ సబ్ కమిటీని గౌరవ దేవాదాయ శాఖా మంత్రి సత్యనారాయణరావు గారి అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వారు ఆల్ పార్టీ మీటింగ్ ఈ మధ్యన ఏర్పాటు చేయడం జరిగింది. నేను కూడా ఆ ఆల్ పార్టీ మీటింగ్‌కు వెళ్లాను. ఆ ఆల్ పార్టీ మీటింగ్‌లో ప్రతి ఒక్కరూ, కాంగ్రెస్ పార్టీ, తెలుగు దేశం పార్టీ, బిజెపి, టి.ఆర్.ఎస్., ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అదే విధంగా చిన్న పార్టీలైన జనతా పార్టీ, బిఎస్.పి అందరూ ముక్త కంఠంతో 610 జిఓ ను, గిర్‌గ్లాని కమిషన్ రిపోర్టును అమలు చేయాలని ఆ రోజు చెప్పడం జరిగింది. అదే మాదిరిగా పోయిన నెల 15 వ తేదీన కార్యదర్శుల యొక్క సమావేశం ఏర్పాటు చేసుకుని అందులో క్యాబినెట్ సబ్ కమిటీ నలుగురు కార్యదర్శులతో సబ్ కమిటీ వేయాలని వారు అనుకున్నారు అని మీరు ఇచ్చిన సమాధానంలోనే చెప్పడం జరిగింది. నేను కోరేది గిర్గిలాని ఇచ్చిన ఈ నివేదికలో 126 పర్యాయాలు ఉల్లంఘన జరిగిందీ ఆ ఉల్లంఘనలు సరిచేయడానికి ఏ మాదిరిగా సరి చేయగలమో వారు సూచనలు చేయడం కూడా జరిగింది. కాబట్టి కాలయాపన లేకుండా ఇంకా ఈ నివేదికను అడ్డం పెట్టుకుని కమిటీలు, సబ్ కమిటీలు అనకుండా సాధ్యమైనంత వరకూ దానిని ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. గిర్గిలాని కమిషన్ కానీ, హౌస్ కమిటీ ఇంటెరిమ్ రిపోర్టు కానీ

ఇవన్నీ ఒకే మాదిరిగా ఉన్నాయి. అందుకని తమరి ద్వారా గౌరవ రోశయ్య గారిని ఎందుకంటే ముఖ్యమంత్రి గారి తరఫున వారు సమాధానం చెబుతున్నారు కాబట్టి వారిని కోరేదీ ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి అంత లోపల ఈ రిపోర్టు అమలు చేస్తారా? 58, 60 వేల ఉద్యోగాలు తెలంగాణా ప్రాంతానికి దొరకకుండా పోయాయి. ఆ ఉద్యోగాలను తెలంగాణా ప్రాంతం వారికి అందుబాటులోకి తెస్తారా? నలుగురు కార్యదర్శులతో కమిటీ వేశామని చెప్పారు. ఆ కమిటీ ఎంత లోపల నివేదిక ఇస్తుంది? వారు ఇచ్చిన రిపోర్టును క్యాబినెట్ సబ్ కమిటీ ప్రాసెస్ చేసి ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకోవడానికి ముందుకు వస్తారా? తెలియజేయవలసిందిగా సవినయంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, issue is more important. Sensitive. Serious matter. దీనిలో ఎవరికీ కూడా డౌట్ లేదు. చాలా సంవత్సరాల నుంచీ ఒక ప్రాంతానికి అన్యాయం జరిగిందని అన్న వాదన మీద 610 జి.ఓ 1985 లో తెలుగు దేశం పార్టీ జారీ చేయడం జరిగింది. అధ్యక్షా, ఈ డిస్కషన్ చూస్తుంటే చాలా విచిత్రంగా కనిపిస్తున్నది. ఎందుచేతనంటే ఇంత సెన్సిటివ్ విషయంలో స్పందించవలసింది ఈ ప్రభుత్వం, ప్రభుత్వంలో ఉన్న వారు. ఇంప్లిమెంట్ చేయవలసింది ప్రభుత్వం. ఇంప్లిమెంట్ చేసే విధంగా చూడవలసింది ప్రభుత్వంలో ఉన్న ఎమ్.ఎల్.ఏలు. ప్రభుత్వంలో ఉన్న కోలిషన్ పార్టనర్స్. ఇంత డిబేట్ జరుగుతుంటే మిగతా ప్రతిపక్షాలు అన్నీ కూడా ఇంప్లిమెంట్ చేయమంటున్నాయి. ఇంప్లిమెంట్ చేయాలని ఆ రోజు టిడిపి 610 జిఓ ఇస్యూ చేయడం జరిగింది. ఏదైతే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం కానీ, ఎస్.పి.ఎఫ్ ప్రకారం కానీ ఎక్కడైతే వయొలేషన్స్ ఉన్నాయో ఆ వయొలేషన్స్ ను సెట్‌రైట్ చేయాలని, రెక్టిఫై చేయాలని 610 జి.ఓ యొక్క పరమార్థం. చాలా సుస్పష్టంగా ఆ రోజున ఇస్యూ చేయడం జరిగింది. 610 జి.ఓ ఇస్యూ చేసిన తరువాత, గిర్‌గ్లాని కమిషన్ వేసిన తరువాత, హౌస్ కమిటీ వేసిన తరువాత, హౌస్ కమిటీ కొంతవరకూ ఇంప్లిమెంట్ చేసిన తరువాత కూడా ఈ రోజు గిర్‌గ్లాని కమిషన్ రిపోర్టు 5 నెలల క్రితం సబ్మిట్ చేసిన తరువాత ఎవరు ఇంప్లిమెంట్ చేయాలి? 610 జి.ఓ ఇంప్లిమెంట్ చేయాలని వారు ఎలక్షన్స్ ముందు వాదన చేశారు. ఎలక్షన్స్‌లో కూడా చెప్పారు. వారి గవర్నమెంట్ వచ్చిన తరువాత మళ్లీ ఇంప్లిమెంట్ చేయండి, ఇంప్లిమెంట్ చేయండి అంటున్నారు. ఎవరు ఇంప్లిమెంట్ చేయాలి దీనిని? చూస్తుంటే ఈ ప్రభుత్వంలో తెలంగాణాకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ లో చూసినా చిన్నా రెడ్డి గారి లాటి వారు దాదాపు 40 మంది పైన సభ్యులు ఉన్నారు.

మ. 1.20

దాదాపు 16,20 మంది మంత్రులు వున్నారు. టిఆర్‌యస్‌లో 26మంది వరకు ఎంఎల్‌ఏలు వున్నారు. ఆరుగురు మంత్రులు వున్నారు. వీరందరూ రాజశేఖరరెడ్డి గారి దగ్గర కూర్చొని యింప్లిమెంట్ చేయవలసిందిగా అక్కడ ఒత్తిడి తెచ్చి, యింప్లిమెంట్ చేయించుకోవలసింది వాళ్లు. అసెంబ్లీలో ప్రజలకు ఏదో చెబుతున్నామనే ఆలోచన కలిగించడానికో, మరొక దానికో యింప్లిమెంట్ చేయండి, యింప్లిమెంట్ చేయండి అంటే ఎవరు యింప్లిమెంట్ చేయాలి? మీరు చేయాలా? మేము చేయాలా? ఇంప్లిమెంటేషన్ కొరకే మేము 610 జీవో యిచ్చాము. దానికి తగ్గట్లుగా హౌస్ కమిటీ వచ్చింది. తదనుగుణంగానే గిర్‌గ్లాని కమిషన్ వేశాము. ఆ రిపోర్టు వచ్చి 5 నెలలు అయింది. ఈ విధంగా తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ఎంఎల్‌ఏలు, మంత్రులు, ముఖ్యంగా టిఆర్‌యస్ మంత్రులెవరైతే వున్నారో వారు కొంత బాధ్యత తీసుకోవాలి. స్టేట్‌మెంట్‌ను తయారు చేసేటప్పుడు కేబినెట్‌ది కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ కదా. హౌస్‌లో పెడుతున్న స్టేట్‌మెంట్ చూడండి. ఏ విధంగా పెట్టారు. ఫోర్ సెక్రటరీస్‌తో కమిటీ వేస్తున్నామని చెప్పారు. టిఆర్‌యస్ ఎంఎల్‌ఏలకు గాని, తెలంగాణా ఎంఎల్‌ఏలకు గాని, మంత్రులకు గాని దీన్ని యింప్లిమెంట్ చేయాలని వుంటే , స్టేట్‌మెంట్‌ను హౌస్‌లో యిలా పెట్టడానికి అవకాశం ఎలా వుంటుంది? కేబినెట్‌లో వీరు అడగవచ్చు కదా. ' ఇటువంటి స్టేట్‌మెంట్ మనం పెట్టకూడదు. దీనివల్ల మనకు అన్యాయం జరుగుతుంది. మన ప్రాంతానికి అన్యాయం జరుగుతుంది. మన ప్రభుత్వమే వుంది కనుక ఈ స్టేట్‌మెంట్ పెట్టకుండా, యింప్లిమెంటేషన్ జరిగేవిధంగా చేయాలి 'అనే ఆలోచన వీరికి రావాలి కదా. ఎందుకు అడ్డుపడలేదు? కారణాలు ఏమిటి? ఇక్కడికి వచ్చి చాలా గొప్పగా యింప్లిమెంట్ చేయాలని ప్రతి ఒక్కరు అడుగుతున్నారే? అక్కడ ప్రభుత్వంలో యింప్లిమెంట్ చేసే విధంగా చేసి శాసనసభకు జవాబు

చెప్పవలసిన బాధ్యత వుంది. ఆ విధంగా జవాబు చెప్పించవలసింది పోయి వేరే విధంగా స్టేట్మెంటులో వస్తే అదీ భరాయించుకొని ప్రజలను గురించి పోరాడుతున్నామని యిక్కడ వాదన చేయడం కరెక్ట్ కాదు. వీరికి నిజంగా చిత్తశుద్ధి వుంటే స్టేట్మెంట్ తయారుచేసేటప్పుడు కేబినెట్లో వుండి తెలుసుకోవలసి వుంది.

( బెల్ )

చైర్మన్: మీరు కోఆపరేట్ చేస్తామన్నారు. కూర్చోమని అనడం లేదు. త్వరగా ముగించండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, రామకృష్ణుడి నుండి చిన్న క్లారిఫికేషన్. గవర్నమెంట్లో ఒక డిపార్ట్మెంట్ తరఫున 304కి సమాధానం యిచ్చేటప్పుడు గాని మరొక సబ్జెక్ట్ మీద స్టేట్మెంట్ ప్లేస్ చేసేటప్పుడు గాని మంత్రిత్వ శాఖ సంబంధిత మంత్రుల నుండి అనుమతి తీసుకొని తయారు చేస్తుందనేది నాకు తెలిసిన విషయం . రామకృష్ణుడు గారి హయాంలో 304కి జవాబు చెప్పేటప్పుడు యివ్వబోయే స్టేట్మెంట్కు సంబంధించి కేబినెట్లో డిస్కస్ చేయడం, కేబినెట్ తీర్మానం జరుగుతుందేమో నాకు తెలియదు. అలా వున్నట్లయితే Please educate me. మేము కూడా ' ఇది వరలో సాంప్రదాయం వుందట. కేబినెట్లో డిస్కస్ చేసేవారట' అని మా ముఖ్యమంత్రికి చెబుతాము. మీరు చెప్పండి , మీ కేబినెట్లో 304కి జవాబు కోసం కేబినెట్లో డిస్కస్ చేసిన సందర్భం ఒకటి చెప్పండి

చైర్మన్: రామకృష్ణుడు గారూ, టెక్నికాలిటీస్లోకి పోవద్దు. జవాబు చెప్పండి, చాలు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, జవాబు చెప్పకుండా పారిపోయే పరిస్థితి నా దగ్గర లేదు. It is very sensitive issue. మిగతా 304 నిబంధనల విషయం వేరు. ఇది 610 జీవోకు సంబంధించిన అతి సెన్సిటివ్ యిస్యూ. 610 జీవోకు సంబంధించి సంవత్సరాల తరబడి డిస్కషన్ జరుగుతోంది. సంవత్సరాల తరబడి శాసనసభలో చర్చలు జరుగుతున్నాయి. అందుచేత కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చిన పార్టీలు టిఆర్యస్, కాంగ్రెస్ 610 జీవోకు సంబంధించి శాసనసభలో స్టేట్మెంట్ పెట్టేటప్పుడు ఆలోచించవలసిన అవసరం వుందా, లేదా? ఆలోచించే పెట్టారా? ఆలోచించి పెడితే ఫోర్ మెంబర్ సెక్రటరీస్తో కమిటీ వేస్తే , యిప్పుడు టిఆర్యస్ ఎందుకు రెయిజ్ చేసింది? టిఆర్సిలో చిన్నారెడ్డిగారు, మిగతావారు వున్నారు. వారంతా యిక్కడ రెయిజ్ చేయవలసిన అవసరం ఏమిటి? వారి మంత్రులు యిక్కడ వున్నారు కదా. రోశయ్యగారంటారు 304 గురించి కేబినెట్లో డిస్కస్ చేస్తారా అని. చాలా 304లు వున్నాయి. కేబినెట్లో డిస్కస్ చేయలేదా అనిగాని యిక్కడ ఎలా పెట్టారని గాని మేము అడగలేదు. It is very important and significant issue. ఈ యిస్యూకి సంబంధించి ముఖ్యమంత్రిగారికి ఆలోచన వుండాలి. కేబినెట్ కలెక్టివ్గా ఆలోచించాలి. ఈ జీవో తెలంగాణాకు సంబంధించింది మాత్రమే కాదు. ఇది ప్రెసిడెన్షియల్ ఆర్డర్కు, యస్పియఫ్కు సంబంధం వుందా లేదా అనేది ఆలోచించవలసిన అవసరం వుంది. దీన్ని ఎలా యింప్లిమెంట్ చేయాలనేది ఆలోచించాలి. మామూలు 304 స్టేట్మెంట్లాగా పెట్టాము అనడం సరియైన సమాధానం కాదు. It is a collective responsibility. ఇది చాలా యింపార్టెంట్ యిస్యూ. అందుచేత ప్రభుత్వంలో వున్నవారు దీని గురించి స్పష్టమైన వైఖరి లేకుండా, స్పష్టమైన విధానం లేకుండా , స్పష్టంగా ఎప్పుడు యింప్లిమెంట్ చేస్తారో తెలియకుండా ఒక స్టేట్మెంట్ పెట్టడం ఎంతవరకు సబబు? దానికి అందరి రెస్పాన్సిబిలిటీ వుంది. టిఆర్యస్ సభ్యులు చెబుతున్నారు. ' మేము, మేము, మేము' అని చెబుతున్నారు. ఆరోజు డిస్కస్ చేయలేదు, ఈరోజు డిస్కస్ చేస్తున్నారు. మీరు ఈ స్టేట్మెంట్ చేసిన వెంటనే యింప్లిమెంట్ చేస్తారా, లేదా అని ప్రభుత్వాన్ని అడగండి. ఇంప్లిమెంట్ చేయకపోతే ప్రభుత్వం నుండి బయటకు రండి. బయటకు వచ్చి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయండి. ఇదేమీ లేకుండా ' మేము ప్రభుత్వంలో కూర్చుంటాము. జీవో గురించి డిస్కస్ చేస్తాము' అంటే There is no meaning in it అధ్యక్షా. మా టైమ్లో హౌస్ కమిటీ వేశాము. కొన్ని రికమండేషన్స్ యాక్సెప్ట్ చేశాము.

మా టైమ్‌లో 610 జీవో యిచ్చాము. ఇంప్లిమెంట్ చేయండి అంటున్నాము. 610 జీవో యింప్లిమెంట్ చేయాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం . మేమే 610 జీవో యిచ్చాము. జీవో యిస్యూ చేసింది తెలుగుదేశం ప్రభుత్వం . హౌస్ కమిటీ వేసింది తెలుగుదేశం ప్రభుత్వం . రికమండేషన్స్ యాక్సెప్ట్ చేసింది తెలుగుదేశం ప్రభుత్వం . ఇక్కడ చేయవలసిన విషయాలు యింకా వున్నాయి. ఆ విధంగా చేయలేకపోయారు. హౌస్‌లో ' మీరు చేయండి, చేయండి ' అంటే ఎవరు చేస్తారు? మీరు ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లండి. వెళ్లి టైమ్ తీసుకోండి. ముఖ్యమంత్రిని యింప్లిమెంట్ చేయమనండి. ఇంప్లిమెంట్ చేయకపోతే ఏమి చేయాలో నిర్ణయించుకోండి. కానీ ప్రజలను మభ్యపెట్టడానికి యిక్కడ ఉపన్యాసాలు చేయవద్దు. మీరు ఒక నిర్ణయం తీసుకోండి. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురండి. ప్రభుత్వం చేయకపోతే మీరు నిర్ణయం తీసుకోండి. అంతేకాని ఇక్కడ ప్రజలను మోసం చేయడానికి ప్రసంగాలు చేయవలసిన అవసరం లేదు. We are very clear. 610 జీవో యింప్లిమెంట్ చేయాలని అంటున్నాము. 610 జీవో, సిక్స్ పాయింట్ ఫార్ములా , ప్రెసిడెన్షియల్ ఆర్డర్, వీటికి సంబంధించి 610 జీవోకు సంబంధించి వయొలేషన్ వున్నా, ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు సంబంధించి వయొలేషన్ వున్నా, సిక్స్ పాయింట్ ఫార్ములాకు సంబంధించి వయొలేషన్ వున్నా సెట్‌రైట్ చేయవలసిందిగా 610 జీవో యిచ్చారు. గిర్‌గ్లాని కమిషన్ వారు రిపోర్టు యిచ్చారు. గిర్‌గ్లాని కమిషన్ రిపోర్టు ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లోని అంశాలను వయొలేట్ చేస్తే మీరు యింప్లిమెంట్ చేయండి, మాకు అభ్యంతరం లేదు. రికమండేషన్స్ ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు అనుగుణంగా వున్నాయా, లేదా అనేది చూసుకోవలసిన అవసరం వుంది. మేము క్లియర్‌గా చెబుతున్నాము. గిర్‌గ్లాని కమిషన్ రికమండేషన్స్ అన్నీ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం, యస్‌ఆర్‌యఫ్ ప్రకారం లేకుండా వయొలేషన్స్ వుంటే వాటన్నింటిని సెట్‌రైట్ చేయండి. ఎవరికీ అభ్యంతరంలేదు. 610 జీవో ప్రకారం వయొలేషన్స్ వుంటే రెక్టిఫై చేయండి. ఎవరికీ అభ్యంతరం లేదు. ఫోర్ సెక్రటరీస్‌ను అపాయింట్ చేసినప్పుడు, అందుకే అధ్యక్షా, ఈ విధంగా డిలే జరుగుతుందనే వుద్దేశంతో ఆల్ పార్టీ సూపర్‌వైజరీ కమిటీ వేయవలసిందిగా కోరాము. ఆకమిటీ ఎప్పటికప్పుడు సూపర్‌విజన్ చేస్తుంది. సూపర్‌విజన్ చేస్తే వెంటనే యింప్లిమెంట్ చేయడానికి అవకాశం వుంటుందని మా పార్టీ ఆలోచన అని దేవేందర్ గౌడ్ గారు చెప్పారు. 610 జీవో, ప్రెసిడెన్షియల్ ఆర్డర్, యస్‌పియఫ్, వారికి సంబంధించినవి మాత్రమే కాదు, హోల్ స్టేట్‌కు సంబంధించినట్టివి. రాష్ట్రంమొత్తం మీద ఏ ప్రాంతంవారికిఅన్యాయం జరిగినా సెట్‌రైట్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది. తెలంగాణా ఎంప్లాయీస్‌కే కాదు, రాయలసీమ, ఆంధ్ర ఎంప్లాయీస్‌కు అన్యాయం జరిగినా, ఎవరికి అన్యాయం జరిగినా సెట్‌రైట్ చేయవలసిన అవసరం వుంది. ఆవిధంగా 610 జీవో లోని అంశాలు వయొలేట్ అవుతే సెట్‌రైట్ చేయవలసిన అవసరం వుంది. ఆ బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి.

( బెల్ )

ప్రభుత్వంలో వున్న టిఆర్‌యస్ తీసుకోవాలి. తెలంగాణాకు సంబంధించిన మంత్రులు తీసుకోవాలి. వారు ఆ విధంగా యింప్లిమెంట్ చేసి ఈ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వ్యక్తులకు న్యాయం చేయవలసిన అవసరం వుంది తప్ప ఒక ప్రాంతానికి న్యాయం చేస్తాము అనే పద్ధతిలో మరొక ప్రాంతానికి అన్యాయం చేయడం కరెక్ట్ అయిన విధానం కాదు.
మ.1.30

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, 610 జి.ఓ. ప్రభుత్వోద్యోగస్థులకు సంబంధించిన ఇష్యూ. ఇది ప్రభుత్వోద్యోగస్థులకు సంబంధించినది అయినప్పటికీ కూడా, ఆంధ్ర రాష్ట్రం నుండి కాని, రాయలసీమ నుండి కాని ఇక్కడకు వచ్చిన వారిలో కాని, లేదా ఇక్కడ నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిలో కాని ఇక్కడి డిస్‌కషన్ చూసి రాష్ట్రంలో ఏ గొడవలు జరగబోతాయోనని చాలా భయాందళనలో ఉన్నారు. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, అనేక మంది తమ తమ వ్యాపారాల కోసం లేదా ఉద్యోగాల కోసం ఇక్కడకు వచ్చారు. 56,286 మంది ఉద్యోగస్థులు ఎక్కువుగా హైదరాబాద్‌కు వచ్చేసారని చెప్పి, దానిని సరిదిద్దడానికే 610 జి.ఓ. తీసుకుని వచ్చారని నాకర్థమవుతున్నది. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. ఇప్పుడు

తెలుగుదేశం వాళ్లు ఏమి చెపుతున్నారు మేమే ఆ జి.ఓ.ను తీసుకుని వచ్చామంటున్నారు. వాళ్లు అట్లా చెప్పినట్లయితే, 1956 సం.లో జంటిల్‌మెన్ అగ్రిమెంట్ జరిగింది. దాని ప్రకారం ఆ ఒప్పందాన్ని అమలు చేసామని చెప్పితే సరిపోతుంది కదా! కాని ఆ ఒప్పందాన్ని అప్పుడు అమలు చేశారా? దానిని అమలుపరచకపోవడం వల్లే 1969లో ఆందోళన వచ్చింది. ఎందుకు వచ్చింది? పెద్ద మనుష్యుల ఒప్పందాన్ని సరిగా అమలుచేయకపోవడం వల్లే. 1969లో ఆందోళన వచ్చిన తరువాత అప్పుడు ఉన్న మా నాయకురాలు ఇందిరా గాంధీగారు ఇంటర్‌ఫియర్ అయి, ఆంధ్ర, తెలంగాణా అంటూ విడిపోవద్దు అనే ఉద్దేశ్యంతో ఆమె ఏయిట్ పాయింట్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాలను తీసుకుని వచ్చారు. సెపరేట్ ఆంధ్ర మూవ్‌మెంట్ వచ్చిన తరువాతనే ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను, సిక్స్ పాయింట్ ఫార్ములా గాని మొదలైన చట్టాలు వచ్చాయని మనకు తెలుసు. మన సోదరుడు మొన్న అక్బరుద్దీన్ ఓవైసీ చెప్పారు --నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డిప్యూటీ చీఫ్ మినిస్టర్‌గా ఎవరినీ నియమించలేదని. కె.వి. రంగారెడ్డిగారు డిప్యూటీ ఛీఫ్ మినిస్టర్‌గా నియమింపబడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువ సార్లు డిప్యూటీ ఛీఫ్ మినిస్టర్ పోస్టులు ఇచ్చిన సందర్భాలున్నాయి. కొన్నిసార్లు ఇచ్చి ఉండకపోయి ఉండవచ్చు. కాని ఇప్పుడు దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతున్నారు. తెలుగుదేశం హయాంలో ఎందుకు మాట్లడలేకపోయారు? మాకు డిప్యూటీ సి. ఎం. కావాలని వాళ్లు వాళ్ల నాయకుడిని ఎందుకు అడగలేకపోయారు. కావున నేను మనవి చేసేదేమిటంటే, ........

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): The Hon'ble Member was referring to my speech wherein I had mentioned that in the year 1956, Mr. Neelam Sanjiva Reddy took over as the first Chief Minister of Andhra Pradesh. I want to clarify one thing. At that time, when asked about one of the clauses in the Gentleman's agreement that Deputy Chief Minister should be from Telangana Region, Mr.Neelam Sanjiva Reddy told that it is like a sixth finger. Speaker Sir, in the year 1956, Deputy Chief Minister was not from Telangana. But Sir, on 11-1-1960 when Mr.Sanjeevaiah became the Chief Minister, Mr.Ranga Reddy was the Deputy Chief Minister.

శ్రీ పి. జనార్దన రెడ్డి : ఎప్పుడైనా కాంగ్రెస్ హయాంలోనే డిప్యూటి సి.ఎం.లు అయ్యారు. తెలుగుదేశం హయాంలో అయ్యారా అని అడుగుతున్నాను. కావున నేను మనవి చేసేదేమిటంటే, ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. ఇప్పుడు ఎన్.జి.ఓ. ల గురించి, 610 జి.ఓ. గురించి కాని ఇక్కడ డిస్‌కషన్ జరుగుతున్నది. కాబట్టి ఇక్కడ ఉన్న వాళ్లు ఏమనుకొంటున్నారంటే, హిందుస్థాన్, పాకిస్థాన్ తగాదలాగా భావిస్తున్నారు. దేశాలు, విదేశాలు విడిపోతున్నాయా అనే ఆలోచనలో ఉన్నారు.

నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, 1975 నుండి 1983-84 వరకు తెలంగాణా ఎన్.జి.ఓ.లకు సిక్స్ పాయింట్ ఫార్ములాలో అన్యాయం జరిగిందని ఆందోళన చెందుతున్నప్పుడు, అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు 31-12-1985వ తేదీన 610 జి.ఓ.ను తీసుకుని రావడం జరిగింది. వారి హయాంలోనే వచ్చిందని చెప్పుకుంటున్నారు. అయితే జి.ఓ.ను జారీ చేసే ముందు , ఆయన ముగ్గురు ఐ.ఏ.ఎస్.ఆఫీసర్లతో ఒక కమిటీని వేయడం జరిగింది. జయభారత్‌రెడ్డి, కమల్‌నాథన్, ఉమాపతిలతో ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును ఆధారంగా చేసుకుని 610 జి.ఓ. తీశారు. దానిని తీసిన తరువాత, మూడు నెలల్లో ఇంప్లిమెంట్ చేయాలని చెప్పడం జరిగింది. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ నుండి రామకృష్ణుడుగారు మాట్లాడారు, దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడారు. దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ, ఏదైనా చేశారంటే, ఆ మహానుభావుడు ఎన్టీరామారావుగారే చేశారు తెలంగాణకు అన్నారు. ఆ ప్రక్కనే కూర్చొన్న మరో మహానుభావుడు ఏమన్నాడంటే చంద్రబాబునాయుడుగారే చేశారు అని చెప్పారు. అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, జి.ఓ. తీసి 20 సంవత్సరాలైంది. ఈ ఇరవై సంవత్సరాల్లో 15 సంవత్సరాలు వాళ్లే అధికారంలో ఉండే. 15 సంవత్సరాల పాటు పరిపాలించిన వాళ్లు ఆ జి.ఓ.ను అమలు చేయలేని అసమర్థత వారికి ఉండే అని దేవేందర్‌గౌడ్‌గారు ఒప్పుకున్నారు. నేను మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఎందుకంటే, మేము ఆనాడు 610 జి.ఓ. ఇంప్లిమెంట్ చేయాలని అంటే, అధికారులు మా మాట వినలేదన్నారు. అధికారులు మీ మాట విననప్పుడు, వీళ్లు గవర్నమెంట్‌లో ఎందుకు ఉండాలి? దేవేందర్‌గౌడ్‌గారు హోమ్ మినిస్టర్‌గా, రెవిన్యూ మినిస్టర్‌గా ఉండే. మరి

నేను మనవి చేసేదేమిటంటే, 610 జి.ఓ.ను అమలుచేసేందుకు, జరిగిన అన్యాయాలు సరిదిద్దేందుకు ఈ 15 సంవత్సరాల్లో మీరు చర్యలు తీసుకుంటే, చంద్రశేఖర్‌రావు ఎందుకు బయటకు వస్తారు? ఇంకొకరు ఎందుకు బయటకు వస్తారు? అధికారులే రాజ్యం ఏలుతున్నప్పుడు ఈ 610 జి.ఓ. ఒక్కదానికే అధికారులు అడ్డం వచ్చారా అని అడుగుతున్నాను. అధికారులు చెప్పినట్లే మీరు పరిపాలన చేశారా? ఇప్పుడు ఇక్కడ అధికారం మీది ఉంది, జి.ఓ.ను ఇంప్లిమెంట్ చేయాలి, ఇంప్లిమెంట్ చేయాలని ప్రభుత్వాన్ని అంటున్నారు. మీ గవర్నమెంట్ ఉన్నప్పుడు మీరెందుకు మాట్లాడలేదు అని అడుగుతున్నాను. అధ్యక్షా, వారు 15 సంవత్సరాల్లో అమలుచేయని జి.ఓ.ను, ఇప్పుడు పది మాసాల్లోనే అమలు చేయలేదని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు తమ రిపోర్టులోనే చెప్పారు 610 జి.ఓ.ను అమలుచేస్తామని. అయినా ఇప్పుడు చెప్పే బాధ్యత మాది. మీ తెలుగుదేశం గవర్నమెంట్ ఉన్నప్పుడు వాళ్లు ఎందుకు మాట్లాడలేకపోయారు. వారికి అనుభవం ఉంది, మాకూ అనుభవం ఉంది. ఆ డిటేల్స్‌కు పోవడం లేదు.

ఇప్పుడు ఆల్‌మట్టి డ్యామ్ ఉంది అధ్యక్షా. దానిని కట్టేటప్పుడు, ఆ రోజుల్లో కేంద్రంలో దేవగౌడ ప్రధానమంత్రిగా యు.డి.ఎఫ్. గవర్నమెంట్ ఉండే. దేవగౌడగారు యు.పి.ఎఫ్.అధ్యక్షులుగా ఉంటే, చంద్రబాబునాయుడుగారు కన్వీనర్‌గా ఉన్నారు. రాత్రిపూట ఫ్లయిట్‌లో వెళ్లి పొద్దునే ఫ్లయిట్‌కు ఇక్కడకు వచ్చేవారు. అంత influence ఆయనకు ఉండే. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచుతుంటే, అప్పటి ముఖ్యమంత్రికి తెలియనే తెలియదంట. అప్పుడు మేము ప్రతిపక్షంలో ఉండే. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచినందు వల్ల ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది, ఆంధ్రప్రదేశ్ అంధేరా ప్రదేశ్‌గా మారిపోతుంది, అన్నపూర్ణగా ఉన్న రాష్ట్రం ఎడారి అయిపోతుందని చెప్పినా, వినకపోతే, మేము అక్కడకు ప్రెస్‌తో సహా వెళ్లబోతే, మిమ్మల్ని కొడతారు, చంపుతారు అని బెదిరించినా, అప్పుడు ఉన్న ఎం.ఎల్.ఏ.లందరం కలిసి ఆల్మట్టి డ్యామ్ చూసి, ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది, మీ ప్రభుత్వం నిద్ర పోతున్నది, మీరు నిద్ర నుండి మేల్కొండని మేము చెప్పడం జరిగింది.......

(బెల్ )

సార్, ఇది ఇంపార్టెంట్ ఇష్యూ. రికార్డులో ఉంది. అసెంబ్లీలో మేము చెప్పడం జరిగింది. ఆ రోజున ప్రధానమంత్రి దగ్గర మీటింగ్ పెట్టించారు. ఆల్మట్టి ఎత్తు పెంచే సమయంలో కేంద్రంలో ఎర్రంనాయుడు, ఇతరులు క్యాబినెట్‌లో మంత్రులుగా ఉండిరి. మ.1.40

అల్మట్టీ డ్యాం ఎత్తు పెరిగితే రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని తెలిసి కూడా వారితో ఎందుకు రాజీనామా చేయించలేదు? దీనికి, దానికి చాలా సంబంధాలున్నాయి.

నేను మనవి చేసేది, వాళ్లు అడుగుతున్నారు, టిఆర్ఎస్ వాళ్లు మంత్రి పదవుల్లో ఎట్లా ఉంటారని. మీది రీజినల్ పార్టీ . మాది జాతీయ పార్టీ. మా నాయకురాలు సోనియా గాంధీ గారు. ఎలక్షను ముందు లెఫ్టిస్టులతో ఎలయెన్సు పెట్టుకోవడం జరిగింది. టిఆర్ఎస్‌తో ఎలెయిన్సు పెట్టుకున్నాక ఆ నాయకులే చెప్పారు. టిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటే, రాయలసీమలో గాని, ఆంధ్రలో గాని ఒక్క సీటు కూడా రాదని. కాని సోనియా గాంధీ గారు ధైర్యం చేసి, ఎలెయిన్సు పెట్టుకున్నారు. తుఫానులాగా కొట్టుకుని పోయింది మీ పార్టీ.

నేను మనవి చేసేది, ఆ రోజు 610 జీవో గురించి, మేమున్నపుడు కూడా అడగటం జరిగింది, అన్యాయాల గురించి. ఇప్పుడే రామకృష్ణుడు గారు చెప్పారు. తెలంగాణా గురించి మాట్లాడేటప్పుడు ఎందుకు మేము మాట్లాడలేదంటే, బ్యాక్‌వర్డు ఏరియాల డెవలప్‌మెంటు గురించి మాట్లాడాలన్నారు కాబట్టి. చాలా విషయాలు డిస్‌కషను జరిగేయి. అది సెన్సిటివ్ ఇష్యూ. గాదె వెంకటరెడ్డి గారు కూడా ఇక్కడున్నారు. నేను మనవి చేసేది, ప్రభుత్వ ఉద్యోగుల గురించి రాష్ట్రంలో ఉండే వారు సోదరభావంతో

ఉంటున్నారు. ఉదాహరణకి, నా నియోజకవర్గంలో మూసాపేట అనే మునిసిపల్ వార్డు ఉంది. అందులో లోకల్ వాళ్ల కన్నా శ్రీకాకుళం నుంచి వచ్చినవాళ్లు ఎక్కువ మంది ఉన్నారు. అటువంటి కలసిమెలసి ఉన్న వాళ్లు, గవర్నమెంటు ఉద్యోగాలతో సంబంధం లేని వాళ్లు ఈ రోజు తగాదాలు పడే పరిస్థితి వచ్చింది.

అల్మట్టి డ్యాం విషయంలో ఆ రోజు ఏం మాట్లాడలేదు. సోనియా గాంధీ ఎలెయెన్సు పెట్టుకున్నాక, మా గవర్నమెంటు వచ్చేక, హైకమేండ్‌లో సోనియా గాంధీ గారు నిర్ణయం చేశాక టిఆర్ఎస్ వాళ్లు క్యాబినెట్‌లోకి రావడం జరిగింది. ఎలెయెన్సు పెట్టుకున్నందు వల్ల హైదరాబాదు సిటీలో కూడా గెలవరని చెప్పారు. అటువంటిది మేము గెలిచాము. టిఆర్ఎస్‌తో కూడా గెలిచాము.

నేను మనవి చేసేది, ఇన్ని మాట్లాడుతున్నారు, ఆర్‌డిఎస్ గురించి మాట్లాడటం జరిగింది. మహబూబునగరులో బైరెడ్డి రాజశేఖర రెడ్డి ఆర్‌డిఎస్ నుంచి, తుంగభద్ర నుంచి నీళ్ల రావడం లేదని అక్కడకు వెడితే, ఆ తూముకు అడ్డం పెడితే, కర్నూలుకు తీసుకువెడితే, వారిని తరిమితరిమి కొట్టడం జరిగింది. ఆ రోజు నాగం జనార్దన రెడ్డి గారు మంత్రిగా ఉన్నారు. ఏం చేశారు? దేవేందర్ గౌడ్ గారేం చేశారు? చంద్రబాబు నాయుడు గారేం చేశారని ప్రశ్నిస్తున్నాను. అధికారంలో ఉన్నపుడు ఒక మాట, లేనపుడు ఒక మాట. దమ్ముంటే, ధైర్యం ఉంటే, ఆ రోజు నాగం జనార్దన రెడ్డి గారు గాని, దేవేందర్ గౌడ్ గారు గాని, వారు అప్పుడు హోం మినిస్టరుగా ఉండి, ఎందుకు అరెస్టు చేయలేదు? ఎందుకు కేసులు పెట్టలేదు? ఎందుకు చర్య తీసుకోలేదు? ఈ రోజు నేను చెబుతున్నాను. ఆర్‌డిఎస్ ప్రాజెక్టు దగ్గర పవర్ ప్రాజెక్టు కడితే, దాని వల్ల 80 వేల ఎకరాలు సాగు చేసుకునే భూమికి అన్యాయం జరుగుతుంది . అది జరగకుండా చూస్తామని ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. నేను కూడా చెబుతున్నాను. ఆ ప్రాజెక్టు వద్ద రైతులకు ఎటువంటి అన్యాయం జరిగినా అక్కడ రక్తపాతం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

CHAIRMAN: Please conclude. టైము చాలా ఇంపార్టెంటు.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధికారంలోఉన్నపుడు అమలు చేయలేదు. ప్రజలు గమనిస్తున్నారు. ఉదాహరణకు చెబుతాను, హైదరాబాదుకు కృష్ణా జలాలు రావాలా, గోదావరి జలాలు రావాలా అన్నపుడు చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఇంజనీర్లను ఎంక్వయిరీ కమిటీగా వేసేటప్పుడు ఇక్కడి వాళ్లయితే బాగుండదని, నార్త్ ఇండియాకు చెందిన ఇంజనీర్లను వేశారు. వారు కృష్ణా నది కావాలని రికమెండ్ చేశారు.

ఛైర్మన్ : జనార్దనరెడ్డి గారూ, 610 జీవో గురించి మాట్లాడండి.

శ్రీ పి. జనార్దన రెడ్డి : చంద్రబాబు నాయుడు గారు కూడా గిర్‌గ్లానీ కమిషన్ వేశారు. ఆయన కూడా నార్త్ ఇండియనే. చంద్రబాబు నాయుడు గారు కూడా బాగా ఆలోచించి, కమిటీ వేయడం జరిగింది. వారు వేసిన కమిటీయే ఇది.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, 610 G.O. pertains to public employment. ఓవరాల్ డెవలప్‌మెంటు గురించి కాదు. ఓవరాల్ డెవలప్‌మెంటు గురించి వచ్చినపుడు మాట్లాడమనండి. తప్పేం లేదు. ఇప్పుడు టైం అయిపోతోందంటున్నారు. మేము ఇంకా ఇష్యూస్ కావాలని అంటున్నాం. దీనికీ టైం ఉండదు, మా ఇష్యూస్‌కి టైం ఉండదు. వారిని 610 జీవోకే కన్‌ఫైన్ అవ్వమని చెప్పండి. 610 G.O. is pertaining to only public employment. మిగతా డెవలప్‌మెంటు గురించి కాదు.

CHAIRMAN: I do agree with you. నేను అగ్రీ అవుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు : మీరు ఎలవ్ చేస్తే ఎలా? You have to control the Members. We want to discuss so many issues. We want the House to be continued till evening.

ఛైర్మన్ : జనార్దనరెడ్డి గారూ, ఇది 610 జీవో గురించి ఉంది. దాన్ని గురించే మాట్లాడండి.

శ్రీ పి. జనార్దన రెడ్డి : 610 జీవో ఎక్కడ అమలు చేశారు? అమలు చేయమనండి తగాదాలు ఉండవు. అధ్యక్షా, దేవేందర్‌గౌడ్ గారు చెప్పడం జరిగింది. మహానుభావుడు ఎన్‌టి రామారావు అన్నారు. మరో మహానుభావుడు చంద్రబాబు నాయుడు అన్నారు. మహానుభావుడు అంటే నాకు కొద్దిగా ఆశ్చర్యం కలుగుతుంది. ఎన్‌టి రామారావు గారిని ముఖ్యమంత్రి పదవి నుంచి దించేసిన సమయంలో నేను కూడా శాసనసభలో ఉన్నాను. ఆ మహానుభావుడిని వైస్రాయ్ హోటల్లో చెప్పులు వేసి పరుగెట్టించారు. ఆయనని ఇప్పుడు మహానుభావుడు అంటున్నారు. శాసనసభకు వచ్చి ఎన్‌టి రామారావు గారు కాన్ఫిడెన్సు నిరూపించుకోడానికి వస్తే ...

( తెలుగు దేశం పక్షం నుంచి తీవ్ర అభ్యంతరాలు)

ఛైర్మన్ : జనార్దనరెడ్డి గారూ, 610 జీవో గురించి మాట్లాడండి. అన్‌నెసెసరీ గా అవుట్ ఆఫ్ సబ్జెక్టు అవుతున్నారు. ప్లీజ్.

శ్రీ పి. జనార్దన రెడ్డి : ఎన్‌టి రామారావు గారు అసెంబ్లీలోనికి వచ్చారు. వచ్చి నాకు సమయం ఇవ్వండి అంటే, అప్పుడు స్పీకరుగా రామకృష్ణుడు గారు ఉన్నారు. ఆయన వల్లనే ఎమ్మెల్యే అయ్యారు. ఆయన వల్లనే మంత్రి అయ్యారు. ఆయన వల్లనే స్పీకరు అయ్యారు.

( తెలుగుదేశం పక్షం నుంచి తీవ్ర అభ్యంతరాలు)

ఛైర్మన్ : ఏమిటి మీ కోరిక? అల్లరి చేస్తే ఏమవుతుంది? కూర్చోండి దయచేసి. నన్ను చెప్పనివ్వండి. నాకు తెలుసు, ఆయన out of the way పోతున్నాడని. నేను చెబుతున్నాను. మీరు అల్లరి చేస్తే ఏమవుతుంది?

మ . 1 . 50

ఛైర్మన్ ః జనార్ధన రెడ్డిగారూ, మీరు 610 జివో గురించి మాట్లాడండి . అవుటాఫ్ 610 జివో అంటే సబబు కాదు .

( అంతరాయం )

శ్రీ పి జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, ఎన్ టి రామారావుగారు ఇక్కడకు వచ్చినపుడు ఒక్క నిముషం మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని అడిగారు . రామకృష్ణుడు గారు ఫ్లోర్‌లీడర్లందరి ఒపీనియన్ తీసుకున్నారు . అప్పుడు ఎన్ టి రామారావుగారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని మేము కాంగ్రెస్‌పార్టీ తరపున గట్టిగా నిలబడ్డాము .

( అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ ః మీరు అల్లరిచేస్తే నేను ఏమీ చేయలేను . నేను కంట్రోల్ చేస్తానా మీరు చేస్తారా ? చెప్పండి .

శ్రీ పి జనార్ధన రెడ్డి ః చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూర్చుని ఉన్నారు . ఎన్ టి రామారావుగారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు . ఆయన కంటతడి పెట్టుకుని ఇక్కడ నుండి వెళ్లి పోయారు . ఎన్ టి రామారావుగారు 18 . డిసెంబరు, 1996న చనిపోయారు .

( అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ ః కూర్చోండి . ఏమి చేస్తారు ? మీరు మాట్లాడాలా నేను మాట్లాడాలా ? హౌస్ కంట్రోల్ కావాలంటే నేను చెప్పినట్లు వినాలి . లేకపోతే మీ ఇష్టం . ఆయన మాట్లాడుతున్నారు . చెప్పనివ్వాలి కదా ? మీరే మాట్లాడుతుంటే ఎట్లా ?

( తెలుగుదేశం గౌరవ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం )

ఛైర్మన్ ః మీకు జవాబు అవసరం లేదా ? చర్చ అవసరం లేదు . హౌస్‌లో అల్లరి అవసరం . మీరు ముందు కూర్చోండి . మీరు కూర్చోక పోతే ఎట్లా ? అల్లరి చేస్తే ఏమవుతుంది ? ఈ విధమైన పద్ధతి నాకు నచ్చదు . నేనే కాదు ఏ స్పీకర్‌కు నచ్చదు . ఇది సభలో మర్యాద కాదు . ఆయన పొరబాటు చేస్తే మీరు ఎందుకు చేస్తున్నారు . మీరు కూర్చోండి . ఎవరిని ఎలా మందలించాలో నాకు తెలుసు . మీరు కూర్చోకపోతే నేను మాట్లాడేది లేదు . జనార్ధన రెడ్డిగారూ, దయచేసి మీరు 610 జివో పైన మాట్లాడండి . లేకపోతే రికార్డులోకి పోదు .

శ్రీ పి జనార్ధన రెడ్డి ః నేను మాట్లాడబోతుంటే వాళ్లే పేరెత్తారు . దేవేందర్ గౌడ్‌గారు, ఎన్ టి రామారావు, చంద్రబాబు నాయుడు గారి పేరు ఎత్తారు . నేను మనవి చేసేది ఏమిటంటే, ఏదైనా అభివృద్ధి జరిగిందంటే ఎన్ టి రామారావుగారి హయాంలో జరిగిందా ? చంద్ర బాబు నాయుడి గారి హయాంలో జరిగిందా ? నిజాం సుగర్ ఫ్యాక్టరీని అమ్ముకుంది ఎవరు ? గుట్టల బేగంపేట, మాదాపూర్ , గచ్చిబౌలి భూములన్నీ ధారాదత్తం చేసింది ఎవరు ? మినిమం రేట్ల మీద హైదరాబాద్ చుట్టుపక్కల స్థలాలు అమ్ముకుంది ఎవరు ? ఐ మ్యాక్స్ థియేటర్ పర్మిషన్ లేకుండా కట్టించి , నామినల్ రేటుమీద అమ్ముకున్నది ఎవరు ?

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు సర్వశ్రీ ఇ దయాకర రావు, జి సాయన్న, నిమ్మల కిష్టప్ప, డి నరేంద్రకుమార్ తదితరులు పోడియం వద్దకు వచ్చారు )

ఛైర్మన్ ః జనార్ధన రెడ్డిగారూ, ఒక్క నిముషం కూర్చోండి . రామకృష్ణుడు గారూ, దయచేసి నాకు కంట్రోల్ చేసే వకాశం కలిగించాలి ? అల్లరి చేస్తే ఎట్లా ? మీరు ఏమ చేయగలుగుతారు ? నా ఆదేశం ప్రకారం మీరు ఉండాలి గానీ 10 మంది ఒక్కసారిగా వచ్చి అల్లరిచేయడం ఏమి సంప్రదాయం ? ఎక్కడ నేర్చుకున్నారు ? మీరు కూర్చుంటే సభ నడుపుతాను . లేకుంటే లేదు . రామకృష్ణుడు గారూ ? మీరు చాలా అనుభవజ్ఞులు . స్పీకర్‌గా వున్నారు . ఈ విధంగా అల్లరి చేస్తుంటే సభను కంట్రోల్ చేయగలుగుతామా చెప్పండి . ఆయన తప్పు మాట్లాడుతున్నారు నాకు తెలుసు . కంట్రోల్ చేయడానికి సిద్ధంగా వున్నాను . ఇక్కడ అల్లరి చేయడం ఎవరు నేర్పారు ? ఇక్కడ కంట్రోల్ చేసేది నేను . నేను చెప్పినట్లు వినకపోతే సభలో ఏమీ నడవదు .

శ్రీ పై రామకృష్ణుడు ః మీరు అలిగితే ఎట్లా అధ్యక్షా ?

ఛైర్మన్ : నేను అలగను . మిమ్ములను కంట్రోల్ చేస్తున్నాను . నేను అలిగే సమస్య లేను . ఎవరిపైన అలుగుతాను . ఎందుకు అలుగుతాను . అవసరం లేదు . సభ సక్రమంగా నడవాలంటే దారిలో పెట్టాలి . పెట్టే పద్ధతి నాకు తెలుసు . ఏమి పద్ధతండీ ? మీరు స్పీకర్‌గా వున్నా కంట్రోల్ చేయగలుగుతారా ? మీరు చెప్పినట్లు వినడానికి నేను ఇక్కడ కూర్చోలేదు . ఇంకొకసారి వచ్చారంటే చాలా సీరియస్‌గా పరిగణిస్తాను . అయామ్ సారీ, ఏమి పద్ధతండీ ఇది ? రావడం మీరు అల్లరి చేసే పద్ధతి మానుకోవాలి . ఈ చర్య జనం హర్షించరు . రామకృష్ణుడుగారూ, మీరు చాలా అనుభవజ్ఞులు . మీ దగ్గర నేను కూడా నేర్చుకుంటాను .

శ్రీ పై రామకృష్ణుడు : తమరు బెల్ కొట్టగానే కూర్చున్నాను .

ఛైర్మన్ : చాలా సంతోషం .

శ్రీ పై రామకృష్ణుడు : నేను మాట్లాడవలసింది చాలా వున్నా తమరు రెండవ బెల్ కొట్టగానే కూర్చున్నాను . తమరు వేరే మెంబరుకు ఇచ్చారు . వేరే మెంబరు మాట్లాడేప్పుడు కూడా అలా చేసి ఉంటే మా సభ్యులకు ఉద్రేకం వచ్చి ఉండేది కాదు . జనార్ధన రెడ్డిగారు తప్పులు మాట్లాడుతున్నారని నాకు తెలుసని మీరు అన్నారు . తప్పులు మాట్లాడితే రికార్డులోకి ఎలా పోతుంది ? పోవడానికి వీలులేదు . మైక్ కట్ చేయాలి కదా ?

ఛైర్మన్: కూర్చోండి . మీరు అల్లరి పెడితే ఎట్లా ? ఈ అల్లరి మానుకోండి . జనార్ధన రెడ్డిగారు అవుటాఫ్ సబ్జక్టు మాట్లాడుతున్నారని చెప్పాను . తప్పు అని అనలేదు . అని ఉంటే కూడా నా ఉద్దేశ్యం అది కాదు . సభ్యులు మాట్లాడుతున్నపుడు అవుటాఫ్ సబ్జక్టుకు పోవద్దని పదిసార్లు చెబుతున్నాను . మళ్లీ చెబుతున్నాను . అయినా ఆయనను సమర్థించలేదు మీకు తెలుసు . ఈ సభలో రకరకాల మనుషులు ఉంటారు . కొందరు మర్యాద పాటిస్తారు, అ ల్లరి చేసేవాళ్లు కూడా ఈ సభలో ఉంటారు . సభ నడవాలంటే ఆ అవకాశం స్పీకర్‌కు కలిగించాలి . అప్పుడే సభ అదుపులో ఉంటుంది . మీరు గైడ్ చేయండి సభ ఎట్లా నడవాలని అనేది చెప్పండి .

శ్రీ పై రామకృష్ణుడు : సభ్యులు ఎంత ఉద్రేకంగా ఉన్నా ఛైర్ కూడా ఉద్రేకంగా ఉంటే గాడి తప్పే ప్రమాదం ఉంది .

ఛైర్మన్ : నేను కూడా అంటాను, నువ్వు మాట్లాడలేకపోతే హౌస్‌కు ఎందుకు వచ్చావు అంటాను . ఒక్కసారిగా 10 మంది వచ్చి మర్యాద లేకుండా చేయడం పద్ధతేనా ? చెప్పండి . ఈ హౌస్‌లో ఎంతవరకు మాట్లాడాలో అంతవరకే మాట్లాడాలి .

మ.2.00

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఈ హౌజ్‌లో ఎంత నోరు వుండాలో అంతే వుండాలి. అంత కంటే ఎక్కువ వుండకూడదు. మీరు అల్లరి చేసే పద్ధతిని మానుకోవాలి.

శ్రీ పై.రామకృష్ణుడు : ఇంతకీ నన్ను మాట్లాడ మంటారా వద్దంటారా ?

చైర్మన్ : మీరు మాట్లాడండి. మిమ్మల్ని ఎప్పుడూ వద్దని అనను.

SRI Y. RAMAKRISHNUDU: We were trying to bring to the notice of the Chair. అక్కడ ఒక మెంబర్ డీవియేట్ అవుతున్నపుడు ఆయన డీవియేట్ అవుతున్నారని చెప్పాను. మేము కంపేర్ చేసింది, వారు కంపేర్ చేసిందీ డిఫరెంట్‌గా వుంది. మీరు కూడా రికార్డులను చూడండి. తమరు కూడా కన్విన్స్ అయ్యారు. నేను జనార్ధన రెడ్డి గారికి తమరి ద్వారా చెబుతున్నాను. ఆయన దేని గురించో మాట్లాడుతున్నారు. గత శాసన సభలో జరిగిన ప్రొసీడింగ్స్‌ను క్వశ్చన్ చేసే అధికారం ఎవరికీ లేదు. 7, సెప్టెంబరున జరిగిన ప్రొసీడింగ్స్ గురించి మాట్లాడుతున్నారు. వారిని లైబ్రరీలో చూసుకోమనండి, అందులో ఏమున్నాయో తెలుస్తుంది, ఎవరు పర్మిషన్ ఇచ్చారో, ఏమి జరిగిందో తెలుస్తుంది. అప్పుడు వారు సి.ఎల్.పి. లీడర్‌గా వున్నారు.

నేను దాని జోలికి పోవడం లేదు. కాకపోతే ఇక్కడ డిస్కషన్ చాలా సీరియస్‌గా, సెన్సిటివ్‌గా 610 జి.ఒ. అమలు మీద జరుగుతోంది. అటువంటపుడు ఆర్.డి.ఎస్. గురించి, ఆల్మట్టి గురించి ఎట్లా మాట్లాడతారు ?

చైర్మన్ ః నేను మీతో చెప్పినపుడు అగ్రీ అయ్యాను కదా.

శ్రీ వై.రామకృష్ణుడు ః మరి అగ్రీ అయినపుడు మీరు వారికి మైకు కట్ చేసి వుండాల్సింది కదా.

చైర్మన్ ః మీరు అటువంటి విషయాలను గురించి మాట్లాడితే రికార్డులలోకి పోవని చెప్పాను కదా. అంత కంటే నేను ఇంకేమి చెబుతాను ? మీరే నా పొజిషన్‌లో వుంటే ఏమి చేస్తారు ? అంత కంటే ఎక్కువ ఏమి చెబుతారో చెప్పండి.

( తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు ః అధ్యక్షా, ఇక రెండో విషయం ఏమిటంటే, ఒక మెంబర్ గంటల తరబడి మాట్లాడుతుంటే టైమ్ చాలా వృధా అవుతోంది. నాకు మైకు ఇచ్చిన తరువాత మీరు రెండవ సారి బెల్ కొడితే నేను కూర్చున్నాను. మరి ఆ మెంబర్‌కు కూడా అదే టైమ్ ఇవ్వాలి కదా ? మేము ప్రొద్దుట నుంచీ మొత్తుకుంటున్నాము. మాకు ఆర్టిజాన్స్ సబ్జక్ట్ మీద డిస్కషన్ రావాలి, ఎక్సైజు పాలసీ మీద 304 రావాలి, టెండర్ల 304 మీద రావాలి. అందువల్ల సమయ పాలన అందరికీ ఒకే విధంగా చేయమని కోరుతున్నాను.

ఇదే ఇస్యూ మీద టి.ఆర్.ఎస్. మహిళా సభ్యురాలు దగ్గర దగ్గర గంటసేపు మాట్లాడారు. అట్లా ఎలౌ చేస్తూ పోతే టైమ్ ఎక్కడ వుంటుంది ? చివరకు టైమ్ లేదని ఎడ్జర్న్ చేసుకుని వెళ్లిపోతున్నారు. What is the fate of the Opposition? What is the fate of public issues? అందువల్ల టైమ్ కంట్రోల్ చేయమని అంటున్నాము కాని అంత కంటే మరేమీ కాదు. సబ్జక్ట్‌ను క్లోజ్ చేసి, మిగతా సబ్జక్ట్‌లను డిస్కషన్‌కు తీవసుకురమ్మని చెబుతున్నాను. ఈ డీవియేషన్ వల్ల హౌజ్‌టైమ్ అంతా వేస్ట్ అవుతోంది.

610 జి.ఒ. మీద డిస్కషన్ మొదలై 4 రోజులైంది. ఈ 4 నాలుగు రోజులుగా ఎవరు టైమ్ వేస్ట్ చేసారో చెప్పండి. ఈ విధంగా కాకుండా మీరు సబ్జక్ట్‌ను క్లోజ్ చేసి నెక్స్ట్ సబ్జక్ట్ తీసుకుంటే బాగుంటుంది. అట్లా కాకుంటే, జనార్ధన రెడ్డి గారికి అలౌ చేసిన సబ్జక్టే మాకూ అలౌ చేయండి, మేమూ మాట్లాడతాము. ఇంక ఈ ఇస్యూస్ మీదనే సరిపోతుంది, అసలు ఇస్యూ మరుగున పడిపోతుంది. What we have been requesting the Chair is to take up the issue confining to the subject.

( మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

MR. SPEAKER: That is good realisation. We have to stick to the subject. It applies to everybody.

SRI Y. RAMAKRISHNUDU: I am not blaming. With great respect I am saying that realisation should, also, be there with the Chair. ప్యానల్ స్పీకర్ గారు మాట్లాడింది మీరు అబ్‌జర్వ్ చేసే వుంటారు. మేమేదో తప్పు చేసామని కాదు. ఆయన సంబంధిత మెంబర్ తప్పు చేసారని కన్విన్స్ అయినపుడు ఎందుకు ఆయనను అలౌ చేసారు ? అటువంటపుడు ఆయనకు మైక్ కట్ చేసి వుండాల్సింది కదా ?

శ్రీ పి.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, వారు రామారావు గారి పేరు, చంద్రబాబు నాయుడు గారి పేరూ చెప్పారు. ఆల్‌మట్టి ఇస్యూ గురించి మాట్లాడారు. ఆల్‌మట్టి గురించి మీకు కూడా తెలిసి వుండవచ్చు. సర్, ఈ 610 జి.ఒ.ను ఇచ్చి 20 సంవత్సరాలైంది. 610 జి.ఒ.ను ఇచ్చిన తరువాత, గత 20 సంవత్సరాలలో 14 సంవత్సరాల పాటు వారే అధికారంలో వున్నారు. వారు ఆ 14 సంవత్సరాలలో ఎందుకు అమలు చేయలేదు ? అమలు ఎందుకు చేయలేదంటే, అధికారులు మేము చెప్పిన మాట వినలేదని అంటున్నారు. అధికారులు వారు చెప్పిన మాట వినకపోతే, మరి వారు అధికారంలో ఎందుకున్నారు ? ఈ ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన వారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పరిపాలన చేస్తారనే విషయం అందరికీ తెలిసిన విషయమే. ఆ రోజులలో దేవేందర్ గౌడ్ గారు, చంద్రబాబు నాయుడు గారి గవర్నమెంట్‌లో నెంబర్ 2 గా వుండేవారు. అటువంటిది వారు చెబితేనే అధికారులు వినలేదని అంటే, మీరు అధికారంలో వున్న 14, 15 సంవత్సరాలలో ఎన్.టి.రామారావు గారు వున్నపుడ్పుడూ ఇది అమలు కాలేదు, చంద్రబాబు నాయుడు గారు అధికారంలో వున్నపుడూ ఇది అమలు కాలేదు. అమలు చేయలేని అసమర్ధ పరిపాలన చేసాము, మాకు చేత కాలేదు, మా మాట అధికారులు వినలేదు అనే విషయాన్ని వారు ఒప్పుకోవాలి.

10 మాసాలైంది, మీరు అధికారంలోకి వచ్చి, గిర్‌గ్లానీ రిపోర్టు వచ్చింది, క్యాబినెట్ సబ్ కమిటీ వేసారు, నలుగురు సెక్రటరీలను అపాయింట్ చేసారు, మీరు చేస్తారా లేదా అంటే, దీనిని తప్పకుండా అమలు చేయాలనే ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది, ముఖ్యమంత్రి గారి జవాబులో కూడా చెప్పారు, 610 జి.ఒ.ను అమలు చేస్తామని చెప్పారు.

అధ్యక్షా, వారికి చంద్రబాబు నాయుడు గారు ఒకరే నాయకులు. మాకు అట్లా కాదు. మాకు హై కమాండ్ వుంది. వారికి చెప్పే అవకాశాలున్నాయి. సోనియా గాంధీ గారు మా నాయకురాలు. మొన్న సోనియా గాంధీ గారు కూడా పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన పబ్లిక్ మీటింగ్‌లో చెప్పడం జరిగింది. తెలంగాణాకు అన్యాయం జరిగింది, ఎలక్షన్లకు ముందు చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను, తెలంగాణాకు న్యాయం జరిగేలా ప్రయత్నిస్తామని చెప్పడం జరిగింది.

ఈ 610 జి.ఒ. కు సంబంధించి తెలంగాణా ప్రాంతంలో వున్న వారు చాలా ఆందోళనగా వునారు. ప్రాంతీయ భావాలు కలిగి, తగాదాలు వచ్చే అవకాశాలున్నాయి. గవర్నమెంట్ ఎంప్లాయీస్ సుమారు 50,000 మంది కాని, లక్ష మంది కాని వుండవచ్చు. కాని ఆ లక్ష కోసం కోట్లాదిమంది తగాదాలు పడుతున్నారు. ఈ సమస్యను వారు పరిష్కరించ లేకపోయారు. ముఖ్యమంత్రి గారిని నేను కోరేది, 610 జి.ఒ.ను, వారు 14 సంవత్సరాలలో అమలు చేయలేని దానిని కాంగ్రెస్ పార్టీ 10 మాసాలలోనే చేసిందనే పేరు వచ్చేలా అమలు చేసి చూపాలని, ఆ విధంగా చేస్తుందనే విశ్వాసం నాకు కూడా వుందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాము.

MR. SPEAKER: Let there be no stringing on this side and that side.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, గౌరవ జనార్ధన రెడ్డి గారు ఇదే సందర్భంలో చాలా సార్లు నా పేరు తీసుకున్నారు. నేను ఎందుకు కామ్‌గా కూర్చున్నానంటే, ప్రభుత్వం ఏమి చెప్పదలచుకుందో ఫైనల్‌గా వినాలనే ఉద్దేశ్యంతో కామ్‌గా కూర్చున్నాను. 1985లో 610 జి.ఒ. ఇవ్వబడింది. మన రాష్ట్రం ఏర్పడి 49 సంవత్సరాలవుతోంది. ఎవరి కాలంలో ఎట్లా అయింది, ఏ పార్టీ వారు ఎట్లా చేసారు, ఏ పార్టీ వారు తెలంగాణా ప్రాంతానికి అన్యాయం చేసారు, ఎవరు న్యాయం చేసారనేది చరిత్ర గమనంలో అందరికీ తెలుసు. ఎప్పుడేమి జరిగింది, గతంలో ఏ మి జరిగింది, ఆ రోజూ చెప్పాను, ఈ రోజూ అదే మాటకు కట్టుబడి వున్నాము కాబట్టి అదే మాట చెబుతున్నాను.

మా తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత ఈ తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిందా, న్యాయం జరిగిందా అనేది మీరు డిబేట్ పెడితే మేము ఖచ్చితంగా చెబుతాము. One minute. Let me tell one thing. He has accused us. ఆయన ఇష్టం వచ్చినట్లుగా తిట్టారు. ఇటువంటి నాయకుల వల్లనే ఈ ప్రాంతం మునిగిపోయింది. కాబట్టి అటువంటి వాటికి నేను రియాక్ట్ అయిపోయి, డీవియేట్ అయిపోయి, దీని నుంచి బయట పడాలనే ప్రయత్నం ఏదైతే జరుగుతోందో, దానికి మేము ఇంకా యాడ్ చేయకూడదనే ఉద్దేశ్యంతో, ఓపికతో కూర్చున్నాను.

మీరు ఒక వేళ డిబేటు పెడితే, ఎవరి టైమ్‌లో ఎంతెంత ఎలొకేషన్లున్నాయి, ఎంత అభివృద్ధి జరిగిందనేదానికి సంబంధించి మనకు డాటా వుంది, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ వుంది. తెలంగాణాకు ఎవరి సమయంలో అన్యాయం జరిగింది, న్యాయం జరిగింది, ఎన్ని నిధులను ఇచ్చారనేది డిస్కస్ చేయడానికి సిద్ధంగా వున్నాము. ఇంప్లిమెంటేషన్‌కు వచ్చేసరికి, సర్వీస్ మేటర్స్ వచ్చేసరికి, ఆ రోజు మేము 610 మీద సభా సంఘం వేసాము, గిర్‌గ్లానీకమిషన్‌ను వేసాము. జరిగిన పొరపాట్లను సరి చేయడానికి మేము ప్రయత్నం చేసాము.

మీరు అధికారంలోకి వచ్చి 10 మాసాలైంది. ఈ విషయాల మీదనే మీరు అధికారంలోకి వచ్చారు. మీరు ఇంత వరకూ ఏమి చేసారో చెప్పండి, నేను దాని మీద చెబుతాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, జనార్ధన రెడ్డి గారు ఆర్.డి.ఎస్. విషయంలో దమ్ముందా అని అడిగారు. నేను సూటిగా అడుగుతున్నాను. 1986లో 10 ఆర్.డి.ఎస్. స్లూయిస్‌లను మూయించాము. ఆ విధంగా మూయించడానికి ఆర్డర్స్ ఇచ్చింది మా ప్రభుత్వమే. మాకు చిత్త శుద్ధి వుంది.

( అంతరాయం )

( ఈ దశలో మైక్ కట్ చేయబడింది )

MR. SPEAKER: RDS has got nothing to do with the subject now.

మ.2.10

శ్రీ కె. రోశయ్య: మామూలుగా, సభలో 304 నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశం 610 జీ.వో. జీ.వో సక్రమంగా అమలు జరగాలనే భావనతో అందరూ ఉన్నారు. గౌరవ సభ్యులు ఎవరయితే నోటీస్ ఇచ్చారో, వారి ఉద్దేశ్యం అదే. నేను కేవలం ఈ సమస్య వరకే పరిమితమయి ప్రభుత్వ ఆలోచన వివరించడానికి ప్రయత్నం చేస్తాను. 1956 నవంబరు 1వ తేదీ నుండి మిత్రులు చెప్పారు. పెద్ద మనుషుల ఒప్పందం ఏర్పాటయిందని అన్నారు. ఒప్పందం సక్రమంగా అమలుజరిగి ఉంటే, భావసారూప్యత

ఏర్పడి ఉంటే, సమస్య వచ్చి ఉండేది కాదు. కాలక్రమంలో ఆ ఒప్పందాలు సరిగ్గా జరగలేదనే భావన కలిగి ఆజిటేషన్ రావడం, 1969లో ప్రత్యేక తెలంగాణా వాదన రావడం, 1972లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలనే ఉద్యమాలు రావడం వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం 21.9.1973న ఆరు సూత్రాల కార్యక్రమం ఏర్పాటు చేసి ఇలా అయితే పరిస్థితులు సర్దుబాటు చేసుకోవచ్చుననీ అపోహతో సిక్స్ పాయింట్ ఫార్ములా ని ఫార్ములేట్ చేయడం జరిగింది. దానిలో ఉన్న ప్రయత్నం సభ్యులందరికీ తెలుసు. i)Accelerated development of backward areas of the State and planned development of the State Capital, ii)Preference for local candidates in the matter of admission to educational institutions and establishment of New Central University at Hyderabad, iii)Preference to local candidates in the matter of direct recruitment to Non-Gazetted posts and similar posts under the local bodies and posts up to specified Gazetted level--first or second, iv)Constitution of Administrative Tribunal and v)Constitutional Amendment for implementation of Six Point Formula and vi)Abolition of Mulki Rules. ఈ సిక్స్ పాయింట్ ఫార్ములాని దృష్టిలో పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని సవరించి 371 'డి' 32వ రాజ్యాంగ సవరణగా 1973లో రాజ్యాంగాన్ని సవరించుకున్నాము. ఆ తరువాత రాజ్యాంగ సవరణకానీ, సిక్స్ పాయింట్ ఫార్ములాలో ఏ అంశాలు చెప్పి పెట్టామో, వాటని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం 20.10.75లో జి.వో.యం.యస్.నెం॥674 అంటే ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో ఏమి చెప్పి పెట్టామో, వాటిని తిరిగి స్ట్రెస్ చేసి అమలు చేయాలనే ఉద్దేశ్యంతో జీ.వో తేవడం జరిగింది. 1.11.75న జీ.వో.యం.యస్.728,729 ఇంకా కొన్ని క్లారిఫికేషన్స్ ఇస్తూ, జీ.వోలు చేయడం జరిగింది. ఈ క్రమంలో, 30.12.85న మనం ప్రస్తుతం చర్చిస్తున్న 610 జీ.వోని ఇచ్చారు. తరువాత దీని అమలు సక్రమంగా కావడం లేదనే ఆరోపణ, భావన ఏదైనా కానివ్వండి, రెండు నెలల్లో నిశితంగా పరిశీలిస్తే అది నిజంగా అమలు కాలేదుఅనే భావన వచ్చిన తరువాత ఆ నాడు ప్రభుత్వం ఒక క్యాబినెట్ సబ్ కమిటిని 2002లో కాన్స్టిట్యూట్ చేసి గిర్‌గ్లాని కమిటిని కాన్స్టిట్యూట్ చేయడం జరిగింది. వరుస క్రమంలో చూస్తే, 610 జీ.వోని జారీ చేసిన తరువాత ఆ జీ.వో సక్రమంగా అమలు జరుగుతుందా, లేదా పరిశీలించే నిమిత్తం గిర్‌గ్లాని వన్‌మెన్ కమీషన్‌ని నియమించడం జరిగింది. ఆనాటి ఫైనాన్స్ మినిస్టర్, రెవెన్యూ మినిస్టర్, ప్రొహిబిషన్ మినిస్టర్, మేజర్ ఇరిగేషన్ మినిస్టర్,ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ ఈ ఐదుగురితో పెట్టిన క్యాబినెట్ సబ్ కమిటిని 2002లో నియమించారు. ప్రిలిమినరిగా 29.6.02లో సమావేశమయింది. పెద్దగా చర్చ చేయకుండా సమస్య లోతుగా పరిశీలించకుండా అంతటితోనే వారి కార్యక్రమాలు ఆగినట్లు రికార్డులు చెబుతున్నాయి. దానితోబాటు క్యాబినెట్ సబ్ కమిటి చేసి ఆగిన తరువాత గిర్‌గ్లాని కమీషన్ కొంత ప్రిలిమినరి నివేదిక ఇచ్చింది, అదీ అలాగే ఉంది. మధ్యలో హౌజ్ కమిటి కాన్స్టిట్యూట్ అయింది. వారు లోతుపాతులు పరిశీలించి రెండు సందర్భాల్లో రెండు నివేదికలు ఇచ్చారు. హౌజ్ కమిటి పూర్తిగా సమస్యలని పరిశీలించి ఫైనల్ రిపోర్ట్ ఇవ్వకుండానే, శాసనసభ ఎన్నికలు రావడం మార్పులు జరగడం జరిగింది. ప్రభుత్వ ఉద్దేశ్యం, సభలో ఉన్న అన్ని పక్షాల ఉద్దేశ్యం ఈ 610 జీ.వో ఏమిటి? తప్పులు జరిగి ఉంటే సరిచేయాలి. దీనికి సంబంధించినంతవరకూ, వేరే అభిప్రాయాలు మరొకటి లేదు. ఈ ప్రభుత్వం కూడా అన్నీ దృష్టిలో పెట్టుకొని గిర్‌గ్లాని కమీషన్ రిపోర్ట్ ఇస్తే, ప్రిలిమినరి రిపోర్ట్‌కానీ చాప్టర్ 1,2,3, అన్నీ కూడా వారు కొంత నివేదికలో ప్రస్తావించారు. వాటిని దృష్టిలోపెట్టుకొని 10.8.04లో క్యాబినెట్ సబ్ కమిటిలో పెద్దలు యం. సత్యనారాయణరావు, డి.శ్రీనివాస్, రెడ్యానాయక్, రాంమోహనరావు, దివాకరరెడ్డి, రంగారావు, హరీష్‌రావు ఈ ఏడుగురితో కూడిన క్యాబినెట్ సబ్ కమిటిని నియమించారు. ఈ కమిటి కాన్స్టిట్యూట్ అయిన తరువాత ఐదు సమావేశాలు అయ్యాయి. గిర్‌గ్లాని కమిటి రిపోర్ట్‌లో ఏమి ప్రస్తావించారంటే, వారికి సరైన సహకారం రాలేదనీ, ముఖ్యంగా డిపార్ట్‌మెంట్ నుండి రాలేదని అన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్స్‌కి వ్రాస్తే, కొన్ని మాత్రమే రెస్పాండ్ అయినాయనీ మిగతా డిపార్ట్‌మెంట్స్ రెస్పాండ్ కాలేదని అన్నారు. క్యాబినెట్ సబ్ కమిటి చర్చలు చూస్తే, శాసనసభ సమావేశాలు ప్రారంభమయిన తరువాత కూడా ఇది చాలా సున్నితమైన సమస్య. చాలా జఠిలమైన సమస్య. అక్రాస్‌ది టేబుల్ చర్చించుకుంటే పరిష్కారం కాదనుకునేవారిలో నేను ఒకడిని. ఆ ఉద్దేశ్యంతో మాట్లాడాను. దీనికి న్యాయం జరగాలంటే, అధికారులను కూర్చోబెట్టుకొని, లా డిపార్ట్‌మెంట్, సర్వీసెస్, ఉన్నతాధికారులను కూర్చోబెట్టి వారి తోడ్పాటు తీసుకొని ఎక్కడ తప్పు జరిగిందో, గిర్‌గ్లాని నివేదిక, హౌజ్ కమిటి నివేదిక, సిక్స్ పాయింట్ ఫార్ములా ఏమిటో పరిశీలన చేద్దామనే మాట చెప్పడం జరిగింది. ఆ ప్రయత్నంలో భాగంగా, ఆల్ పార్టీ లీడర్స్‌ని ఒక రోజు పిలిచి క్యాబినెట్ సబ్ కమిటి కొంత చర్చచేశారు. తరువాత ముగ్గురు సెక్రటరీస్‌తో కూడిన కమిటి వేసి ఏ డిపార్ట్‌మెంట్ నుండి సమాచారం రాలేదో, దానిని వెంటనే తెప్పించి

ప్రయత్నం చేసి విషయాన్ని త్వరితంగా పరిష్కారం చేయాలనే ఉద్దేశంలో ప్రయత్న లోపం లేకుండా ఉండాలనీ, సమగ్ర సమాచారం రావాలనీ, సబ్ కమిటిని ముగ్గురు ఉన్నతాధికారులతో వేయడం జరిగింది. ఈ ప్రయత్నం కొంత కాలయాపన చేయాలని కాదు. ఇక్కడ మాట్లాడిన స్నేహితులు అనేక సలహాలు ఇచ్చారు. ఒక మాట అన్నారు. కమిటి వేసి ఇంకా పరిశీలన అంటే, ఆలస్యం అవుతుందని అన్నారు. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, ఇంప్లిమెంట్ చేయడానికి కావలసిన మెకానిజం ఏర్పాటు చేయాలంటే, ఇంకా మెకానిజం ఎందుకు ఆలస్యం అవుతుందని అన్నారు. అక్బర్ మాట్లాడుతూ, కమిటి వేస్తే బాగుంటుందనీ, ఆలోచించమని అన్నారు. అదేరకంగా, మరొక ఇద్దరూ వ్యక్తం చేశారు. నేను తమ ద్వారా అందరికీ మనవిచేసేదేమంటే, ఈ 610 జీ.వోని మనందరం అర్థం చేసుకోవాలి. దానిలో మూడవ పాయింట్ క్రింద, 5,6వ జోన్‌లలో బయటి జోన్ నుండి వచ్చిన వారున్నారు. వారికి అన్యాయం జరుగుతుందన్నారు. రామకృష్ణుడుగారు ఏమన్నారంటే, ఐదు, ఆరు కాదు, ఆరు జోన్లకు కూడా నిబంధనలకు అనుగుణంగా నియామకాలు కొనసాగింపు కావాలి. ఏ జోన్‌లో పొరపాటు జరిగి ఉంటే, దానిని సరి చేయడం మంచిదని సూచన చేశారు.

మ. 2.20

వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం 610 జి.ఓ.ని చిత్తశుద్ధితో అమలుచేయడానికి గట్టిగా ప్రయత్నిస్తోంది. కాలయాపన చేయడం మాకు ఇష్టం లేదు. దీనిని సాగదీయడం, రాష్ట్రంలో అపోర్థాలు కల్పించడం కాదు. మిత్రులు జనార్ధనరెడ్డి గారు చెప్పినట్లు, ఇది సర్వీసు మ్యాటర్స్‌కి సంబంధించినంత వరకే అయినా, దీని ప్రభావం పరిమితం కాదు. అనేక రంగాలపై విస్తరించే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యను సాధ్యమైనంత త్వరలో,సంతృప్తికరంగా, ఏ రీజియన్‌కు అన్యాయం జరిగిందనే ఆస్కారం లేకుండా ఉండే రీతిలో దీనిని పూర్తిచేద్దాం. అమలు చేద్దామనే ప్రయత్నం చేస్తున్నాము. క్యాబినెట్ సబ్ కమిటీలో ఈ సమస్యను అవగాహన చేసుకొన్న వారు, పెద్దలు అందరూ ఉన్నారు. ఈ క్యాబినెట్ సబ్ కమిటి కాన్‌స్టిట్యూట్ చేసేప్పుడు కూడా, ఒక ప్రాంతానికే దృష్టిలో పెట్టుకొని, ఆ ప్రాంతమే వస్తుందని చేసింది కాదు. మొత్తం దీంట్లో 7 మంది సభ్యులు ఉండగా, అందులో నలుగురు తెలంగాణా ప్రాంతానికి చెందిన వారు ఉన్నారు. వారికి ఈ విషయాలన్నీ తెలుసు. రీజియన్ వైజ్‌గా అక్కడి ప్రియారిటీ అనేది కాదు, క్యాబినెట్ సబ్ కమిటి బాధ్యత కలిగింది. వీరు రాష్ట్ర ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహించే గురుతరమైన బాధ్యతని వీరు స్వీకరించి, పరిశీలనచేసి సమంజసమైన,తృప్తికరమైన నివేదికను త్వరలొ ఇస్తారని అనుకొంటున్నాను. ఫైనల్‌గా మెకానిజంలో, డే టుడే మానిటరింగ్‌లో ఎక్కడ తప్పులు జరుగుతున్నాయి, వాటిని సిరిదిద్దే ఉద్ధేశ్యంతో కొన్ని సిఫార్సులు ఉన్నా, అవి ఎలా అమలు జరుగుతున్నాయి, అమలు జరపకపోతే ఎట్లా, మరికొంత కాలం నిద్రాణమై ఉంటే, మరల ఎప్పుడొ మేలుకొని, మళ్లీ లేచి సిరిదిద్దే ప్రయత్నం చేసే కంటే, ఏదైనా ఒక మెకానిజం క్రియేట్ చేస్తే మంచిదని సభ భావిస్తే, ఆ రకమైన ఏర్పాటుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మనం వెనుకంజ వేయనక్కరలేదని తెలియజేస్తున్నాను. దీనికి సంబంధించినంత వరకు, చాలా సుదీర్ఘమైన చర్చ జరిగింది. మిత్రులు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం, వారు చెప్పిన సలహాలను, దృష్టిలో పెట్టుకొంది. దీనికి ఒక ముగింపు పలకాలని, దీన్ని ఏదో ఒక స్థాయిలో పూర్తి చేయాలనే భావనతో ప్రభుత్వం ఉంది. తప్పకుండా 610 జి.ఓ. స్పిరిట్‌ని దృష్టిలో పెట్టుకొని, జరిగిన అన్యాయాలు కానీ, తప్పులు కానీ ఉంటే వాటిని సరిదిద్దడానికి..... ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అని కాదు. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఇంత వరకు ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో ఉన్న స్పిరిట్‌ని దృష్టిలో పెట్టుకొని, పెద్ద మనుషుల ఒప్పందం, మరలా పునశ్చరణ చేసుకోవాల్సిన అవసరం ఉంది. డెప్యూటీ సి.ఎమ్. తెలంగాణా వారు ఉండాలని అన్నారు. నాకు గుర్తున్నంత వరకు, ముఖ్యమంత్రి తెలంగాణా ప్రాంతం వారైతే, మరో ప్రాంతం వారు డెప్యూటీ సి.ఎమ్. గా ఉండాలని, ముఖ్యమంత్రి మరో ప్రాంతం నుండి వస్తే, ఈ ప్రాంతం వారు డెప్యూటీ సి.ఎమ్. గా ఉండాలనే భావన ఉన్నట్లు ఉంది. subject to correction. ఇదివరకు, కొందరు ఉప ముఖ్యమంత్రులుగా రాష్ట్రంలో పనిచేశారు. శ్రీ జె.వి. నర్సింగరావు, రంగారెడ్డిగారు, సి. జగన్నాథరావు గారు, కోనేరు రంగారావు గారు వీరందరూ పనిచేసిన సందర్భాలు ఉన్నాయి. మరలా అటువంటి ఆలోచన మన ముందు కొనసాగాలి. ఈ ప్రాంతంగా, మంచి సూచనలు తప్పనిసరిగా అందరికి తృప్తి కలిగే రకంగా మనస్సులో పెట్టుకొంటామని తెలియజేస్తున్నాను. మంత్రివర్గం ఉంటే, మంచిదనే సూచన కుడా తప్పకుండా మనస్సులో పెట్టుకొంటామని తెలియజేస్తున్నాను.

ఈ చర్చ దీనితో ముగించి, దీనిపైన ఉద్రేకాలు కానీ, అపోహలు కానీ లేకుండా అందరం కూర్చోని...... ఆల్ పార్టీ లీడర్స్‌తో మాట్లాడినప్పుడు కూడా ఇది మొదటి సమావేశం, మీరు కూడా కొంత టైమ్ తీసుకొని, గిర్‌గ్లాని కమిటి రిపోర్టుని స్థూలంగా కాకుండా, సమగ్రంగా చదవండి, అవసరమైతే మళ్లీ కలుద్దామని చెప్పాను. సత్యనారాయణరావు గారు కూడా అదే ఆలోచనలో ఉన్నారు. తప్పకుండా, సాధ్యమైనంత త్వరలో తుది పలుకు పలకడానికి ప్రయత్నం చేస్తామనే మాటా విశ్వాస పూర్వకంగా మనవి చేస్తున్నాను.

*శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి :- గౌరవనీయులైన రోశయ్య గారు, ప్రభుత్వం తరఫున మేము దానిని అమలు చేయడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని చెప్పారు. దీనిపైన టైమ్ బౌన్డ్‌గా కాలపరిమితి లేదు. ఇది నడుస్తోంది. ఇంకా ఇలాగే నడుస్తుంది. కాబట్టి, ఏదో కాల పరిమితిని, ఈ రోజు నిర్ణయించకపోతే, ఉగాదికి వడ్డీ లేదు, ఆ పైన అసలు లేదు అనే సామెత మాదిరిగా ఔతుందే తప్ప ఇందులో ఒరిగేదేమీ లేదని ఖచ్చితంగా చెపుతున్నాను. ప్రారంభంలో కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, మీరు(టిఆర్ఎస్) ప్రభుత్వంలో ఉండి అడగడమేమిటని అన్నారు. ప్రభుత్వంలో ఉన్నంత మాత్రాన మమ్మల్ని అడగవద్దంటే ఎట్లా. ప్రజా ప్రయోజనం కల్గిన అంశాలపై నోరు తెరవవద్దని వారు అనడం మంచిది కాదు. ప్రభుత్వంలో ఉన్న మాట నిజమే. తెలంగాణా సమస్యలు గానీ, రాష్ట్రంలో ఉండే ప్రయోజనాలు గాని, తప్పకుండా మా కోణంలో నుండి అడుగుతాము. అడిగే అధికారం, హక్కు మాకు ఉంది. ప్రభుత్వంలో ఉన్నంత మాత్రాన మమ్మల్ని అడగవద్దనేది కరెక్టు కాదు. మేము ప్రభుత్వంలో ఎందుకు ఉన్నామో, ఎట్లా ఉన్నామో అందరికీ తెలుసు. 610 జి.ఓ. విడుదలైన నేపధ్యంలో ఎన్.టి.రామారావు గారి కాలంలో తెలంగాణాకి అన్యాయం జరిగిందని, వీరంతా మొర పెట్టుకొంటే, ఆయన ముగ్గురు ఐ.ఏ.ఏస్. అధికారులతో కమిటిని వేశారు. దానికి ఛైర్మన్‌గా జయభారతరెడ్డి గారు ఉండే వారు. వారి నివేదిక ప్రకారం, దాదాపు 59,800 మంది స్థానికేతరులు తెలంగాణాలో అక్రమంగా ఉద్యోగాలు పొందారని, వారిని పంపించడానికి నిర్ణయించి ఈ 610 జి.ఓ.ని తెచ్చారు. ఈ జి.ఓ.ని ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు. అందరూ నిద్ర పోయారు. 2001వ సంవత్సరంలో చంద్రశేఖరరావు గారు రంగంలోకి దిగి, ఈ 610 జి.ఓ. అమలు పరచడాన్ని మర్చిపోయిన రోజుల్లో, దానిని గుర్తు చేసి ప్రభుత్వాన్ని నిలదీస్తే, చలనం వచ్చింది. గిర్‌గ్లాని కమిటి వేశారు. దాని తరువాత ఈ ఏకసభ్య కమీషన్ వారు అడిగిన సమాచారాన్ని మెజారిటీ శాఖలు ఇవ్వలేదు. ఇది సిగ్గు పడాల్సిన విషయం. ప్రజా ప్రయోజనాల నిమిత్తం, ప్రభుత్వం అడిగిన సమాచారాన్ని అధికారులు పంపించరా? ఇది ఏమి ప్రభుత్వం, ఇంకా పంపించని వారిపైన కఠినమైన చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. సభా సంఘాన్ని వేశారు. వారు చర్చించి రెండు రికమండేషన్స్ చేశారు. దాని తరువాత, మంత్రి వర్గ ఉప సంఘాన్ని వేశారు. మొన్న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మేము వెనక బెంచీల్లో కూర్చొని విన్నాము. అన్ని పార్టీలు యునానిమస్‌గా దీన్ని అమలు చేయాలని చెప్పాయి. 304 నిబంధనపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. దాదాపు అందరూ దీన్ని తప్పక అమలు చేయాలని కోరారు. ఇంకా ఆలోచించడము, పరిశీలించడము కాదు. తమ్మినేని వీరభద్రం గారు చెప్పినట్లు, ఇంకా కమీషన్లు, కమిటీలు అని కాలయాపన చేయకుండా, తక్షణమే దీన్ని తూచా తప్పకుండా అమలుచేయడానికి..... ఈ రోజు నుండే అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి. ఆ అమలు తక్షణమే పరిశీలించడానికి ఒక పర్యవేక్షణ సంఘం, ఒక అఖిలపక్ష సంఘం, ఆల్ పార్టీ వారితో వేయండి. వారు పర్యవేక్షణ మాత్రమే చేయాలి. అమలు తీరు తొందరగా జరగడానికే వారు చేయాలి తప్ప, ఇది ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కి సరిపోతుందా, లేదా, అని రాగాలు తీసి... అయితే, గియితే అని చెప్పి కాలయాపన చేస్తే, సున్నకు సున్నా, హళ్లికి హళ్లి అనే చందంగా తయారౌతుంది. కాబట్టి, తక్షణమే అమలు చేయడానికి కమిటి వేయాలి. ఏ డిపార్ట్‌మెంట్లైతే రిపోర్టులను ఇంత వరకు ఇవ్వలేదో, ఆయా శాఖల నుండి రిపోర్టులు తెప్పించుకోవాలి. రిపోర్టులను పంపించకుండా ఉన్న అధికారులను తక్షణమే కఠినంగా శిక్షించాలి.

* An asterisk before the name indicates confirmation by the Member.

'టి కప్పులో తుపాను' లా వచ్చిన సమస్యపై, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకొని, చరిత్రను తిరగ వ్రాయద్దన్న మాట చెప్పారు. చరిత్రను తిరగ వ్రాయకపోతే తెలంగాణా విమోచన అయ్యేది కాదు. మద్రాస్ రాష్ట్ర చరిత్రను తిరిగి రాయకపోతే, పొట్టి శ్రీరాములు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం కర్నూలు రాజధానిగా వచ్చేది కాదు. 200 సంవత్సరాల బ్రిటీష్ చరిత్రను తిరిగి వ్రాయకపోతే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేది కాదు. చరిత్రను తిరగ వ్రాస్తాము. వ్రాసే సందర్భాలు వస్తాయి. ఇది యదార్ధం. ప్రపంచ చరిత్రలో ఇలా చాలా జరిగాయి. 50 సంవత్సరాల క్రితం జరిగిన చరిత్రను తిరగవ్రాస్తే తప్పేమీ లేదు. 600 సంవత్సరాల అసఫ్‌జాహీల చరిత్రను, నిజాం చరిత్రనే, ఈ తెలంగాణా పోరాటం, ద్వారా మళ్లీ తిరిగి వ్రాశారు. కాబట్టి ఆంధ్రప్రదేశ్ గరిత్రను కూడా తిరుగ రాస్తాం. కాబట్టి ఈ 610 జి.వొ.ను అమలుచేయాలే తప్ప మళ్లీ కమిటిలు అంటూ కాలయాపన చేయవద్దని కోరుతున్నాను.

మ . 2.30

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు చెప్పడంలో చాలా విషయాలలో క్లారిఫికేషన్ వస్తుందని నేను భావించడం జరిగింది. పోనీ అమలు చేయడంలో, ప్రభుత్వంలో వస్తున్న హర్డిల్స్ వారు పది మాసాల నుంచి చూస్తున్నారు. గతంలో చూశారు కాబట్టి ఆ హర్డిల్సు ఏమైనా ఎక్సర్‌సైజ్ చేసి, సలహాలు అడుగుతారేమోనని చూశాం . ఆ రెండూ రాకపోవడం బాధాకరం . నేను వారిని తమరి ద్వారా సూటిగా అడిగేదేమంటే , మీరు ఇప్పటివరకూ గిర్‌గ్లానీ కమీషన్ గురించి చెప్పారు, హౌస్‌కమిటీ రిపోర్టు గురించి చెప్పారు. అంతకు ముందు వయలేషన్స్ గురించి చెప్పారు. ఫైనల్‌గా మేము హౌస్ కమిటీ మధ్యంతర రిపోర్టు ఇచ్చాము. రిపోర్టు ఇచ్చినప్పుడు పర్టిక్యులర్ డిపార్టుమెంటును చూపించాము. మరీ పోలీసు డిపార్టమెంటుకు సంబంధించి దేవేందర్ గౌడు గారు ఆ రోజు హోం మంత్రిగా ఉండి మమ్మల్ని అందరినీ, అధికారులను పిలిపించి ఎవరెవరికి ఏ రకంగా వయలేషన్స్ ఉన్నాయో , ఎవరెవరు ఇన్‌ట్రస్టుగా వెళ్లిపోదాము అనుకుంటున్నారో ఆరోజే లిస్టౌట్ చేశారు. దానికి సంబంధించి మీరు కట్టుబడి ఉన్నాం అంటున్నారు, కాబట్టి దాని గురించి 610 జీవో ఏమైనా చేసే ప్రయత్నం ఆలోచనతో ఉన్నారా? మీరు 610 జీవోకు కట్టుబడి ఉన్నామని చెప్పినందుకు అడుగుతున్నాను. ఇది ఎలా ఉందంటే ''మా ఇంటి పేరు కస్తూరి వారు ఇల్లంతా గబ్బిలాల కంపు'' అనే పరిస్థితిలా ఉంది. అదే కాకుండా రెండవ అంశం ఏమిటంటే హౌస్ కమిటీలో మీరున్నారు. హౌస్ నుంచి మీరంతా అప్పుడు ఇక్కడ అపోజిషను పార్టీలో ఉన్నప్పుడు మనం అంతా డిమాండు చేసిన సందర్భంగా , ఇప్పటికీ, గిర్‌గ్లానీ కమీషనుకు సంబంధించిన సమాచారం గానీ , సహకారం గానీ , వివరాలు గానీ ఇవ్వనటువంటి అతి నిర్లక్ష్యమైనటువంటి ధోరణిలో ఈ డిపార్టుమెంట్స్ ఉన్నాయి. ఏమి చేయమంటారు ? హౌస్ కమిటీ గురించి అంటే, మీరు ఇంతకు ముందు చెప్పినట్లు, చంద్ర బాబు నాయుడు గారు కూడా చెప్పారు. ఒక ప్రిస్క్రైబ్డ్ ప్రొఫార్మా ఇచ్చి ఆ ఉద్యోగి 7 తరగతి నుంచి పది దాకా ఎక్కడ చదివాడు, ఇంటర్మీడియెట్ ఎక్కడ చదివాడు, డిగ్రీ ఎక్కడ చదివాడు అన్ని వివరాలు వాళ్ల సొంత దస్తూరీతో ఆ ఫారంలో రాస్తే వారికి వేతనాలు చెల్లిస్తాము. ఆ వేతనాలు తీసుకునేప్పుడు ఉన్నటువంటి కాగితం మీకు చక్కగా పంపిస్తాం. మీకు వివరాలు వస్తాయి అన్నారు. దానివల్ల ఏ డిపార్టమెంటులో ఎంతమంది ఉన్నారో తెలుస్తాయని మీరు చెప్పారు. ఆ విధమైన హామీని హౌస్‌లో ఇచ్చారు. ఎంత అవమానకరమైనదండీ హౌస్‌లో ఇచ్చిన హామీ, ముఖ్యమంత్రిగా ఎవరున్నారన్నది కాదు. అది కంటిన్యూస్ ప్రాసెస్. హౌస్‌లో ఇచ్చిన హామీ మీద అధికారులు ఆ విధంగా చేస్తే ఎందుకు చర్యలు తీసుకోబడలేదు? ఒకటికి నాలుగు సార్లు మేము వెంటబడి చెప్పాము. ఆఖరికి చీఫ్ సెక్రటరీని కూడా పిలిపించి చెప్పాము. మరి ఇప్పుడు అది అవుతుందా కాదా? ఈ రెండింటితో బాటు తమతో మనవి చేసేదేమంటే , ఇరిగేషన్ డిపార్టుమెంట్ ఒకటి, మనం అనుకున్నట్లుగా కమీషనరేట్, ఉదయం రోశయ్యగారు కొన్నింటికి వీలుండదని చెప్పారు. వీలుండని దానికోసం మేము అడగడం లేదు. రాజ్యాంగ బద్ధంగా పసిపిల్లల ప్రాణాలు అనంత వాయువులో కలసి పోయిన తర్వాత ఆనాడు వారికున్న రాజకీయ ప్రయోజనం కోసం , ప్రాంతీయ ఉద్యమాన్ని ఎగరగొట్టిన తర్వాత వారికి వచ్చే రాజకీయ పదవులు వారికి వచ్చిన తర్వాత వారు నోరు మూసుకున్నారు. నేను అడిగేది ఒకటే . రాజ్యాంగానికి లోబడి ఉండే వాళ్లు, రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన పాలకులు , ప్రభుత్వం మనం అందరం దీనిని అమలు చేయడానికి టైం బౌండుగా, ఫలానా తారీకు వరకు చేస్తామని చెప్పడానికి

మీకు ఇబ్బంది ఏమిటి? ఇబ్బంది ఏమీ లేదు కదా? హౌస్ కమిటీ రిపోర్టు ఉంది. కొంత మంది పెద్దలు ఆ రోజు అఖిల పక్షంలో చెప్పారు. దీనిని ఏదో కొంత ఫోర్సు చేసి చెప్పామని . హౌస్ కమిటీ కూడా పార్ట్ ఆఫ్ ది అసెంబ్లీ. మేమడిగేది దానిలో మీకు ఏమైనా హర్డిల్సు వచ్చాయా ? ఇది స్పెసిఫిక్‌గా చెప్పారు. ప్రభుత్వం నుంచి ఈ మాట వస్తుందని నేను భావించాను కూడా . నల్గొండ జిల్లా అదర్ దెన్ సిక్త్ జోన్ లో పని చేస్తున్నారు. ఒక జోనల్ పోస్టుకు సంబంధించని టీచర్స్, ఇతర జోన్ వారు కూడా ఆ సిక్త్ జోన్‌లో పని చేస్తున్నారు. వాళ్లు కూడా మనకున్నటువంటి నిబంధనల మేరకు , నాన్ లోకల్స్‌గా మన డెప్యుటేషన్ కిందకు వస్తున్నారు. ఈ విధంగా నాన్‌లోకల్‌గా వస్తున్న వీరు సిక్త్ జోన్‌లో పుట్టి, పెరిగి పని చేస్తున్నారు. ఈ విధంగా జోనల్ పోస్టు కాని వారు ఈ 2 లక్షల మంది లో ఎంత మంది ఉన్నారు? ఏమైనా హర్డిల్సు వచ్చాయా? ఎందుకంటే మనం మాట్లాడేది తెలంగాణా గురించి, దగాకు గురైన జిల్లాల గురించి మాట్లాడుతున్నాం. ఇవి మీ నోటీసుకు వచ్చాయా? మీరు ఎక్సర్‌సైజ్ చేసి ఉంటే మీ నోటీసుకు వచ్చి ఉండాలి. ఈ విధంగా మీరు ఎక్సర్‌సైజ్ చేశారా? ఏ విధమైన ఈ జోన్సుకు సంబంధించి జోనల్ పోస్టులు కానటువంటి క్లరికల్ ఉద్యోగులు, టీచర్సు, ఇతర ఉద్యోగుల వివరాలు మీకు వచ్చాయా ? వచ్చి ఉంటే మీరు అంటున్నది ఒకటి హాస్యాస్పదం సార్. మంత్రి వర్గ కమిటీ వేశాం అంటున్నారు. మంత్రి వర్గ కమిటీ మొన్న కూర్చున్నది. దానిని పత్రికలు మీడియా రకరకాలుగా చిత్రీకరించింది. అందులో కొన్ని వాస్తవాలు ఉన్నాయో లేదో నాకు తెలియదు. వాటిని ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఒకటికి 4 రకాల అభిప్రాయాలు వచ్చాయి. వెన్ యు ఆర్ బౌండు టు ఇంప్లిమెంట్ ఇట్ . 610 జీఓ ఇది. గవర్నమెంట్ ఆర్డర్. రాజ్యాంగ బద్ధంగా ఉన్నది . దీని అమలు చేయడం కోసం ఒక సబ్ కమిటీ వేశారు. నలుగురు ఆఫీసర్లను వేశారు. అప్పుడున్న ముఖ్యమంత్రి అక్కడ నుంచి చెబితేనే ఆవగింజంత కదలదేదు. ఇప్పుడు నలుగురు సెక్రటరీలను , ఈ 200 మంది హెచ్ఓడీలను మొత్తం అందరినీ గాలించి గాలించి ఒడబోస్తే ఒక్క చుక్క రాదు. మీరు ఏమనుకుంటున్నారు? ఎలా చేద్దామనుకుంటున్నారు. ఎంతో కొంత చేసినప్పుడు మేము చెప్పాము. కొంత మందికి ఆందోళన ఉంది , మాట్లాడే వారికి గానీ, బయట ఉన్న వారికి గానీ ఆందోళన ఉంది. ఆంధ్రా ఉద్యోగులందరినీ ఇక్కడ నుంచి వెళ్లగొట్టాలనో ఇంకోటో మేము అనడం లేదు. మీకిచ్చినటువంటి గిర్‌గ్లానీ రిపోర్టులో ఉంది, 610 జీఓలో ఉంది. దాని సారాంశం కాకపోయినా, ఆరు సూత్రాల ఫార్ములాలో క్లారిటీ ఉంది . మీకు ఏమైనా ఉంటే సూపర్ న్యూమరీ పోస్టులు క్రియేట్ చేయండి. ఇంటెన్షనల్‌గా, విల్‌ఫుల్‌గా పోతామన్న వారిని పంపండి. పెద్దలు జానా రెడ్డిగారు లేరు. వారు కొంత మంది పోలీసులకు జీఓ ఇచ్చారు సార్. ట్రాన్స్‌ఫర్ జీఓ. అది అమలు చేయడానికి . మరి వారయితేనే మొత్తం ఫటఫట ఫట మొత్తం పేలాలు లేపుతారట . మరి వారు పోతే మొత్తం రాజ్యం కూలిపోతుందట . మరి అమలు చేయడానికి ఏమైందండీ. వారు ఇంటెన్షనల్లీ మా ప్రాంతానికి మేము పోతాము అంటే పంపడం లేదు మీరు . దానిని బట్టి మీరు ఏమి డెసిషన్ తీసుకున్నారు? మీ సిగ్నెల్సు ఎటు పోతున్నాయి? మేము కోరేది ఒకటే , మీ ఇబ్బంది ఏమిటో చెప్పండి. డెమోక్రసీలో హౌస్ ఈజ్ ఎ సుప్రీం . ఇక్కడ దీనిని చర్చిద్దాం . అన్ని ప్రాంతాల వారినీ పిలిపిద్దాం . అవును వియార్ మెంట్ ఫర్ విశాలాంధ్ర . దానికోసం అనేక త్యాగాలు, అనేక ప్రాణాలు కోల్పోయిన చరిత్ర , మా కమ్యూనిస్టు చరిత్ర ఉంది. తెలంగాణా విమోచనం, విముక్తి కోసం ' బాంచను దొర నీ కాళ్లు మొక్కుతాను ' అన్న దానిలో కూడా కమ్యూనిస్టులది వీరోచితమైన పాత్ర ఉంది. 610 జీఓ కు సంబంధించి లోబడి ఉన్న దానిలో మీరు చేయవలసిన దానిలో ఉన్న ఇబ్బందులు ఏమిటో చెప్పండి? మీరెన్ని అయినా చెప్పండి, మీరు ఇస్తామని చెప్పినప్పుడు నేను మీకాడికి వచ్చినప్పుడు ఆంజనేయులు పెళ్లి ఎప్పుడు అన్నట్లుగా రేపు అని అంటారా సార్ అని నేను అన్నా. అలా గోడ మీద రాసి ఉంది. శ్రీరాముల వద్దకు ఏదో సందర్భంలో ఆంజనేయులు ఏదో పని మీద పోయి పెళ్లి విషయం అడిగారట . నాకు కూడా వయసు మీరి పోతుంది కదా అన్నాడట. కథ సార్ నాకు నమ్మకం లేదు. నేను నమ్మను. కానీ ఆంజనేయులు పె ళ్లి అయ్యా నాకు వయసు మీరి పోతుంది, బలం పెరిగిపోతుంది మరి నాకు పెళ్లి ఎప్పుడు చేస్తారని అడిగితే గోడ మీద రేపు అని రాశారట . మరి అనుంగు శిష్యుడాయె, ఎప్పుడు వచ్చినా ఆ గోడ మీద ,చూస్తే ఎప్పుడూ రేపు, రేపు , రేపు మరి ఆ చరిత్ర అంతా కాలగమనంలో కలిసి పోయింది. మీరు చెప్పినటువంటి మాటలు వింటే మీరు కూడా అదే చేస్తారా అనిపిస్తున్నది. మీకు ఆందోళన వద్దు. అందరం కలిసి చర్చించి చర్య తీసుకుందాం అంటే, చేదు గుళికలు తీపిలో ముంచి ఇస్తే ఎంతయినా మింగడానికి కష్టమే. దయచేసి క్లారిటీ రావడానికి మీకున్న ఇబ్బందులను అన్ని పార్టీల వారి ముందు పెట్టండి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారూ నేను రెండు మాటలు చెబుతాను. తర్వాత మళ్లీ మీరు మాట్లాడండి. అధ్యక్షా, నర్సింహయ్య గారు గానీ , సత్యనారాయణ రెడ్డి గారు గానీ చాలా సూచనలు చేశారు. ఈ గవర్నమెంట్ కమిటెడ్‌గా ఉండి ఇమ్మీడియట్‌గా దానిని ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచనలో భాగంగానే చర్యలు తీసుకుంది. ఉదాహరణకు అధ్యక్షా, 18-2- 02 లో ఆ నాటి గవర్నమెంట్ ఇంటర్ జిల్లా అండ్ జోనల్ ట్రాన్స్‌ఫర్స్‌ను బ్యాన్ చేయడం జరిగింది. మేము ఈ నివేదిక వచ్చిన తర్వాత, నివేదికలోని సిఫారసులను మనసులో పెట్టుకుని , 27- 10-04 న ఆ బ్యాన్‌ను లిఫ్ట్ చేసి జోనల్ గానీ, లేక ఎక్కడయితే తప్పు జరిగిందో, లేక వారు అడుగుతున్నారో దానిని బట్టి చేయడం జరిగింది. ఇప్పటి వరకూ ఈ కొద్ది కాలంలో 91 ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి.

మ.**2.40**

కోస్తా ఆంధ్రా రీజియన్ నుంచి తెలంగాణాకి అంటే కోస్తా ఆంధ్రలో పనిచేస్తున్న తెలంగాణా మిత్రులు 11 మంది ఇక్కడకు రావడం జరిగింది. రాయలసీమ నుంచి తెలంగాణాకు 5గురు రావడం జరిగింది. తెలంగాణా నుంచి కోస్తా ఆంధ్రకు 25 మంది వెళ్లారు. తెలంగాణా లోపల ఇక్కడ కూడా జోన్స్ ఉన్నాయి 24 మందికి ట్రాన్సుఫర్సు అయినాయి. రాయలసీమ లోపల 6 అయినాయి, రాయలసీమ టు కోస్తా ఆంధ్ర 11 అయినాయి. మొత్తం 91 ట్రాన్సఫర్సు అయినాయి. Already we have taken steps. ఉన్నటువంటి బ్యాన్ లిప్టు చేసి మళ్లీ ట్రాన్సఫర్సుకు అవకాశం కల్పించాము. గిర్‌గ్లానీ రిపోర్టులో అంశాలు చాలా ప్రధానమైనవి కొన్ని ఉన్నాయి. వన్ మ్యాన్ కమీషన్ 126 ఫైండిగ్సు ఇచ్చారు. దానిలో 18 ప్రెసిడెన్షియల్ ఆర్డర్సు డివియేషన్ ఇచ్చారు. ఇవి జాగ్రత్తగా చూచి చేయవలసినటువంటివి అందుకని అధికారుల సాయం కూడా తీసుకోవాలి. నేను ఇందాక పొరపాటున ముగ్గురు సీనియర్ అధికారులు అని చెప్పాను, తప్పును నేను కరక్టు చేసుకున్నాను నలుగురు అధికారులను పెట్టాము. అధికారులతో పని ఏమిటి అంటే అధికారుల తోడ్పాటు లేకుండా వీటిని మంత్రులుగా కూర్చొనటువంటి వారం పరిష్కరించగల్గుతారని నేను అనుకోవడం లేదు. అడ్మినిస్ట్రేషన్ is a part of governmental functioning. సర్వీస్ మ్యాటర్స్ చాలా జాగ్రత్తగా తీసుకొని పొరపాటో గ్రహపాటో, తప్పిదనం, ఏమరుపాటో అనండి సరిదిద్దాలన్నప్పుడు ఇంకా ఇతోధికమైన జాగ్రత్త తీసుకోవలసిన అవసరం వున్నది. అందువల్ల సత్యనారాయణరెడ్డిగారు టైమ్ బౌండ్ చెప్పమన్నారు. నేను ఫలానా తారీఖు అని చెప్పలేను కాని దయచేసి అర్థం చేసుకోండి వేగంగా దీనిపైన పూర్తి చేయడానికి దీనికి ఒక ఫుల్‌స్టాప్ పెట్టడానికి సర్వవిధాల ప్రయత్నం చేస్తున్నాము. చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాము. అందరం కలసి ప్రయత్నం చేద్దామని మనవి చేస్తున్నాను. అఖిల పక్షమా ఒక అధికారా? ఏరకమైన ఎటువంటి మెకానిజాన్ని ఏర్పాటు చేస్తే మానటరింగ్‌కి మధ్యలో ఆల్ పార్టీ నల్గురు, నాలుగు రకాలైనట్టి అభిప్రాయలు వ్యక్తం చేసే పరిస్థితి రాకుండా ఏది బెటర్ అనేది నిర్ణయిస్తాము గవర్నమెంటు నుంచి మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:అధ్యక్షా, ఈ ఇష్యూలో రోశయ్యగారు నా దగ్గరకు వచ్చినప్పుడు చాలా క్లియర్‌గాచెప్పాము. ఇది ఒక సున్నితమైన విషయం .ఎవరికి కూడా అనుమానం లేకుండా చేయవలసిన అవసరం వున్నది. అయితే ఇన్షియేట్ తీసుకున్నామని చెప్పి వారు చెప్పారు. చరిత్ర కూడా మనం ఒకసారి చూస్తే ఎట్లా వచ్చింది అంటే 1973లో సిక్స్ పాయింట్ ఫార్ములా రావడం జరిగింది. 1975లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రావడం జరిగింది. 1986లో ఇవి అన్నీ ఇంప్లిమెంటు కాలేదు. ట్రూస్పింట్‌తో కంటే మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 610 జి.ఒ. ఇవ్వడం జరిగింది. తరువాత 1989-94 మళ్లీ కాంగ్రేస్ గవర్నమెంటు ఉండడం, 1994 తరువాత తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఇవి అన్ని ఒక క్రానిలాజికల్‌గా జరిగాయి. తరువాత 610 జిఓ సరిగా అమలు జరగలేదు. వాటిని మళ్లీ రైజ్ చేసినప్పుడు హౌస్ కమిటి, గిర్‌గ్లానీ కమీషన్ వేయడం జరిగింది.

ఈ రోజు చాల మంది సభలో ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. కొంతమంది చాలా స్పష్టంగా కూడా చెప్పారు. ఇవి అన్ని కూడా ఇంప్లిమెంటు చేయాలి, తెలుగుదేశం పార్టీకూడా పూర్తిగా సహకరిస్తాము. ఇవి అన్ని కూడా ఒకసారి ఆలోచిస్తే కాంగ్రేస్ పార్టీ, టిఆర్ఎస్ ఒక కొలిషన్ గవర్నమెంటుగా ఇక్కడ ఉంటారు. కేంద్రంలో కూడా ఒక కోలిషన్ గవర్నమెంటుగా ఉన్నారు. ఏడుగురు మంత్రులతో ఒక సబ్ కమిటి వేసుకున్నారు. మీలో ఒక అవగాహనకు రావలసిన అవసరం వుంది. ఎందుకంటే అధికార యంత్రాంగం మీ దగ్గర పనిచేస్తున్నారు. ఇంతవరకు ఇచ్చిన రిపోర్ట్సు మీ దగ్గర ఉన్నాయి అన్నీ రిపోర్ట్సు తీసుకొని సిక్స్ పాయింట్ ఫార్ముల ఎట్లా వున్నది ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో ఏమి వున్నది, 610 జిఒ ఎందుకు ఇచ్చారు, స్పిరిట్ ఏమిటి, ఎక్కడెక్కడ వైలేషన్సు జరిగాయి, వైలేషన్ జరిగిన తరువాత మీలో స్పష్టమైన ఒక అవగాహనకు వచ్చి ఏ ప్రాంతం వారికి కూడా ఏ జోన్‌లో కూడా ఎవరికి కూడా అపోహలు లేకుండా తేవలసిన బాధ్యత మీ పైన వున్నది. ఆలాంటి విషయాలలో ఆల్ పార్టీ మీటింగ్ పెట్టినప్పుడు మీరు ఒక మెకానిజం ఎస్టాబ్లిష్ చేసుకోవడం అధికార మెకానిజాన్ని ఎస్టాబ్లిష్ చేసుకోవడం అవసరం. ఇప్పుడే సత్యనారాయణరెడ్డిగారు చెబితే ఒకటి అన్నారు ఆల్ పార్టీ మీటింగ్ కాదు, కాదు, మళ్లీ డిఫరెన్సు ఆఫ్ ఒపినియన్సు చెబుతారు, మేము చాలా సీరియస్‌గా ఆలోచిస్తున్నామని మీరు చెబుతున్నారు. మీరు ఆలోచించిన తరువాత ఎలాంటి మెకానిజాన్ని ఎస్టాబ్లిష్ చేస్తారు? మీరు మెకానిజం ఎస్టాబ్లిష్ చేసిన పోస్టులు అన్ని కూడా మీరు తీసుకొని ఎవరికి అనుమానం లేకుండా ఏ ప్రాంతానికి ఎవరికి అనుమానం లేకుండా 610 జిఒను చిత్తశుద్ధితో మీరు అమలు చేయవలసిన అవసరం వున్నది. ఎప్పుడు వైలేషన్ జరిగింది వైలేషన్ అన్ని కూడా కరెక్టు చేయవలసిన అవసరం వున్నది . మీరు మాట్లాడితే ఇంతకుమునుపు తెలుగుదేశం ప్రభుత్వం హయంలో ఏమి జరగలేదు ఆ విధంగా మాట్లాడుతున్నారు అది వాస్తవం కాదు. నా దగ్గరకు అయితే టీచర్సు విషయం వచ్చింది. 80:20 ఉన్నప్పుడు టీచర్సు అందరికి పే స్కేల్సు పెరిగాయి. పే స్కేల్స్ పెరిగితే ఆటోమ్యాటిక్‌గా 70:30 రేషియోకి వచ్చినప్పుడు నా నోటిస్‌కి వస్తే టీచర్సు అన్ని రిక్రూట్‌మెంటు అయినప్పుడు ఒకసారి ప్రెసిడెంటు దగ్గరకు కూడా పంపించారు. మళ్లీ దీనిని 80:20 క్యాటగిరిలో రిక్రూట్‌మెంటు చేశాము. అ విధంగా నాన్ లోకల్ అయితే 30 శాతం కరక్టు కాదు, స్థానికలు రావాలనే ఉద్దేశ్యంతో 70:30 నుంచి 80:20 మనం పెట్టి చేశాము. దానివల్ల అన్ని జిల్లాల్లో అన్ని జోన్‌ల్లో కొంత న్యాయం జరిగే పరిస్థితి వచ్చింది. రంగారెడ్డి జిల్లాలో నిన్న కూడా దేవేందర్‌గౌడ్ చెప్పారు. ఎన్.టి.రామారావుగారు వున్నపుడు చాలమంది డిప్యూటేషన్ మీద వచ్చారు. ఇప్పుడుకూడా మీరుఅన్నారు ఇంటర్నల్ జోనల్ ట్రాన్సఫర్సు చేశారని అక్కడనే మీరు కేర్‌ఫుల్‌గా ఉండవలసిన అవసరం వున్నది. ఆ రోజు చాలా మంది ఆంధ్ర నుంచి ఇక్కడకు రావడం, రాయలసీమ నుంచి రావడం, అందరు కూడా హైద్రాబాదు సరౌండింగ్స్, హైద్రాబాదులో ఉద్యోగాలు చేస్తున్నారు. వైఫ్ అండ్ హజబెండ్ కాని ఇలాంటి చాలా ఉన్నాయి ఉద్దేశ్యంతో కూడా చాలామంది వచ్చే పరిస్థితి వస్తే డిలిబ్రేట్‌గా ఆ రోజు బ్యాన్ పెట్టాము. దానికి ఒక ఇది వుంది. ఇంటర్నల్ జోనల్ ట్రాన్సఫర్ చేస్తున్నాము. దీనివల్ల 91 మందిని ట్రాన్సఫర్‌చేశాము కొంతవరకు ఉపయోగపడిందని మీరు చెప్పారు. దీనిని జాగ్రత్తగా చూసుకొని ఇక్కడ నుంచి అక్కడకు పోతామంటే అబ్జక్షన్‌లేదు. కాని మళ్లీ ఇన్ బ్యాలెన్సు చేయకుండా మీరు కాపాడుకోవలసిన అవసరం వున్నది. ఫైనల్‌గా సున్నితమైన విషయాన్ని మనందరం కూడా ఆలోచించవలసిన అవసరం వున్నది. మీరు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాము ముందు స్టార్టు చేయండి, కొన్ని డిపార్టుమెంట్సుతో స్టార్టుచేస్తే ఒక నమ్మకం వస్తుంది. దానిని ఒక పద్ధతి ప్రకారం చేసుకోకపోతే మీరు సూపర్‌న్యూమరీ పోస్టులు క్రియేట్ అయ్యేటట్లు చేస్తారా? లేకపోతే ఎవరైనా విలింగ్‌గా వుంటే ఏమి చేస్తారు? ఏ విధంగా 610 జిఒ, సిక్స్ పాయింట్ పార్ములా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ట్రూ స్పిరిట్‌తో చేయడం కోసం మీరు ఏమేమి చేయాలని మీ దగ్గర ఉన్న రిపోర్టు ఆధారంగా, మీ ఆఫీసర్సు ఇన్‌ఫర్మేషన్ మీద ఆదారపడి మీరు చేయవలసిన అవసరం వున్నది. ఆ రోజు కొంత ఇన్‌ఫర్మేషన్ కలక్టు చేశాము. నోముల నరసింహయ్యగారు ఇన్‌ఫర్మేషన్ రాలేదని చెప్పారు. గవర్నమెంటులో మేము సిన్సియర్‌గా పనిచేసి ఇన్‌ఫర్మేషన్ కొంత కలక్టు చేశారు. ఆ ఇన్‌ఫర్మేషన్ మీ దగ్గర వుంది. ఇంకాఅడిషనల్‌గా ఇన్‌ఫర్మేషన్ కావాలి ఎక్కడెక్కడ ఒమిషన్సు ఉన్న అది ఒకవేళ తీసుకుంటే ఇవి అన్ని కలక్టు చేసుకొని మీరు ముందుకు పోండి. అవసరం అయితే ఇన్‌ఫర్మేషన్ ఆల్ పార్టీ మీటింగ్‌లో పెట్టండి. ఎవరి దగ్గర ఇంకా అడిషనల్‌గా సమాచారం వుంటే అది కూడా తీసుకొని వెరిఫై చేసుకొని అది వాస్తవం అయితే దాని మీద ఫాలో కావలసిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఫైనల్‌గా చెబుతూ దీనికి ఒక టైమ్ బౌండ్ ప్రొగ్రామ్ పెట్టి వెంటనే స్టార్టు చేయండి కాలపరిమితి పెట్టుకోండి ఏమేమి చేయాలని చూడండి. అన్నీ ఒక్కసారే చేయమని కాకుండా

ఎక్కడెక్కడ మీకు వైలేషన్ కనబడుతున్నాయి, ఏ విధంగా పరిష్కారం చేయగల్గుతారని ఆ విధంగా చేయమని మిమ్మలను కోరుతున్నాను. హౌస్‌కమిటి రిపోర్టు ఇచ్చారు. హౌస్ కమిటి రిపోర్టులో కొన్ని మేము అమలు చేశాము. రికార్డ్స్ మీ దగ్గర ఉన్నాయి అదే విధంగా కొన్ని అమలు చేశాము. ఇంకా కొన్ని అమలుచేయవలసిన అవసరం వున్నది. అవి అన్ని మీరు చూసుకొని వెరిఫై చేసుకోమని నేను కోరుకుంటున్నాను. మీరు ఒక మెకానిజం ఎస్టాబ్లిష్ చేసుకోండి ఫైనల్‌గా మెకానిజం పెడతారో ఆల్ పార్టీ మీటింగ్ పెడతారో, మీరుక్యాబినెట్ కమిటి వేస్తారో, మీరు ఎప్పటికప్పుడు మిగిలిన పార్టీలకు సమాచారం ఇవ్వండి మా పార్టీలోకూడా మేము డిస్‌కుస్ చేసుకుంటాము.ఆ విధంగా ఒక కాన్‌సెన్‌సెస్‌కు వచ్చి ఎక్కడ అన్యాయం జరిగినా, ఏ ప్రాంతానికి అన్యాయం జరిగినా చిత్తశుద్ధితో పరిష్కారం చేయడం కోసం పూర్తిగా కృషి చేద్దాము.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, వారు చెప్పిన మంచి సలహాలు మనస్సులో పెట్టుకొని తగు విధంగా నడిపేదానికి ప్రయత్నం చేస్తాము. ఇంటర్నల్ డిస్ట్రిక్టు జోనల్ ట్రాన్సఫర్సు మీద బ్యాన్ పెట్టారు. మేము కూడా కొనసాగిస్తే అసలు దీనికి పరిష్కార మార్గం ఎట్లా వస్తుంది. సరిదిద్దాలంటే బ్యాన్ లిఫ్టు చేయాలి. బ్యాన్ లిఫ్టు చేయము. మామూలుగా ఇంటికి వెళ్లేటప్పుడు మెయిన్‌గేట్‌తీయాలి అంటారు. అలాగే బ్యాన్ లిఫ్టు చేశామని ఒకటి. మీరు అన్నటువంటి మాట కూడా ఆంధ్రప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చేటటువంటి సందర్భం లేకుండా చూడండి అన్నారు. జాగ్రత్త పడుతున్నాము. ఇక్కడ నుంచి కోస్తా ఆంధ్రకు 25 మంది వెళ్లారని చెప్పాను. ఆంధ్ర ప్రాంతం నుంచి ఇక్కడకు 11 మంది వచ్చారని చెప్పాను. అది కూడా స్పెసిఫిక్ గ్రౌండ్ మీద .
మ.2.50

అధ్యక్షా, వారు ఇంకొక మాట గుర్తు పెట్టుకోవాలి. ఈ 610 జిఓ 30. 12. 1985న జారీ చేయడం జరిగింది. దానిలో instructions ఏమిటంటే .....Instructions were given to set right the irregularities. One of the instructions under Para 5 (1) is as follows:

" The employees allotted after 18-10-1975 to Zone V and VI in violation of zonalization of local cadres under Six Point Formula will be repatriated to their respective zones by 31-03-1986. "

30 జనవరి, 1985 న జి ఒ ఇస్యూ చేశారు. 31.3.1986 కల్లా అవసరమైన సూపర్‌న్యూమరరీ పోస్టులను క్రియేట్ చేసి అవసరమైన ట్రాన్స్‌ఫర్స్ అన్నీ పూర్తి చేస్తామని చెప్పారు. అధ్యక్షా, ఇది నేను తప్పు పట్టడానికి చెప్పడం లేదు. డిపార్ట్‌మెంట్లలో వున్న ఇబ్బంది అనండి.... ఏమన్నా అనండి... మీరు చెప్పిన విధంగా ఈ విషయం తొమ్మిది సంవత్సరాల్లో కూడా ఇంప్లిమెంట్ కాలేదు కదా? కనుక మీరు నన్ను ఈ విషయంలో ఆలస్యం లేకుండా ఫలనా తారీఖు లోపల చేస్తామని చెప్పమంటే చెప్పడం కష్టం. ఆలస్యం లేకుండా చేయాలనే మీ సూచనను స్వీకరిస్తున్నాను. ఒక టైం బౌండ్ ప్రొగ్రామ్ పెట్టుకొనిమూడు నెలలకో, నాలుగు నెలలకో చేస్తామని చెప్పి ఏదైనా పొరపాటు జరిగితే మరొకసారి సభ ముందుకు రావడం నాకు ఇష్టం లేదు. But with all sincerity …… పెద్దలు సత్యనారాయణ రెడ్డి గారు చెప్పినట్లుగా సాధ్యమైనంత తొందరగా చేయడానికి ప్రయత్నం చేస్తాము. గతంలో మీరు కూడా 31.3.1986 లోపల చేస్తామని చెప్పింది కూడా ప్రజలను మోసం చేయడానికని నేననుకోను. మీరూ చేయాలనుకున్నారు. కాని సాధ్యం కాలా. కాదు కూడా. అలాగా అని కాదు కాని టైం బౌండ్ అని డేట్ పెట్టుకోవడం కాదు కాని గవర్నమెంట్ ఇంటెన్షన్ అటువంటి పొరపాట్లు ఎక్కడ జరిగినా వాటిని సెట్‌రైట్ చేయాలనేదేనని మరొకసారి పునరుద్ఘాటిస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: సార్, వన్ సజెషన్ సర్. ఇక్కడ ముఖ్యంగా ఇంటర్ జోనల్ మరియు ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో మేం బ్యాన్ లిఫ్ట్ చేశామని వారు చెబుతున్నారు. అధ్యక్షా, అది చేయనిదే ఇది ఎట్లా సాధ్యమవుతుందని వారు చెప్పడం జరుగుతోంది. ఇలాంటి విషయాలలో చాలా జాగ్రత్తగా చేయాలని మా గత అనుభవాన్ని బట్టి చెబుతున్నాను. దయచేసి

మీరు వన్‌టైం ఇస్తారా అనే విషయాన్ని ఐడెంటిఫై చేసి ఈ ఎంప్లాయీస్‌కు సంబంధించి స్పెసిఫిక్ జి.ఒస్ ఇష్యూ చెయ్యాలి. మీరు బ్లాంక్‌గా ఓపెన్ చేస్తే మాత్రం మీ కంట్రోల్‌లో ఉండదు. ఎందుకంటే, చాలా డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. వాటి పైన మన కంట్రోల్ ఉండదు. దానిని మళ్లీ మనం కంట్రోల్ లేకుండా చెయ్యడం వల్ల పది ఏళ్ల తరువాత మళ్లీ ఇటువంటి చర్చ వచ్చే ప్రమాదం ఉంటుంది. అటువంటి మెకానిజం గవర్నమెంటులో ఉండదు. కనుక ఎన్ని చెప్పినప్పటికీ ఎంత సిన్సియారిటీతో మనం చెయ్యదలచుకున్నా గవర్నమెంటులో స్వార్థంతో ఎవరికి అనుకూలంగా వారికి మార్చుకునే ప్రమాదం ఉంటుంది కనుక దీనిపై క్లోజ్ మానిటరింగ్ అఫ్ ది ఎంటైర్ డెవలప్‌మెంట్ కావాలి. లేదంటారా స్పెసిఫిక్‌గా వయొలేట్ చేయబడ్డ ఎంప్లాయిస్ ఎంత మంది ఉంటారో వెయ్యి కాని 500 కాని లేదా 100 కాని అలాంటి వాళ్ల కోసం స్పెసిఫిక్‌గా జి.ఒ ఇష్యూ చేసి ఆ విధంగా జోనల్ ట్రాన్స్‌ఫర్స్ చేసుకోవాలే తప్ప బ్లాంక్‌డ్ ఓపెన్‌గా మాత్రం మీరు దయచేసి చెయ్యకండి. దీని మూలంగా ప్రమాదం ఏర్పడుతుందని నేను వారికి సజెషన్ ఇస్తున్నాను.

తరువాత 1985లో మీరు మూడు నెలల్లోనో, నాలుగు నెలల్లోనో చేస్తామనే మాట చెప్పి చెయ్యలేదు కదా అనే మాట అన్నారు. అధ్యక్షా, దీనిలో అందరి లోపాలు ఉన్నాయి. పెద్దలు రోశయ్య గారిని అడుగుతున్నాను. 1989లో మళ్లీ మీరు అధికారంలోకి వచ్చారు. అప్పుడు ఫస్ట్ సి.యం ఎవరున్నారు అధ్యక్షా? సాక్షాత్తు డా. చెన్నారెడ్డి గారు ఉన్నారు. ఆయన ఎవరు అధ్యక్షా? ఆయన ఆ ఉద్యమం నడిపిన వ్యక్తే! ఆ రోజు ఇవన్నీ లేవా, వారికి తెలియదా? నేను అప్పుడు జెడ్.పి ఛైర్మన్‌గా ఉన్నాను. ప్రస్తుతం నా దగ్గర ఆ వివరాలకు సంబంధించిన సమాచారం దొరకడం లేదు కాని నేను అవన్నీచెప్పి కొత్తగా కాంట్రవర్షియల్ చెయ్యదలచుకోలేదు. దానిని వారు రిలాక్స్ చేస్తూ జి ఒ లు ఇష్యూ చేశారు. గతంలో ఆ రోజు పెద్దలు ఎన్.టి.ఆర్ గారిని నేను రిక్వస్ట్ చేసి ఈ జి ఒ ను ఇప్పిస్తూ బ్యాన్ పెడితే దానిని రిలాక్స్ చేస్తూ జి.ఒస్ ఇష్యూ చేసిన విషయాన్ని అప్పుడు ఆయనకు (డా.మర్రిచెన్నారెడ్డి గారికి) చెప్పాను. దాంతో ఆ పెద్దాయన ఒప్పుకున్నారు. దీనిలో ఆయనను తప్పు పట్టను. కాని అలాంటివి మళ్లీ జరగకుండా చూసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అన్ని విషయాలు తెలిసిన వ్యక్తులు కూడా అనేక విధాలుగా ఉండి ఈ విధంగా చేశారు. ఎందుకంటే, ఇది పెద్ద ఐరావతం. ఎన్నో డిపార్ట్‌మెంట్లు ఉంటాయి. ఎవరు ఏమి చేస్తారో తెలియని పరిస్థితి ఉంటుంది. ఎవరికి అనుకూలంగా ఉంటే వారికోసం ఆ విధంగా రిలాక్సేషన్స్ చేసే ప్రమాదం ఉంది. దీనిని కరెక్ట్‌గా మానిటర్ చెయ్యడానికి సాధ్యం కాదు. అందుకే మేము ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్స్ కాని ఇంటర్ జోనల్ ట్రాన్స్‌ఫర్స్ కాని అన్ని కూడా కంపల్‌సరీగా మినిస్టర్స్ కాదు Compulsorily, it must go to the Chief Minister అని చెప్పి ఆవిధమైన కేర్ కూడా నేను తీసుకోవడం జరిగింది. కాని, ఈ కేర్ మీరు తీసుకోడానికి చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే, ఏదో మంచిచెయ్యబోయి రివర్స్‌గా మీకు డ్యామేజ్ చేసే ప్రమాదం ఉంటుంది కనుక దీనిని మాత్రం కేర్ తీసుకోవాలి. గతంలో ఉన్న మా అనుభవంతో ఈ సజెషన్ ఇస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య: గౌరవసభ్యులు దేవేందర్ గౌడ్ గారు చెప్పారు. ఇందాక చంద్రబాబు నాయుడు గారు కూడా చెప్పారు. వారు చెప్పిన సూచన సదుద్దేశంతో చేసిన సూచనగానే స్వీకరిస్తున్నాను. వారు చెప్పినట్లు బ్లాంక్ బకెట్ బ్యాన్ కాదు. ఇప్పుడు కూడా జోనల్ ట్రాన్స్‌ఫర్స్ ఏదైతే ఉందో ఆ ఫైలు జిఏడి సర్వీసెస్ ద్వారా ముఖ్యమంత్రి గారికి సర్క్యులేట్ అయి, వారి స్పెసిఫిక్ ఆర్డర్ ఉంటే తప్ప ట్రాన్స్‌ఫర్‌కు అవకాశం లేదు. తలుపులు తెరిచేసి ఎవరు ఏ డిపార్ట్‌మెంట్‌కి వెళ్తామంటే ఆ డిపార్ట్‌మెంట్‌కు తీసుకొనడానికి వీలు లేదు. ఇక రెండవది, చంద్రబాబు నాయుడు గారు టైం బౌండ్ పెట్టండి అంటే నేను కూడా ఒక ఇన్‌స్టెన్స్ కింద చెప్పానే తప్ప అప్పుడు కూడా తప్పు పట్టాలని మీరు ఆ రోజున దురుద్దేశంతో చేశారని నేను అనలేదు. దేవేందర్ గౌడ్ గారు దయచేసి వినండి. నేను చెప్పింది మీరు 31.3.86కి సూపర్ న్యూమరరీ పోస్టులు క్రియేట్ చేసి ఎక్కడ అవసరం అయితే అక్కడ చేద్దామనుకున్నారు కాని సాధ్యం కాలేదు కదా! నేను ఏమి అనుకున్నానంటే ఇప్పుడు డేట్స్ చెప్పి మరొకసారి ఫెయిల్ కావడం నాకు ఇష్టం లేదు కనుక సాధ్యమైనంత త్వరలో దీనికి పరిష్కారం కల్పించాలనే ఉద్దేశ్యంతో చేసాను కాని మీరు చేయలేదని

విమర్శించడం కాదు. అలాంటి విషయాలలోకి వెళ్లి నేను రాజకీయం చెయ్యదలచుకోలేదు. నేను జవాబు చెప్పింది కూడా అందరి ప్రసంగాలకు జవాబు చెప్పే ప్రయత్నం కూడా చెయ్యలేదు. ఈ రాజకీయ కోణాల గురించి మాట్లాడలేదు. ఇది చాలా సెన్సిటీవ్ ఇశ్యూ. చాలా జటిలమైన ఇశ్యూ. ఆ ఇశ్యూని సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలనే కోరికే తప్ప మరొకటి కాదు.

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that the following Government Bills will be taken up for consideration by the Assembly in the evening sitting of tomorrow i.e., Tuesday the 29th March, 2004. The amendments to the Bills will be received by the Secretary, State Legislature upto 5.00 p.m., today.

(1) The Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 2005 (L.A. Bill No. 10/2005)

(2) The Andhra Pradesh Telangana Area Small Causes Court (Amendment Bill, 2005 (L.A.Bill No.7/2005)

(3) The Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2005 (L.A. Bill No.8/2005)

(4) The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2005 (L.A. Bill No.9/2005)

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రేపు బి.ఏ.సిలో డిస్కషన్‌కి వస్తే దీని గురించి చెప్పాలనుకున్నాము. కాని, మీరు సడన్‌గా అనౌన్స్ చేసారు. రేపు ఈవ్‌నింగ్ సిట్టింగ్ గురించి మీరు ఇప్పుడే అనౌన్స్ చేసారు. 29 మార్చి మా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవము. అధ్యక్షా, తమకు కూడా తెలుసు. సభలో ఏ పార్టీకి సంబంధించిన అవసరం వచ్చినా వారికి అవకాశం కల్పించే పరిస్థితులు గతంలోనూ ఉన్నాయి. ఇప్పుడూ ఉన్నాయి. మొన్న కూడా సోనియా గాంధి గారు వచ్చిన సంధర్భంలో మధ్యాహ్నం నుండి అధికార పార్టీకి వీలు కాదంటే ఉదయం పది గంటలకే క్లోస్ చేసిన పరిస్థితి ఉంది. ఇప్పుడు మా రిక్వస్ట్ ఏమిటంటే, రేపు మా పార్టీ ఆవిర్భావ దినోత్సవం కాబట్టి ఎన్నో ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసుకున్నాము. అందువల్ల రేపు సాయంత్రం అంటే వీలు కాదు.అందుచేత మా రిక్వస్ట్ ఏమిటంటే ఈరోజే కంటిన్యూ చెయ్యండి. ఆ బిల్స్ అన్నీ ఈ రోజేతీసుకోండి. రాత్రి పది గంటలైనా సరే కూర్చుందాము. అన్నికంప్లీట్ చేద్దాము.

శ్రీమతి యం. పద్మాదేవేందర్ రెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా మంత్రివర్యులకు చిన్న క్లారిఫికేషన్. ఈ 610 జి.ఒ అమలుపరుస్తామంటున్నారు. దానిని తుచా తప్పకుండా అన్ని విషయాలు అమలుపరచాలని కోరుతున్నాను. అయితే, ఈ జి.ఒ అమలు విషయంలో 126 టైప్స్ అఫ్ ఉల్లంఘనలు జరిగాయని గిర్‌గ్లానీ గారు చెప్పడం జరిగింది. అదే విధంగా వాటి శాశ్వత పరిష్కారాలకోసం 36 అంశాలను కూడా వారు చెప్పడం జరిగింది. ఈ జి.ఒను ఏ విధంగా అమలు చెయ్యాలనే విషయాలను కూడా తమ రిపోర్ట్‌లో వారు చెప్పడం జరిగింది. కాని ఆ పదమే ఈ సందర్భంగా మంత్రి వర్యుల నుండి రాలేదు. ప్రధాన ప్రతిపక్షమేమో ఆ జి.ఒను అమలు చేస్తే ఎన్నో హర్డిల్స్ ఉంటాయి, ఎన్నో చిక్కులు వస్తాయి చేయవద్దనే విధంగా పాలక పక్షాన్ని భయపెడుతూ మాట్లాడడం జరిగింది. పాలక పక్షం ఏమో ఒక టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని చెయ్యమంటే ఆ విషయమే చెప్పడం లేదు. నేను కోరేదేమిటంటే, గిర్‌గ్లానీ గారి నివేదికలో ఈ 610 జి.ఒ.అమలుకు సంబంధించి వారు ఇచ్చిన సూచనల ప్రకారం చెయ్యడానికి ప్రయత్నం చేస్తారా? దీనిని క్లారిఫై చెయ్యలని మంత్రివర్యులను కోరుతున్నాను.

మ. 3.00

శ్రీ చాడ వెంకట రెడ్డి ః అధ్యక్షా, క్లారిఫికేషన్స్‌కు పెద్దలు రోశయ్యగారు చెప్పిన సమాధానం ఎలా వుందంటే, ఒక పెద్ద మనిషి జవాబులాగా –తానొవ్వక ఇతరులను నొప్పించక తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతీ – అన్నట్లుగా వుంది. ఇది సున్నితమైనది, జటిలమైనది అని అటువైపు వారు చెబుతున్నారు, ఇటువైపు వాళ్లు కూడా చెబుతున్నారు. మేము అడుగుతున్నాం, ఏది సున్నితమైనది, జటిలమైనది? మీరు 610 జీ.ఓ. జారీ చేశారు, సదరు జీ.ఓ. ను ఎందుకు అమలు చే యలేదు? తెలుగుదేశం ప్రభుత్వం దాన్ని అమలు చేయలేదు, కాంగ్రెస్ ప్రభుత్వాలు దాన్ని అమలు చేయలేదు . ఇప్పుడు గిర్‌గ్లానీ రిపోర్టు కూడా క్లియర్‌గా వచ్చింది. అదే విధంగా హౌస్ కమిటీ కూడా తన రిపోర్టును సబ్‌మిట్ చేసింది. ఇప్పుడేమి అడ్డంకులున్నాయని అడుగుతున్నాను . 126 వాయిలేషన్స్ వున్నాయని, అధికారులు ఉల్లంఘించారని, డీవియేషన్స్ వున్నాయని గిర్‌గ్లానీ రిపోర్టులో చెప్పడం జరిగింది, ఆవిధంగా ఉల్లంఘించిన అధికారుల మీద మీరు ఇప్పటివరకు ఏమి చర్యలు తీసుకున్నారు? ఇప్పటివరకు వారి మీద ఏ చర్యలు తీసుకోలేదు . ఇప్పుడు మళ్లీ నలుగురితో కమిటీ వేస్తాం, వారి సలహాలు తీసుకుందాం, వాళ్లను కలుపుకుని పోదామంటే అది సాధ్యమవుతుందా? కేబినెట్ సబ్‌కమిటీలో వున్న ఇద్దరు మంత్రులు స్వయంగా నాతో చెప్పారు. ఇది అయ్యేది కాదు పొయ్యేది కాదు, ఇది కేవలం చర్చ కోసమే జరుగుతోందని వారే నాతో స్వయంగా చెప్పారు అధ్యక్షా . ఇలా ఎందుకు చెబుతున్నారయ్యా అంటే, అవునండీ అది జరుగదు, మాకు తెలుసు అన్నారు. ఎందుకయ్యా అని అడిగితే– తెలంగాణా వాళ్లు పదవులు రాక ముందు ఒక రకంగా వుంటారు, పదవుల్లోకి వచ్చాక మరొక రకంగా వుంటారని చెప్పారు. అధ్యక్షా, నాకైతే స్పష్టమైన అభిప్రాయం వుంది. ముఖ్యమంత్రిగారు దీన్ని సీరియస్‌గా తీసుకుని it is our responsibility అనే పద్ధతిలో చిత్తశుద్ధితో ముందుకు వచ్చి చేస్తే తప్ప ఇది అమలు కాదు. దీంట్లో మీన మేషాలు లెక్కబెడితే జరిగేది కాదు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు కొంతమంది మాట్లాడారు. గిర్‌గ్లానీ రిపోర్టు అసలు ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కే భిన్నంగా వుందని పెద్దలు గాదె వెంకటరెడ్డి గారు చెప్పారు. ఇటువంటి సందేహాలు, సంశయాల మధ్య 610 జీ.ఓ. అట్టడుగున పడుతుందనే విషయం అర్థం అవుతోంది. దీనికి సంబంధించి మేము ఏదో ప్రత్యేక వాదనతో చెప్పడం లేదు, ఆ దిశలో మేము మాట్లాడడం లేదు. అయితే ఇందులో వుండే అనుమాలు, సందేహాలు నివృత్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఎన్నికలపుడు అవగాహనతో కలిసే పని చేశాం. మీరు చెబుతున్న లెక్కల ప్రకారం 59 వేల మంది ఎక్కడ, 90, 91 మంది ఎక్కడ? కేవలం 39 డిపార్టుమెంట్ల నుంచే సమాచారం వచ్చింది, ఇంకా చాలా డిపార్టుమెంట్ల నుంచి రావలసి వుంది. పంపించవలసిన వ్యక్తి ఉద్యోగి అయితే ఎందుకు సమాచారం పంపించడు? అడిగిన సమాచారం ఇవ్వకపోతే వెంటనే సస్పెండ్ చేయండి. ఈవిధంగా సీరియస్‌గా వుంటే తప్ప సమాచారం వచ్చే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేరు, పెద్దలు రోశయ్యగారు వున్నారు, మేము ఆల్ పార్టీ కమిటి వేస్తాం, అది చేస్తాం, ఇది చేస్తామంటే అయ్యేది కాదు. టైమ్‌బౌండ్ కాదంటున్నారు . దీన్ని వెంటనే పూర్తి చేస్తారా లేదా? వెంటనే చేయకపోతే తెలంగాణా ప్రజల్లో ఇంకా నిరాశానిస్పృహలు పెరగడానికి అవకాశం ఉంటుంది.

మిష్టర్ స్పీకర్ ః వారికి విశ్వాసం కలిగేటట్లు చెప్పాలని కోరుతున్నారు.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, మిత్రులు వెంకటరెడ్డిగారు ఒక మాటన్నారు. నొప్పించక తానొవ్వక తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్నారు. తప్పించుకోవడానికి కాదు, చాలా బాధ్యతతో చెప్పాను. ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి, ప్రతి ఒక్కరు మాట్లాడిన దానికి నేను సమాధానం చెప్పడం కాదు, ఒకటంటే రెండు, మీ వైపు నుంచి మూడంటే నేను ఆరు అనడం ఆవిధంగా పోకూడదనే ఉద్దేశ్యంతో మాట్లాడుతున్నాను.

డా.ఎన్. జనార్థన్ రెడ్డి ః (మైకు లేకుండా) రోశయ్యగారు ఎప్పుడూ ఇలా వుండాలి సార్ . చాలా సంతోషం సార్.

మిష్టర్ స్పీకర్ ః మీరెప్పుడూ అలా వుంచాలి వారిని.

శ్రీ కె.రోశయ్య : జనార్ధన్‌రెడ్డిగార్కి ధన్యవాదాలు చెబుతున్నాను. నేనెప్పుడు అలాగే వుండడానికి ప్రయత్నం చేస్తున్నాను, కాని నీవు నన్ను అలా ఉండనీయవు, నన్ను అలాగే వుంచాలని కోరుతున్నాను. అధ్యక్షా, గిర్‌గ్లానీ కమిషన్ నివేదికను తూచా తప్పకుండా అమలు చేయాలని వారు అడిగారు. 610 జీ.ఓ. అమలుకు సంబంధించి వేసిన కమిషన్ అది. ఏదేమైనా ఏ నివేదికైనా ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు లోబడి ఉండాలి. కనుక ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌తో జోడించి, 610 జీ.ఓ.ను దృష్టిలో పెట్టుకుని , గిర్‌గ్లానీ కమిషన్ నివేదికలోని రికమెండేషన్స్‌ను తూచా తప్పకుండా ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తాం . వెంకటరెడ్డిగారిని ఒక ప్రశ్న అడగదలుచుకున్నాను. 39 డిపార్టుమెంట్ల నుంచే సమాచారం వచ్చింది 200 డిపార్టుమెంట్లకుగాను. అది వాస్తవం కదా, మిగతా డిపార్టుమెంట్లను వదలేద్దామా? మొత్తం సమాచారం లేకుండా కేవలం 39 డిపార్టుమెంట్ల సమాచారానికే పరిమితమై వీటిని సర్దుబాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందా? ఇన్ఫర్మేషన్ కలెక్ట్ చేయాలి, ఇన్ఫర్మేషన్ ఇవ్వని అధికారుల మీద చర్యలు తీసుకోవడమన్నది వేరే భాగం . ఇన్ఫర్మేషన్ అయితే కలెక్ట్ చేయాలి కదా, దీంట్లో అలసత్వం లేకుండా ఇన్ఫర్మేషన్ కలెక్ట్ చేయడానికి , వేగవంతం చేయడానికి ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నం చేస్తుంది. నలుగురు సీనియర్ సెక్రటరీస్‌తో వేసిన కమిటీకి కేబినెట్ సబ్‌కమిటీ ఇచ్చిన ఆదేశాలేమంటే, మీరు ఏఏ డిపార్టుమెంట్ల నుంచి ఇన్ఫర్మేషన్ రాలేదో ఆ డిపార్టుమెంట్లను పులప్ చేసి ఇన్ఫర్మేషన్ త్వరగా తెప్పించండి, మీరు పర్‌ష్యూ చేయండి, మీరు కలెక్ట్ చేయండని చెప్పడం జరిగింది. అది రాగానే తప్పకుండా చర్యలు తీసుకుంటాం, దీంట్లో తాత్సారం చేసే తలంపు ఏమాత్రం లేదు.

3.00
kbs/grr

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, forty-nine years ago Andhra Pradesh State has been formed. And from forty nine years onwards the people of Telangana are been hearing only assurances, promises, committees, again and again committees, G.Os., and finally reports. Now, again a cabinet sub committee has been formed to look into the issue. All the parties have requested that time limit should be fixed for the cabinet sub committee. I really do not understand as to why the Government is not saying it clearly as to how much of time frame has been given to the cabinet sub committee because it is very necessary. I want to go on record and say that the people of Telangana will not believe any of the promises of any of the political parties -- Let it be Congress, let it be Telugudesam. No body has been sincere and now it has been T.R.S., which is also doubtful because instead of taking some thing for Telangana, they took Ministries for themselves. Will the Hon'ble Minister say whether they require one year, two years or another twenty years?

Secondly, will the Government wait till the group of Ministers submit their report to the cabinet before initiating any immediate action on some of the key recommendations of the Girglani Commission? It does not require the study of the group of Ministers. For instance, the Commission has suggested that a regular nodal monitoring agency like General Administration Department should be entrusted with the responsibility of follow up action on the proceedings issued by the Commission on individual petitions. Will the Government constitute such a nodal agency?

Thirdly, the Commission has recommended that a separate legislative committee should be constituted to monitor the implementation of Six Point Formula on the lines of legislature committees such as, Committee on SC Welfare, Committee on ST Welfare, Committee on BC Welfare and Committee on Minorities Welfare. Will the Government request the Hon'ble Speaker to constitute a legislative committee on Six Point Formula by amending the relevent rules?

Fourthly, at the political and executive level, the Commission has suggested for constitution of permanent cabinet sub committee to oversee the implementation of Six Point Formula. Instead of a special monitoring cell, the Commission has also recommended for constitution of implementation and monitoring authority consisting of experts.

(Contd.)

మ.3.10

SRI AKBARUDDIN OWAISI:

جناب اکبر الدین اویسی - میں جانتا ہوں اور یہ بھی مانتا ہوں کہ میں تلگو میں بہت ہی کمزور ہوں - منسٹر صاحب مجھ سے یہ کہتے ہیں کہ مجھے تلگو سمجھ میں نہیں آتی - لیکن میں تلگو میں اتنا بھی کمزور نہیں ہوں - مجھے تلگو سمجھنے میں کچھ وقت لگے گا - لیکن مجھے یہ نہیں معلوم تھا کہ منسٹر صاحب انگریزی میں اتنے کمزور ہے - میں انگریزی میں کہا تھا وہ سمجھ نہیں سکے -

چیرمن - منسٹر صاحب کو اردو نہیں آتی - آپ انگریزی میں بولئے -

جناب اکبر الدین اویسی - اردو بھی ریاست کی دوسری سرکاری زبان ہے - gental man agreement میں تھا کہ ڈپٹی چیف منسٹر تلنگانہ سے ہونا چاہئے - جیسے ہی ریاست آندھرا پردیش بن جائیگا تلگو سرکاری زبان ہوگی - اردو کو بھی اس کا موقف دیا جائیگا - gental man agreement میں ڈپٹی چیف منسٹر تلنگانہ کا ہوگا - اور ایک مسلمان کو بھی منسٹر بنایا جائیگا - برسہا برس سے اردو بولی جانے والی زبان ہے اس کو بھی اس کا موقف دیا جائیگا - میرے پاس سب ریکارڈس موجود ہیں -

Will the Government initiate action? The Commission has suggested that there should be a system of fixing responsibility and taking disciplinary action in the case of deviation from the Presidential Order. Will the Government initiate action against the officials responsible for gross violation of the Presidential Order on recruitment by suspending them and launching criminal proceedings against them in individual cases pointed out by the Commission. Will the Government constitute a separate Telangana Public Service Commission to fill up all the vacant posts region-wise selecting local candidates and till such Service Commission is set up, will the Government stop all fresh appointments. In the Election Manifesto, the Congress has promised to fill 2.5 lakh vacancies at various levels in Government. When will the Government take up recruitment to fill up these vacancies strictly adhering to Six Point Formula and the Presidential Order.

The Home Minister Sri K. Jana Reddy who is not here announced recently that the Government has decided to repatriate nearly 3150 police personnel who have been working in Hyderabad and Cyberabad in violation of SPF and GO.Ms.No.610 to their Home districts. Will the Government tell us whether the modalities have been finalised and deadline fixed for repatriation of these employees and how and when will the posts so fallen vacant will be filled up.

Lastly, will the Chief Minister or the Finance Minister give a categorical response on our demands for immediate revival of Regional Development Boards for all the three regions of the State which were abolished without rhyme or reason by late N.T. Rama Rao in the year 1983. Will the Government come up with white paper on all the irregularities and injustice done to the Telangana employees?

In 50 years plan budget and non-plan budget, the budget which was allocated for Telangana was not utilised and diverted to other regions. Will the Government give all these details?

Thank you very much for giving this opportunity.

శ్రీ కె. రోశయ్యః మిత్రులు ఒకసారి ఏమి అడిగారంటే, పది కమాండ్సులో రెండు గుర్తున్నవి చెబుతున్నాను. Will you stop recruitment immediately or not? రెండవ సారి మీరు రెండు లక్షల మందికి హా మి ఇచ్చారు. ఎప్పుడు మొదలు పెడతారని అంటున్నారు.

SRI AKBARUDDIN OWAISI: Sir, I was just reading out the Congress Manifesto. In their Manifesto - their political party has promised - I was reading it out. I myself was not saying. I am asking because there are many problems which are still there.

SRI K. ROSAIAH: Thank you for reminding about one of the important problems. At the same time, he can't forget one thing. He said like this. 'In your Election Manifesto you have promised. When do you stop recruitment?' At another stage, he said, 'Stop recruitment. Don't go further.' This is not proper. But one thing Sir, ఈ డిస్కషన్ అంతా 304లో 610 జిఒ పైన, దీనికి టైమ్ బౌండ్ అని అందరూ అంటున్నారు. అక్బర్ కూడా చెప్పారు. టైమ్ బౌండ్‌గా ఉండాలని సదుద్దేశంతో ఉన్నాము. గతంలో 610 ఇచ్చినప్పుడు డేట్ పెట్టినా అమలు కాలేదు. 30 డిపార్ట్‌మెంట్సు ఇన్ఫర్మేషన్ ఇస్తే ఇక చాలని చేయగలమా? అది సంతోషకరమైన విషయమా? 200 డిపార్ట్‌మెంట్సున్నాయి. హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్ సిక్స్ పాయింట్ ఫార్ములా నుండి మినహాయింపు ఇచ్చారు. ఆనాడు 51 డిపార్టుమెంట్సు ఉంటే ఇప్పుడు 202 అయ్యాయి. వాటిని ఎగ్జెమ్షన్ కోసం పెట్టారని భావన ఉంది. వీటిని నెల, రెండు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పే ధైర్యం లేదు. సభను మిస్‌లీడ్ చేయడం లేదు. విత్ ఆల్ సిన్సియారిటీ ఈ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తాను.

శ్రీ సి.నర్సిరెడ్డి (ముక్తల్)ః అధ్యక్షా, ఈ కమిటీ రిపోర్టును అమలు చేస్తామని చెబుతుంది చాలా సంతోషం . రెండవ అభిప్రాయం లేదు. గత ప్రభుత్వాలు 1973 నుండి ఇదే విధంగా చెబుతున్నారు. అవకతవకలు జరిగితే, చిత్తశుద్ధితో అమలు చేస్తామని మా వాళ్లు చెబుతున్నారు చాలా సంతోషం . ఏదో చేస్తారని ప్రజలలో కలిగించాలని కోరుతున్నాను. దాని కోసం ఏమి చేయాలన్నది చాలా ముఖ్యం . రెండు సూచనలు చేస్తాను. ఒకటి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కమిటీ మానిటరింగ్ కోసం చేయాలి. లేదా పోర్ట్‌ఫోలియోతో ఒక మంత్రిని ఏర్పాటు చేయండి. ఇది ప్రభుత్వం చెప్పినంత మాత్రాన జరుగుతుందని నమ్మకం లేదు. దీనిని అమలు చేయవలసింది అధికారులు. రోశయ్యగారు, సి.ఎమ్.గారు, లెజిస్లేటర్సు కాదు. అధికారులు అమలుచేస్తే అమలవుతుంది. పోర్ట్‌ఫోలియో అయినా మానిటరింగ్ కోసం స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కమిటీ కావాలి. ప్రజానీకానికి ఇది అమలవుతుందనే అభిప్రాయం ఉంటుందని చెబుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: I have come with all the preparation. I am repeating what I said before. Finance Minister - let him understand. Will the Government constitute a separate Telangana Public Service Commission to fill up all the vacant posts region-wise by selecting local candidates. Till the Service Commission is set up, will the Government stop fresh recruitment? This is one question. The second question is - in their Election Manifesto the Congress has promised to fill up 2.5 lakh posts at various levels. Whether the Government take up recruitment or not? When they take up recruitment whether they follow Six Point Formula or not? I am not contradicting myself.

మ 3.20

డా. యన్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు ఇంత సీరియస్‌గా దీని పైన చర్చ జరుగుతూ వుంటే ముఖ్యమంత్రి గారు లేకపోవడం, సీరియస్‌గా చర్చ జరిగేటప్పుడు మెంబర్స్ అందరూ వుండాలి. ఇంత ఘోరముగా వుంటే ఎట్లా ఇంప్లిమెంట్ చేస్తారు?

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజున రోశయ్య గారి ఉపన్యాసం విన్న తరువాత మొత్తం మీద ఏదైతే ఎక్స్‌పెక్ట్ చేశామో పూర్తిగా నిరాశా, నిస్పృహలు కలిగించాయి. వారి ఉపన్యాసం అంతా కూడా పాము చావదు, కర్ర విరగదు అన్నట్లుగా వారు చెప్పారు. అసలు ఈ గిర్‌గ్లానీ కమీషన్ నివేదిక ప్రెసిడెన్షియల్ ఆర్డర్ పరిధిలో వుందా? లేక మీ పార్టీ వయొలేట్ చేసినట్లు భావిస్తుందా? ఇది ఒక మౌలికమైన ప్రశ్న. దీనిని ప్రభుత్వం పరిశీలించినదా? ఈ విషయాలను చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఈ నివేదిక మీద క్యాబినెట్‌లో చర్చించి, దీని పైన అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారా?ఇది ఒక రాజ్యాంగబద్ధమైన ప్రశ్న. ఎందుకంటే ఈ రోజునఈ గిర్‌గ్లానీ కమీషన్ విషయంలో గాని, 610 జీవో విషయంలో గాని మంత్రి వర్గ సభ్యుల మధ్యనే ఒక ఏకాభిప్రాయం లేదు. కాబట్టి ఈ ప్రభుత్వంలో వున్న మంత్రివర్గ సభ్యులందరూ కూడా సమిష్టిగా ఒక నిర్ణయం తీసుకోవాలి. ఈ రోజున ముఖ్యమంత్రి గారు నివేదికను అమలు చేయబోతున్నామని ఒక నోట్‌ను మాకు ఇచ్చారు. మీరు సమిష్టి నిర్ణయం తీసుకొని, ప్రభుత్వం దీనిని ఇంప్లిమెంట్ చేయాలని అనుకుంటున్నదా? లేక ప్రజలను గత 56 సంవత్సరాలుగా, స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుండి మోసం చేస్తూ వచ్చారో అదే విధంగా తెలంగాణా ప్రజలను మోసం చేయాలని అనుకుంటున్నదా? ఇప్పటికైనా ఈ ప్రభుత్వం గిర్‌గ్లానీ కమీషన్ మీద సమిష్టి నిర్ణయం తీసుకున్నారా, లేదా అనేది ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుందని చెప్పి నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇది ఒక మౌలికమైన అంశం. ఈ రోజున క్యాబినెట్‌లో వున్న మినిస్టర్స్ అందరూ కూడా ఈ నివేదికను అమలు చేయాలనే విషయంలో అంగీకారం తెలిపారా, లేదా అని అడుగుతున్నాను తప్ప నేను వేరే విధంగా వయొలేట్ చేయడం లేదు. అధికారులు సహకరించడంలేదు అని, ఎందుకంటే ఇంప్లిమెంట్ చేయాలని అందరూ అంటున్నారు. అనేక ప్రభుత్వాలు అన్నాయి. ముఖ్యమంత్రులు, మంత్రులు అందరూ అంటున్నారు. ఇంప్లిమెంట్ చేయవలసిన ఆఫీసర్స్ సహకరించడం లేదని చెప్పి గిర్‌గ్లానీ కమీషన్ నివేదికలో చాలా స్పష్టంగా పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యను ఏ విధంగా అధిగమించబోతున్నారు. 610 జీవోకు సంబంధించి యాక్షన్ ప్లాన్‌ను ప్రభుత్వం ఇంతవరకూ పెట్టలేదు. నేను చెప్పినట్లుగా పాము చావదు, కర్ర విరగదు అనే మాటలు కాకుండా ఈ యొక్క 610 జీవోలో what is the Action Plan you are going to adopt? ఆ విషయం గురించి చెప్పాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మిత్రులు కిషన్ రెడ్డి గారు పాము చావదు అని అన్నారు. నాకు జీవహింస పైన నమ్మకం లేదు. రెండవది గిర్‌గ్లానీ కమీషన్‌ను క్యాబినెట్ ఆమోదించినదా? అని అన్నారు.

( అంతరాయం )

క్యాబినెట్‌లో ఒక సబ్ కమిటీని అపాయింట్ చేసి, దానిని థరోగా స్టడీ చేసి,సబ్ కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత మాత్రమే క్యాబినెట్ పరిశీలనకు వస్తుంది. రెండవ విషయం ఏమిటంటే తెలంగాణా ప్రజలకు విశ్వాసం లేదని అన్నారు. తెలంగాణా ప్రజలకే కాదు, రాష్ట్ర ప్రజానీకం అందరికీ కూడా విశ్వాసపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఈ సమస్యకు సముచితమైన పరిష్కారం కల్పించడం కోసం కాలయాపన లేకుండా చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తాము. ఎక్కడ తప్పిదాలు జరిగితే, ఆ తప్పిదాలు సరిదిద్దే దానికి వెనకా, ముందు ఆలోచించకుండా చర్యలు తీసుకుంటాము. అయితే నిర్ధారణ చేసుకునే దానికి కావలసిన ప్రయత్నం చేయాలి. నిర్ధారణ లేకుండానే ఇటని అటు, అటని ఇటు చెప్పే దానికి మా ప్రభుత్వం తొందరపాటుగా ఆలోచన చేయడం లేదు. తెలంగాణాకు సంబంధించినంత వరకూ పబ్లిక్ సర్వీస్ కమీషన్ లాంటి దానిని ఏర్పాటు చేయాలని మిత్రులు అన్నారు. ఇది ఒక మేజర్ పాలసీ

డెసిషన్. ఒక సమైక్య రాష్ట్రములో ఒకటి గాని, రెండు గాని, మూడు గాని సర్వీస్ కమీషన్‌లు వున్నాయా? ఏమిటనేది కూడా నాకు తెలియదు. ఇవి అన్నీ కూడా మేజర్ పాలసీ డెసిషన్స్. ఒక మాటను మిత్రులందరూ చెప్పారు. దీనిని అమలు చేసే సందర్భములో, న్యాయం చేసే సందర్భములో జరిగినటువంటి తప్పిదాలను సరిదిద్దడానికి ఒక మెకానిజం కావాలని అడిగారు. ఏ రకమైన మెకానిజం ఎఫెక్టివ్‌గా వుంటుందో అనే దాని గురించి ప్రభుత్వం ఆ రకమైనటువంటి మెకానిజం చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తుంది.

SRI AKBARUDDIN OWAISI: You have promised Regional Board. You have not said anything about it. You have promised on the Floor of the House. You came on record and said you would revive it.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, జీవో 610ని 30.12.1985లో ఇవ్వడం జరిగింది. దీని కన్నా ఒక ఇరవై అయిదు రోజుల ముందు జీవో యంయస్ నెంబరు 564ను 5.12.1985న ఇచ్చారు. ఇది నాల్గవ జోన్‌కి సంబంధించినటువంటి జీవో. ప్రతి ఒక్కరూ 610 జీవో గురించి మాట్లాడుతున్నారు గాని 564 జీవో విషయంలో ఎవరూ కూడా మాట్లాడడం లేదు. అంటే 564 జీవో ఇంప్లిమెంట్ అయినదని మేము అనుకోవాలా?ఒకవేళ 564 జీవో ఇంప్లిమెంట్ అయ్యి వుంటే, 610 జీవో ఎందుకు ఇంప్లిమెంట్ కావడం లేదు. ఇది 5,6 జోన్లకు సంబంధించినటువంటిది అనే మాట కూడా నేను మనవి చేస్తున్నాను. దాని గురించి గౌరవ మంత్రివర్యులు తెలియచెప్పాలని నేను కోరుతున్నాను. గిర్‌గ్లానీ కమీషన్ ఇచ్చిన నివేదికను ప్రతి డిపార్టుమెంట్‌కు పంపించడం జరిగిందని, డిపార్టుమెంట్ వారు ఈ నివేదికను పరిశీలన చేసిన తరువాత డిపార్టుమెంట్ యొక్క అభిప్రాయం తెలుసుకుంటామనే మాట కూడా ఈ రోజున వ్రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో చెప్పడం జరిగింది. ఈ అభిప్రాయమును తెలుసుకోడానకి నల్గురు సీనియర్ కార్యదర్శులతో ఒక కమిటీని వేశామనే మాట కూడా చెప్పడం జరిగింది. మరొక విషయం ఏమిటంటే 39 డిపార్టుమెంట్స్ ముందుకు వచ్చాయి. 39 డిపార్టుమెంట్స్ సమాచారాన్ని మాత్రమే గిర్‌గ్లానీ గారు ఇచ్చారనే మాట కూడా అన్నారు. సభ్యులు కొంతమంది అన్నదానికి గౌరవ మంత్రివర్యులు స్పందించడం జరిగింది. నాకు తెలిసినంతవరకూ 39 డిపార్టుమెంట్స్ ముందుకు వచ్చాయి గానీ అన్ని డిపార్టుమెంట్స్ యొక్క సమాచారమును గిర్‌గ్లానీ గారు సమీకరించి, వారు రిపోర్టు ఇవ్వడం జరిగిందనే మాట కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. గిర్‌గ్లానీ కమీషన్‌ను గత ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ గిర్‌గ్లానీ ఎటువంటి తరహా మనిషో మనకన్నా మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారికి తెలిసి వుండాలి. ఒక వేళ వ్యక్తి సరైనటువంటి వ్యక్తి, నివేదిక సరైనటువంటి నివేదిక అనుకుంటే ఇంకా కాలయాపన లేకుండా వీలైనంత తొందరగా ఈ సమాచారాన్ని డిపార్టుమెంట్స్ నుండి తెప్పించుకొని మనం ఒక టైం బౌండ్ ప్రోగ్రాంగా దీనిని ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుందని నేను తెలియజేస్తున్నాను. బిసి., రిజర్వేషన్స్, యస్‌సి., రిజర్వేషన్స్, యస్‌టి., రిజర్వేషన్స్ చూడడానికి ఏ విధంగా సభా సంఘాలు వున్నాయో, ఈ 610 జీవోను ఇంప్లిమెంటేషన్ చేయడానికి కూడా ఒక సభా సంఘం వుంటే బాగుంటుంది అనే మాట కూడా వారు చెప్పడం జరిగింది. ఈ 610 జీవో పైన కమీషన్ నివేదికను అమలు చేయడానికి అవసరమైతే సెక్రటేరియట్‌లో ఒక సపరేట్ డిపార్టుమెంట్‌ను వీలైనంత త్వరగా క్రియేట్ చేస్తే బాగుంటుంది. ఎందుకంటే ఈ రోజున మనం సభ ముందు ఇచ్చిన సమాధానం చాలా చక్కగా వుంది. గౌరవ మంత్రివర్యులు రోశయ్య గారు చెబుతున్న సమాధానం చూస్తే ప్రజలలో మరలా ఒక అనుమాన ధోరణి పోతుందనే మాట కూడ నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

మ.3.30

ఎందుకంటే ఇది తెలంగాణాకి సంబంధించిన విషయం కాదు. మొత్తం ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి ఆరు జోన్ల విషయంలో గిర్‌గ్లానీ గారు చెప్పడం జరిగింది. ఈనాడు పది వేల మంది రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలో స్థానికేతరులు పనిచేస్తున్నారని గిర్‌గ్లానీ గారు చెప్పడం జరిగింది. కాబట్టి తెలంగాణాకి సంబంధించిన మాట అని అనుకోవద్దని కోరుతున్నాను, రాష్ట్రం మొత్తానికి సంబంధించినది, ఆరు జోన్లకు సంబంధించినటువంటిది. ఎక్కువగా అన్యాయం జరిగింది తెలంగాణా

ప్రాంతానికే! వీలైనంత తొందరగా ఆ రిపోర్ట్ తెప్పించుకుని క్యాబినెట్ సబ్ కమిటీ గాని లేకపోతే నలుగురు కార్యదర్శుల సబ్ కమిటీ గాని ఈ అన్ని డిపార్ట్‌మెంట్స్‌ను కో ఆర్డినేట్ చేసి, టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని, ఇంప్లిమెంటేషన్ సెక్రటరేయేట్‌ను పెట్టుకొని, ఒక సభా సంఘాన్ని ఆల్ పార్టీస్‌తో ... ఇవ్వాళ అన్ని పార్టీలలో కూడా ఏ ఇశ్యూ పైన కూడా ఇంత యునానిమిటీ లేదు. 610 జి.ఒ ఇంప్లిమెంటేషన్‌లో మాత్రం అన్ని పార్టీలు ఏకపక్షంగా ముక్త కంఠంతో ఇంప్లిమెంట్ చెయ్యాలని చెబుతున్నాయి. దయచేసి దానికి సమయం కేటాయించాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రభుత్వం ఒకటికి రెండు సార్లు మేము రిటన్‌గా ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్ ఏదైతే ఉందో in reply to Rule 304 దానికి కట్టుబడి ఉన్నాము తప్ప వేరియేషన్ ఏమి లేదు. నేను వివరించే ప్రయత్నం చేయడంలో పెద్దగా లోతుకు వెళ్లకుండా మాట్లాడాను తప్ప దానికి విరుద్ధంగా గాని ప్రక్కదారి పట్టించే ఆలోచన ఎవరికీ అక్కర లేదు. మిత్రులు చిన్నారెడ్డి గారు ఇచ్చిన మంచి సూచనలు మిస్ గివింగ్స్ పోవడానికి కావలసిన ప్రయత్నం గట్టిగా చెయ్యాలన్నారు. తప్పకుండా చేస్తాము. ఈ జి.ఒల పరంపరలో 674 జి.ఒ 20.10.75 నాడు ఇవ్వడం జరిగింది. 728 జి.ఒ 1.11.75న ఇవ్వడం జరిగింది, 729 జి.ఒ 1.11.75న ఇవ్వడం జరిగింది. G.O.Ms.No. 524 5.12.85న ఇవ్వడం జరిగింది. వీటన్నింటలో కూడా more or less సిక్స్ పాయింట్ ఫార్ములా ఇంప్లిమెంటేషన్‌లో తప్పులు లేకుండా చూడలనేదే! వారు రిఫర్ చేస్తున్నటువంటి 564 జి.ఒ లో పేరాగ్రాఫ్ 3 చదివి వినిపిస్తాను. "There have been complaints from the employees that certain allotments were not made strictly in accordance with the provisions of the Presidential Order. To allay any misgivings and to suggest corrective steps wherever necessary an Officers' Committee consisting of three Senior Officers was constituted to go into these issues. After discussions with various service associations and also visiting certain selected districts in all the three regions, the above Committee submitted its report to the Government. Meanwhile, the Government constituted a One Man Commission with Sri Sundaresan, I.A.S. to further examine the alleged violations in the implementation of Six Point Formula and to suggest corrective steps taking into consideration the report of the Officers Committee. The various recommendations of One Man Commission are being examined at Government level in consultation with the Departments concerned."

ఇది ఒకసారి కాదు, ఎన్నోసార్లు ఆఫీసర్స్ కమిటీ వెయ్యడం, గిర్‌గ్లానిది కాదు అంతకు ముందు కూడా సుందరేశన్ వేసారు. స్టడీ చేస్తున్నారు. ఈ పరంపర కొనసాగుతూనే ఉంది despite all efforts ఇంకా తప్పులు అలాగే ఉన్నాయి, సరిదిద్దలేకపోయామనే భావన తప్పకుండా అందరం అంగీకరించవలసిందే! ఆ భావనకు ముందు కూడా అవకాశం లేకుండా, దానిని సరిదిద్దే ప్రయత్నంలో 610 జి.ఒను స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చెయ్యాలి, దానిలో లెట్రన్ స్పిరిట్‌ని మార్చకుండా ఇంప్లిమెంట్ చేసే ఉద్దేశ్యంతోనే క్యాబినెట్ సబ్ కమిటీ గాని క్యాబినెట్ గాని ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సార్, .....

(శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి తమకు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు)

MR. SPEAKER: No doubt you are an opening batsman. But you want to remain not-out. మాట్లాడుతూనే ఉంటామంటే ఎట్లా? We have to close this.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మూడు రోజులుగా మనం దీనిపై సుదీర్ఘ చర్చ చేసాము. బయట చాలా మంది ఇక్కడ ఈ సమస్యకు ఏదో పరిష్కారం మార్గం కొంతైనా ఈ హౌస్‌లో దొరుకుతుందని ఆశతో చూస్తున్నారు. ఇది చాలా పొలిటికల్ ఇష్యూ క్రింద కన్‌వర్ట్ అయ్యింది. కనుక ఈ మూడు రోజుల చర్చ తరువాత ఈ సభ నుండి కనీసం పరిష్కారానికి బిగిన్ అయినా అవుతుందనే సందేశం ఇవ్వకపోవడం మంచిది కాదు. ఓవరాల్‌గా రిపోర్ట్ కొంతవరకూ మనకు వచ్చింది. కొన్ని

డిపార్ట్‌మెంట్స్ నుండి సమాచారం మన దగ్గరకు వచ్చింది. సమగ్రంగా అందులో ఏమేమి జరిగాయో అవన్నీ విషయాలు మన దగ్గర ఉన్నాయి. ఇంప్లిమెంట్ చేయకూడదనే ఒపీనీయన్ ఎవ్వరికి లేదు, ఇంప్లిమెంట్ చెయ్యాలని అందరూ ఉన్నారు కనుక మీరు బిగిన్ చెయ్యండి. టైం బౌండ్ ప్రోగ్రామ్ అన్నింటికీ మేము పెట్టజాలము, ఇంకా చాలా సమాచారం తెప్పించాలని మీరు ఏదైతే చెబుతున్నారో, సమాచారం అల్‌రెడీ వచ్చింది ఉంది, కొన్ని మనకున్నటువంటి వాటికి ఆ విధంగా మేము ఇమ్మీడియేట్‌గా మా దగ్గరకు అప్పుడు వచ్చినప్పుడు ఇంప్లిమెంటేషన్ స్టార్ట్ చేశాము. కొన్నింటిలో రావడానికి అవకాశం ఉన్నదానికి కొంత వెయిట్ చేశాము, సమాచారం తెప్పించుకోడానికి ప్రయత్నం చేసాము. ఇలా ఎక్సర్‌సైజ్ కొంతవరకూ జరిగింది. దీనికి ఏదో స్థాయిలో ఇమ్మీడియేట్‌గా దీనిపై చర్యలు మొదలుపెట్టాలని మా రిక్వెస్ట్. ఆ విధంగా మొదలుపెట్టాలని కోరుతున్నాము. ఒకరికి అన్యాయం జరగాలనో, ఇంకొకరికి న్యాయం జరగాలనో ఇది కాదు. ఎవరికీ కూడా అన్యాయం జరగకూడదు. అందరూ సమానమే అనేటువంటి ఆలోచనతో, దృక్పదంతో మనం ఉన్నప్పుడు ఆ కార్యక్రమం మొదలు పెట్టాలని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. అయితే, ఇక్కడ ఎటువంటి కాంట్రవర్సీస్ లేనటువంటి విధంగా ఉంది. ఇమ్మీడియేట్‌గా ఇంప్లిమెంటేషన్ చేసే సలహాలు ఉన్నాయి. మిత్రులు అక్బరుద్దీన్ గారు మనకు ఇప్పుడే చెప్పారు. చాలా మంది సలహాలున్నాయి. నేను వాటి జోలికి వెళ్లదలచుకోలేదు. ఎందుకంటే టైం ఎక్కువ లేదు. ఎటువంటి ఇబ్బంది లేకుండా పర్‌ఫెక్ట్ ఇంప్లిమెంటేషన్‌కు కావలసినటువంటి మెకానిజంని ఏర్పాటుచేసుకోడానికి, అటువంటి చర్యలు తీసుకోడానికి చాలా రికమండేషన్స్ ఇందులో ఉన్నాయి. వాటికైనా ఇమ్మీడియేట్‌గా ఇంప్లిమెంటేషన్ స్టార్ట్ చేస్తామనే ఎస్యూరెన్స్‌ని మీరు సభకు ఇవ్వాలి. వీటి యొక్క ఇంప్లిమెంటేషన్ స్టార్ట్ చెయ్యాలి. అందరికీ న్యాయం జరిగేటట్లుగా మీరు ముందుకు పోవాలి. గౌరవ శాసనసభలో మూడు రోజుల చర్చ తరువాత కూడా ప్రభుత్వం ఎటువంటి టైం బౌండ్ ప్రోగ్రామ్ ఏదీ పెట్టకుండా ఏదో రకంగా మనం ఈ చర్చను ముగించామనే అభిప్రాయం కలుగజేస్తే మన అధికార యంత్రాంగం దీని పైన సమాచారం ఇచ్చే వాడు కూడా ఇవ్వడు. ఆ ఏముందిలే, ఇంక చర్చ అయిపోయింది కదా అనే దోరణి మనకు కనబడుతుంది కనుక this House is very much serious about this subject- అనే సందేశం ఈ హౌస్ ద్వారా ఇప్పించాలని నేను మినిస్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, పెద్దలు దేవేందర్ గౌడ్ గారు ఒక మాట చెప్పారు. ఇక్కడ నుండి మంచి సందేశం వెళ్లాలని, నిజమే! ఆచరణలో సాధ్యం అయ్యే సందేశం , ప్రజలకు విశ్వాసం కలిగే సందేశం వెళ్లాలని నేను కోరుకుంటున్నాను. అంతే కాని, ఈ పూట వెళ్లిపోవడానికి, అడ్జర్న్ అయ్యే లోపల చప్పట్లు కొట్టించుకోడానికి ఒకే నెలలో చేసేస్తాను అని అనడం పెద్ద కష్టమైన మాట కాదు. ఆచరణలో సాధ్యం కావాలి. మళ్లీ వాళ్లకు గుర్తు చేస్తే, చూశారా మమ్మల్ని తప్పు పట్టారు అని అనుకోవద్దు. గిర్‌గ్లాని ప్రిలిమినరీ రిపోర్ట్ ఇచ్చి ఎన్ని ఏళ్లు అయ్యిందండీ? ఈ రికమండేషన్స్‌లో కొన్ని భాగాలున్నాయి కదా, వాటిని ఎందుకు ఇంప్లిమెంట్ చెయ్యలేదు? ఎవరు వద్దన్నారు? వాళ్లు మూడు సంవత్సరాలు ఆ రిపోర్ట్ మీద ఆల్ పార్టీ కమిటీ అని, స్టడీ అని దాని తరువాత 610 జి.ఒ అని ఇన్ని వేస్తూ వచ్చారు. మాకు మొన్న అక్టోబర్‌లో వచ్చింది. నెలన్నర నుండి శాసన సభ సమావేశాలు జరుగుతున్నాయి. మీరు ఇంకా చెయ్యకపోతే ఎట్లా, చెయ్యొచ్చు కదా అని అనడం న్యాయం కాదు. మా సిన్సియారిటీని అర్థం చేసుకోవాలి, మా ఈగర్‌నెస్‌ను అర్థం చేసుకోవాలి. సాధ్యమైనంత త్వరలో సముచితమైనటువంటి రీతిలో న్యాయం చెయ్యాలని, మేము చేయడానికే ప్రయత్నం చేస్తాము, దీనిలో వెనుకంజ వేసే ప్రయత్నం లేదనే మాట నేను మనవి చేస్తున్నాను. 2001లో గిర్‌గ్లాని కమీషన్‌ను వాళ్లు అపాయింట్ చేశారు. వాళ్లు ఉండగానే, ప్రిలిమినరీ రిపోర్ట్ వచ్చిన తరువాత ఎంత కాలం దాని మీద చర్య తీసుకోకుండా ఉన్నారని వారికే వదిలిపెట్టేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, వారు చెప్పినట్లుగా 3 ఇయర్స్ ఎప్పుడయ్యింది. హౌస్ కమిటీ రిపోర్ట్ ఇచ్చారు. ఫస్ట్ ప్రిలిమినరీగా ఇమ్మీడియేట్‌గా we never waited for Girglani to give his report. దాని పైన వచ్చింది ఎక్సైజ్‌లో కాని పోలీస్ డిపార్ట్‌మెంట్‌లలో గాని మిగతా డిపార్ట్‌మెంట్స్‌లో గాని already we started implementing that. దానికి కావలసి ఆల్ పార్టీ మీటింగ్ పెట్టాము, ఇమ్మీడియేట్‌గా దానికి సంబంధించిన ప్రాసెస్ స్టార్ట్ చేశాము. We never waited. అది

క్లియర్‌గా నేను మినిస్టర్ గారికి చెప్పదలచుకున్నాను. కాకపోతే టోటల్ ఇన్‌ఫర్మేషన్ గేదర్ చెయ్యాలని, దానికోసం మేము ఆగాము. ఇప్పుడు టోటల్ ఇన్‌ఫర్మేషన్ వచ్చింది మీ దగ్గరకు, ఫైనల్ రిపోర్ట్ కూడా వచ్చింది. సలహాలు కూడా వచ్చాయి. కాంట్రవర్సీ లేనటువంటి సబ్జెక్ట్ మీ ముందర ఉంది. అవి ఇంప్లిమెంట్ చెయ్యడానికి ఏమిటి ఇబ్బంది? దాని కోసమని మాకు ఏదో చేస్తున్నట్లుగా it is not an issue between the Congress or T.D.P. or some political party. It is an issue of the State. It is an issue of unemployed youth of the State.

ము 3.40

కనుక దయచేసి హ్యూమన్ యాంగిల్‌లో జస్టిఫైబుల్‌గా ఈ సభ నుంచి సందేశం ఇవ్వాలనే ఆవేదనతో చెబుతున్నాము తప్ప మరొకటి కాదు. దీని పైన ఒకరి మీద ఒకరు బ్లేమ్ చేసుకుని వెళ్లిపోదాము అని కాదు.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారి సమాధానం విన్న తరువాత 11 పార్టీలు, 58 మంది సభ్యులు అన్ని పార్టీల వారు జి.ఓను అమలు చేయాలని చెప్పిన తరువాత మంత్రి గారు ప్రభుత్వం వైపు నుంచి ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు. మరిన్ని అనుమానాలకు తావిస్తున్నది. ''గుడిపూడి జంగాలు రాత్రిపూట చేరి అమ్మకు పాక వేయాలని రాత్రంతా మాట్లాడి తెల్లవారి ఎవడిదారిన వారు వెళ్లిపోయినట్లు అవుతుంది.'' ప్రజలకు ఆందోళనగా ఉంది. అక్బరుద్దీన్ ఓవైసీగారు కూడా మేము చేసిన డిమాండ్‌ను బలపరిచారు. తెలంగాణా సర్వీసు కమీషన్ ఉమ్మడి రాష్ట్రంలో సాధ్యం కాదంటే, ఉమ్మడి రాష్ట్రంలో రీజనల్ కమిటీలు ఎందుకు ఉన్నాయి? ఉమ్మడి రాష్ట్రంలో జోనల్ సిస్టమ్ ఎందుకు పెట్టుకున్నాము? కొన్ని అనుమానాలు ఉండి, కొన్ని కట్టుబాట్లు ఉండాలని పెట్టుకున్నాము. తెలంగాణా సర్వీసు కమీషన్ వేయమంటే ఎందుకు వద్దంటున్నారు? మీరు అధికారుల మీద ఏమి చర్య తీసుకున్నారంటే, దానికి జవాబుచెప్పరు. ప్రభుత్వాన్ని ఎవరు నడుపుతున్నారు? కుక్క తోకను ఆడిస్తున్నదా, తోక కుక్కను ఆడిస్తున్నదా? గవర్నమెంట్ అడిగినా, అధికారులు ఎందుకు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం లేదు? నేను ఒకటే అడుగుతున్నాను. గవర్నమెంట్ అడిగినా అధికారులు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వకపోతే ఎట్లా సార్? ఇదేమి ప్రభుత్వం ? రాసిన ఒప్పందాలకు దిక్కులేనప్పుడు ఇవ్వాళ చిత్తశుద్ధితో అమలుచేస్తామని నోటి మాటగా చెప్పితే ప్రజలు నమ్మరు. గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టు ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్‌కు ఆ పరిధి దాటి ఉన్నదా లేదా అనే మీమాంసలో పడుతుంది. రేపు నాబోటి వాడెవడైనా అసలు రాష్ట్రపతి ఆదేశాల మేరకు ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు రాజ్యాంగ బద్ధమా, న్యాయబద్ధమా అని సవాలు చేస్తే, ఈ చర్చ ఎంత కాలం సాగుతుంది? జీవిత కాలం సాగుతుందా? చర్చల ద్వారా వాయిదా వేయడం అంటే అనేక అనర్ధాలకు చాలా తీవ్ర పరిణామాలకు దారి తీస్తుంది. దయచేసి టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టండి. అమలు చేయండి. ఆ అమలు పర్యవేక్షణకు ఆల్ పార్టీ కమిటీ వేయండి.

శ్రీ కె. రోశయ్య : వారు చెప్పిన మాటలు సరే. వాటన్నింటికి జవాబు చెప్పి, ఇంకా సమయం తీసుకోవడం న్యాయం కాదు. ఒకటే మాట చెపుతున్నాను--వారికి విశ్వాసం కల్గదని అనడం న్యాయం కాదు. విశ్వాసపూర్వకంగా చెపుతున్నాను. పబ్లిక్ సర్వీసు కమీషన్ ఎందుకు పెట్టకూడదు అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు,సిక్స్ పాయింట్ ఫార్ములాకు ఏమయినా సంబంధం ఉన్నదా? పబ్లిక్ సర్వీసు కమీషన్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా నుండి ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేయాలి. ఇది నేను ఇక్కడ చెప్పగలిగేది కాదు. ఇది ఎక్కడయినా ఉందేమో నేను పరిశీలన చేస్తాను అని అన్నాను. దీనివల్ల అపోహలు కలుగుతాయంటే, ఆ అపోహలకు సమాధానం నేను చెపుతాను. అకారణంగా అపోహ లు కలుగకుండా సర్దుబాటు చేసుకుని, వాతావరణం కలుషితం చేసుకోకుండా సవ్యంగా సమస్యలు పరిష్కారం చేసుకుందాము. అందరం కలిసి కృషి చేద్దామని చెపుతున్నాను తప్ప, మరొక మాట కాదు. మీరు అన్నట్లుగా ఆల్ పార్టీ కమిటీలో మెరుగైన వాతావరణం వస్తుంది, ఇంప్లిమెంటేషన్‌కు ఆల్ పార్టీ సూపర్‌విజన్ మంచిదనే భావన కల్గితే ప్రభుత్వానికి వ్యతిరేకం లేదు. నేను చెప్పింది ఒక్కటే , ఒక మెకానిజమ్ కావాలి. అది ఇంప్లిమెంట్

కావడంలో ఎఫెక్టివ్‌గా అమలు కావడానికి ఏమి మెకానిజం అన్నది ఆలోచన చేస్తామని చెప్పాను. ఆ ఆలోచనలో మీరు చెప్పిన ఇష్యూస్ కూడా గుర్తు పెట్టుకుంటాను.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇంత సుదీర్ఘంగా చర్చించినప్పటికీ రోశయ్యగారు మమ్మల్ని విశ్వసించండి, మేము ఖచ్చితంగా అమలు చేస్తామంటున్నారు. ఇది దొంగలు కొట్టిన తోవ అని మా దగ్గర అంటారు. అనేక రకాలుగా దగా చేయబడింది. 610 జి.ఓ. ద్వారా న్యాయం జరగలేదు. ఇంత అనుమానం లేకపోతే, మేమెందుకు చెప్పుతాము? దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతూ అధికారుల వైపు తోస్తున్నారు. దయచేసి, దేవేందర్ గౌడ్‌గారిని కోరేది, మీ పాత అనుభవాలు మరచిపోలేనట్లుగా ఉంది. మీరు పొద్దున లేచిన మొదలు కంప్యూటర్లో చూస్తారు. అధికారుల మీద ఎందుకు నెట్టుతున్నారు? అధికారుల తప్పు లేదు. మీరు పరిపాలన చేశారు, వారు కాని, మీరు కాని, శుద్ధిరాహిత్యంతో ఇంతవరకు చేశారు. అంతేకాని, అధికారుల మీద వేయకూడదు. టి.డి.పి. వైపు నుండి మీరు చెప్పకండి. మీరు ఎందుకు చేయలేదు? కాంగ్రెస్ వారు వచ్చి పది నెలలు దాటలేదు. మీకు ఇంకా చాలా కాలం ఉంది. చచ్చిపోయిన బర్రె, పగిలిన కుండెడు పాలు ఇచ్చినట్లు చెపుతున్నారు. మీరు ఎందుకు అమలు చేయలేదు? మీరు అమలు చేస్తారా, లేదా? మీరు అమలు చేయలేదు కాబట్టి, ప్రజలు మిమ్మల్ని తిరస్కరించి అక్కడ కూర్చొబెట్టారు. కాంగ్రెస్ వారు కూడా అదే దోవలో పోతారా? వారు ప్రజలు చేత తిరస్కరింపబడ్డారు. ఇప్పుడు మీరేమి చెప్పబోతున్నారు? ప్రాంతీయ వాదాలకు, ప్రాంతీయ ఉద్యమాలకు అనేక రకాల అపోహలకు కారణం అవుతున్న సమస్య ఇది. మీరు చెప్పినట్లుగా ఇది డెలికేటెడ్ సమస్య. ఎప్పటిలోగా చేస్తారు? కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది. ఇప్పుడు జరుగుతున్న ఫ్రెష్ రిక్రూట్‌మెంట్స్‌ల్లో టి.డి.పి. వారు చివరి రోజుల్లో వెంటపడ్డాము. సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు, ఇతర రిక్రూట్‌మెంట్లకు నియామకం జరిగేటప్పుడు ఖచ్చితంగా 610 జి.ఓ. అమలు చేయాలని చెప్పాము. వాళ్లు కొంతవరకు చేశారు. అప్పుడు అమలు చేస్తారా లేదా అంటే, జోన్ సిక్స్‌లో అమలుచేశారు. కనీసం ఆ వైపు నుండి కొంత రెస్పాన్స్ వచ్చింది. నిన్న మొన్న హైదరాబాద్‌కు సంబంధించి జరుగుతున్న రిక్రూట్‌మెంట్స్ ఆర్.టి.సి.లో వచ్చాయి. అవి ఓపెన్ టు ఆల్ అని వచ్చింది. ఇతరత్రా వచ్చే చోట్ల వస్తుంది. ఏదో ఒక క్లారిటీ ఇవ్వండి. అధికారులు చేయలేదంటే ఏమిటి? మీ వైపు నుండి క్లారిటీ వచ్చిన తరువాత, అధికారులు చేయకపోతే అడుగుదాము. మీరు క్లారిటీ లేకుండా, ఏమి ఆదేశాలు లేకుండా చెప్పడం అంటే ఇది సరైనది కాదు, సున్నితమైన సమస్య. దీనిని చాలా నిగూఢంగా లోపల దాచిపెట్టాము, లోపల దాచిపెట్టాము, సముద్రం లోపల ఉందంటే, ఎంత లోపల ఉంది? ఇది మీ చేతిలో ఉన్న పని కదా ! దయచేసి, కొన్ని డిపార్టుమెంట్లో అయినా చైతన్యం తీసుకుని రావాలి. ఇప్పటి వరకు జరిగిన పాపానికి కారణం మీ రు, వారే . పరిపాలన చేసింది మేము కాదు. అందుచేత ఇన్ని జరిగాయి. జరిగిదేందో జరిగింది. ఇప్పుడు జరగబోయే వాటిని ఏ విధంగా సరిచేస్తారో చేయండి. క్లారిటీ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- నర్సింహయ్య గారికి అటూ, ఇటూ కూడా వాయించే చనువు ఉంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- మంత్రి గారు ఇచ్చిన జవాబు సంతృప్తికరంగా లేదు. ఎందుకు ఇన్ని సందేహాలు వస్తున్నాయి అంటే గతంలో ఎన్నోసార్లు ఈ జి.ఓలు తెచ్చి, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఇచ్చి ఒప్పందాలు అన్నీ చేసుకుని కూడా అమలు కాలేదు కాబట్టి దీనిలో అనుమానం నివృత్తి కావడం లేదు. ఒక రకంగా అనుమానాలు పెరిగిన పరిస్థితి. ఇక్కడ రిక్రూట్‌మెంట్స్ స్టార్ట్ అవుతున్నాయి. గురుకుల పాఠశాలల్లో టీచర్స్ నియామకాలు జరుగుతున్నాయి. డి.ఎస్.సి లు గత ప్రభుత్వంలో కొన్ని వచ్చాయి. గురుకుల పాఠశాలల్లో కానీ, ఆర్‌టిసిలో కానీ కార్యక్రమం స్టార్ట్ అయింది కాబట్టి అమలు జరుగుతాయని ఒక కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయడానికి ఈ ప్రభుత్వం పూనుకోకపోతే కష్టం. ఇప్పుడు టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ చెప్పలేమని అంటున్నారు. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌లో చేయకపోతే జి.ఓ వచ్చి ఇన్ని సంవత్సరాలు అయింది. ఎప్పటికి అవుతుంది. సరైన పద్ధతిలో రావాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, the people of Telangana are looking at this debate with lot of hope and expectation. The Hon'ble Minister may give just one assurance, though he may

not react on other things. Just oen assurance that the Cabinet Sub-Committee will finish its work within two months or three months or four months. At least he may put the time limit for the sake of people of Telangana and nothing else.

SRI K.ROSAIAH: Sir, let my honourble friend understand that out of the seven ministers of Cabinet Sub-Committee, four are from Telangana. The Committee is seriously interested in completing the report at the earliest possible time. It is very easy to tell a date and get out of this House. That is not my intention. The Government is serious to see that the exercise is completed at an early date. Sri Nommula Narsihaiah said one thing.

45.280305

మ. 3.50

నర్సింహయ్యగారు ఒక మాట అన్నారు. ఆర్‌టిసిలో జరిగే రిక్రూట్‌మెంట్ ఆపమన్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను అమలు చేయండని అన్నాను. ఏ రిక్రూట్‌మెంట్ కూడా ఆపమని అనలేదు.

శ్రీ కె. రోశయ్య: ఇది ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో వున్నది కాదు. కాంపెన్‌జేట్ చేయడానికి, వ్యత్యాసాలు ఏమయినా వుంటే ఆర్‌టిసికి చెప్పడానికి అభ్యంతరం లేదు. నేను మొదట దేవేందర్ గౌడ్‌గారితో కరెక్ట్‌గానే చెప్పాను. మరలా కరెక్షన్‌లో పొరబాటుపడ్డానేమో అనుకున్నాను, కానీ కరెక్ట్ కాదు. అక్టోబర్ 2001 నాడు గిర్‌గ్లాని గారు ప్రిలిమినరి రిపోర్టు యిచ్చారు. మూడు సంవత్సరాలు దాటిపోయేవరకు వారు అధికారంలో వున్నారు. వారిని తప్పుపట్టడానికి అన్నమాట కాదు. నాలుగు మాసాలైనా ఏమీ చేయలేదని అంటున్నారు. కొన్ని రికమండేషన్స్ మీద వెంటనే చర్య తీసుకోవచ్చు కదా. ఎందుకు తీసుకోలేదు అంటే ఎలా? సర్ వారికి మోర్ దేన్ త్రీ యియర్స్ పట్టింది . ఆ రికమండేషన్స్ మీద ఏమీ చర్య తీసుకోలేకపోయారు. వారికి గుర్తు చేయడానికి చెప్పాను, అంతే తప్ప వారిని పిన్‌పాయింట్ చేయడానికి కాదు. వారు తప్పు చేశారు, మేము తప్పు చేస్తాము అని చెప్పడం నా వుద్దేశం కాదు. విచారణ త్వరగా పూర్తి చేయాలని అభిలషిస్తున్నాము తప్ప కాలయాపనకోసం పొడిగించాలని కాని, కేబినెట్ సబ్ కమిటీని వేసి డ్రాగ్ ఆన్ చేయమనడం గాని , చర్చ డ్రాగ్ ఆన్ చేయమనడం గాని మాకు వాంఛనీయం కాదు. సాధ్యమైనంత త్వరలో మంచి పరిష్కారం కల్పించడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ పై. రామకృష్ణుడు: వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ చాలా సస్పెన్స్ క్రియేట్ చేశారు. ఆ యిద్దరు ఎవరో చెప్పవలసిన అవసరం వుంది. ఆ యిద్దరు ఎవరు అధ్యక్షా? ఇద్దరు మంత్రులు కాదు అంటున్నారు. జరగదు అంటున్నారు అని అన్నారు. వెంకటరెడ్డి గారిని క్లారిఫికేషన్ అడగకూడదు. చెప్పకపోతే మిగతా వారికి నిద్రపట్టదు. ఆ ఇద్దరు ఎవరో చెబితే మిగతావారు నిద్రపోతారు. ఆ ఇద్దరు ఎవరో చెబితే సరిపోతుంది. లేనట్లయితే సస్పెన్స్ క్రియేట్ అవుతుంది. టిఆర్‌సిసి, టిఆర్‌యస్ మంత్రులు వున్నారో లేదో చెప్పవలసిన అవసరం వుంది.

MR. SPEAKER: It is not suspense. If you feel it is suspense let it be continued for some time. The issue is closed.

The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 3.53 P.M to meet again at 8.30 A.M on Tuesday, the 29th March, 2005.)